


# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:79:- శనివారం 1 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

### మొంథా తుపానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ

# న్యాయం జరగాలి

పంట చేతికి వచ్చే సమయానికి తుపాను బారినపడింది. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి రాకుండా పోయింది. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకీ ప్రభుత్వం నుంచి పరిహారం అందాలి. కష్టంలో ప్రభుత్వం మాకు తోడుందని రైతు సంతృప్తి చెందేలా యంత్రాంగం చర్యలు ఉండాలి. ముఖ్యంగా పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిలచి పక్కాగా నివేదికలు రూపొందించాలి. దీంతోపాటు ఆస్తి నష్టం వివరాలు కూడా రూపొందించాలి. దెబ్బ తిన్న ఇళ్లకు తక్షణం పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలి. తుపాను అనంతరం గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. గ్రామాల వారీగా పారిశుధ్య కార్యక్రమాలు ఎంత వరకు వచ్చాయో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించండి. ఎంత మేర రోడ్లు దెబ్బతిన్నాయో గుర్తించి, పాక్షికంగా దెబ్బ తిన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలి. మొంథా తుపాను అనంతర పరిస్థితులపై శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు.

- కష్టంలో ప్రభుత్వం మాకు తోడుందని రైతు సంతృప్తి చెందేలా యంత్రాంగం చర్యలు ఉండాలి
- కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించండి
- తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక
- పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితిపై ఆరా
- ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



# భారతీయులంతా ఐక్యత చాటాలి



- హెలికాప్టర్ నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహంపై పూలవర్షం
- సాయుధ దళాలు, స్థానికులతో కలిసి ప్రధాని ఐక్యత ప్రమాణం
- పటేల్ అభిప్రాయాలను నెహ్రూ గౌరవించలేదు.
- విభజన శక్తులకు ప్రజలు దూరంగా ఉండాలి.
- దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పు.
- నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్లు చేశాం.
- నక్సలిజం మూలాలను సమూలంగా పెకలిస్తాం.
- పటేల్ దూరదృష్టిని కాంగ్రెస్ మరిచిపోయింది.
- దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం.
- పటేల్ ఆకాంక్షను మేము గౌరవించాం: ప్రధాని మోదీ

### గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వజయంతి వేడుకలు



**గాంధీనగర్,అక్టోబర్ 31 (మనసులో మాట ) :** గుజరాత్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతివేడుకలు నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఐక్యతా విగ్రహం వద్ద ప్రధాని నివాళు లర్పించారు. ఏక్తా దివస్ ను పురస్కరించుకుని పటేల్ విగ్రహానికి మోదీ అంజలి ఘటించారు. హెలికాప్టర్ నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహంపై పూలవర్షం కురిపించారు. సైనిక దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. సాయుధ దళాలకు నరేంద్ర మోదీ సెల్యూట్ చేశారు. సాయుధ దళాలు, స్థానికులతో కలిసి ప్రధాని ఐక్యతా ప్రమాణం చేశారు. గురువారం గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లోసర్దార్ వల్లభాయ్ పటేల్ కుటుంబ సభ్యులను ప్రధాని కలిశారు. సర్దార్ పటేల్ మనవడు గౌతమ్ పటేల్ తన భార్య నందిత, కుమారుడు కేదార్, కోడలు రీనా, మనవరాలు కరీనాతో కలిసి సాంస్కృతిక కార్యక్రమానికి హాజరయ్యారు. "కెవాడియాలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కుటుంబాన్ని కలిశాను. వారితో సంభాషిం చడం, మన దేశానికి సర్దార్ పటేల్ చేసిన అద్భుతమైన సహకారాన్ని గుర్తుచేసుకోవడం చాలా ఆనందంగా ఉంది" అని ప్రధాని ఎక్స్ లో పోస్ట్ చేశారు. గుజరాత్ లోని నర్మదా నది ఒడ్డున సర్దార్ వల్లభాయ్ పటేల్

మిగతా 2

### ఎన్టీఆర్ వైద్య సేవలు

## పునః ప్రారంభం

- మంత్రి సత్యకుమార్, ఆశా ప్రతినిధుల మధ్య చర్చలు సఫలం
- మూడో విడత కింద రూ.250 కోట్లు విడుదలకు అంగీకారం
- వన్ టైం కింద బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం సంసిద్ధత



2

### రక్షణ ఒప్పందంపై

## భారత్, అమెరికా సంతకాలు

**ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం**

**పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు**



**న్యూఢిల్లీ,అక్టోబర్ 31 (మనసులో మాట) :** రక్షణ ముసాయిదా ఒప్పం దంపై భారత్–అమెరికా సంతకాలు చేశా యి. ఇరుదేశాల రక్షణ ఒప్పందం పదేళ్ల పాటు అమల్లో ఉండనుంది. ఒప్పందంపై రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సంతకం చేశా రు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దీనిని రెండు దేశాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక కలయికకు సంకేతంగా అభివర్ణించారు. రాజ్ నాద అమెరికన్ కౌంటర్ పీటర్ హెగ్సేత్

మిగతా 2

### బోటుపై అమెరికా దాడులు

## ఆమోదయోగ్యం కాదు

**జెనీవా అక్టోబర్ 31 (మనసులో మాట ) :** కరేబియన్, తూర్పు పసిఫిక్ మహాసముద్ర జలాల్లో బోట్లపై అమెరికా జరిపిన దాడులపై దర్యాప్తు చేపట్టాలని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల (యుఎన్‌హెచ్‌సిఆర్) చీఫ్ వోల్కర్ టర్క్ పిలుపునిచ్చారు. ఈ దాడులు ఆమోదయోగ్యం కాదని, వెంటనే నిలిపివేయాలని స్పష్టం చేశారు. దక్షిణ అమెరికా నుండి అక్రమంగా డ్రగ్స్‌ను తీసుకువెళుతున్నారంటూ కరేబియన్ సముద్ర జలాల్లో ప్రయాణిస్తున్న బోటుపై అమెరికా దాడి చేసిందని, ఈ దాడిలో ఆరుగురు మరణించారని అమెరికా రక్షణ మంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందఐక్యరాజ్యసమితి

మిగతా 2



### చింతలతండాలో

## దారుణం

**గొర్రెల కాపరిపై రాళ్ళు, కర్ర తో దాడి**

**అక్కడికక్కడే మృతి చెందిన గొర్రెల కాపరి**



విజయపురిసౌత్ **అక్టోబర్ 31 (మనసులో మాట ) :** పల్నాడు జిల్లా మాచర్ల మండలం చింతలతండా గ్రామంలో దారుణం జరిగింది. తన పొలం లోకి గొర్రెలు వచ్చాయనే కోపంతో విచక్షణ కోల్పోయిన వ్యక్తి గొర్రెల కాపరిపై రాళ్ళు, కర్ర తో దాడి చేయడంతో గొర్రెల కాపరి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తెలంగాణ లోని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన గొర్రెల కాపరి జగ్గప్పుల సాయి తో పాటు మరో 6 గురు వ్యక్తులు గత కొంత కాలంగా వలస వచ్చి చింతలతండా

మిగతా 2

# జాప్యం వద్దు

**రాజధాని నిర్మాణ పనులు నిర్దేశించుకున్న సమయానికి పూర్తి కావాలి**

**పెండింగులో ఉన్న రిటర్నబుల్ ప్లాట్లను త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలి**

**సీఆర్డీఏ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి, అక్టోబర్ 31 (మనసులో మాట ) :** రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని, నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్దిష్ట సమయాన్ని నిర్దేశించుకున్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను

మిగతా 2




# ఎన్టీఆర్ వైద్య సేవలు పునః ప్రారంభం

**అమరావతి (మనసులో మాట) :**

రాష్ట్ర సచివాలయంలోని మంత్రి సత్యకుమార్ ఛాంబరులో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ఆంధ్రప్రదేశ్ స్పెషాల్టీ హాస్పిటల్ అసోసియేషన్ (అశా) ప్రతినిధుల మధ్య శుక్రవారం జరిగిన చర్చలు సఫలమయ్యాయి. వీరి ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి మంత్రి చూపిన చొరవతో వైద్య సేవలను తక్షణమే కొనసాగిస్తామని అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన జారీ చేశారు. ప్రభుత్వ బకాయిలను వన్ టైం కింద చెల్లించేందుకు చర్యలు తీసు కుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆశా ప్రతినిధులనుద్దేశించి మంత్రి మాట్లా డుతూ...." ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమ స్యల పరిష్కారం గురించి ఎప్పటికప్పుడు చర్చిం చాను. వన్ టైం చెల్లింపు విధానంలో సమస్య శాశ్వత పరిష్కారానికి సిఎం సిద్ధంగా ఉన్నారు. వన్ టైం చెల్లింపు విధానం అమల్లోకొచ్చేలోగా మరో రూ.250 కోట్లు చెల్లించేందుకు చర్యలు తీసు కుంటా. యూనివర్శల్ హెల్త్ పాలసీ కింద తీసుకునే నిర్ణయాల్లో సంఘం ప్రతినిధులను భాగస్వాములను చేస్తా. పెండింగులో ఉన్న ఆసుపత్రుల బిల్లుల పరిశీలనలకు యుద్ధప్రతిపా దికన సుమారు 50 మంది వైద్యులను నియమిస్తున్నాం. డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున రోగుల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని వెంటనే వైద్య సేవలను కొనసాగించాలి అని తెలిపారు.

**2 విడతల్లో ఇప్పటికే రూ.488 కోట్లు చెల్లింపు**

బకాయిలను వెంటనే వెల్లించాలని కోరుతూ అక్టోబరు 10 నుంచి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు సేవలు నిలిపివేశాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు మంత్రి సత్యకుమార్ చొరవతో ప్రభుత్వం రెండు విడతల్లో కలిపి రూ.488 కోట్లు విడుదలచేసింది. మరో విడత కింద రూ.250 కోట్లు చెల్లించేందుకు చర్యలు మొదలయ్యాయి. . మిగిలిన బకాయిలను నెట్వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం బ్యాంకుల నుండి పొందిన రుణాల ద్వారా వన్ టైం విధానంలో చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**కూటమి ప్రభుత్వం చెల్లించిన మొత్తం రూ. 4,143 కోట్లు**

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పట్నించి ఇప్పటివరకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు తరపున ఆసుపత్రులకు రూ. 4,143 కోట్లు చెల్లింపులు జరిగాయి. ఇందులో గత వైకాపా ప్రభుత్వ బకాయిలు రూ.2,403.92 కోట్లున్నాయి. అలాగే కూటమి ప్రభుత్వం హయంలో ట్రస్టు ద్వారా జరిగిన వైద్య సేవలకైన మొత్తంలో రూ. 1739.28 కోట్లు చెల్లించింది. ప్రస్తుతానికి చెల్లించాల్సిన బకాయిల విలువ రూ.2,500 కోట్ల వరకు ఉంది. మంత్రితో ఆశా ప్రతినిధులు జరిపిన చర్చల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సిఇఓ దినేష్ కుమార్ పాల్గొన్నారు

# చింతలతండాలో దారుణం

**మొదటి పేజీ తరువాయి**

శివారులో జీవాలు కాస్తూ జీవిస్తున్నారు. చింతల తండాకు చెందిన రమావత్ బుడ్డా నాయక్ తన పొలంలో గొర్రెలు ఎందుకు మేపుతున్నావని జగ్గప్పల సాయి(26) పై రాయి, కర్రతో దాడి చేశాడు. దీనితో జగ్గప్పల సాయి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి వివాహం జరిగి మూడు నెలలు అని తెలుస్తుంది. సాటి మనిషిని కనీస కనికరం లేకుండా.. కొట్టి హత్య చేయడం దారుణం. మానవత్వం మంటగలిపే ఈ దుర్ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# రక్షణ ఒప్పందంపై భారత్, అమెరికా సంతకాలు

**మొదటి పేజీ తరువాయి**

మధ్య కౌలాలంపూర్‌లో జరిగిన సమావేశంలో ఈ ఒప్పందం కుదిరిందిభారత వస్తువులపై వాషింగ్టన్ 50 శాతం సుంకాలను విధించిన తరువాత తీవ్ర ఒత్తిడికి గురైన సంబంధాలను పునరుద్ధరించడానికి రెండు వైపులా చేసిన ప్రయత్నాల మధ్య ఈ ఒప్పందం బలోపేతం అయింది. "మేము 10 సంవత్సరాల 'యుఎస్-ఇండియా మేజర్ డిఫెన్స్ పార్టనర్‌షిప్ కోసం ఫ్రేమ్‌వర్క్'పై సంతకం చేసాము. ఇది ఇప్పటికే బలమైన మా రక్షణ భాగస్వామ్యంలో కొత్త శకానికి నాంది పలుకుతుంది" అని హెగ్సేత్‌తో చర్చల తర్వాత రాజ్ నాథ్ సింగ్ ఎక్స్ లో పేర్కొన్నారుఈ ఒప్పందం భారతదేశం-అమెరికా రక్షణ సంబంధాల మొత్తం వర్ణపటంలో విధాన దిశానిర్దేశం చేస్తుందని రక్షణ మంత్రి అన్నారు.

ఇది మా పెరుగుతున్న వ్యూహాత్మక కలయికకు సంకేతం,

భాగస్వామ్యానికి కొత్త దశాబ్దానికి నాంది పలుకుతుందన్నారు. "మా ద్వైపాక్షిక సంబంధాలలో రక్షణ ప్రధాన స్తంభంగా ఉంటుంది. స్వేచ్ఛాయుత, బహిరంగ, నియమాల ఆధారిత ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని నిర్ధారించడానికి మా భాగస్వామ్యం చాలా కీలకమని ఆయన తెలిపారు. ఈ ఒప్పందం "మా రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్తుంది, ఇది ప్రాంతీయ స్థిరత్వం, నిరోధానికి ఒక మూలస్తంభం. మేము మా సమన్వయం, సమాచార భాగస్వామ్యం, సాంకేతిక సహకారాన్ని పెంచుకుంటున్నాము. మా రక్షణ సంబంధాలు ఎన్నడూ లేనంత బలంగా ఉన్నాయి,"అని హెగ్సేత్ అన్నారు.

### బోటుపై అమెరికా దాడులు

# ఆమోదయోగ్యం కాదు

**మొదటి పేజీ తరువాయి**

సంస్థ తరపున అమెరికా దాడులను ఖండిస్తూ శుక్రవారం యుఎన్ మానవహక్కుల హైకమిషనర్ (యుఎన్‌హెచ్‌సిఆర్) అధ్యక్షులు వోల్కర్ టర్క్ మొదటిసారి ప్రకటన విడుదల చేశారు. ఈ దాడులు వాటి వల్ల పెరుగుతున్న పౌరనష్టం ఆమోదయోగ్యం కాదు అని టర్క్ అన్నారు. అమెరికా ఈ దాడులను నిలిపివేయాలని అన్నారు. నేరపూరిత ప్రవర్తన కలిగిఉన్నప్పటికీ ..

ఈ బోటుల్లోని వ్యక్తులను హత్య చేయడాన్ని నిరోధించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పునరుద్ఘాటించారు.అమెరికా అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించిందని యుఎన్ చీఫ్ విశ్వసిస్తున్నారని టర్క్ తరపున యుఎన్ ప్రతినిధి రవినా శందసాని పేర్కొన్నారు. అమెరికా దాడులపై త్వరిత, స్వతంత్ర మరియు పారదర్శక దర్యాప్తు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# "రన్ ఫర్ యూనిటీ"లో పాల్గొన్న చిరంజీవి




హైదరాబాద్: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని పలు చోట్ల 'రన్ ఫర్ యూనిటీ'(నిర్వహించారు. డీజీపీ శివధర్ రెడ్డి, చిరంజీవి, సీపీ సజ్జనార్ నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాల ఐక్యత రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈస్ట్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి వరకు రన్ కొనసాగింది. కూకట్ పల్లిలో ఐక్యత రన్ ను ఏసీపీ రవి కిరణ్ రెడ్డి ప్రారంభించారు. జేఎన్ టీయూ నుంచి నెక్సస్ మాల్ వరకు రన్ కొనసాగింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ నుంచి జేబీఎస్ వరకు కొనసాగిన ఐక్యత రన్ పెద్ద సంఖ్యలో యువత, పోలీసులు పాల్గొన్నారుఈ సందర్భంగా ప్రముఖ హీరో మెగాస్టార్ చిరంజీవి( మాట్లాడుతూ... డీప్ ఫేక్ అనేది పెద్ద గొడ్డలిపెట్టు లాంటిదన్నారు. డీప్ ఫేక్ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లానని చిరంజీవి తెలిపారు. డీజీపీ, సీపీ సజ్జనార్ డీప్ ఫేక్ అంశాన్ని సీరియస్ గా తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కేసును సీపీ సజ్జనార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. డీప్ ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదని చిరంజీవి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉందని తెలిపారు. డీప్ ఫేక్ నియంత్రణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక చట్టాలు లేకపోతే డీప్ ఫేక్ వల్ల భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు వస్తాయన్నారు.

# మొంథా తుపానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలి

అమరావతి (మనసులో మాట): కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు.కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్టు కలెక్టర్ శ్రీషాన్ మోహన్ వివరించారు. మొత్తం 61 ఇళ్లు దెబ్బ తినగా, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావం



చూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్టు చెప్పారు. 21, 711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు వరకు పంటలు నష్టపోయినట్టు చెప్పారు. అంతటా ఉపసమన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.

**తీర ప్రాంతం మొత్తం తాత్కాలిక రాళ్ల గోడ నిర్మాణానికి చర్యలు**

ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి రక్షణకు రాళ్లతో తాత్కాలిక రక్షణ గోడ ఏర్పాటు చేశాం. ఇది సముద్రపు కోతను నిలువరించగలిగింది. మిగిలిన తీర ప్రాంత గ్రామాలకు కూడా ఈ రాళ్ల గోడ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటాం. శాశ్వత రక్షణ గోడ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది తీర ప్రాంత గ్రామాలకు రక్షణ కల్పిస్తుంది. తీర ప్రాంత గ్రామాల రక్షణకి ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలి" అన్నారు.

**పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితులపై ఆరా**

ఈ సందర్భంగా మొంథా తుపాను అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితులపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమీక్షించారు. కోతకు గురవుతున్న ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట, అమీనాబాద్, సుబ్బంపేటల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయని అధికారుల ద్వారా తెలుసున్నారు. 'మొంథా తుపాను పిఠాపురం నియోజక వర్గం మొత్తం ప్రభావం చూపింది.. తుపాను అనంతరం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగినట్టు సమాచారం వచ్చింది. పిఠాపురం పట్టణం పరిధిలోని కరివేపాకు పేట ప్రాంతం వద్ద పల్లపు ప్రాంతాల్లో వర్షం నీరు ఇంకా నిలిచి ఉన్నట్టు తెలిసింది. ఆ నీటిని తక్షణం బయటికి పంపే ప్రయత్నం చేయాలి. దోమలు పెరిగి, వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యపు చర్యలు చేపట్టాలి అంటు వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్న చోట వైద్య శాఖను అప్రమత్తం చేయాలి.

ఏలేరు కాలువ గొర్రెకండె గట్టు వద్ద కొంత బలహీనంగా ఉన్నట్టు తెలిసింది. ముంపు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన కాలువ గట్లు పటిష్టపరచండి. తుపాను కారణంగా మల్లవరం ప్రాంతంలో పత్తి పంటకు నష్టం వాటిల్లింది. పత్తి పంట నష్టంపై తక్షణం అంచనాలు రూపొందించి వారికి న్యాయం జరిగేలా చూడాలి' అని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

# భారతీయులం ఐక్యత చాటాలి

**మొదటి పేజీ తరువాయి**

150వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ( పాల్గొన్నారు. నది మధ్యలో 182 అడుగుల పటేల్ విగ్రహం వద్ద ప్రధాని నివాళులర్పించారు. ఏక్తా దివస్‌ను పురస్కరించుకుని పటేల్ విగ్రహానికి ఆయన అంజలి ఘటించారు. హెలికాప్టర్ నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్‌విగ్రహంపై పూలవర్షం కురిపించారు. సైనిక దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. సాయుధ దళాలకు నరేంద్ర మోదీ సెల్యూట్ చేశారు. సాయుధ దళాలు, స్థానికులతో కలిసి ప్రధాని ఐక్యతా ప్రమాణం చేశారుఅనంతరం ప్రధాని మాట్లాడుతూ... స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్ జరుపుకుంటున్నామని ప్రధాని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశారు. దేశ ఐక్యత కోసం అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చరిత్ర సృష్టించారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రధాని పిలుపునిచ్చారు. విభజన శక్తులకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. కాశ్మీర్ విషయంలో కాంగ్రెస్ తప్పుచేసిందని ప్రధాని ఆరోపించారు. దేశ సమగ్రతను నక్సలిజం ముప్పుగా పరిణమించిందని తెలిపారు. నక్సల్స్ ఏరివేత లక్ష్యంగా ఎన్నో ఆపరేషన్లు చేశామన్నారు. నక్సలిజం మూలాలను సమూలంగా పెకలిస్తామని స్పష్టం చేశారు.పటేల్ అభిప్రాయాలను నెహ్రూ గౌరవించలేదని మోదీ పేర్కొన్నారు. పటేల్, అంబేద్కర్ ను కాంగ్రెస్ అవమానించిందని ప్రధాని స్పష్టం చేశారు. పటేల్ దూరదృష్టిని కాంగ్రెస్ మరచిపోయిందని సూచించారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్ల కాశ్మీర్ లో కొంతభాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించిందని ప్రధాని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ చెప్పారు. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహిస్తామని ప్రధాని వెల్లడించారు. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉందని మోదీ అన్నారు. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని ప్రధాని ప్రజలకు పిలుపునిచ్చారు. కాశ్మీర్ మొత్తాన్ని భారత్ లో కలపాలని పటేల్ ఆకాంక్షించారని, వల్లాభాయ్ పటేల్ ఆంకాంక్షలను నెహ్రూ గౌరవించలేదని చెప్పారు. కాశ్మీర్ కు ప్రత్యేక రాజ్యాంగం, జెండాను ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ బలహీన విధానాల వల్ల కాశ్మీర్ కొంత ఆక్రమణకు గురైందన్నారు. పాక్ ఆక్రమణ వల్ల కాశ్మీర్, దేశంలో అశాంతి నెలకుందని ప్రధాని సూచించారు. ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ పెంచి పోషిందని ఆయన పునరుద్ఘాటించారు. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచిందని ధ్వజమెత్తారు. 'పటేల్ ఆకాంక్షను కాంగ్రెస్ గౌరవించలేదు.. మేము గౌరవించాం' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

# జాప్యం వద్దు

**మొదటి పేజీ తరువాయి**

పక్కాగా పాటించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా.. రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని చంద్రబాబు సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని... ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు.

**రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు**

రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది రైతు లకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలని అధికారులకు సూచించారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఫైనాన్స్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంటపొలాలను కాపాడాలి

**శాటిలైట్ చిత్రాలతో నీట మునిగిన పొలాలను గుర్తించి 24 గంటల్లో పూర్తి కార్యాచరణ**
**ఆస్తి నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించండి**
**తుఫాన్ విధుల్లో ప్రతిభ చూపిన 100 మందికి సన్మానం**
**టెలి కాన్ఫరెన్స్‌లో అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం**

అమరావతి, అక్టోబర్ 31 (మనసులో మాట ) : మొంథా తుఫాన్‌తో రైతులు నష్టపోకుండా రాష్ట్రంలో నీట మునిగిన పంట పొలాలను యుద్ధప్రాతిపదికన కాపాడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఎక్కడెక్కడ పొలాలు నీట మునిగాయో గుర్తించి శనివారం కల్లా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం స్పష్టం చేశారు. నియోజకవర్గం వారీగా శాటిలైట్ చిత్రాలను విడుదల చేసి... ఎక్కడైతే నీళ్లు నిలిచిపోయాయో అక్కడకి స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా క్షేత్ర స్థాయిలో ఫలితాలు రాబట్టాలని సీఎం సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు తీసుకుని... పంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా తగు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కన్నా ఎక్కువగా 60 శాతం మేర బాపట్ల జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాల్లో నీరు నిలిచిపోయిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బాపట్ల జిల్లాలో మాత్రం ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని విన్నవించారు.

కేంద్రాన్ని తక్షణ సాయం కోరండి

మొంథా తుఫాన్‌తో రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికి వెనువెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలన్నారు. తుది నివేదిక సమర్పించేలోగా తక్షణ సాయం అందించేలా కేంద్రాన్ని



కోరాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే కృష్ణా నదిలో ప్రస్తుతం కొనసాగుతున్న నీటి నిల్వల వివరాల గురించి ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయితే కృష్ణాలో వరద ఉధృతి తగ్గిందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. అలాగే మొంథా తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు సుమారు 100 మందిని గౌరవించుకునేలా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు

# 393 అంబాసిడర్ తో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న సీఎం సీబీఎన్

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను మూడు దశాబ్దాల క్రితం ఉపయోగించిన అంబాసిడర్ కారును పరిశీలించి, ఆ కారుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 393 నెంబరుతో ఉండే ఈ అంబాసిడర్ కారు చంద్రబాబు నాయుడు సొంత వాహనం. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 393 నెంబర్ ఉన్న అంబాసిడర్ కాన్వాయిలో ముఖ్యమంత్రి రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించేవారు. 393 అంబాసిడర్ అంటేనే సీబీఎన్ బ్రాండ్ కార్ అనేలా ఈ కారు గుర్తింపు పొందింది. ప్రస్తుతం నాలుగోసారి సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు...

భద్రతా పరంగా ఆధునిక వాహనాలు వినియోగిస్తున్నా... తన సొంత కారు అయిన నాటి అంబాసిడర్ ను మాత్రం అపురూపంగానే చూసుకుంటున్నారు. ఇప్పటి వరకు హైదరాబాదులో ఉన్న ఈ కారును అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇకపై ఉంచనున్నారు. పార్టీ కార్యాలయానికి వచ్చి... తిరిగి వెళ్తున్న సమయంలో ఆనాడు తాను వాడిన అంబాసిడర్ కారును చంద్రబాబు పరిశీలించి... ఆ కారులో తన ప్రయాణ స్మృతులను గుర్తు చేసుకున్నారు.



# ఆ కిడ్నాపర్ నాకూ మెసేజ్ చేశాడు

**పిల్లల నిర్బంధం ఘటనపై నటి సంచలన పోస్ట్**

**ముంబయి,అక్టోబర్ 31 (మనసులోమాట)** మహారాష్ట్ర రాజధాని ముంబయిలోని ఓ యాక్టింగ్ స్టూడియోలో పట్టపగలే చిన్నారులను నిర్బంధిం చడం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన )పై తాజాగా మరాఠీ నటి రుచితా విజయ్ జాదవ్ స్పందిస్తూ సంచలన విషయాలు వెల్లడించారు. పిల్లలను బంధించడానికి రెండ్రోజుల ముందు తాను కూడా ఆ కిడ్నాపర్ రోహిత్ ఆర్యను కలవాల్సి ఉందని ఆమె తెలిపారు. అతడి బారిన పడకుండా తాను త్రుటిలో తప్పించుకున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్‌స్టాలో సుదీర్ఘ పోస్ట్ చేశారు."కొద్ది రోజుల క్రితం రోహిత్ ఆర్య అనే వ్యక్తి ప్రొడ్యూసర్‌గా నాకు పరిచయమయ్యాడు. ఓ ఫిల్మ్ ప్రాజెక్ట్ గురించి మాట్లాడా లన్నాడు. బంధించడం నేపథ్యంలో సినిమా తీయనున్నట్లు చెప్పాడు. దీంతో కథ వినేందుకు నేను అంగీకరించా. అక్టోబరు 23న అతడు నాకు మెసేజ్ చేసి కథ చెప్పేందుకు అపాయింట్‌మెంట్ కావాలని అడిగాడు. అక్టోబరు 28న కలుస్తానని చెప్పా. అక్టోబరు 27న పవయీ ప్రాంతంలోని తన ఆర్‌ఏ స్టూడియో అడ్రసు, లొకేషన్‌ను నాకు షేర్ చేశాడు."అయితే, కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ మీటింగ్‌ను నేను చివరి నిమిషంలో రద్దు చేసుకున్నా. ఈ ఉదయం నేను మీడియాలో అతడి గురించి వార్త చూడగానే వణికిపోయా. రెండు రోజుల క్రితం నేను కలవాల్సిన అదే వ్యక్తి.. ఇలా పిల్లలను బంధించాడని తెలిసి షాక్ అయ్యా. ఆ రోజు ఏదో శక్తి నన్ను కాపాడినట్లు అనిపిస్తోంది. అతడి బారిన పడకుండా నన్ను కాపాడిన భగవంతుడికి, మా కుటుంబసభ్యులకు ఎప్పటికీ రుణపడి ఉంటా. ఈ ఘటనతో



నేనో విషయం తెలుసుకున్నా. కొత్త వ్యక్తులతో పరిచయాలు పెంచుకునేందుకు ముందు మనం చాలా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి. మీరు ఎక్కడికి వెళ్తున్నారు? ఏం చేస్తున్నారనే విషయాలను కుటుంబసభ్యులతో పంచుకోండి" అని నటి రుచితా జాదవ్ రాసుకొచ్చారపవయీ ప్రాంతంలోని ఆర్‌ఏ స్టూడియోలో గురువారం మధ్యాహ్నం ఆడిషన్స్ కోసం వచ్చిన పిల్లలను రోహిత్ ఆర్య (50) బంధించాడు. సమాచారం అందుకొన్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకోగా, అదే సమయంలో రోహిత్ సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియో విడుదల చేశాడు. చర్చల కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో పోలీసులు మొదటి అంతస్తులోని మరుగుదొడ్డి మార్గంలో నుంచి స్టూడియో లోపలికి ప్రవేశించి బందీలుగా ఉన్న పిల్లలను రక్షించారు. అది చూసిన రోహిత్ ఎయిర్‌గన్‌తో పిల్లలకు హాని తలపెట్టబోగా పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో అతడు మరణించాడు.

# అంత బాధ అవసరం లేదు.. కోర్టుకు వచ్చేయండి'

**సుప్రీం ఘాటు వ్యాఖ్యలు**

**దిల్లీ,అక్టోబర్ 31 (మనసులోమాట)** వీధి కుక్కల కేసులో రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై శుక్రవారం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది కోర్టు తీర్పును గౌరవించడం లేదంటూ అసహనం వ్యక్తంచేసింది. ఈ కేసులో నవంబర్ 3న కోర్టు ముందు వర్చువల్‌గా హాజరయ్యేందుకు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు అనుమతి కోరగా నిరాకరించింది"అధికారులు కోర్టు ఆదేశాలు పట్టించుకోకుండా నిద్ర పోతున్నారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా వారు అఫిడవిట్లు ఎందుకు దాఖలు చేయలేదో వ్యక్తిగతంగా వచ్చి వివరించాలి. కోర్టు సమయం ఇచ్చినా ఎలాంటి చర్యలు లేకపోవడం దురదృష్టకరం" అని సుప్రీం ధర్మాసనం తీవ్రంగా మందలించింది తమ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయని వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని బిహార్ ప్రధాన కార్యదర్శి నుంచి వచ్చిన అభ్యర్థనను తోసిపుచ్చింది. "రాష్ట్రంలో అంతా ఎన్నికల సంఘం చూసుకుంటుంది. మీరు చింతించకండి. కోర్టుకు రండి" అని తేల్చిచెప్పింఅసలు ఏం జరిగిందంటే..? వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వచ్చిన వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆగస్టు 11న ఆదేశించింది. దానిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఆ నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్



ఎన్.వి.అంజరియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఆ కేసును విచారించింది. ఆ సందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడినుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంటూ.. ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించింది. ఈ క్రమంలోనే ఆ ఆదేశాల అమలుపై తీసుకుంటున్న చర్యలను తెలియజేసేలా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది అయితే తెలంగాణ, పశ్చిమబెంగాల్, దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మాత్రమే వాటిని దాఖలు చేశాయి. అలాగే ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వుల తర్వాత కూడా వీధి కుక్కల దాడులు నమోదవుతుండటాన్ని గత విచారణలో తీవ్రంగా పరిగణించింది. ఆ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు వ్యక్తిగతంగా న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశించింది. తాజాగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరగా ఆ అభ్యర్థనను తోసిపుచ్చింది.

# సెక్స్ కుంభకోణంలో పేరు.. సోదరుడిని ఇంటి నుంచి బలవంతంగా గెంటేసిన బ్రిటన్ రాజు

**అమెరికా,అక్టోబర్ 31 (మనసులోమాట)** అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం కేసు పత్రాల్లో ప్రముఖ రాజకీయ నాయకులు, ధనవంతులతో పాటు బ్రిటన్ యువరాజు ఆండ్రూ పేరు కూడా బయటకొచ్చిన సంగతి తెలిసిందే. దీంతో తనకున్న రాయల్ టైటిల్‌ను ఇటీవల ఆండ్రూ వదులుకున్నారు. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బ్రిటన్ రాజు చార్లెస్ తన సోదరిడిపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఆండ్రూకు ఉన్న బిరుదులన్నింటినీ తొలగించడంతో పాటు ఆయన్ను బలవంతంగా ఇంటి నుంచి పంపించేసినట్లు తెలుస్తోంది. బకింగ్‌హామ్ ప్యాలెస్ ఈ విషయాన్ని ఓ ప్రకటనలో పేర్కొందివంగత రాణి ఎలిజబెత్ రెండో కుమారుడు, చార్లెస్ తమ్ముడు ఆండ్రూ. జెఫ్రీ ఎప్‌స్టైన్ సెక్స్ కుంభకోణం కేసు పత్రాల్లో పేరు వెలువడినప్పటి నుంచి ఆండ్రూ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇటీవల తన రాయల్ టైటిల్ 'డ్యూక్ ఆఫ్ యార్క్'ను వదులుకున్నారు. ఈ



క్రమంలోనే ప్రిన్స్ ఆండ్రూకు ఉన్న అన్ని రాజ బిరుదులు, గౌరవాలు, అధికారాలను రాజు చార్లెస్ తొలగించారని బకింగ్‌హామ్ ప్యాలెస్ పేర్కొంది. ఆయన ప్రస్తుతం లీజుకు తీసుకుని ఉంటున్న లండన్‌లోని విండ్సర్ ఎస్టేట్‌ను కూడా ఖాళీ చేయాలని అధికారిక నోటీసులు పంపినట్లు వెల్లడించింది. దీంతో ఆండ్రూ తూర్పు ఇంగ్లాండ్‌లోని సాండ్రిగ్‌హామ్ ప్రైవేటు ఎస్టేట్‌లోకి మారతారని తెలిపింది. తనపై వచ్చిన ఆరోపణలను ఆండ్రూ పలుమార్లు తిరస్కరించిన విషయాన్ని కూడా ప్రస్తావించింది. అయినా ఈ చర్యలు అనివార్యమని రాజు భావిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా రాజు చార్లెస్, రాణి కెమిల్లా కుంభకోణంలోని బాధితుల వైపే ఉంటారని స్పష్టం చేసిఎప్‌స్టైన్ సెక్స్ కుంభకోణం అగ్రరాజ్యాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. అమెరికాకు చెందిన వర్జీనియా గ్రిఫీ అనే బాధితురాలు ప్రిన్స్ ఆండ్రూపై లైంగిక ఆరోపణలు చేసింది. 17 ఏళ్ల వయసులో యువరాజు తనను మూడుసార్లు అనుభవించాడని ఆమె పేర్కొంది. అయితే, ఈ ఆరోపణలను ఆండ్రూ ఎప్పటికప్పుడు తిరస్కరిస్తూ వచ్చాడు. ఇటీవల గ్రిఫీ రాసిన 'నోబడీస్ గర్ల్' (%చీశీఏశీ‌ఎ%'%ం +అతీశ్రీ%) అనే పుస్తకం విడుదల నేపథ్యంలో ఆండ్రూ పేరు మరోసారి చర్చకు వచ్చింది. ఈ క్రమంలోనే తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి.

# హాలోవీన్ వీకెండ్.. మిషిగన్‌లో హింసాత్మక దాడులకు కుట్ర?

**అమెరికా,అక్టోబర్ 31 (మనసులోమాట)** అమెరికాలో హాలోవీన్ వీకెండ్ సందర్భంగా మిషిగన్‌లో హింసాత్మక దాడులకు కుట్ర పన్నారనే వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి పలువురు అనుమానితులను అరెస్టు చేసినట్లు అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్, భారత సంతతి నేత కాశ్ పటేల్ వెల్లడించారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్న ఆయన.. ఈ సందర్భంగా ఎఫ్‌బీఐ సిబ్బందిని అభినందించారు. పూర్తి అప్రమత్తతతో ఉంటూ దేశ రక్షణలో నిమగ్నమయ్యారని ప్రశంసించారు. మరోవైపు నగరంలో ఎఫ్‌బీఐ ఆపరేషన్ కొనసాగిస్తున్న విషయం తెలుసని మిషిగన్‌లోని డియర్‌బోర్న్ పోలీసులు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతానికి నగర ప్రజలకు ఎటువంటి ముప్పు లేదని స్పష్టం చేశారు.హాలోవీన్ వేడుకలను అమెరికా సహా అనేక దేశాల్లో అక్టోబర్ 31 ఘనంగా చేసుకుంటారు. గుమ్మడి కాయలను రకరకాల ఆకృతుల్లో అలంకరించి, స్నేహితులు, బంధువులంతా విందూ వినోదాలతో ఆనందంగా గడుపుతారు. దెయ్యాలు, రాక్షసుల దుస్తులు ధరించి ఇతరులను భయపెట్టే ప్రయత్నం చేస్తారు. కాస్ట్యూమ్స్, డెకరేషన్స్, క్యాండీల కోసం అమెరికన్లు ఈసారి 13 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టే అవకాశం ఉందని అంచనా. అయితే, వివిధ దేశాలపై ట్రంప్ విధించిన భారీ సుంకాలతో వీటి ధరలు భారీగా పెరిగినట్లు తెలుస్తోంది.



# కేజ్రీవాల్‌కు మరో శీష్ మహల్: ఫొటో షేర్ చేసిన భాజపా

**దిల్లీ అక్టోబర్ 31 (మనసులోమాట)** అసెంబ్లీ ఎన్నికల వేళ వినిపించిన 'శీష్ మహల్' పదం మరోసారి వార్తల్లోకి వచ్చింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ (కు చండీగఢ్‌లో లగ్జరీ భవనం కేటాయించినట్లు తాజాగా భాజపా ఆరోపణలు చేసింది. ఆ భవనం ఫొటో షేర్ చేసి విమర్శలు చేసింది."కామన్ మ్యాన్‌గా ప్రచారం చేసుకున్న వ్యక్తికి సంబంధించి మరో శీష్ మహల్ ఇది. దిల్లీలోని మహల్ నుంచి ఖాళీ చేసిన తర్వాత.. పంజాబ్ సూపర్ సీఎంగా చలామణి అవుతోన్న అరవింద్ కేజ్రీవాల్ కోసం మరో విలాస భవనాన్ని నిర్మించారు. చండీగఢ్ సెక్టార్2లో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 7 స్టార్ భవనం కేజ్రీవాల్‌కు కేటాయించారు" అని భవనం చిత్రాన్ని భాజపా షేర్ చేసింది. ఈ ఫొటోను ముందుగా ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ ఎంపీ స్వాతీ మాలీవాల్ నెట్టింట్లో పంచుకున్నారు. ఆమె కొంతకాలంగా సొంతపార్టీపై విమర్శలు చేస్తోన్న సంగతి తెలిసిందేఇదిలా ఉంటే.. దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా భాజపా పేర్కొంది. రూ.45 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7- స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ



అంటూ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ కూడా దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీశాయి. భాజపాకు విజయాన్ని కట్టబెట్టాయి.

# డిప్యూటీ సీఎం సంచలన కామెంట్స్.. ఎంపీ తేజస్వీ సూర్య.. ఓ వేస్ట్ మెటీరియల్

**బెంగళూరు,అక్టోబర్ 31 (మనసులోమాట)** ఎంపీ తేజస్వీ సూర్యఇంకా చిన్నపిల్లోడని, అనుభవం లేదని, అతను ఓ వేస్ట్ మెటీరియల్ అంటూ డీసీఎం డీకే శివకు మార్‌మండిపడ్డారు. శుక్రవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ.. నగరంలో సొరంగ మార్గం నిర్మించరాద నేందుకు తేజస్వీ ఎవరని ప్రశ్నించారు. దేశంలోనే కాదు ప్రపంచంలోనే సొరంగ మార్గాలు వద్దనే రీతిలో మాట్లాడతారన్నారు. కేంద్రమంత్రి అయినప్పుడు లోక్‌సభలో తీర్మానం చేయాల్సింది అంటూ మండిపడ్డారుటన్నెల్‌రోడ్డు ప్రాజెక్టును నిపుణుల అభిప్రాయం ప్రకారం చేయాల్సి ఉండేది కదా అనే మీడియా ప్రశ్నకు సమాధానంగా ఏదో ఎంపీ కదా అంటూ గౌరవం ఇచ్చి మాట్లాడే అవకాశం ఇస్తే ఏదేదో మాట్లాడతారన్నారు. తేజస్వీకు ప్రపంచ ఎలా ఉందనేది తెలియదంట అని మండిపడ్డారు. తాను యువకుడిగా ఉన్నప్పుడు కారు లేదంటే పెళ్ళికి అమ్మాయిని ఇచ్చేవారు కాదని చెప్పానని అదే అంశాన్ని ప్రస్తావిస్తారన్నారు. తేజస్వీతో పాటు కుటుంబం బస్సు, మెట్రోలో ప్రయాణిస్తారా అంటూ ప్రశ్నించారపబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలలోనే బీజేపీ వారంతా తిరగమనండి.. ఎవరు వద్దని చెప్పరన్నారు. బెంగళూరులో 1.30 కోట్ల మంది జనాభా ఉన్నారని ఏటా వలస వచ్చేవారు పెరుగుతూనే ఉన్నారన్నారు. రాష్ట్రానికి మెట్రో తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. కాగా ఎంపీ తేజస్వీ సూర్య మాట్లాడుతూ 1800 కార్లు తిరిగేందుకు రూ.43వేల కోట్లు ఖర్చు పెట్టడం సాధ్యమా అని ప్రశ్నించారు. వేలకోట్లతో 18



కిలోమీటర్ల సొరంగ మార్గం ప్రయోజనకరమైన ప్రాజెక్టు అవుతుందా అని ప్రశ్నించారు. మెట్రో, సబ్ అర్బన్ రైళ్ళ సంఖ్యను పెంచాల్సి ఉందని వివరించారు. ప్రజా సంక్షేమం కొరకే ప్రభుత్వం పని చేస్తోందని, ప్రతిపక్షాలు విమర్శించడం తగదన్నారు.

# చెత్త బుట్టలో కన్పించిన 'రూ.కోట్లు'.. కట్ చేస్తే..

**గుజరాత్ ,అక్టోబర్ 31 (మనసులోమాట)** గుజరాత్ లోని ఓ వ్యక్తికి అనూహ్యంగా అదృష్టం వరించింది. రూ.కోట్లు విలువ చేసే షేర్ మార్కెట్‌కు సంబంధించిన పత్రాలు అతని తాతగారి ఇంట్లోని చెత్త బుట్టలో దొరికాయి. అయితే, అదికాస్త కుటుంబంలో వివా దానికి దారితీసిందిఅసలేం జరిగిందంటే.. చనిపోయిన తన తాత సాప్జీ పటేల్ ఇంటికి ఆ వ్యక్తి వెళ్లాడు. ఉనా గ్రామంలో ఉన్న ఆ ఇంటిని శుభ్రం చేస్తుండగా.. ఇంట్లో ఉన్న ఓ చెత్త బుట్టలో షేర్ మార్కెట్‌కు చెందిన పత్రాలు లభ్యమయ్యాయి. వాటి విలువ దాదాపు రూ.2.5 కోట్లు. దీంతో తాను కోటీశ్వరుడిని అయిపోయాననుకుని సంబరపడిపోయాడు. కానీ, ఆ ఆనందం అతనికి ఎంతోసేపు నిలవలేదు. ఆ షేర్లపై అతడితో పాటు అతని తండ్రికి కూడా హక్కులు ఉన్నాయని తెలిసింది. వీటికి తాను వారసుడినంటే.. తానంటూ వాదించుకున్నారు. దీంతో ఇది కాస్తా కుటుంబంలో వివాదానికి దారితీసిందిసాప్జీ పటేల్.. దయ్యూలోని ఓ హోటల్‌లో వెయిటర్‌గా పనిచేశారు. దీనికి ముందు ఆ హోటల్ యజమానికి చెందిన బంగ్లాలో హౌస్‌కీపర్‌గా ఉన్నారు. రైతు అయిన పటేల్ తండ్రికి ఉనాలో ఓ ఇల్లు ఉంది. పటేల్ చనిపోయే



ముందు.. ఆస్తి మొత్తానికి తన మనవడే వారసుడని పేర్కొన్నారు. కానీ, ఈ షేర్ మార్కెట్ పత్రాలపై హక్కును మనవడితో పాటు కుమారుడికి కూడా చెందేలా రాశారు. దీంతో తానే అసలైన వారసుడినని, షేర్ల విలువ మొత్తం తనకే దక్కుతుందని పటేల్ కుమారుడు వాదిస్తున్నాడు. అయితే, మనవడు ఇందుకు నిరాకరించాడు. ప్రస్తుతం ఈ వివాదం కాస్త కోర్టు వరకు చేరింది. గుజరాత్ హైకోర్టు నవంబరు 3న దీనిపై విచారణ చేపట్టే అవకాశం ఉంది.


# చైనాపై 10శాతం సుంకాలు తగ్గింపు

**వాషింగ్టన్/ బీజింగ్, అక్టోబర్ 31 (మనసులోమాట)** అమెరికా మధ్య వాణిజ్యపరమైన ఉద్రి క్తతలు కొనసాగుతోన్న వేళ ఇరు దేశాల అధినేతలు డొనాల్డ్ ట్రంప్, జీ జిన్‌పింగ్ భేటీ యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. దక్షిణ కొరియాలోని బూసాన్ అంతర్జాతీయ విమానాశ్రయం వేదికగా గురువారం ఉదయం వీరిద్దరూ భేటీ అయ్యారు. దాదా పు రెండు గంటలపాటు ద్వైపాక్షిక చర్చలు సాగించారు. భేటీ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ముందుగా జీ జిన్‌పింగ్‌పై ప్రశంసల వర్షం కురిపించారజిన్‌పింగ్ గొప్పనేత అని, ఆయనకు 10కి 12 మార్కులు ఇస్తానని కితాబునిచ్చారు. అనంతరం చైనాపై అమెరికా 10శాతం మేర సుంకాలు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఫెంటనిల్ తయారీలో వాడే ముడిఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసేందుకు జీ జిన్‌పింగ్ అంగీకరించారని, దీంతో తాము 20శాతం ఫెంటనిల్ సుంకాన్ని 10శాతానికి తగ్గించినట్లు స్పష్టం చేశారు. చైనా అరుదైన ఖనిజాలను అమెరికాకు ఎగమతి చేస్తే, తాము ఎదుర్కొంటున్న సమస్యకూ పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారఅలాగే అమెరికా నుంచి సోయాబి న్‌ను దిగమతి చేసుకునేందుకూ జీ జిన్‌పింగ్ అంగీకరించారని వెల్లడించారు. ఉక్రెయిన్ -రష్యా యుద్ధాన్ని ఆపేందుకు చైనా కూడా త మతో కలిసి వచ్చేందుకు అంగీకరించిందని తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో తాను చైనాలో పర్యటిస్తానని వెల్లడించారు. ఆ త ర్వాత వీలు చూసుకుని జిన్‌పింగ్ కూడా అమెరికాకు వస్తారని అన్నారు. ట్రంప్ తాజా నిర్ణయంతో చైనాపై అమెరికా విధిస్తున్న సుంకం 57శాతం ఉండగా, అది కాస్త 47శాతానికి దిగి రానుంది. అరుదైన ఖనిజాల ఎగుమతి అంశంలోనే గతంలో ట్రంప్ చైనా పై 100శాతం సుంకాలు విధిస్తామని హెచ్చరించిన సంగతి తెలిసిందే. అమెరికా జరిగిన తాజా ఒప్పందంతో ఇక చైనాకు ఊరట ల భించినట్లయింది. ట్రంప్



త్వరలోనే చైనాతో మరిన్ని వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటారనే చర్చ అంతర్జాతీయంగా మొదలైంఎయిర్‌పోర్టులోనే ఎందుకు..జీ జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీకి దక్షిణకొరియాలోని బూసాన్ అంతర్జాతీయ ఎయిర్ పోర్టు వేదికైందంటే.. ట్రంప్ బుధవారమే దక్షిణకొరియా నుంచి తిరిగి అమెరికా వెళ్లిపోవాల్సింది. అంతకంటే ముందే ఆయన జీ జిన్‌పింగ్‌తో భేటీ కావాలని ఆయన భావించారు. కానీ, సమయాభావం కారణంగా అది సాధ్యపడలేదు. చివరి నిమిషంలో వీరిద్దరూ భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. దీంతో గురువారం ఉదయం ఎయిర్‌పోర్టులోనే రెండు గంటల పాటు భేటీ అయ్యారు.

# బీహార్ బరిలో 'సింగం'.. పోటీలో మాజీ ఐపీఎస్‌లు



**బీహార్ అమెరికా,అక్టోబర్ 31 (మనసులోమాట)** అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ నేతల వారసులే కాకుండా పలు రంగాల్లో రాణిస్తున్న అనేక మంది పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు మాజీ పోలీస్ అధికారలూ బరిలో నిలుస్తున్నారు. వీరిలో ఫైర్‌బ్రాండ్‌గా పేరొందిన మాజీ ఐపీఎస్ శివదీప్ లాండే, ఆనంద్ మిశ్రాలతోపాటు మాజీ డీజీపీ ఆర్కే మిశ్రా, డిప్యూటీ ఎస్పీ అఖిలేశ్వర్ ప్రసాద్ తదితరులు పోటీలో ఉన్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో పోటీ ఆసక్తిగా మారింది.బిహార్ మాజీ ఐపీఎస్, పోలీస్ శాఖలో 'సింగం'గా పేరొందిన శివదీప్ వామనరావ్ లాండే (49).. జమాల్‌పూర్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మహారాష్ట్ర విదర్భలోని అకోలా ఆయన స్వస్థలం. 2006 బ్యాచ్‌కు చెందిన ఆయన 2024లో ఐపీఎస్‌కు రాజీనామా చేశారు. పూర్ణియా, తిర్హుట్, ముంగేర్, అరారియాలో పనిచేశారు. పట్నా ఎస్పీగా పనిచేసిన సమయంలో వీధి రౌడీల విషయంలో కఠినంగా వ్యవహరించి స్థానికంగా పాపులర్ అయ్యారుబిహార్‌లోని భోజ్‌పుర్ జిల్లాకు చెందిన మాజీ ఐపీఎస్ ఆనంద్ మిశ్రా అస్సాం కేడర్ ఐపీఎస్ అధికారి. అక్కడ అనేక హోదాల్లో పనిచేసిన ఆయనకు ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పేరుంది. నాగావ్ జిల్లాలో పనిచేసిన సమయంలో డ్రగ్‌మాఫియా, క్రిమినల్ గ్యాంగ్‌లపై ఉక్కుపా దం మోపారు. పోలీస్‌శాఖలో అత్యుత్తమ సేవలకు గాను పలు పతకాలు అందుకున్నారు. కొంతకాలం క్రితం ఐపీఎ స్‌కు రాజీనామా చేసిన ఆయన.. గత లోక్‌సభ ఎన్నికల్లో భాజపా నుంచి టికెట్ ఆశించి భంగపడ్డారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత పీకే నేతృత్వంలోని చేరి ప్రస్తుతం బక్సర్ స్థానం నుంచి బరిలో దిగుతున్నారువీరితోపాటు పలువురు మాజీ పోలీసు అధికారులు అసెంబ్లీ ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. మాజీ డీజీపీ ఆర్కే మిశ్రా జన్‌సురాజ్ పార్టీ తరఫున దర్భంగా నుంచి పోటీ చేస్తున్నారు. గతంలో భాగల్‌పుర్ అల్లర్లను నియంత్రించ డంలో కీలక పాత్ర పోషించారు. మాజీ ఐపీఎస్ (ఏడీజీపీ స్థాయి అధికారి) జయ్ ప్రకాశ్ సింగ్ కూడా జన్‌సురాజ్ తరఫున చాప్రా నుంచి పోటీ చేస్తున్నారు. మాజీ పోలీస్ అఖిలేశ్వర్ ప్రసాద్ కూడా నర్పంత్‌గంజ్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గతంలో ఈయన డిప్యూటీ ఎస్పీ హోదాలో పనిచేశారు.

# 1500 మందికి పైగా పర్యాటకులను రక్షించిన నేపాల్ ఆర్మీ




**ఖాట్మాండు, అక్టోబర్ 31 (మనసులోమాట)** భారీ హిమపాతం కారణంగా మనాం గ్‌లో చిక్కుకుపోయిన 1500మందికి పైగా పర్యాటకులను రక్షించినట్లు నేపాల్ భద్రతా దళం పేర్కొంది. 4,919 మీటర్ల ఎత్తులో టిలిచో సరస్సువైపు ట్రెక్కింగ్‌కి వెళుతున్న పర్యాటకులు.. అననుకూల వాతావరణంతో బేస్ క్యాంప్ చేరుకునేందుకు వెనుతిరిగినట్లు నేపాల్ ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది. మనాంగ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 200మందికి పైగా విదేశీ పర్యాటకులు సహా సుమారు 1500 మంది చిక్కుకుపోయారని, న్యూబైరవిడల్ గుల్మ్ నుండి మోహరించిన సహాయక బృందం, నేపాల్ పోలీ సులు,స్థానికుల సహాయంతో సురక్షిత ప్రాంతానికి చేర్చినట్లు సోషల్‌మీడియా సుమారు వెయ్యిమంది పర్యాటకులు ఖం గ్సర్‌కు చేరుకున్నారని నిస్యాంగ్ గ్రామీణ మునిసిపాలిటీ తెలిపింది. ఇది టిలిచో సరస్సు ముందు ఉన్న చివరి స్థావ రమని పేర్కొంది. మంచు తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ట్రెక్కింగ్‌ను కూడా రద్దు చేసుకోవాలని హెచ్చరికలు జారీ చేసినట్లు మనాంగ్ జిల్లా యంత్రాంగం తెలిపింది.గత రెండు రోజుల్లో సుమారు 800 నుండి 900మంది పర్యాటకులు టిలిచో బేస్ క్యాంప్ నుండి వెనక్కి మళ్లినట్లు స్థానిక అధికారులు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## కులగణనతో సామాజిక న్యాయం

జనగణన ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు దిక్సూచిగా పనిచేస్తుంది. ప్రజాస్వామ్య దేశాల్లో సామాన్యుని సాధికారిత, యువజ న సాధికారిత, మహిళా సాధికారిత సాధనకు జనగణన కీలకమైన సమాచారాన్ని సమకూరుస్తుంది. భారత దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బృహత్తర కార్యక్రమమైన 'జనగణన'ను నిర్వహిస్తారు. 2021లో జరగాల్సిన జనగణన పదే పదే వాయిదా పడుతూ వస్తోంది.దీనికి తోడు కొవిడ్ మహమ్మారి తోడవ్వడంతో ఎప్పు డో జరగాల్సిన జనగణన భారత్‌లో వాయిదాల పర్వం పేరుతో మరుగున పడు తూ వస్తుంది. అయితే అమెరికా, చైనా, బ్రిటన్, బంగ్లాదేశ్, నేపాల్ లాంటి దేశాలు మాత్రం కొవిడ్ మహమ్మారికి భయపడకుండా తమ జనగణన కార్యక్రమాన్ని పూ ర్తి చేశాయిఅంతేకాదు జనగణన ప్రక్రియ కు తగ్గట్టుగా అభివృద్ధి ప్రణాళికలను అ మలు చేస్తూ ముందుకు సాగుతున్నా యి. మరి భారత్‌లో చేపట్టాల్సిన జనగణన వాయిదాల పర్వం కొనసాగుతుండడంపై స్వచ్ఛంధ సంస్థలు, పౌర సమాజం ఆందో ళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా జనగణనను పూర్తి చేయాలని తెస్తున్న ఒత్తిళ్ల ను కేంద్రం పెడచెవిన పెట్టడం శోచనీయంపోరాటాలు వృథ'మేమెంతో ఎంతో.. మా వాటా అంత' అన్న నినాదంతో బీసీ వర్గాలు చేస్తున్న పోరాటాలు దేశ వ్యాప్తంగా రాజ్యాధికారంలో బలహీన వర్గాల వాటా కోసం చే స్తున్న పోరాటాలు,ఉద్యమాలు ఉధృతంగా సాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగి సే దాకా వెనకబడిన వర్గాల కుల గణన వాయిదా వేయాలని ప్రభుత్వం భావించడమే జనగణన అసాధారణ జాప్యానికి కారణమనే వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయికులగణన చేయకపోవడం వల్ల జనగణన ఆలస్యమవుతుందని సా మాజిక రాజకీయ వేత్తలు తమ అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారత్‌లో ఇప్పటివరకు జరిగిన సంక్షేమాభివృద్ధికి సంబంధించి అన్ని వర్గా ల ప్రజలకు సరైన రీతిలో, ఆశించిన స్థాయిలో అభివృద్ధి ఫలాలు సమకూరదలేదనే అంశాలు బయటపడతాయన్న ఆం దోళనే జనగణన వాయిదాకు కారణం కా వొచ్చనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయిప్రభుత్వం జనగణన కార్య క్రమాన్ని వాయిదా వేయడం వల్ల దేశం లో పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, వలసలు, ఆకలి చావులు, లింగవి వక్ష, బాలకార్మికుల వ్యవస్థ, గ్రామీణ పట్టణాల మధ్య వ్యత్యాసాలు, విద్యా, వైద్య సౌకర్యాలు, అవస్థాపన సౌకర్యాలు, ప్రాంతీయ అసమానతల వ్యాప్తిని తీవ్రతను అంచనా వేయలేక పోవడం వల్ల దేశ అభివృద్ధి మందగిస్తూ వస్తున్నదెబ్బతిన్న లింగ నిష్పతిజనగణన సమాచారం ఆధారంగా కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ నిధులు, ఇ తర వనరుల కేటాయింపు నియోజక వర్గా ల పద్దుల నిర్ణయంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం, అభివృధి ప్రణాళికల రూపకల్పన, ఆర్థిక వికేంద్రీకరణ, స్థానిక సంస్థల సాధికారిత, సహజవనరుల వినియోగం కేటాయింపులకు సంబంధించిన పంపిణీ ఏ విధంగా జరుగుతుందనే సమాచారం క్లుప్తంగా తెలుస్తుంది.గ్రామ, పట్టణ, మున్సిపల్ వార్డ్ స్థాయిలో విద్య, వైద్య, తాగు నీరు, రవా ణా, రోడ్లు మౌలిక సదుపాయాలకు సం బంధించిన సమాచారం జనగణన ద్వారానే తెలుసుకునే అవకాశముంటుం ది. 1990 సంవత్సరంలో భారత్‌లో లింగ నిష్పత్తి దెబ్బతింటుందని జనగణన ద్వారా నే తెలిసింది. అప్పట్లో తల్లి గర్భంలో పెరిగేది ఆడ పిల్ల అని తెలియగానే భ్రూణ హ త్యలు జరిగిన ఘటనలు చాలానే ఉన్నా యిదీనివల్లే 1990 నుంచి 2000వ సంవత్సరం మధ్య స్త్రీ, పురుష లింగ నిష్పత్తిలో అసమానతలు చోటుచేసుకున్నాయి. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆడ శిశువుల హననాన్ని నిషేధించడంతో పాటు 'భేటీ బచావో భేటీ పడావో' వంటి కార్యక్రమాలను తీసుకొచ్చిందిదేశంలో ఆర్థి కంగా, పారిశ్రామికంగా వెనుకబడిన జిల్లాల గుర్తింపు, 'స్వచ్ఛ భారత్' లాంటి కార్యక్రమాలకు జనగణన ప్రేరణగా నిలిచింది. జాతీయ స్థాయిలో ప్రభుత్వ పంపి ణీ వ్యవస్థకు పేదలకు ఉచిత ఆహార పం పిణీ, గ్యాస్ కనెక్షన్, ఆహార భద్రత చట్టానికి జనగణన వల్ల వచ్చిన సమచారం ఎంతగానో ఉపయోగపడిందన్న విషయం గ్రహించాలి90 ఏళ్ల నాటి సమాచారవేజనగణన లాగే కుల గణన ఒక ప్రజాస్వామిక అవసరం. కులగణతో సామాజిక న్యాయం, పంపిణీ న్యాయం సిద్ధిస్తుంది. భారత్‌దేశ జనగణన బ్రిటిష్ వారు పన్ను ల వసూలు కొరకు 1866లో చేశారు. బ్రిటిష్ వారు 1931 వరకు కులాల వారి జనగణన పద్ధతిని కొనసాగించారు. జనాభాలో కుల గణన చివరిసారి బ్రిటిష్ హ యంలోనే జరిగింది. నేటి వరకు భారత ప్ర భుత్వం దగ్గర బ్రిటిష్ వారు చేసిన కుల గణన సమాచారమే అందుబాటులో ఉం డడంతో వెనుకబడిన కులాల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదిదేశంలోని వివిధ రకాల సామాజిక కులాల సంక్షేమం కోసం అమలవుతున్న పథకాలు, రాజ్యాంగ నిర్మాణ అనంతరం అమలు అవుతున్న రిజర్వేషన్స్.. గత 90 యేళ్ల నాటి కులాల సమా చార ప్రాతిపదికనే కావడం ఆలోచించాల్సిన విషయం. హరిజనులు, గిరిజనులకు వారి జనాభా దమాషా ఆధారంగా రిజర్వేషన్స్ అమలు చేయాలన్న రాజ్యాంగ నియ మావళి మాత్రమే అమల్లో ఉంది1931 నాటి జనగణన ప్రకారం బీసీ కులాల జనాభా 62 శాతం ఉన్నట్లు మండల్ కమిషన్ తమ నివేదికలో పేర్కొంది. జనగణన ద్వార దేశ మానవ వనరుల అభివృద్ధి, సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు, మానవాభివృద్ధికి.. దానికి అమలవుతున్న వనరులకు మధ్య సమతుల్యత ఏర్పడే అవకాశముందిదాటవేత ధోరణదేశ వ్యాప్తంగా జనగణనలో కులగణన చేయాలన్న డిమాండ్ ఊపందుకుంది. కుల గణన చేపట్టడానికి జనగణన అంశా ల్లో కులగణన అంశాన్ని అధనంగా చేర్చితే సరిపోతుంది. అనేక పార్టీలు, సామాజిక కుల సంఘాలు.. కుల ఆధారిత జనగణన కోసం ఒత్తిడి తెస్తూనే ఉన్నాయి. 2011 జ నాభా లెక్కల సందర్భంగా కులగణన చే యాలనే బలమైన డిమాండ్ కారణంగా.. 2018లో కులగణన చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుందిఅయితే సుప్రీంకోర్టు ఎదుట మాత్రం కులగణన సమాచా రాన్ని ఇవ్వలేమని, కులగణన వివరాలు బయటకు చెప్పడం వల్ల పాలనా పరమైన చిక్కులు ఉంటాయని కేంద్రం పేర్కొనడం గమనార్హం. ఇది సున్నితమైన అంశమం టూ కులగణన ప్రక్రియను పక్కన బెట్టేసింది. అయితే కులగణన ద్వారా దేశంలో కులతత్వం పెరుగుతుందని, కుల వ్యవస్థ సుస్థిరతకు దోహద పడుతుందనే భావన కలిగే చాన్స్ ఉందంటూ సాకులు చెబుతూ వచ్చిందికేంద్ర ప్రభుత్వ వైఖరి బీసీ వర్గాలకు ఆశనిపాతంగా పరిణమించింది. సా ర్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఆయా నియోజకవర్గాల్లో కులం ఆధారం గా జనాభా, కుల ఓటర్ల ఆధారంగా అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయిస్తున్నారు. మరి ఈ సమయంలో కులతత్వం అడ్డురాదా అ న్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. కులగణనచేస్తేనే కుల వ్యవస్థ బలపడుతుందా? రాజ కీయ పార్టీలు అవలంభిచే దంద్వ వైఖరి స రైనది కాదని చాలా మంది అభిప్రాయకులాల ఆధారంగా జనాభా లెక్కలు జరిగితే రిజర్వేషన్ పరిధి 50 శాతం పైగా పెంచాలన్న డిమాండ్ పెరిగిపోతుంది. విద్య, వైద్య, రాజకీయ రంగాల్లో మరింత ప్రాతినిథ్యం పెంచాలన్న డిమాండ్ పెరుగుతుందన్న అక్కసు కేంద్ర ప్రభుత్వంలో ఉంది. 2020 ప్రకారం దేశ జనాభాలో 10 శాతం దగ్గర 74.3 శాతం సంపద, 40 శాతం జనాభా దగ్గర 22.9 శాతంమరో 50 శాతం జనాభాకు కేవలం 2.8 శాతం సంపద ఉందని తెలిపింది. జనగణనలో కులగణన చేయడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక, ఆర్థిక పంపిణీ న్యాయం సిద్ధించి ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. సకాలంలో జనగణన నిర్వహించి సమాచారా న్ని సేకరించకపోతే పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు ఎండమావులయ్యే ప్రమా దం పొంచి ఉంది.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# నేడు ప్రపంచ పొదుపు దినోత్సవం



మనం నిద్ర లేచిన దగ్గర నుంచి మళ్లీ నిద్రించే వరకూ మనిషి జీవితం ఎలక్ట్రికల్ వస్తువులతో అనుసంధానమై ఉంది. అధునాతన టెక్నాలజీతో ఆఫీసులో ఉండే ఇంట్లోని ఎలక్ట్రికల్ వస్తువుల పనితీరును తెలుసుకోవచ్చు. ఆన్, ఆఫ్‌లు చేయొచ్చు. రిమోట్ టెక్నాలజీతో మనం కూర్చున్న వద్ద నుంచే పక్క గదుల్లోని ఫ్యాన్లు, లైట్లు, కంప్యూటర్లు, ఏసీలు ఇలా అన్నింటినీ ఆపేయొచ్చు. తద్వారా విద్యుత్‌తోపాటుగా డబ్బు కూడా ఆదా అవుతుంది. అక్టోబర్ 31న ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా ఈ కథనంరోజు రోజుకీ పెరుగుతున్న ఎలక్రికల్ వస్తువుల వినియోగంతో నెలాఖరుకి విద్యుత్ బిల్లులు కూడా భారీగానే వస్తున్నాయి. లాప్‌టాప్, సెల్ ఛార్జర్, వాషింగ్ మెషీన్స్, టీవీలు వంటి వాటిని ఉపయోగించి మనకు తెలియకుండా చేసే చిన్న పొరపాట్లతో మొత్తం విద్యుత్ బిల్లుల్లో అదనపు మొత్తం పెరుగుతుంది. సెల్ ఛార్జర్ సగటున రోజుకు 1.3 వాట్ల పవర్‌ను తీసుకుంటుంది. అలా సాకెట్‌కు ఛార్జర్ ఉంచితే పాడైపోయే అవకాశమే కాదు, ఒక్కోసారి పేలిపోయే అవకాశం కూడా ఉంది. ఛార్జింగ్ పెట్టుకున్న తర్వాత సాకెట్ నుంచి తీసివేయడం మంచిది. ఇంటర్నెట్‌ను ఉపయోగించిన అనంతరం వైఫై మోడెమ్ స్విచ్ఛాఫ్ చేయాలి. ఇక మైక్రో ఓవెన్స్ తక్కువమంది ఇంట్లో ఉన్నా చాలా మంది వీటిని ఉపయోగించిన అనంతరం ఆపుచేయరు. అన్‌ప్లగ్ చేయకుండా వదిలేస్తుంటారు. మైక్రో ఓవెన్స్, ఓవెన్స్‌లు ఒకరోజులో 108 వాట్ల పవర్‌ను తీసు కుంటాయి. మనం రెగ్యులర్‌గా ఉపయోగించే ఎలక్ట్రికల్ వస్తువులైన డ్రైయర్స్, మిక్సర్స్, గ్రైండర్లు, రైస్ కుక్కర్లు, టేబుల్ ఫ్యాన్లు, బ్లూటూత్ స్పీకర్లు ఆఫ్ చేయడం ముఖ్యంగా అన్‌ప్లగ్ చేయడం మంచిది. ల్యాప్‌టాప్‌లను సిచ్ఛాఫ్ చేసి అన్‌ప్లగ్ చేయడంతో విద్యుత్ బిల్లు ఆదా అవ్వడమే కాదు. ఎలక్ట్రికల్ వస్తువులు త్వరగా పాడైపోకుండా ఉంటాయి.ఎల్ఈడీ బల్బులు మేలఫిలమెంట్ బల్బు వాడితే 60 వాట్ల విద్యుత్ వినియోగమైతే- అంతే కాంతినిచ్చే ఎల్ఈడి లైట్లు వాడితే కేవలం 9 వాట్ల విద్యుత్తే ఖర్చవుతుంది. సంప్రదాయ ట్యూబ్‌లైట్లతో పోలిస్తే ఎల్ఈడీ దీపాల ద్వారా 90 శాతం వరకు విద్యుత్తు ఆదా చేసుకోవచ్చు. మనం ఇంట్లో వాడే 60 వాట్స్, 100 వాట్స్ బల్బులతో వెలుగు కంటే వేడి ఎక్కువగా వస్తుంది. పర్యావరణ పరంగా కూడా ఈ దీపాలు ప్రయోజనకరంవాషింగ్ మెషిన్ పూర్తి లోడ్ బెటం8 కిలోల సామర్థ్యం ఉన్న మెషిన్‌లో 3, 4 కిలోలే వేసి వాడటం వల్ల విద్యుత్తు అవసరం పెరుగుతుంది. పూర్తి లోడ్‌తోఉపయోగిస్తే వాడకం గణనీయంగా తగ్గుతుంది.సౌరవిద్యుత్తు సో బెటంసౌర విద్యుత్ కూడా తక్కువ ధరకే దొరుకుతుంది. ప్రభుత్వ రాయితీని ఉపయోగించు కుని తక్కువ ధరకే యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చు. దీంతో బిల్లుల భారం తగ్గుతుందివాయిస్ కంట్రోల్‌తో నియంత్రమొబైల్ సాయంతోనే ఆధునాతన ఫ్యాన్లు, ఏసీలు ఆన్ లేదా ఆఫ్ చేయొచ్చు. వాయిస్ కంట్రోల్‌తోనూ నియంత్రించొచ్చుస్టార్ రేటింగ్ చూసుకోవాఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు కొనేటప్పుడు స్టార్ రేటింగ్ చూడండి. రేటింగ్ తక్కువగా ఉన్నవి తక్కువ ధరకే వస్తాయి. అవి అధిక విద్యుత్తును వినియోగిస్తాయి. అధునాతన ఫీచర్లున్న ఇన్వర్టర్ టెక్నాలజీ ఏసీలైతే, సంప్రదాయ ఏసీలకన్నా 20 నుంచి 30 శాతం విద్యుత్తును ఆదా చేస్తాయి. ఫ్రిజ్‌లలో ఇన్వర్టర్ కంప్రెషర్, అడ్వాన్స్‌డ్ ఇన్సులేషన్, ఎల్ఈడీ లైటింగ్ ముఖ్యఈ సూచనలు పాటించండ సంప్రదాయ మోటారుకు బదులుగా డీసీ మోటారు బిగించిన సీలింగ్ ఫ్యాన్లను రిమోట్‌తో ఆపరేట్ చేయొచ్చు. వేగాన్ని కావాల్సిన మేరకు పెట్టుకోవచ్చు. సాధారణ ఫ్యాన్లతో పోలిస్తే 60 శాతం తక్కువ విద్యుత్తుతో ఇవి పనిచేస్తాయి ఫ్యాన్ బ్లేడ్‌లపై పేరుకు పోయిన దుమ్ము గాలి వేగాన్ని తగ్గిస్తుంది. మోటారు బలంగా పనిచేస్తే విద్యుత్తు వాడకం పెరుగుతుం రెండు, మూడు రోజులకో సారైనా ఫ్యాన్ రెక్కలపై దుమ్ము తొలగించాలి. లేకపోతే ఎలర్జీ సంబంధ వ్యాధులొచ్చే ప్రమాదం ఉం యాంటీ డస్ట్ ఫ్యాన్లు ఎంచుకోవటం కూడా మే స్టాండ్ ఫ్యాన్‌కు ఏడాదికి ఒకసారైనా సర్వీసింగ్ చేయించాలి స్మార్ట్ థర్మోస్టాట్స్ ద్వారా విద్యుత్తు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. మీరు ఇంట్లో లేని సమయంలో వాడకాన్ని అవి నియంత్రిస్తాయి ఎనర్జీ మానిటర్, స్మార్ట్ ఎనర్జీ మీటర్లతో ఇంట్లోని టీవీ, ఏసీ, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్, డిష్ వాషర్, ఓవెన్ వంటి వాటికి ఎంత విద్యుత్తు ఉపయోగిస్తున్నామో రియల్‌టైమ్‌లో తెలుస్తుంది. ఎక్కడైనా లోపం జరుగుతుంటే వెంటనే జాగ్రత్తపడొచు స్మార్ట్ పవర్ స్ట్రిప్‌ల ద్వారా ఇంట్లోని టీవీతోపాటు దానికి అనుసంధానంగా ఉండే కేబుల్ టీవీ బాక్స్, హోం థియేటర్ పరికరాలు, డీవీడీ ప్లేయర్లను కూడా ఒకేసారి యాప్ ద్వారా ఆపరేట్ చేసి ఆపేయొచు కిటికీలకు అమర్చే స్మార్ట్ బ్లైండ్స్ బయట నుంచి సూర్యరశ్మి లోపలకు రాకుండా చూసి గది ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి. ఏసీ వాడే సమయంలో చల్లదనం బయటకు పోకుండా చూస్తాయి గదుల్లో ఎవరూ లేనప్పుడు ఫ్యాన్లు, బల్బులు ఆఫ్ చేసుకోవా రెగ్యులేటర్‌ను వాడుతూ ఫ్యాన్ల వేగం నియంత్రిస్తే విద్యుత్తును ఆదా చేసుకోవచు ఇళ్లల్లో ఐఎస్ఐ గుర్తింపు కలిగిన స్టార్ రేటెడ్ విద్యుత్తు పరికరాలు వాడేలా చూసుకోవాలి వాటర్ హీటర్లు, ఎలక్ట్రిక్ పొయ్యిలు, రైస్‌కుక్కర్లు నాణ్యమైనవే వాడాలి. నాసిరకమైనవి వాడితే బిల్లు అధికంగా వస్తుంది గ్రైండర్‌కు నైలాన్ బెల్టును అమర్చితే యంత్రం మన్నికగా ఉండడంతో పాటు తక్కువ విద్యుత్తును తీసుకుంటుంది ఫ్రిడ్జ్‌లను గాలి, వెలుతురు ఎక్కువగా వచ్చే చోటనే ఉంచాలి. డోర్లు ఎక్కువసార్లు తీస్తే ఎక్కువ కరెంటు ఖర్చవుతుంది మంచి కంపెనీలకు చెందిన ఏసీల వినియోగంతో కొంత మేర విద్యుత్తు ఆదా చేసుకోవచ్చు ఏసీ ఆన్ చేసినప్పుడు కిటికీలు, తలుపులు మూసి 10 నిమిషాల పాటు ఫ్యాన్ వేసుకుంటే గది ఉష్ణోగ్రత త్వరగా చల్లబడుతుంది. ఆ తర్వాత ఫ్యాన్ కట్టేయొచ్చు. ఏసీలను ఎల్లప్పుడూ 25 డిగ్రీల ఉష్ణోగ్రతతో వినియోగించుకుంటే విద్యుత్ ఆదా అవుతుంది బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ, ఇతర ఇంధన సంస్థలు గది ఉష్ణోగ్రతను 24 నుంచి 26 డిగ్రీలని సిఫారసు చేస్తున్నాయి. ఒక్కో డిగ్రీ పెరుగుదల వల్ల 6 నుంచి 8 శాతం మేర విద్యుత్తు ఆదా అవుతుంది. 24 డిగ్రీల స్థాయిలో నిర్దేశిత సమయం మాత్రమే ఏసీ వినియోగించేలా రిమోట్ సెట్ చేసుకోండ టైమర్ ఉపయోగించి స్లీప్ మోడ్‌లో పెట్టుకుంటే వాడకంలో 30 శాతం ఆదా అవుతుం ఫిల్టర్లను ప్రతి మూడు నెలలకోసారి మార్చాలి. లేదంటే శుభ్రం చేయాలి. దుమ్ము పేరుకుంటే చల్లదనం సరిగా ప్రవహించదు. విద్యుత్తు వాడకం పెరుగుతుంది. గీజర్ ఎక్కువసార్లు వేసే అవసరం లేకుండా చూసుకోండి.

# యుద్ధం మిగిల్చిన ఆనవాళ్లు..



%మనవళ్లు, మనవరాళ్లతో ఆడుకోవడం, వాళ్ల ముద్దు ముద్దు మాటలకు ముచ్చట పడిపోవడం నానమ్మ తాతయ్యకి భలే సరదా! కానీ గాజాలో ఉంటున్న బామ్మలు, తాతయ్యలకి మాత్రం అది అంతులేని విషాదం. రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల్లో గాజాలో 39 వేల మంది చిన్నారులు తమ తల్లిదండ్రుల్లో ఒకరినో లేక ఇద్దరినీ పోగొట్టుకున్నారు. వారిలో 17 వేల మంది పిల్లలు తల్లిదండ్రు లిద్దరినీ కోల్పోయి అనాథలుగా మిగిలారని అధికార గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ఈ పిల్లల బాధ్యత ఆ ఇంట్లో మిగిలి ఉన్న వృద్ధులపై పడింది. ఒక పక్క కన్నబిడ్డలని కోల్పోయి, మరోపక్క ఆ బిడ్డల వారసులను పెంచడం వాళ్లకి కత్తి మీద సాములా తయారైంది. అలాంటి వృద్ధ జంటల్లో రైదా అల్వి జంట కూడా ఉఅరవై ఏళ్ల రైదా ఐదుగురు కొడుకులు, కోడళ్లు ఇజ్రాయిల్ బాంబు దాడుల్లో చనిపోయారు. వాళ్ల పిల్లలు.. మొత్తం 36 మంది సంరక్షణ బాధ్యత ఇప్పుడు రైద జంటపైనే ఉంది. ఈ పరిస్థితి గురించి చెబుతున్న ప్పుడల్లా రైదా ఏడుస్తూనే ఉంటోంది. 'ఏడాదిన్నర పిల్లల దగ్గర నుండి 14 ఏళ్ల పిల్లల వరకు మేమిద్దరమే చూసుకోవడం చాలా కష్టంగా ఉంది. ఉదయం 3 గంటలకి నిద్రలేచి, పిల్లలకి అవసరమైనవి తయారు చేయాలి. అందరూ చిన్నపిల్లలే అయిపోయారు. అయినా వారిలో వారే ఆడుకుంటున్నారు. మూడేళ్ల వయసు వాడు కూడా ఏడాది వయసున్న చెల్లిని ఆడిస్తూ అన్నం పెడుతున్నాడు. ఇక కాస్త ఊహ వచ్చిన పిల్లలైతే తమ తల్లిదండ్రులని గుర్తుచేసుకుని అదేపనిగా ఏడుస్తున్నారు. బిడ్డలు దూరమైన దు:ఖాన్ని దిగమింగు కుంటూనే వారిని ఓదార్చాల్సి వస్తోంది' అని రైదా చెబుతున్నప్పుడు ఆమె చెంపలపై అదే పనిగా కన్నీళ్లు కారుతున్నాయిప్రస్తుతం గాజాలో నెలకొన్న పరిస్థితుల్లో రైదా, ఆమె భర్త హమద్ ఆ పిల్లలకి ఆహారం, పరిశుభ్రమైన తాగునీరు అందించడానికే తీవ్రంగా కష్టపడాల్సి వస్తోంది. చాలీచాలని ఆహారంతో ఒక్క రొట్టెతో కడుపునింపుకుంటున్న ఆ పిల్లలని అలా చూడలేక ఆ వృద్ధ జంట తల్లడిల్లుతోంది. బాంబు మోతల మధ్య వారు నిద్రపోతుంటే, ఎప్పుడు ఏమవుతుందో అన్న భయం వారిని వెంటాడుతోంది. తన మానసిక పరిస్థితి గురించి రైదా ఇలా చెబుతోంది. 'అక్టోబరు 10 నుండి ఇజ్రాయిల్ సీజ్‌ఫైర్ ప్రకటించింది. అయినా మాకు యుద్ధ భయం పోలేదు. యుద్ధం నా పిల్లల్ని పొట్టనపెట్టుకుంది. వాళ్ల పిల్లలని అనాథలని చేసింది. 60 ఏళ్ల నేను ఈ పిల్లలకి మెరుగైన భవిష్యత్తును ఎలా అందిస్తాను? బతికుండగా నా పిల్లలు నాకు కావాల్సినవన్నీ సమకూర్చారు. కానీ నేను వాళ్ల ప్రేమ గుర్తులని భద్రంగా చూసుకోలేకపోతున్నాను. ప్రతి క్షణం నా బిడ్డలే కళ్లముందు మెదులుతున్నారు. వారు లేని బాధ నన్ను ఎంతలా బాధిస్తోందో మాటల్లో చెప్పలేను' అంటున్న రైదా లాంటి నానమ్మలు, అమ్మమ్మలు అక్కడ దుర్భర పరిస్థితులని అనుభవిస్తున్నాంహమద్ ఆ పరిస్థితి గురించి ఏం చెప్పాడంటే.. 'పిల్లలకి కనీస ఆహారాన్ని కూడా మేం సమకూర్చలేకపోతున్నాం. మేం వాళ్ల భవిష్యత్తుకి భద్రత ఇవ్వలేకపోతున్నాం. శిథిలమైపోయిన ఈ నగరంలో వారికి ఎక్కడా శాశ్వత గృహం లేదు. కుప్పకూలిన భవనాల మధ్యే వాళ్లు పెరుగుతున్నారు. దుమ్ము, ధూళితో నిండిపోయిన దుస్తులనే ధరిస్తున్నారు' అని ఎంతో ఆవేదనగా చెప్పాడసీజ్ ఫైర్ తరువాత పునరావాస కేంద్రాల నుండి 4,73000 మంది పాలస్తీనియన్లు ఉత్తరగాజాకి బయల్దేరారు. అయితే అక్కడ వారు ఉండేందుకు సరైన వసతులు లేవు. ఇళ్లు వాకిళ్లు అన్నీ నాశనమైపోయాయి. ఆహారం, తాగు నీరు అందడం కూడా కష్టంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ తల్లిదండ్రులని కోల్పోయిన పిల్లల పరిస్థితి భయంకరంగా మారిందియునిసెఫ్ అంచనా ప్రకారం, యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు గాజాలో 20 వేల మంది పిల్లలు చనిపోయారు. గంటకి ఒకరు చొప్పున మరణించారు. 3 వేల నుండి 4 వేల వరకు చిన్నారులు అవయవాలు కోల్పోయి వైకల్యానికి గురయ్యారు. యుద్ధం మిగిల్చిన చేదు జ్ఞాపకాలు ఈ పిల్లలని ఇంకెంత కాలం వేధిస్తాయో చెప్పడం చాలా కష్టం

# పిల్లలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం



%పిల్లలను స్వేచ్ఛగా ఎదగనివ్వాలి. వారి ఎదుగుదలకు ప్రోత్సాహాన్ని అందించాలి. ప్రతిదీ చెప్పకుండా కొంత నేర్చుకునేలా చూడాలి. బుడిబుడి అడుగులు వేసే బుజ్జాయి నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థినీ విద్యార్థులపై బలవంతపు ఆలోచనలు జొప్పించ గూడదు. పాకే పిల్లాడు కొద్దిగా పైకి లేవటానికి ప్రయత్నిస్తాడు. ఆ తర్వాత కింద పడుతూనే ఉంటాడు. అయినా మళ్లీమళ్లీ చేసే ప్రయత్నంలో ఎంచక్కా నడుస్తాడు. అలాగే ఎదిగే పిల్లలకు మంచి ప్రోత్సాహం, ఆలోచనా ధోరణి, మంచి చెడుల విచక్షణ వంటి విషయాలను తెలియజేస్తే ఆలోచన పెరిగి అలాగే నడుచుకుంటారు. ప్రతి చిన్న విషయానికి పెద్దవాళ్లు కూడా భయపడి పిల్లలను కూడా భయపడేలా చేయటం సరికాదు. క్రమేపి ప్రతి విషయాన్ని తెలుసుకుంటారు. తల్లిదండ్రులుగా వారికి ధైర్యాన్ని ఇవ్వాలే తప్ప చిన్న విషయాలకు సైతం భయపడితే పిల్లలు కూడా అలాంటి వాతావరణంలోనే పెరుగుతారు. అందుకే పిల్లల పెంపకం విషయంలో తల్లిదండ్రులు బాగా జాగురూకతతో మెలగాలి. ప్రతి చిన్న విషయానికి కోప్పడం, కొట్టడం, తిట్టడం వంటివి కూడా చేయకూడదు. అలాకాదు నాన్నా! ఇలా చేరు..నీవు ఆ వర్కు చేయగలవు?. చేయగలను అనే నమ్మకంతో ఏ పని ప్రారంభించినా పూర్తవుతుంది. అందుకే ముందుగా ధైర్యంగా ముందుకు వెళ్లాలి. చదువు, ఆరోగ్యం, మనోధైర్యం, ఆత్మవిశ్వాసం వంటి విషయాల్లో పిల్లలకు నిరంతరం ప్రోత్సాహం అవసరం. పిల్లలు అల్లరి చేస్తుంటే పెద్దలు సంతోషపడుతుంటారు. అయితే అది శృతిమించకుండా ఉండేలా చూసుకోవాలి. అల్లరి మితిమీరకుండా చూడడం పెద్దల పని. అందుకే పిల్లల్లో సత్ప్రవర్తన, క్రమశిక్షణ పెంచడానికి నిరంతరం ప్రయత్నించాలి. సమాజంలో ఎలా ఉండాలి. ఎలా ఉండకూడదో విడమరిచి చెప్పాలి. ఇది చిన్న విషయమైతే కాదు. తల్లిదండ్రులకు పెద్ద పరీక్ష లాంటిదే. అయినా పిల్లలు మంచి ప్రవర్తనను, మంచితనాన్ని చూపితే వెంటనే స్పందించి, తల్లిదండ్రులు వారిని అభినందించాలి. అలాగని పొగడ్తలతో మరీ విపరీతంగా ముంచెత్తకూడదు. ఏదైనా పరిమితంగా ఉండటం మేలు. పిల్లలు ఏదైనా పనిని సరిగ్గా చేసినప్పుడు సానుకూలమైన మాటలతో వారిని ప్రోత్సహించాలి. చిన్న విషయమైనా సరే బాగా చేస్తే మాత్రం వారిని మెచ్చుకోవాలి. పెద్దల పట్ల గౌరవభావంతో ఉండాలి. చదువు పట్ల అలక్ష్యాన్ని ప్రదర్శించొద్దు. ఎవరైనా పెద్దలు, బంధువులు ఇంటికొస్తే వారిని ఆప్యాయంగా పలకరించటం, మంచినీళ్లు తెచ్చి ఇవ్వటం, కూర్చోమని చెప్పటం వంటివి చేసేలా చూడాలి'చక్కగా చేశావు కన్నా' అంటూ భుజం తట్టి అభినందించాలి. మంచి ప్రవర్తనలోనూ, హోంవర్కులు సకాలంలో పూర్తిచేసిన సమయాల్లో 'చాలా త్వరగా చేశావు తల్లీ' అని ప్రశంసిస్తే మరింత ఉత్సాహంగా సబ్జెక్టు అంశాలు పూర్తిచేస్తారుఇలాంటి అభినందనలు, కానుకలు, ప్రశంసలు వారికి గొప్ప బహుమానాలవుతాయి. చదువులో సత్తా చాటినప్పుడో, ఆటల్లో మంచి ప్రతిభ కనబర్చినప్పుడు, చిత్రలేఖనం, ఇతర పోటీల్లో రాణించినప్పుడో చేసిన పనికి గుర్తింపుగా అప్పుడప్పుడు వారికి ఉపయోగపడే చిన్న కానుకలు ఇస్తే సంతోషంగా ఫీలవుతారు. మంచి పని చేసిన ప్రతిసారీ బహుమతులు ఇచ్చే అలవాటు చేయొద్దు. ఏదైనా అవసరానికి తప్ప బహుమానంగా మాత్రం డబ్బులు ఇవ్వొద్దుక్షేత్రస్థాయి పర్యటనలు : పిల్లలు ఎప్పుడూ సబ్జెక్టు అంశాలను పుస్తకాల ద్వారా తెలుసు కుంటారు. మనచుట్టూ ఉండే సమాజంలో మనకు అందుబాటులో ఉన్న చారిత్రక, పర్యాటక, వైజ్ఞానిక ప్రాంతాలకు సెలవురోజుల్లోనూ, ఇతర వారాంతపు రోజుల్లోనూ పిల్లలను బయటకు తీసుకెళ్తే కొంత విజ్ఞానాన్ని తెలుసుకుంటారు. కేవలం సబ్జెక్టు అంశాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో భౌతికంగా వాటిని చూసినప్పుడు వారిలో మరింతగా ఆలోచనలు రేకెత్తుతాయి. వీటికి అనుబంధంగా కొత్త విషయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస పెరుగుతుంది. దగ్గర ప్రాంతాలే కాకుండా ఎక్కడికైనా సరదాగా బయటికి పార్కులకు తీసుకెళ్లొచ్చు. అక్కడ ఆడుకునే బల్లలు, వస్తువులు చాలా అందుబాటులో ఉంటాయి. వాటితో ఆడుకుంటూ వారెంతో సంతోషపడుతుంటారుపోలిక వద్దే వద్దు : ఇతరులతో పోల్చుతూ పిల్లలను తక్కువ చేసి మాట్లాడటం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం దెబ్బతింటుంది. మానసికంగా ఒత్తిడికి గురౌతారు. చదువులో వెనుకబడ్డా, అప్పజెప్పిన పని సరిగ్గా చేయకపోయినా, సరిగ్గా మార్కులు రాక ఫెయిలైనా, వారు చేసే పనులు నచ్చకపోయినా ప్రతిసారీ తిట్టడం సరికాదు. అంతేకాకుండా నువ్వు ఏదీ చేయలేవు. మిగతా పిల్లలు చూడు ఎలా ఉంటున్నారో, నీ పరిస్థితి ఏమిటో ఇలా ఉండిపోతోంది అంటూ తటపటాయిస్తూ వ్యతిరేక భావంతో మాట్లాడితే పిల్లల్లో ఆత్మవిశ్వాసం తగ్గుతుంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శనివారం 1 నవంబర్ 2025


## భాగస్వామ్య సదస్సు విజయవంతం చేయండి

# సదస్సుకు పెద్దయెత్తున ఏర్పాట్లు చేయండి

**నవంబర్ 14, 15వ తేదీల్లో జరగనున్న సదస్సు ఏర్పాట్లపై కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్ష**

**ప్రతిష్టాత్మక కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి మూడు వేల మంది హాజరవుతారని వెల్లడి లి డెలిగేట్స్ హ్యాపీ గా ఫీల్ అవ్వాలి లి కలెక్టర్ హరిందిర ప్రసాద్**



**విశాఖపట్టణం(మనసులో మాట) అక్టోబర్ 31:** వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనలో భాగంగా నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరిగే ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు విజయవంతమయ్యేలా పెద్దయెత్తున ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి మూడు వేల మంది అతిథులు విచ్చేస్తున్నారని, అంబాసిడర్లు, కాన్సులేటర్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు అందులో ఉంటారని పేర్కొన్నారు. కావున అధికారులంతా సమన్వయం వహించి, అంకితభావంతో పని చేయాలని, ఇప్పటి నుంచే పనిలో నిమగ్నమవ్వాలని నిర్దేశించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు జరుగుతుందని, ఇప్పటి నుంచే అధికారులు వేదిక వద్దకు వెళ్లి చేయాల్సిన పనులపై అవగాహన పెంచుకోవాలని, సీఐఐ అధికారులతో సమ్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో సన్నాహక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.అతిథులు హ్యాపీగా ఫీల్ అవ్వాలి దేశ, విదేశాల నుంచి వచ్చే అతిథులు హ్యాపీగా ఫీల్ అవ్వాలని, ఆ దిశగా ప్రోటోకాల్ వ్యవహారాలు ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎయిర్ పోర్టు, రైల్వే స్టేషన్ ల వద్ద ప్రత్యేక హెల్ప్ డెస్కులు పెట్టాలని, వచ్చే అతిథులకు కళాకారుల ద్వారా సంప్రదాయ రీతిలో స్వాగతం పలికాలన్నారు. స్థానిక సంప్రదాయాలను పరిచయం చేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకొని చర్యలు చేపట్టాలని, వచ్చిన అతిథులకు ఈ సదస్సు ఓ మధురానుభూతిగా నిలవాలని పేర్కొన్నారు. వారు వచ్చి వెళ్లే వరకు గౌరవంగా చూసుకోవాలని, కార్యక్రమ షెడ్యూల్ ఇతర వివరాలను వారికి ముందుగానే లైజన్ అధికారుల ద్వారా అందజేయాలని సూచించారు. ఎక్కడా సమన్వయ లోపం, అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నగర సుందరీకరణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పచ్చని మొక్కలను నాటాలని, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, కార్యక్రమ నిర్వహణ, షెడ్యూల్, ఇతర వివరాలతో కూడిన హోర్డింగ్ లు పెట్టాలని, అతిథులకు కాఫీ టేబుల్ బుక్స్, టూరిస్ట్ మ్యాన్యువల్ బుక్స్ అందజేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, డెలిగేట్స్ కిట్ల అందజేత, పాసుల జారీ సజావుగా సాగాలి రెండు రోజుల పాటు జరుగనున్న సదస్సు నేపథ్యంలో నగరానికి వచ్చిన అతిథులు, పర్యాటక ప్రాంతాలను, స్థానిక ఆలయాలను సందర్శించే అవకాశం ఉందని, కావున నగర సుందరీకరణ, పర్యాటక ప్రాంతాలు, ఆలయాల వద్ద ఆతిథ్య కార్యక్రమాలకు పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన వేదిక వద్ద హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ మేట్ వేయాలని, ఆకర్షనీయంగా ఉండేలా పచ్చని మొక్కలను ఏర్పాటు చేయాలని చెప్పారు. మూడు వేల మంది రాకపోకలు, సీటింగ్, భోజన, వసతి ఏర్పాట్లు, తాగునీరు, టాయిలెట్ల నిర్వహణ ఏర్పాట్లను ప్రణాళికాయుతంగా చేసుకోవాలని, లైజన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశంలోనూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా సాంకేతికతను వినియోగించాలని, డెలిగేట్ కిట్స్, పాసుల జారీ, ప్రధాన సదస్సు, అనుబంధ సదస్సులు, బ్రేక్ అవుట్ సెషన్ల నిర్వహణ విషయంలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు.రాకపోకలు, పార్కింగు వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం పైభాగంలో పీఎం, సీఎం, ఉప రాష్ట్రపతి నేరుగా ల్యాండ్ అయ్యేలా హెలీప్యాడ్ లు సిద్ధం చేయాలని, అక్కడ నుంచి ప్రధాన వేదిక వద్దకు చేరుకునే మార్గాలను వేయాలని, ఇతర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర రాజకీయ, అధికార, వ్యాపార ప్రముఖులు భాగస్వామ్యం అవుతారని, వారి వాహనాల రాకపోకలు, పార్కింగ్ వసతి తదితర అంశాలను జాగ్రత్తగా డీల్ చేయాలని పేర్కొన్నారు. పీఎం, సీఎం గ్రీన్ రూమ్ లు, బోర్డు, మీటింగు రూములను పక్కాగా సిద్ధం చేయాలని, బ్యాక్ ఆఫీసులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు సదస్సు వద్దే ఉంటారని, వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని, దానికి తగ్గట్టుగా అధికారులు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని, ఫైర్, ఎలక్ట్రికల్ సేఫ్టీ విభాగాలు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఉంటుందని, అక్కడ నుంచే అన్ని రకాల సహాయ, సహకారాలు అందుతాయని అధికారులకు చెప్పారు.



## ఘనంగా అనకాపల్లి లో ప్రభాస్ బాహుబలి ది ఎపిక్ చిత్రం విడుదల వేడుకలు

**అనకాపల్లి, అక్టోబర్ 31 (మనసు లో మాట)**:అనకాపల్లి సత్యనారాయణ థియేటర్ ప్రాంగణంలో అనకాపల్లి పట్టణ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్వర్యంలో శుక్రవారం యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన బాహుబలి చిత్రం 2 భాగాలను కలిపి బాహుబలి ది ఎపిక్ చిత్రం విడుదల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభాస్ అభిమానుల కేరింతల నడుమ థియేటర్ అధినేత కొణతాల రామలింగ స్వామి కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. అలాగే థియేటర్లో పనిచేసి స్టాఫ్ కు స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు జీ.వీ.ఎల్.ఎన్ రాజు, పట్టణ గౌరవ అధ్యక్షులు ఆళ్ల ప్రవీణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు కాండ్రేగుల జోగేంద్ర, ఆంధ్ర ప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు పి.చందు,



థియేటర్ మేనేజర్ బుద్ధ శ్రీను,పట్టణ ప్రభాస్ ఫాన్స్ సెక్రెటరీ కొణతాల అరవింద్, దంతులూరి కళ్యాణ్ కుమార్, ఏజెంట్ సురేష్, అధికసంఖ్యలో ప్రభాస్ అభిమానులు ఆళ్ళ ప్రసాద్, యు .అశోక్, భీమరశెట్టి నారి, బుద్ధ శివయ్య, మంగవరపు గణేష్, కార్తీక్, ఎస్.వి నరేష్, కార్తీక్ పాల్గొన్నారు.

## కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న చోట ప్లెక్సీలు ఏర్పాటు చేసిన పోలీసులు




**కొయ్యూరు, అక్టోబర్ 31 (మనసులో మాట):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లోని డౌనూరు మీదుగా చింతపల్లి వైపు వెళ్లే రహదారి మార్గంలో లంబసింగి ఘాటీ వద్ద కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న చోట ప్రజలకు తెలియజేసేందుకు కొయ్యూరు పోలీసులు హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో వాహనాలు జాగ్రత్తగా నడపాలని, నెమ్మదిగా వెళ్ళాలని, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నందున అక్కడ ఆగవద్దు అని ఫ్లెక్సీ ద్వారా తెలియజేశారు.

## తుఫాన్ లో నష్ట పోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

**రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడిఅనిత**



**ఎస్. రాయవరం, అక్టోబర్ 31,(మనసులో మాట):**తుఫాన్ కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర హెూంశాఖా మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంత మైన బంగారమ్మపాలెం మత్స్య కార గ్రామంలో శుక్రవారం ఆమెఅధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసిపర్యటించారు. ఈ సందర్భంగా తుఫాన్ కారణంగా గ్రామంలో జరిగిన నష్టాన్ని ఇంటింటికి వెళ్ళి గ్రామస్తులును అడగి తెలుసుకున్నారు.గ్రామంలో బొంది మసేనమ్మ, వడిసెల రాజమ్మల పూరిల్లు కు జరిగిన నష్టం పరిశీలించారు. వారికితనసొంతనిధులు నుండిఅర్ధిక సహాయం అందచేసారు. అయిదేళ్ళక్రింతం సముద్ర ప్రమాదంలో భర్తను కోల్పోయిన మైలపల్లిసత్తియమ్మను ఓదార్చి, అర్ధిక సహాయం అందచేసారు. వెంటనే పూరిల్లు మంజూరు చేయాలంటూ అధికారులను ఆదేశించారు. బంగారమ్మపాలెంలో జరిగిన నష్టాన్ని 15 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు.గ్రామంలో జరిగినగ పంట, విద్యుత్ తదితర నష్టాలను టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు స్వయంగా అధికారులుకు చూపించి, నష్టంవివరాలును పమోదుచేయించి, భాదితులుకు అర్ధిక సహాయం అందేలా చేయాలన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రజలుకు ప్రభుత్వం ప్రకటించిన నగదు, బియ్యం, పంచాదార,నూనె, కందిపప్పు ను గ్రామస్తులు కు మంత్రి అనిత పంపిణీచేసారు. లక్షిత కేంద్రలునుండి ఇంటికివెళ్ళేవారికి ఒక్కక్కరికివేయ్యి రూపాయలు, కుటుంబానికి మూడువేలు చొప్పున నగదు అందచేస్తున్నామన్నారు.తుఫాన్ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు విద్యాశాఖా మంత్రిలోకేష్ బాబు, తానుఅందరంకలిసి ప్రతిక్షణంఅధికారులు అప్రమత్తం చేస్తూ తుఫాన్ నష్టం తగ్గేలాఅన్నిచర్యలు తీసుకున్నామని అనిత అన్నారు. తఫాన్ కారణంగా జరిగిన నష్టంపై ప్రభుత్వం అన్ని చర్యలుతీసుకుటుందని హెూంమంత్రిఅనిత తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఅర్ డిఎ పిడి శచీదేవి, తహశీల్దారు జె.రమేష్ బాబు, ఎంపిడిఓ మీనాకుమారి. వివిధ శాఖల అధికారులు కూటమి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ ఆధారిత హాజరుతో బినామీ మాస్టర్లకు చెక్



**కోటవురట్ల(మనసులో మాట) అక్టోబర్ 31:** ఉపాధి హామీ పథకానికి సంబంధించి బినామీ మస్తర్లకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ముఖ ఆధారిత హాజరును అమలులోకి తీసుకురానుంది. ఇందుకు అవసరమైన ఈకేవైసీని వేతనదారులకు పూర్తి చేయాల్సి ఉంటుంది.కోటవురట్ల మండలంలో 23,360 మంది వేతనదారులు ఉండగా ఇప్పటివరకు 18,302 మందికి ఈకేవైసీ పూర్తి చేసినట్లు ఏపీఓ నాగరాజు శుక్రవారం తెలిపారు. పెండింగ్ లో ఇంకా5,058 మంది ఉన్నట్లు తెలిపారు. వారికి త్వరలో పూర్తి చేస్తామన్నారు. వేతనదారులలో వేలిముద్రలు సరిగా పడని సుమారు 400 మంది వరకు ముందు ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాల్సి వున్నారు. నవంబర్ నెల నుంచి ముఖ ఆధారిత హాజరు అమలులోకి వస్తుందన్నారు. ఇది అమలులోకి వస్తే వేతనదారులకు రెండు పూటలు హాజరు వేయాల్సి ఉంటుందన్నారు. మస్తర్లలో అవకతవకలను నివారించేందుకు ఈ పద్ధతిని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువస్తుందని అన్నారు. వర్షాలు కారణంగా ఉపాధి హామీ పనులను వారం రోజుల నుంచి నిలిపివేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా వలసలను నివారించగలిగామన్నారు. అలాగే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పథకాన్ని వేతనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన

# రైతులు పంట నష్టాన్ని నమోదు చేసుకోవాలి

**80 వ వార్డు టిడిపి ఇంచార్జి బి.ఎస్.ఎం.కె జోగినాయుడు**



**అనకాపల్లి, అక్టోబర్ 31 (మనసులో మాట)**:అనకాపల్లి పట్టణం లోని కర్రివారివీది లో శుక్రవారం రైతులతో సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా రైతు ప్రతినిధి, టిడిపి 80 వ వార్డు ఇంచార్జి బి. ఎస్. ఎం. కె జోగినాయుడు మాట్లాడుతూ అనకాపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రాంకీ ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులందరకు పంట నష్టం స్థానిక రింగ్ రోడ్ లోని ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లో యూకో బ్యాంక్ మేడ పై నున్న అగ్రికల్చరల్ ఆఫీసులో తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ముఖ్యంగా ఆవకాండం లో ఉన్న పంట నష్టం జరిగిన రైతులు నమోదు చేసుకోవాలన్నారు. పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఎకౌంట్ జెరాక్స్, ఫోన్ నెంబర్ తో వెళ్లి తక్షణం జరిగిన పట్ట నష్టం నమోదు చేసుకోవాలని జోగినాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కర్రి మల్లేశ్వరరావు,బొడ్డేడ మురళి, బుద్ధ మహాలక్ష్మి నాయుడు, బుద్ధ సంతోష్,కర్రీ కళ్యాణ్,కర్రి గంగాధర్ రావు, కర్రీ సన్యాసి అప్పారావు, పోలిమేర గొల్ల బాబు, కర్రీ నాయుడు, కర్రీ రాజు, జనసేన పార్టీ నాయకులు కర్రీ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి**
**పిజిఆర్ఎస్ కు 135 అర్జీలు**
**జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**




**పాడేరు, అక్టోబర్ 31: (మనసులో మాట):** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 135 వినతులు వచ్చాయి. ముందుగా సర్దార్ వల్లబాబాయ్ పటేల్ 150వ జయంత్యుత్సవం సందర్భంగా అయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐ టి డి ఏ పి ఓ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత, పాడేరు ఇంచార్జ్ ఆర్ డి వో ఎస్. వి. ఎస్ లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.స్వీకరించిన ఫిర్యాదులు కొన్నిపెదబయలు మండలం బొంగరం పంచాయతీ దోసలబంద గ్రామస్తులు గిరిజన విద్యార్ధి సంఘ నాయకులు బి. మాధవరావు , వి. సూరి పడాల్ , వి. సత్తిబాబు గ్రామంలో స్కూల్ నిర్మాణం , గ్రామానికి నీటి సౌకర్యం కల్పించుట, రహదారుల నిర్మాణం గురించి అర్జీ పెట్టారు . దుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ లివిలిపుట్టు గ్రామం ఎస్. గణేష్, టి. కొండబాబు , జి. అప్పలస్వామి గ్రామంలో స్కూల్ భవనం పూర్తి నిర్మాణం చేపట్టమని దరఖాస్తు చేసియున్నారు .
హుకుంపేట మండలం ఓల్డా పంచాయితీ పోసలగరువు గ్రామస్తుడు పీసా కమిటీ కార్యదర్శి బి. బొంజుబాబు చెక్ డ్యామ్ ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయమని అర్జీ పెట్టారు . కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయితీ గుడ్లవల్లి గ్రామం ఎన్. పెద్దబ్బాయి, ఎన్. వెంకటరావు , కె. రాజబాబు నూతన అంగన్వాడీ భవన నిర్మాణం మంజూరు చేయమని అర్జీ పెట్టారు.చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ బౌర్తి గ్రామస్తులు ఎస్. నాగేశ్వరరావు, ఎన్. స్వామి , కె. బాబ్జీ గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కరెంట్ సప్లై చేయుట గురించి ధరఖాస్తు చేసియున్నారు. జి. మాడుగుల మండలం పాలమామిడి పంచాయితీ పాలమామిడి గ్రామం పి. భాస్కర రావు, కె. భద్రా , పి. అంజిబాబు గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణం గురించి ధరఖాస్తు చేసారు. దుంబ్రిగుడ మండలం కతలంగి పంచాయితీ పరిశీల గ్రామం ఓ .సుబ్బారావు సర్పంచ్ , గ్రామంలో కల్వర్టులు , ఇల్లు నిర్మాణాలు , రోడ్ల మంమ్మత్తులు , చెక్ డ్యామ్ ల నిర్మాణాల గురించి అర్జీ పెట్టారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసం చాలకులు పి.బి. పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్, జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వి రమణా రావు , జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. ప్రసాద్, ఐ టి డి ఏ పాడేరు పరిపాలనా అధికారిణి హేమలత, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ జి.ఎన్. ప్రసాద్ పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**చింతపల్లి.అక్టోబార్31 (మనసులో మాట ):**ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మినుముల శ్రీనివాసు పాత్రుడు ఆధ్వర్యంలో కళాశాలలో నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశాన్ని సమైక్యంగా ఉంచడంలో పటేల్ గారు చేసిన కృషిని గూర్చి వివరించారు మరియు స్వదేశీ సంస్థానాల విలీనాన్ని చాకచక్యంగా నిర్వహించడంలో పటేల్ గారి కృషిని వివరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వి రమణ ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ధర్మవరం గ్రామస్తులుకు తుఫాన్ సాయం అందచేయాలి



**ఎస్. రాయవరం, అక్టోబర్ 31,(మనసులో మాట):**తుఫాన్ కారణంగా కురిసిన భారీవర్షాలుతో పనులుకువెళ్ళే వీలులేక గత నాలుగు రోజులు గా ఇంటివద్దే ఉన్న ధర్మవరం గ్రామానికిచెందిన పేద వ్యవసాయ కూలీలు కు ప్రభుత్వం ప్రకటించిన ఉచిత బియ్యం, నిత్యావసర సరుకులు అందచేయాలంటూ జిల్లా కలెక్టర్ కు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం అప్పలరాజు విజ్ఞప్తి చేసారు. గ్రామంలో అధిక సంఖ్యాకులు పేద కూలిలే ఉన్నారని, వారిపరిస్థితి నిఅర్ధం చేసుకుని వారికి ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడ్డారని, ప్రభుత్వం ప్రకటించిన సాయం ధర్మవరం గ్రామం లో

# పారా లీగల్ వాలంటీర్స్ సైనికుల్లా పని చేయాలి



**విజయనగరం:(మనసులో మాట):అక్టోబర్ 31**:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న పేరా లీగల్ వాలంటీర్స్ తో సమావేశమై వారి పనితీరు పై జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ క ృష్ణ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క పేరా లీగల్ వాలంటీర్ న్యాయ సేవా సంస్థకు, ప్రజలకు మధ్య వారధి వంటి వారు, మీరు సైనికులు వలె పని చేయాలని వారికి సూచించారు. వాలంటీర్స్ చేస్తున్న విధులు పట్ల సేవల పట్ల సంత ృప్తి వ్యక్తం చేస్తూ మీ సేవలను మరింత విస్త ృతంగా గ్రామ గ్రామాల్లో కి వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండి వారికి న్యాయపరమైన సహాయం లేదా మరి ఏ విధమైన సహాయం కావాలో తెలుసుకుని వారి నుంచి తగు ఫిర్యాదులను స్వీకరించి న్యాయ సేవ అధికార సంస్థకు అందజేస్తే వారికి తగిన న్యాయ సహాయం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చేయడానికి ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1 5 1 0 0 కు ఫోన్ చేసి న్యాయ సేవలను వినియోగించుకోవాలని ఈ విషయం వాలంటీర్స్ ప్రజలకు వారి పరిధిలో ఉన్న గ్రామాలకు వెళ్లి గ్రామాల్లో ఉన్న ప్రజలకు తెలియజేయాలని న్యాయ సేవ అధికార సంస్థ సేవలను మరింత విస్త ృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ యొక్క తెలియజేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత

**అనకాపల్లి జిల్లాకు ఏడాది లోగా గోదావరి నీళ్లు**
**టీడీపీ శ్రేణులు, ప్రజా సమస్యలు**
**పరిస్కారానికి గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం**
**రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్,**
**టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు**



**అనకాపల్లి, అక్టోబర్ 31 (మనసులో మాట):**అనకాపల్లి పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే, అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు హాజరయ్యారు. టీడీపీ శ్రేణులు, ప్రజలు వారికి వినతిపత్రాలు అందజేశారు. అనకాపల్లి మండలం అక్కిరెడ్డి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నించున్నారని వారికి పిర్యాదు చేయగా తహాశీల్దార్ తో మాట్లాడి వెంటనే సర్వే చేసి పాఠశాల స్థలాన్ని కాపాడాలని కోరారు. అనంతరం ఎ. ఎస్ పేట పంచాయతీ లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలనీ, కొంతమంది కి స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని వారికీ వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా అనకాపల్లి, కశింకోట మండలం లోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యల పై విన్నవించారు. వీధి లైట్లు వెయ్యాలని గ్రామ టీడీపీ నాయకులు వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే టీడీపీ శ్రేణులు 2014-2019 మధ్య చేసిన పనులకు బిల్లులు ఇవ్వాలని వారికీ వినతిపత్రం అందజేశారు. పెండింగ్ బిల్లుల కోసం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా అర్హులైన పేద లబ్ధిదారులందరికి పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. అంతేకాకుండా ఎపీ.టి.ఐ.డి.సి ఓ గృహాలను అర్హులైన వారు ప్రభుత్వానికి డిడి కట్టిన లబ్ధిదారులకు కేటాయిస్తామని అన్నారు. అంతేకాకుండా విదేశీ విద్య కోసం ఆర్థిక సహాయం చేయాలనీ కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. 2014-19 తెలుగుదేశం ప్రభుత్వం లో మంజూరు అయి గత ప్రభుత్వం లో రద్దు చేయబడిన అర్హులైన వారి పింఛన్ లను మళ్ళీ పునరుద్దీస్తామన్నారు. అంతేకాకుండా రేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు, పింఛన్లు, సిసీ రోడ్లు, కాలువల కోసం వినతులు అందజేయాగ మాజీ మంత్రి,శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దివ్యంగుల సమస్యల పరిస్కారం కోసం హామీ ఇచ్చారు. అంతేకాకుండా గ్రామాలలో వీధి లైట్లు కోసం విజ్ఞప్తి చేయగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# గుర్ల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ

**విజయనగరం(మనసులో మాట):అక్టోబర్ 31:**గుర్ల మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన విద్యుత్ ఘాతానికి ఐదుగురు విద్యార్థినిలు గురై నెల్లి మర్ల ఆస్పత్రిలో చికిత్స నిమిత్తస్త తరలించినట్లు వార్తా పత్రికల్లో వచ్చిన సమాచారానికి స్పందించి శుక్రవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ ఏ క ృష్ణ ప్రసాద్ గుర్ల కేజీబీవీ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యుత్ ఘాతానికి గురైన గదిని పరిశీలించారు. హాజరైన అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాల లో ఉన్న మొత్తం గదులను పరిశీలించారు. విద్యుత్ శాఖకు సంబంధించిన ఏఈ వారిని వివరాల అడిగి తెలుసుకున్నారు ఏ విధంగా షార్ట్ సర్క్యూటే జరిగిందో దానికి సంబంధించిన నివేదికను ఆయన కోరారు .ఇందులో భాగంగా హాస్టల్ భోజనశాలను వంటగదిలను ఆశ్రమ పాఠశాల స్కూల్ మొత్తము పరిశీలించి విద్యాలయంలో 260 మంది బాలికలు



చదువుతుండగా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని వారిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని ఆశ్రమ పాఠశాలలో ఉన్న విద్యుత్తు వ్యవస్థ కు సంబంధించిన పరికరాలను వైర్లను వాటి యొక్క నిర్వహణ ఎందుకు పట్టించుకోలేదని మండిపడ్డారు. ఈ ఈ కార్యక్రమంలో గుర్ల మండలం తాసిల్దారు పి ఆదిలక్ష్మి గారు, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నారమనాయుడు, విద్యుత్ శాఖ సేఫ్టీ మేనేజర్ మరియు కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపాల్ జానకి పాల్గొన్నారు

# పోలీసు సేవలను మరింత చేరువగా




**విజయనగరం 2వ పట్టణ అక్టోబర్31,(మనసులో మాట):** ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రత్యేకంగా రూపొందించిన సాథ్ని సోషల్ మీడియా పోస్టరును జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో నివసిస్తున్న ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసే ఉద్ధేశ్యంతో 2వ పట్టణ పోలీసులు ప్రత్యేకంగా రూపొందించిన ౹సాథీ౹ వెబ్సైట్, సోషల్ మీడియా ప్లాటామ్స్ ఆవిష్కరించామన్నారు. ప్రజలకు పోలీసు సేవలను చేరువ చేసేందుకు ప్రత్యేకంగా ౹సాథీ౹ ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, అరట్టై, వాట్సాప్ సోషల్ మీడియా అకౌంట్స్ ను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎక్కువగా సోషల్ మీడియా ప్లాట్ఫాం ను వినియోగిస్తున్నందున పోలీసు సేవలను మరింత చేరువ చేస్తున్నామన్నారు. పోలీసులు చేసిన సేవా కార్యక్రమాలను, ప్రజలకు అందించాల్సిన ముఖ్యమైన సమాచారంను, వివిధ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ సోషల్ మీడియా ను వినియోగిస్తామన్నారు. ప్రజలు విజయనగరం 2వ పట్టణ పోలీసులు రూపొందించిన నిసాథ్ని సోషల్ మీడియా అనుసరించడం ద్వారా 2వ పట్టణ పోలీసులు చేపట్టే అవగాహన కార్యక్రమాలు, సలహాలు, సూచనలు, హెచ్చరికలు, చట్టాల వలన కలిగే ప్రయోజనాలు ప్రజలు సులువుగా తెలుసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా ప్రజలు వారి సమస్యలు, విలువైన సలహాలను, సూచనలను ఈ పోర్టల్ ద్వారా 2వ పట్టణపోలీసులకు ఇంటి వద్ద నుండే నేరుగా చెప్పుకోవచ్చునన్నారు. ఈ పోర్టల్ను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారనిజిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి వినూత్నమైన కార్యక్రమం చేపట్టిన విజయనగరం 2వ పట్టణ సి.ఐ. టి.శ్రీనివాసరావును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే తరహాలో జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లను త్వరలో సోషల్ మీడియా ప్లాటామ్స్ ను ప్రారంభించి, పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఎస్బీ సి.ఐ. ఎ.వి.లీలారావు, మహిళా పోలీసు స్టేషన్ సిఐ ఇ.నరసింహమూర్తి పాల్గొన్నారు.

# భారతదేశ నిర్మాణానికి సమైక్యతకు నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్

**విజయనగరం:(మనసులో మాట)అక్టోబర్ 31:**ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి స్వేచ్ఛా వాతావరణం భారతదేశంలో ఉందంటే అది సర్దార్ వల్లభాయ్ పటేల్ వలనే అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఉద్ఘాటించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దేశనిర్మాణానికి, సమైక్యతకు ఎంతోపాటుపడి ఎన్నో విషయాల్లో కఠినమైన నిర్ణయాలతో సమగ్ర భారతావనిని నిర్మించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. ఆ మహా నాయకుడి 150వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన గొప్పతనాన్ని యువతకు, భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పోలీస్ ప్రాంగణం నుండి బాలాజీ కూడలివరకు సమైక్యతా ర్యాలీను నిర్వహించుకొంటున్నట్లు తెలిపారు. పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ భారతదేశ పౌరుడి గా గర్వంగా చెప్పుకొంటున్నామంటే దానికి కారణం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. వల్లభాయ్ పటేల్ చేసిన త్యాగాలు వలన ఆయనకు సర్దార్ అనే బిరుదు ఇచ్చారని గుర్తు చేశారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విజయనగరం శాసన సభ్యురాలు అదితి గజపతి రాజు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్, హైదరాబాద్, జునాఘడ్ సంస్థానాలను తన రాజనీతితో చాకచక్యంగా భారతావని లో విలీనం చేసిన మహనీయుడని అన్నారు. ఎన్ని వ్యతిరేకతలు వచ్చినా భారత దేశం మొత్తం ఒకే పరిపాలనా వ్యవస్థ ఉండాలని సంకల్పించి ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీసెస్ ను రూపకల్పన చేసి గొప్ప వ్యక్తి అని తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కవాతు మైదానం లో ఏర్పాటుచేసిన సాంస్క ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. యూనిటీ మార్చ్ సెల్ఫీ పాయింట్ లో




మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఫోటోలు దిగారు. దేశీయ ఉత్పత్తులు వినియోగం , దేశానికి సేవ చేస్తానని , జాతీయ సమైక్యత దినం సందర్ంగా విద్యార్థినీ, విద్యార్థులు, వాలంటీర్లు తో ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు వాడకం నిరోధించే నిమిత్తం యువత తో ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ శిక్షణా కళాశాల ప్రాంగణం లో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి శ్రంధాంజలి ఘటించారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జెండా ఊపి సమైక్యతా ర్యాలీని ప్రారంభించారు.ఈకార్యక్రమం లో జిల్లా ఎస్పీ ఎ ఆర్ దామోదర్, కూటమి నాయకులు రాజేష్ వర్మ, పాలవలస యశస్వి, మై భారత్ జిల్లా యువజన సమన్వయ కర్త ప్రేమ్ భరత్ కుమార్, రెడ్ క్రాస్ కార్యకర్తలు , స్వచ్ఛంద సంస్థలు, పెద్ద సంఖ్యలో పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**అనకాపల్లి (మనసులో మాట),అక్టోబరు 31:** భారత తొలి ఉపప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమం శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి, కె.కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ గుజరాత్లోని నడియాడ్లో వ్యవసాయ దారుల కుటుంబం జన్మించిన వల్లభ్భాయ్ పటేల్ స్వాంతంత్ర్య పోరాటంలో ఆయన చూపిన తెగువకు సర్దార్ బిరుదును పొందారని తెలిపారు. సాధారణ కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుంచి గొప్ప వ్యక్తిగా పేరు తెచ్చుకోవాలన్న కోరికతో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ దానికి మార్గం ఇంగ్లీష్ విద్యాభ్యాసమేనని నమ్మి, అందుకోసం తండ్రిని కోరి, అనేక ఇబ్బందుల మధ్య ఆంగ్లమాధ్యమంలో చదువు ప్రారంభించి స్వయంకృషితో భారతదేశ తొలి ఉపప్రధాని పదవి వంటి ఉన్నత స్థానానికి చేరుకొన్నారన్నారు. పట్టుదలకు, లక్ష్యం సాధించుటకు, దేశ సమైక్యతకు కఠోరశ్రమపడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశాన్ని సమైక్యపరచిన వారి జయంతిని భారతప్రభుత్వం రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)గా ప్రకటించిందని, నేడు వారి 150 జయంతి జరుపుకుంటున్నట్లు తెలిపారు. దేశ నిర్మాణానికి ఆయన చేసిన త్యాగాలు, నిర్ణయాలు నేటికీ భారత పరిపాలనలో మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, పటేల్ గారి స్ఫూర్తితో దేశం మరింత బలంగా, ఐక్యంగా ముందుకు సాగుతుందన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషిగా



పేరుగాంచిన సర్దార్ వల్లభారు పటేల్ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం అనేక స్వతంత్ర్య సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి ఆయన కృషి, పట్టుదలే కారణమని తెలిపారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుందన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారని, భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించినట్లు తెలిపారు. రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్గా వ్యవహరించారని, స్వాతంత్ర్యానంతరం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హెూంశాఖ మంత్రి గానూ, భారత ఉప ప్రధాన మంత్రి గానూ బాధ్యతలను నిర్వహించి, దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేసినట్లు తెలిపారు. కేవలం 40 మాసాలు మాత్రమే పదవిలో ఉన్ననూ అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించిన ఘనత ఆయనే దక్కుతుందనన్నారు. 1950 డిసెంబరు 15న మరణించిన 4 దశాబ్దాల అనంతరం 1991లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి ఆయన పట్ల దేశానికి గల గౌరవాన్ని చాటుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి విజయకుమార్, వివిధ సెక్షన్లు సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంటు తో ఎండుచేపలు ఉత్పత్తి



**ఎస్. రాయవరం, అక్టోబర్31,(మనసులో మాట):**మత్స్యకార మహిళలు అంతా గ్రూపులుగా ఏర్పడితే ఎండు చేపలును ఎండపెట్టుకొనేందుకు సోలార్ ప్లాంటు ను ఏర్పాటు కు అర్థిక సహాయం అందచేస్తామనిరాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడిఅనిత అన్నారు. శుక్రవారం ఆమె అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలం బంగారమ్మపాలెం మత్స్యకార మహిళలుతో మాట్లాడారు. సోలార్ ప్లాంటు ద్వారా నాలుగురోజుల్లో ఎండే చేపలును ఒకే రోజులో ఎండబెట్ట వచ్చునని ఆమెతెలిపారు.ఇలా ఎండినచేపలు నాణ్యత పెరుగుతుందని, మార్కెట్ లోధర పెరగటమే కాకుండా, తామే మార్కెట్ సదుపాయం కల్పిస్తామని తెలిపారు. మత్స్యకార మహిళలు గ్రూపులుగా ఏర్పాటు అయితే డిఅర్ డిఎ ద్వారా రుణం పొందవచ్చునన్నారు. దీనీపై చర్యలుతీసుకోవాలంటూ డిఅర్ డిఎ పిడి ని మంత్రి ఆదేశించారు. రేవుపోలవరం నుండి బంగారమ్మపాలెం వరుకు ఉన్న రోడ్డునిర్మాణంకు రూ. 2.30 కోట్లు మంజూరు చేసామని త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. అంతకు ముందు కాపులవాతడ గ్రామంలో కొబ్బరిచెట్టుపై నుండిజారిపడటంతో దివ్యాంగుడుగామారిన దమ్ముశ్రీను ను హెూంమంత్రి పరామర్శించి అర్థిక సాయం అందచేసారు. ట్రై సైకిల్ మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రమేష్ బాబు, ఎంపిడిఓ మీనాకుమారి, టిడిపి నియోజకవర్గ కన్వీనరు కె. వేంకటేష్, మండల టిడిపి అధ్యక్షుడు అబద్ధం, ప్రధానకార్యదర్శి నర్సింహా మూర్తి స్థానిక టిడిపినాయుకులు పాల్గొన్నారు.

# తుఫాను బాదితులకు నిత్యావసరాలు పంపిణీ

**పెందుర్తి అక్టోబర్ 31:(మనసు లో మాట):** పెందుర్తి నియోజకవర్గం మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నిత్యవసర సరుకులను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు , నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఏపీ ఆయిల్ సీడ్ చైర్మన్ గండి బాబ్జి తదితరులు శుక్రవారం పంపిణీ చేసారు. జీవీఎంసీ 96 వ వార్డు పెందుర్తి మహిళా ప్రగతి కేంద్రం సమావేశ మందిరంలో జీవీఎంసీ 96 వ వార్డు ఏకలవ్య కాలనీ తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు అత్యవసర సరుకులతో పాటు తక్షణ ఆర్థిక సహాయం కింద ఒక మనిషికి రూ.1000 గరిష్టంగా కుటుంబానికి మూడు వేల రూపాయల్లో నగదు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకట అప్పారావు, జీవీఎంసీ జోన్ 8 జోనల్ కమిషనర్ శంకరరావు, అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు,జీవీఎంసీ వార్డు కార్పొరేటర్లు రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, సేనాపతి



శంకర్రావు,ముమ్మన దేవుడు, నియోజవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ గొర్లి రాము నాయుడు,పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ ఐతి సింహాచలం, ఏపీ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మడక పార్వతి, ఏఎంసి వైస్ చైర్మన్ గోరపిల్లి సోము నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ ఆర్ఎస్ నాయుడు, ఉరిటి గోవింద్, సంతోష్, ముమ్మన సతీష్, గొంతిన హైమవతి, ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ, మండల పార్టీ అధ్యక్షులు కొరుపోలు రాము నాయుడు, వార్డు అధ్యక్షులు డిబిఎల్ నాయుడు, కంచిపాటి మధు, రాజేంద్ర ప్రసాద్, పిన్నింటి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ముంపు బాధితులకు బొడ్డేడ ప్రసాద్ భోజన ఏర్పాట్లు



**మునగపాక, అక్టోబర్ 31, మనసులో మాట:**మొంథా తుఫాన్ కారణంగా మునగపాకలో ఆవ కాలువకు గండి పడింది.దీంతో ఈతపేట,ఎస్సీ కాలనీ,జగనన్న కాలనీలు నీటి ముంపునకు గురయ్యాయి.ఈ మేరకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ముంపు ప్రాంతాలలో పర్యటించారు.కాలనీవాసులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు భోజనం వసతిని తమ సొంత నిధులతో ఏర్పాటు చేస్తామన్నారు. మునగపాక తహసీల్దార్ సత్యనారాయణతో మాట్లాడి ముంపు బాధితులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు,పీఏసీఎస్ మాజీ చైర్మన్ కోనపల్లి రామ్మోహనరావు, పిల్లి అప్పారావువైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలి



**మునగపాక, అక్టోబర్ 31, మనసులో మాట:** మోథ్ర తుఫన్ కారణంగా పనులు లేక ఇంటికి పరిమితమైన వ్యవసాయ కూలీలకు, సన్న చిన్న కారు రైతులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక “జగ్గప్ప గారి ఇస్తవ”, జగనన్న కాలనీ, యాతపేట, ఎస్సీ కాలనీలో ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా వ్యవసాయ కూలీలతో పాటుగా, రైతులు అపారంగా నష్టపోయారు అన్నారు. వరి నీట మునిగి కుళ్లిపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షాల కారణంగా పొలాల్లో గడ్డి కుళ్ళి పశువులకు దానా లేక పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాడి రైతులకు పశుగ్రాసం పంపిణీ చేసి ప్రభుత్వం ఆదుకోవలసిన పరిస్థితి ఉందన్నారు. అధికారులు తక్షణమే ముంపు ప్రాంతాలను పరిశీలించి తీవ్రంగా నష్టపోయిన చెరకు రైతులకు ఎకరాకు రూ.50 వేలు, వరి పంటకు రూ.25 వేలు పరిహారం అందజేయాలని, అదేవిధంగా జగనన్న కాలనీ, యాతపేట, ఎస్సీ కాలనీల వరద బాధితులకు తక్షణ సాయం కింద 50 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులతోపాటు ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఆదారి మహేష్, సిపిఎం నాయకులు పెంటకోట సత్యనారాయణ, టెక్కలి జగ్గారావు, టెక్కలి దేవకి, రైతులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ నిషేధం

**స్కానింగ్ వివరాలు ఇవ్వాల్సిందే**
**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. జీవన రాణి**




**విజయనగరం:(మనసులో మాట)అక్టోబర్ 31:**పిసి. మరియు పిఎన్డిటి చట్టం ప్రకారం లింగ నిర్ధారణ నిషేదించడం జరిగిందని, స్కానింగ్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేసి కార్యాలనికి ఇవ్వాల్సిందేనని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. జీవన రాణి స్పష్టం చేసారు. శుక్రవారం డిఎంహెచ్ఓ కార్యాలయం లో డిఎంహెచ్ఓ అధ్యక్షతన పి.సి మరియు పండట్ అమలుపై సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న 22 స్కానింగ్ సెంటర్లుతో పాటు ప్రైవేట్ ఆధ్వర్యంలో మరో 102 సెంటర్లు పనిచేస్తున్నాయని ఆయా కేంద్రాలు స్కానింగ్ వివరాలు అందించాలని, లింగ నిర్ధారణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా స్కానింగ్ టారిఫ్ లను ప్రకటించాలన్నారు. స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్లు మరియు రేడియాలజీ యూనిట్ల కార్యకలాపాలపై మానిటరింగ్, రికార్డ్ నిర్వహణ, రిజిస్టర్ నవీకరణ వంటి అంశాలపై సమీక్ష చేపట్టారు. ప్రతి కేంద్రం తప్పనిసరిగా ఫార్మ్ఎఫ్లను సక్రమంగా నింపి సమర్పించాలని, నిరంతరం తనిఖీలు నిర్వహించి అవకతవకలు జరగకుండా చూడాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా సలహా కమిటీ సభ్యులైన చిన్న పిల్లల వైద్య నిపుణులు డా. దీపక్ కుమార్ ప్రజారోగ్య నిపుణులు, గైనకాలజిస్ట్ డా. జి. సుధ, ఎన్జిఓ ప్రతినిధి జెకె దుర్గ, డిఐపిఆర్ఓ పి. గోవింద రాజులు, అదనపు డిఎంహెచ్ఓ డా. కె రాణి, ఉప డిఎంహెచ్ఓ డా. సూర్యనారాయణ, డెమో వి చిన్నతల్లి, ఎస్ ఒ గిరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎటువంటి ప్రమాదం జరగక ముందే విద్యుత్ స్తంభాన్ని సరి చేయాలి



**గూడెం/సీలేరు అక్టోబర్ 31:(మనసు లో మాట):**జెర్రీల గ్రామపంచాయతీకి వెళ్లే రహదారి మార్గ మధ్య జె.రాళ్లగడ్డ రాసకోట మధ్యలో ఈ విద్యుత్తు స్తంభం సగం వాలిపోయి ఉంది ముంత తుఫాన్ ఈదురు గాలులకు పడిపోయే ప్రమాదంలో విద్యుత్తు స్తంభం ఉంది విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని విద్యుత్ స్తంభమును సరైన పద్ధతిలో అమర్చా ఈ రహదారి వైపు ప్రయాణం చేసే ప్రజలు ప్రమాదంలో పడకుండా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే మేల్కోవాలి ఈ రహదారి మార్గంలో దబ్బగొంది చింతలవాడ కొండపల్లి రాళ్లగడ్డ కొండ్రుపల్లి గిల్లగొంది గ్రామాలవాసులు నిరంతరంగా ప్రయాణం చేస్తుంటారు ఎటువంటి ప్రమాదం జరగక ముందే విద్యుత్ శాఖ అధికారులు మేలుకోవాలని జెర్రీల పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షులుచిక్కుడు అశోక్ కోరుతున్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలి



**మునగపాక, అక్టోబర్ 31, మనసులో మాట:**మోథ్ర తుఫన్ కారణంగా పనులు లేక ఇంటికి పరిమితమైన వ్యవసాయ కూలీలకు, సన్న చిన్న కారు రైతులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక “జగ్గప్ప గారి ఇస్తవ”, జగనన్న కాలనీ, యాతపేట, ఎస్సీ కాలనీలో ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా వ్యవసాయ కూలీలతో పాటుగా, రైతులు అపారంగా నష్టపోయారు అన్నారు. వరి నీట మునిగి కుళ్లిపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షాల కారణంగా పొలాల్లో గడ్డి కుళ్ళి పశువులకు దానా లేక పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాడి రైతులకు పశుగ్రాసం పంపిణీ చేసి ప్రభుత్వం ఆదుకోవలసిన పరిస్థితి ఉందన్నారు. అధికారులు తక్షణమే ముంపు ప్రాంతాలను పరిశీలించి తీవ్రంగా నష్టపోయిన చెరకు రైతులకు ఎకరాకు రూ.50 వేలు, వరి పంటకు రూ.25 వేలు పరిహారం అందజేయాలని, అదేవిధంగా జగనన్న కాలనీ, యాతపేట, ఎస్సీ కాలనీల వరద బాధితులకు తక్షణ సాయం కింద 50 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులతోపాటు ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం అధ్యక్షులు ఆదారి మహేష్, సిపిఎం నాయకులు పెంటకోట సత్యనారాయణ, టెక్కలి జగ్గారావు, టెక్కలి దేవకి, రైతులు పాల్గొన్నారు.

# రైతుని కోలుకోలేని దెబ్బతీసిన మొంథా తుఫాను



**విజయనగరం:(మనసులో మాట) అక్టోబర్ 31:** రాష్ట్రంలో ఇటీవల వచ్చిన మొంథా తుఫాను ప్రభావంతో రైతుల కష్టార్జితం కరిగి కన్నీరై పారిందని ఆంధ్రప్రదేశ్ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఆవేదన వ్యక్తంచేశారు శుక్రవారం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నెలరోజుల నుండి విడవకుండా అడపా దడపా కురుస్తున్న వర్షాలకు భారీ తుఫాను తోడ్కె రైతులకు, ముఖ్యంగా వ్యవసాయమే జీవన ఆధారంగా బ్రతికే కౌలు రైతులకుకన్నీళ్ళు మిగిల్చిందని రాష్ట్రవ్యాప్తంగా వరి,పత్తి, మొక్కజొన్న,మినుము,పెసర,సజ్జ,మిరపఅరటి,బొప్పాయి, పసుపు ,చెరకు,కూరగాయలు నేల మట్టమైపోయాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అంచనాల మేరకు 25 జిల్లాల్లో 396 మండలాల్లో 2320 గ్రామాల్లో పంటలు నష్టపోయినట్టు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని 2.5 లక్షల ఎకరాల్లో వరి దెబ్బ తిందని భీశెట్టి అన్నారు. వ్యవసాయంలో 829 కోట్లు,ఉద్యానం లో 39.99 కోట్లు నష్టం వాటిల్లినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసిందని నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరగతిన తగిన చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలని భీశెట్టి డిమాండ్ చేశారు మొంథా తుఫాను వలన ప్రాణ,ఆస్తినష్టం తీవ్ర స్థాయిలో జరగకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అదుతేమైన టెక్నాలజీ నీ అందిపుచ్చుకుని పోలీసు,రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ,రవాణా శాఖ,గ్రామ సచివాలయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసాయని రాష్ట్రంలో దాదాపు 1270.11 కోట్ల మత్య సంపద మొంథా తుఫాను ప్రభావంతో నష్టం జరిగినా మత్యకారుల కుటుంబాల ప్రాణాలు కాపాడటంలో ప్రభుత్వం విజయం సాధించిందని అన్నారు,కేంద్ర ప్రభుత్వం కూడా వెంటనే రాష్ట్రానికి ఆర్థిక సహాయం చెయ్యాలని భీశెట్టి కోరారు,ఈ సమావేశంలో లోక్ సత్తా నగర అధ్యక్షుడు తాత్రాజు రాజారావు,కార్యదర్శి పి.ఎల్. ఎన్. రాజు, పౌర వేదిక నాయకులు జలంత్రి రామచంద్ర రాజు,పిడకల ప్రభాకరరావు, తుమ్మగంటి రామ్మోహన్ రావు,ఇప్పలవలస గోపి,యాగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి ఉత్సాహంగా జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలీ

**పెందుర్తి మనసులో మాట అక్టోబర్ 31:** పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్, సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో పాటు 50 మంది విశాఖ డిఫెన్స్ కాలేజీ విద్యార్థులతో కలిసి,ర"రాష్ట్రీయ ఏకతా దివస్ 2025" (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా"ఆయన సేవా స్ఫూర్తి దేశ ఐక్యతకు నాంది" అనే నినాదంతో" రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రన్ పెందుర్తి చిన్నముషవాడ జంక్షన్ నుండి పెందుర్తి జంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ "సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత స్వతంత్రం తర్వాత దేశంలోని 562 సంస్థానాలను ఏకం చేసి, దేశ ఐక్యతకు పునాది వేశారు. ఆయన కృషితోనే నేటి ఆఖండ భారత దేశం ఏర్పడింది. దేశ రక్షణ, ఐక్యత కోసం తీసుకున్న ఆయన దృఢ నిర్ణయాల కారణంగా 'ఉక్కు మనిషి'గా




ఆయనకు గౌరవం లభించింది. ఆయన జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడం ప్రతి భారతీయునికి గర్వకారణం" అని అన్నారు.తరువాత ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, దేశ ఐక్యతకు ప్రతిజ్ఞ చేశారు. ఆ తరువాత గుర్తుగా పోలీస్ స్టేషన్ పరిధిలో మొక్కలు నాటారు.

# రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడనాగేశ్వరరావు భరోసా



**మునగపాక, అక్టోబర్ 31, మనసులో మాట:** మునగపాకజి మండలం, మునగపాక గ్రామంలో సంతబయల, ఎస్సీ కాలనీ, యాత పేట వీధులలో వరద వలన పూర్తిగా మునిగిపోయిన పరిసరాలలో రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజక తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా బాధితతులతో మాట్లాడుతూ వరద బాధితులను పూర్తిగా ఆదుకుంటామని, అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, ఏ ఒక్కరిని నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని నాగేశ్వరరావు భరోసా పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, పిఏసిఎస్ చైర్మన్ విల్లూరి నర్సింగరావు, ఎలమంచిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి లక్ష్మణరావు, బిలా లక్ష్మణరావు, ఆడారి జగన్నాధరావు, కాంద్రేగుల వెంకటరమణ, కట్టుమూరి చిత్తేశ్వరరావు, బొద్దపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను నష్టనివారణలో జిల్లా యంత్రాగానికి అభినందనలు

**అనకాపల్లి (మనసు లో మాట) అక్టోబరు 31:** మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా ముందుజాగ్రత్తలు తీసుకున్న జిల్లా యంత్రాగానికి, అహర్నిషలు శ్రమించిన జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ కు అభినందనలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జిల్లా లోని రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారదానది కి గండి పడిన ప్రాంతాన్ని పార్లమెంటుసభ్యులు సి.ఎం.రమేష్, జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ శారదానది గట్టుకు జనావాస ప్రాంతాలలో ఎటువంటి గండ్లు పడకుండా జిల్లా యంత్రాగం కృషిచేసిందని, కాని విపత్కర పరిస్థితులలో రాంబిల్లి మండలం రజాల అగ్రహారం వద్ద శారనానదికి గండి పడిన కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరుగకుండా చర్యలు తీసుకున్న జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, శాసనసభ్యులు విజయ కుమార్ గత రెండు రోజులుగా రాత్రిపగలు ఇక్కడే ఉండి జనావాసాల పైకి నీరుపోకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ గండి వలన సుమారు 400 ఎకరాలు పంటనష్టం జరిగిందని, ప్రాణనష్టం జరుగకుండా పొలాలలో చిక్కుకున్న నలుగురిని రెస్క్యూ బృందాలు రక్షించడం జరిగిందని తెలిపారు. జిల్లా



కలెక్టరు ఆధ్వర్యంలో తాత్కాలికంగా గండిపూడ్చివేత పనులు చేపడుతున్నట్లు, సుమారు 35 వేల ఇసుకబస్తాలు సిద్దంచేయడం జరిగిందని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి 2.50 కోట్లతో నీటిపారుదలశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్దంచేసినట్లు ఆమె తెలిపారు. జిల్లాలో 2000 హెక్టార్లలో పంటనష్టం, 100 హెక్టార్లతో ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని, ఎక్కడా విద్యుత్ అంతరాయం రాకుండా ముందుగా అవసరమైన విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ ఫార్మర్స్ సిద్దంచేసుకొని వెంటనే సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. తుఫాను సమయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్న రెవిన్యూ, పోలీసు, ఫైర్, గ్రామీణ నీటిసరఫరా, ఇరిగేషను, వైద్యశాఖ, విద్యుత్ శాఖ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, పంచాయతీ తదితర శాఖల సిబ్బంది అందరికీ ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు.

# జన జాతీయ గౌరవ దివాస్ మహోత్సవాలు గిరిజనులకు ఆహ్వానం

**పాడేరు అక్టోబర్ 31 ( మనసులో మాట ):** శుక్రవారం ఐటిడిఏ పి ఓ ఛాంబర్ నందు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ బిర్స ముండా జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జన జాతీయ గౌరవ దివాస్ మహోత్సవాలు నవంబర్ 1 నుండి 15 తారీకు వరకు జరగనున్నాయని కావున గిరిజనులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొవాలని తెలియజేశారు. ఈ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఐటీడీఏ నుంచి కాఫీ హౌస్ వరకు కార్నివాల్ జరుగుతుందని, ఈ కార్నివాల్ లో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభంభించేలా వివిధ రకాలైనటువంటి సంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించడం జరుగుతుందని అనంతరం కాఫీ హౌస్ నందు మొక్కలు నాటే కార్యక్రమం, బిర్సా ముండా చిత్రపటానికి మరియు గిరిజన స్వతంత్ర సమరయోధులకు పూలమాలతో నివాళులు అర్పిస్తామని తెలియజేశారు. స్వాతంత్ర గిరిజన సమరయోధులు మరియు సాంఘిక సమస్యలపై పోరాడే గిరిజన సంఘసంస్కర్తలు ఎవరైతే గుర్తించకుండా వెనకబడి ఉన్నారో వారందరినీ పురస్కరించుకొని భవిష్యత్తు తరాలకు తెలియజేసే విధంగా ఈ జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. ట్రైబల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ తో కలిసి గిరిజనుల సాంస్కృతిక కళలు వేషధారణ మరియు జ్ఞానాన్ని డాక్యుమెంటరీ చేస్తున్నామని అన్నారు. గిరిజనులు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగినటువంటి వాళ్లు ముందుకొచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారి కళను ముందుకు తీసుకుని వెళ్లే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. గిరిజనులు ఎవరైతే సాంప్రదాయ వైద్య పద్ధతులు తెలిసి ఉన్నారో వాళ్లందరికీ ఆధునిక వైద్య పద్ధతులు కూడా నేర్పించి ఆపద కాలంలో ప్రాథమిక చికిత్స చేసే విధంగా వర్క్ షాపులు ఇస్తామని తెలిపారు. ఆది కర్మయోగి అభియాన్ ద్వారా గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి వ్యక్తులకు నాయకత్వ లక్షణం పెంపొందించి గ్రామానికి ఏవైతే మౌలిక వసతులు, కెరియర్ బిల్డింగ్ నిర్మించుకునే విధంగా విలేజి యాక్షన్ ప్లాన్ తయారు చేశామన్నారు. ఈ సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అల్లూరి సీతారామరాజు జిల్లా ఐటీడీఏ పాడేరు కి ఆది కర్మయోగి పురస్కారం అందజేశారని తెలియజేశారు. ఈ యాక్షన్ ప్లాన్ ద్వారా రాబోయే ఐదేళ్లలో గిరిజన గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.

# దేశ ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలి

ఘనంగా 'జాతీయ ఐక్యతా దినోత్సవం
జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్




**పాడేరు, అక్టోబర్ 31 (మనసులో మాట):** భారతదేశం పౌరుల యొక్క ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పాలని, అదే ఏక్తా రన్ ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు.సర్ధార్ వల్లభ భాయి పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా రన్ కార్యక్రమం పోలీసు శాఖల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్ వద్ద ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ తోకలసి రాష్ట్రీయ ఏక్తా రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి హెూం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని కొనియాడారు. నేడు ఆయన 149వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జయంతి వేడుకలను నిర్వహించు కుంటున్నామని అన్నారు. ఏకీకృత భారతదేశాన్ని రూపొందించే పనికి నాయకత్వం వహించాడని కొనియాడారు. దాదాపు 565 స్వయం పాలక రాచరిక రాష్ట్రాలను 1947 భారత స్వాతంత్ర్య చట్టం ద్వారా విలీనం చేసేందుకు ఒప్పించిన ఘనత ఆయనదని అన్నారు.
జునాఘడ్, హైదరాబాద్, కాశ్మీర్ వంటి రాష్ట్రాలను కూడా ఆపరేషన్ పోలో పేరిట భారతదేశంలో విలీనం చేసిన మహనీయుడు పటేల్ అని వివరించారు. స్వతంత్ర దేశంలో జాతీయ సమైక్యత పట్ల అతని గల నిబద్ధత,స్ఫూర్తికి భారతదేశపు ఉక్కు మనిషి అనే పేరు తెచ్చిపెట్టిందని కలెక్టర్ గుర్తుచేశారు. అటువంటి మహనీయుని కృషి, దీక్ష, పట్టుదలను స్మరించుకుంటూ ఆయన జయంతిని ఏక్తా దివాస్ గా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. దేశ సమగ్రతకు, ఐక్యతకు, భద్రతకు మేమంతా పాటుపడుతామని పునరుద్ఘాటించడానికే రన్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఏడాది కాకుండా ప్రతి రోజు ఈ విధమైన కార్యక్రమాలు చేస్తూ మనదేశం గొప్పతనాన్ని, ఐక్యతను యావత్ ప్రపంచానికి చాటిచెప్పాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, డిఎస్పి ఎస్.కె. షహబాజ్ అహ్మద్ వివిధ శాఖల అధికారులు, పోలీసులు తదితరులు ఉన్నారు.

# అంటువ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి



**ఎస్. రాయవరం, అక్టోబర్, 31,(మనసులో మాట):** తుఫాన్ అనంతరం గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి పంచాయితీలోశానిటెషన్, క్లోరినేషన్ చర్యలు చేపట్టాలని డిప్యూటీ ఎంపిడిఓ బంగారుసత్యనారాయణ పంచాయితీ సిబ్బంది ని ఆదేశించారు. మండలంలో తిమ్మాపురం, పెద్దగుమ్మాలూరు, చిన్న ఉప్పలం గ్రామాల్లో పారిశుద్ధ్యపనులు ను ఆయనశుక్రవారం పరిశీలించారు. గ్రామాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా డ్రైనేజ్ లో బ్లీచింగు,మోలాథియన్ చల్లాంచాలని సూచించారు. తడి, పొడి చెత్తలను సేకరించి సంపంద తయారీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. తిమ్మాపురంలోని సంపంద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమం లో తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ, కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వారీగా అన్ని పంటలకు అవసరమైన ఇన్పుట్స్ బి ఆర్సిలో అందుబాటులో ఉండాలి



**మునగపాక, అక్టోబర్ 31, మనసులో మాట:** మునగపాక మండలం చూచుకొండ కొండ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లచ్చన్న చేతులు మీదుగా విఘ్నేశ్వర బయో రిసోర్ సెంటర్ ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వారీగా పంటల వారీగా కావాల్సిన అన్ని రకాల ఇన్పుట్ ముందుగానే తయారుచేసి సెంటర్లో అందుబాటులో ఉంచాలని తెలియజేశారు.రైతులతో తుఫాను తరువాత పంటలో వచ్చే తెగుళ్ల గురించి రైతులకు తెలియజేసి జిల్లేడు కషాయం, దశపర్ని ఇంగువతో కలిపి స్ప్రే చేయమని చెప్పడం జరిగింది.సేంద్రీయ పోటాస్ స్ప్రే చేయడం వల్ల పంట గరుకు ఏర్పడి పురుగుల ఆశించే అవకాశం ఉండదని మరియు పోల్లు గింజలు రావని తెలియజేయడం జరిగింది. ఈ కషాయాలు ద్రావణాలు అన్ని కూడా గ్రామం లో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంలో దొరుకుతాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డి సూరి అప్పారావు, ఎంపీటీసీ సభ్యులు కిరణ్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు మారిశెట్టివెంకటరమణ , గ్రామ పెద్దలు , రైతులు,మహిళా సంఘాల సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనకాపల్లి లో ఐదు దేవస్థానాల ట్రస్ట్ బోర్డు ల చైర్మన్ లు, పాలకమండలి సభ్యులు నియామకం

అనకాపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జి భీమరశెట్టి రాంకీ నియామక పత్రాలు అందజేత



**అనకాపల్లి, అక్టోబర్ 31 (మనసులో మాట):** మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సిఫార్సు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పలు దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ లకు పాలకమండలి లు నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్, అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర లకు నూతనంగా నియమితులైన పాలకమండలి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా పీలా నాగ శ్రీను , మరియు పాలక మండల సభ్యులు నియమితులు కాగా శ్రీ హిమగిరి సత్యనారాయణ దేవస్థాన చైర్మన్ గా అప్పికొండ గణేష్, పాలకమండల సభ్యులు నియమితులయ్యారు. శ్రీ సుంకరమెట్ట సత్యనారాయణ సూర్యనారాయణమూర్తి దేవస్థాన చైర్మన్ గా బొడ్డేడ మురళి మరియు పాలకమండల సభ్యులు గా నియమితులు కాగా శ్రీ జగన్నాథ స్వామి దేవాలయ చైర్మన్ గా దాడి బుజ్జి మరియు పాలక మండల సభ్యులు నియమితులయ్యారు. ఇదిలావుండగా టెలికాం బోర్డు సభ్యులుగా బుద్ధ రాజేష్ నియమితులు కావడం జరిగింది. ఈ సందర్భంగా అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ పాలకమండలి సభ్యులకు శాలువాలు కప్పి నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.



# ఐక్యతా స్ఫూర్తికి ఆదర్శం 'సర్ధార్ వల్లభాయ్ పటేల్'

అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్




**అనకాపల్లి, అక్టోబర్ 31 (మనసు లో మాట):** అనకాపల్లి బైపాస్ రోడ్డు లోని ఎంపీ కార్యాలయం లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ మై భారత్ (నెహ్రు యువ కేంద్రం) అధ్వర్యం లో శుక్రవారం సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్ధార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశభక్తి, సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించడానికి పౌరులను, ముఖ్యంగా యువతను భాగస్వాములను చేయడానికి, ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నుంచి దేశవ్యాప్తంగా నెల రోజులుపాటు 'ఐక్యతా మార్చ్' ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. అందులో భాగంగా అనకాపల్లి జిల్లాలో కూడా ఐక్యతా మార్చ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ డిప్యూటీ డైరక్టర్ గొర్లి మహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్, భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఐక్యత మార్చ్ ప్రొగ్రాం కో%-%ఆర్డినేటర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, భాజపా ప్రధాన కార్యదర్శి బి.రత్నభరత్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పలకా రవి తదితరులు పాల్గొన్నారు. 4 న ఐక్యతా నడక ర్యాలీ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ (నెహ్రూ యువ కేంద్రం) ఆధ్వర్యంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి మాసోత్సవ వేడుకల్లో భాగంగా నవంబర్ 4 న సాయంత్రం 3 గంటలకు 'ఐక్యత నడక' కార్యక్రమం జరుగుతుందని స్థానిక విలేకరుల సమావేశంలో మై భారత్ డిప్యూటీ డైరక్టర్ గొర్లి మహేశ్వరావు తెలిపారు. శారదానది ఒడ్డున ఐక్యత నడక ర్యాలీ ప్రారంభమై నాలుగురోడ్ల జంక్షన్, పెరుగుబజార్, మెయిన్ రోడ్డు, గవరపాలెం పార్క్ సెంటర్ మీదుగా సుంకరమెట్ట శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం వరకు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఐక్యత మార్చ్ ప్రొగ్రాం కో ఆర్డినేటర్ బొడ్డేడ నాగేశ్వరరావు, భాజపా ప్రధాన కార్యదర్శి బి.రత్నభరత్, ఉపాధ్యక్షులు పలకా రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీకి ఘన నివాళులర్పించిన షేక్ షఫీ

**పెందుర్తి (మనసులో మాట) అక్టోబర్ 31:** మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా ఘన నివాళులర్పించారు శుక్రవారం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షఫీ, ఆమె దేశానికి అందించే సేవలను ప్రస్తుతించారు ఇందిరా గాంధీ పాలనా కాలం దేశానికి స్వర్ణ యుగమని ప్రపంచ దేశాలలో భారత్ కు గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టారని షఫీ కొనియాడారు. సంస్కరణలు అమలు చేసి దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఇందిరాగాంధీ ఎంతో సేవ చేశారని వెల్లడించారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఇందిరాగాంధీ దేశ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇన్ని ఇందిరాగాంధీ అడుగుజాడల్లోనే ఎల్లప్పుడూ నడుస్తోందని స్పష్టం చేశారు. 1984 అక్టోబర్ 31న అంగ్రక్షకుల తూటాలకు



ఇందిరాగాంధీ బలి అయ్యారని ఆవేదన వెలిబుచ్చారు.

# వంతెనలకు అడ్డంగా ఉన్న జంగిల్స్ ను క్లియర్ చేయిస్తున్న కూటమి నేతలు

ఎలమంచిలి టిడిపి నేత దొడ్డి శ్రీనివాసరావు పర్యవేక్షణలో



**మునగపాక, అక్టోబర్ 31, మనసులో మాట:** ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు సుందర విజయ్ కుమార్ ఆదేశాలతో ఎల్లమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావుమునగపాక మండలం మునగపాక గ్రామంఈతపేట పరిసరి ప్రాంతాల్లో ,రోడ్లపైకి పంట కాలువ పొంగి నీరు రావడం వలనరైతులు స్వచ్ఛందంగా జంగిల్ క్లీన్ చేయడం ద్వారా రోడ్లపై నీరు తగ్గింది. రోలుగడ్డ పొంగి కుమార్ పురం దగ్గర గండి కొట్టడం ద్వారా అక్కడ కూటమి నాయకులు విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ఆదేశాలతో తహసిల్దార్ సత్యనారాయణతక్షణ చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించడం జరిగింది . ఈ పనులు పర్యవేక్షణలో దాసు పాత్రను మధుబాబు, ఏ వరహాలు. ఆవ కాలువ చైర్మన్ ఆనంద్ సన్యాసినాయుడు. మునగపాక ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆడారి గణేష్. మొల్లేటి ఆనంద్. సూరిశెట్టి అప్పలనాయుడు. రాపేటి శ్రీను. ఓరుగంటి భాస్కరరావు. వేగి కాశి తదితరులు కూటమి నాయకులు సహాయక చర్యలు లో పాల్గొన్నారు.

# వరద బాదితులుకు నిత్యవసర సరుకులు పంపిణీ



**చీడికాడ, అక్టోబర్ 31, (మనసులో మాట)** :మండలంలో జై పురం వీరభద్ర పేట జాజులపాలెం వరద బాధితులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి వీరభద్ర పేట గ్రామంలో శుక్రవారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముంథా తుఫాన్ లో నష్టపోయిన వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపు వలనే అధికారులును ఎలెర్ట్ చేసీ తుఫానుకు నష్టం లేకుండా చేశారన్నారు నియోజకవర్గంలో ప్రతి వరద బాధితులకు అధికారుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమ సుందర్ తహసిల్దార్ కిషోర్ లింకన్ టిడిపి నాయకులు సబ్బవరపు ఎరుకు నాయుడు గంగు నాయుడు పల్లె రా పల్లె రాజుబాబు వంటాకు కుమారు తేడా కృష్ణ పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు



# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమైక్యత ర్యాలీ



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 31:** భారత దేశ మొదటి ఉప ప్రధాన మంత్రి మరియు మాజీ హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని, కాకినాడ జిల్లా పోలీసు అధికారి బిందు మాధవ్ ఆధ్వర్యంలో "యూనిటీ రన్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ యూనిటీ రన్ కార్యక్రమం కాకినాడ నగరంలోని నాగమల్లి తొటా జంక్షన్ నుండి బాణుగుడి జంక్షన్ వరకు నిర్వహించబడగా, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ స్వయంగా పాల్గొని ప్రజలకు ఐక్యత, ఏకత భావాన్ని ప్రదర్శించారు. తదనంతరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్, ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీ శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ శ్రీహరి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






## ఐక్యంగా ఉంటే దృఢంగా ఉంటాము

**పల్నాడు (మనసులో మాట) అక్టోబర్ 31 :** ఐక్యంగా ఉంటే దృఢంగా ఉంటాము" అనే సందేశాన్ని అందించడమే ఐక్యత దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా పోలీసు ప్రధాన కార్యాలయం నందు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి, సిబ్బందితో ఎస్పి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , ఇతర పోలీస్ అధికారులు కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి, పోలీస్ గౌరవ వందనంతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమగ్రత, భద్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అపూర్వమైనది. స్వాతంత్ర్యం అనంతరం దేశవ్యాప్తంగా ఉన్న 565 సంస్థానాలను ఒకే భారతావనిగా విలీనం చేయడం ద్వారా జాతీయ సమైక్యతకు శ్రీకారం చుట్టారు. ఇది ఆయన దూరదృష్టి, దేశప్రేమ, దృఢ సంకల్పానికి నిదర్శనం." అని అన్నారు. భారతదేశం సమైక్యంగా ఉన్నందునే అనేక యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు, ప్రకృతి విపత్తులను ధైర్యంగా ఎదుర్కోగలిగింది. సమాజంలో కూడా మనం తారతమ్యాలు లేకుండా ఐక్యంగా ఉంటే ఏ సమస్యనైనా సమష్టిగా ఎదుర్కోవచ్చు. కాబట్టి 'ఐక్యంగా ఉంటే దృఢంగా ఉంటాము' అనే సందేశాన్ని మనం ఆచరణలో పెట్టాలి." అని ఎస్పీ పేర్కొన్నారు. మనమందరం సర్దార్ వల్లభాయ్ పటేల్ సూచించిన ఐక్యతా సిద్ధాంతాలను ఆచరిస్తూ, భారతదేశ సమగ్రతను కాపాడే దిశగా కృషి చేయాలి." అని అన్నారు. అనంతరం జిల్లా ఏఆర్ డీఎస్పీ జి. మహాత్మా గాంధీ రెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది తో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ అడిషనల్ ఎస్పీ లక్ష్మీపతి, ఏ.ఆర్. డి ఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి , ఆర్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మొంథా తుపానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ

# న్యాయం చేయాలి



- ▶ కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించండి
- ▶ తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక
- ▶ పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలి
- ▶ పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితిపై ఆరా
- ▶ ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- ▶ మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలి
- ▶ కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్
- ▶ తుపాను అనంతర ఉపశమన చర్యలపై దిశానిర్దేశం



**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 31:** కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి, న్యాయం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా అధికారులను ఆదేశించారు. పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్ఓ, ఆర్డీవోలు, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ, విద్యుత్ శాఖల తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతర పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుపాను అనంతరం తీసుకుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంట నష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్టు కలెక్టర్ శ్రీ షాన్ మోహన్ వివరించారు. అలాగే మొత్తం 61 ఇళ్లు దెబ్బ తినగా, 41,932 కుటుంబాలపై మొంథా ప్రభావం చూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార, 313 చేనేత కుటుంబాలు ఉన్నట్టు చెప్పారు. 21, 711 హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు కుడా వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు వరకు పంటలు నష్టపోయినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పంట చేతికి వచ్చే సమయానికి తుపాను బారినపడింది. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి రాకుండా పోయింది. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకీ ప్రభుత్వం నుంచి పరిహారం అందాలి. కష్టంలో ప్రభుత్వం మాకు తోడుందని రైతు సంతృప్తి చెందేలా యంత్రాంగం చర్యలు ఉండాలి. ముఖ్యంగా పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిలచి పక్కాగా నివేదికలు రూపొందించాలి. దీంతోపాటు ఆస్తి నష్టం వివరాలు కూడా రూపొందించాలి. దెబ్బ తిన్న ఇళ్లకు తక్షణం పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలి. తుపాను అనంతరం గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. గ్రామాల వారీగా పారిశుధ్య కార్యక్రమాలు ఎంత వరకు వచ్చాయో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించండి. ఎంత మేర రోడ్లు దెబ్బతిన్నాయో గుర్తించి, పాక్షికంగా దెబ్బ తిన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని, తీర ప్రాంతం మొత్తం తాత్కాలిక రాళ్ల గోడ నిర్మాణానికి చర్యలు ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి రక్షణకు రాళ్లతో తాత్కాలిక రక్షణ గోడ ఏర్పాటు చేశామన్నారు. ఇది సముద్రపు కోతను నిలువరించగలిగిందని, మిగిలిన తీర ప్రాంత గ్రామాలకు కూడా ఈ రాళ్ల గోడ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటాం. శాశ్వత రక్షణ గోడ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది తీం ప్రాంత గ్రామాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. తీర ప్రాంత గ్రామాల రక్షణకి ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలన్నారు.

**పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితులపై సమీక్ష...**

ఈ సందర్భంగా మొంథా తుపాను అనంతరం పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితులపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. కోతకు గురవుతున్న ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట, అమీనాబాద్, సుబ్బంపేటల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయని అధికారుల ద్వారా తెలుసున్నారు. 'మొంథా తుపాను పిఠాపురం నియోజక వర్గం మొత్తం ప్రభావం చూపింది.. తుపాను అనంతరం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగినట్టు సమాచారం వచ్చింది. పిఠాపురం పట్టణం పరిధిలోని కరివేపాకు పేట ప్రాంతం వద్ద పల్లపు ప్రాంతాల్లో వర్షం నీరు ఇంకా నిలిచి ఉన్నట్టు తెలిసిందని, ఆ నీటిని తక్షణం బయటికి పంపే ప్రయత్నం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. దోమలు పెరిగి, వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యపు చర్యలు చేపట్టాలని, వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్న చోట వైద్య శాఖను అప్రమత్తం చేయాలని సూసించారు.

ఏలేరు కాలువ గొర్రెకండె గట్టు వద్ద కొంత బలహీనంగా ఉన్నట్టు తెలిసింది. ముంపు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన కాలువ గట్లు పటిష్టపరచాలని, తుపాను కారణంగా మల్లవరం ప్రాంతంలో పత్తి పంటకు నష్టం వాటిల్లగా, పత్తి పంట నష్టంపై తక్షణం అంచనాలు రూపొందించి వారికి న్యాయం జరిగేలా చూడాలని అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు.

## ప్రైవేట్ ఆసుపత్రులలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు

# యధాతథం

### - డాక్టర్ పీ ప్రియాంక



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** గత కొన్నిరోజులుగా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించిన సమ్మె నేపథ్యంలో ప్రభుత్వంతో చర్చలు సఫలమవడంతో, శనివారం నుండి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అన్ని వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రులలో యథావిధిగా కొనసాగుతున్నాయని ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా సమన్వయాధికారి పీ ప్రియాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఉచిత వైద్య సేవలను యథావిధిగా పొందవచ్చు అన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 45 ప్రైవేట్ ఆసుపత్రులు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నాయని వెల్లడించారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా, తమకు సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రులను సంప్రదించి ఉచిత చికిత్స పొందవచ్చును అన్నారు. మరిన్ని వివరాలకు సంబంధిత ఆసుపత్రులలోని వైద్యమిత్ర సిబ్బందిని సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చునని డాక్టర్ ప్రియాంక తెలిపారు.

# తుపాను బాధితులకు తోడ్పాటు

- రైతులు, మత్స్యకారులకు తక్షణ సహాయం
- నష్టాల అంచనా వేయడంలో అధికారులు వేగం
- రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** మొంథా తుపాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగానికి, ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. శుక్రవారం ధవళేశ్వరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రభుత్వ యంత్రాంగాన్ని ముందుగానే అప్రమత్తం చేయటం వల్ల తుపాను ప్రభావం ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున నష్టాన్ని నివారించగలిగామని తెలిపారు. అధిక వర్షాల కారణంగా పంట నష్టం జరిగినప్పటికీ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈదురు గాలుల వలన కరెంట్ స్తంభాలు, చెట్లు కూలినా, తక్షణ చర్యలతో విద్యుత్తు సరఫరా పునరుద్ధరించామని వివరించారు. మూడు నాలుగు రోజుల పాటు మత్స్యకారులకు పనులు లేక ఇబ్బందులు తలెత్తడంతో వారికి అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు. ధవళేశ్వరం పంచాయతీ పరిధిలోని 251 కుటుంబాలకు ఒక్కొక్కరికీ 50 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పామాయిల్, కిలో పంచదార, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు 48 గంటల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంత వేగంగా సహాయం అందించిన ఉదాహరణ గతంలో లేదని వ్యాఖ్యానించారు. అలాగే నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి పంట నష్టాన్ని అంచనా వేయడం జరుగుతోందని తెలిపారు. వారికి కూడా అన్ని విధాలా సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాజమండ్రి రూరల్ పరిధిలో మరో 173 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు రూ. 1,55,000ల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య అధికారి కే నిర్మల కుమారి, మండల ప్రత్యేక అధికారి కేఎన్ జ్యోతి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కే ఆర్మ్‌స్ట్రాంగ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్

# స్ఫూర్తి

- కలెక్టరేట్‌లో 150వ జయంతి వేడుకలు, అధికారులు సిబ్బంది ప్రతిజ్ఞ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** సర్దార్ వల్లభాయ్ పటేల్ సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేయడంలో చేసిన అవిశ్రాంత కృషికి గుర్తింపుగా ఆయన్ని "భారత ఉక్కు మనిషి"గా అభివర్ణిస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలిపారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేసీ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ "సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు ప్రతీక. ఆయన దూరదృష్టి, ధైర్యం, పట్టుదలతో 565 సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేసి దేశ సమగ్రతకు పునాదులు వేశారు. ఆయన చూపిన దార్శనికత, క్రమశిక్షణ, నిబద్ధత ఇవాళ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ప్రేరణగా నిలుస్తాయి. స్వాతంత్ర్య సమర యోధుడిగా, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేసిన నాయకుడిగా ఆయన నిలిచారు" అని తెలిపారు. భారత దేశపు తొలి ఉప ప్రధాన మంత్రి, స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు, గణతంత్ర స్థాపక సభ్యుల్లో ఒకరన్నారు. "ఆయన స్ఫూర్తితో మనమూ విధుల్లో నిబద్ధత, పారదర్శకత, జవాబుదారీతనం కలిగి పనిచేయాలన్నారు. ప్రజా సేవలో నిజాయితీ, క్రమశిక్షణతో వ్యవహరించాలని" ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ ఐక్యతకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, ఏఓ మహ్మద్ అలీ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, కోఆర్డినేటర్ సూపరింటెండెంట్ కుమార్, డీటీ పద్మావతి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### అమలాపురంలో జరిగే రన్ ఫర్ యూనిటీతో

# ఐక్యత స్ఫూర్తి చాటాలి

### ఎంపి హరీష్ బాలయోగి

**అమలాపురం మనసులోమాట అక్టోబరు 31:** అమలాపురంలో జరిగే రన్ ఫర్ యూనిటీతో ఐఖ్యత స్ఫూర్తి చాటాలని ఎంపీ గంటి హరీష్ బాలయోగి పిలుపునిచ్చారు. అమలాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్ లో భాగంగా అమలాపురంలో నవంబర్ 12 వ తారీఖున ఉదయం తొమ్మిది గంటలకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఐఖ్యతతో దేశ, రాష్ట్ర అభివృద్ధికి సూచికలాంటిదన్నారు. ఆరోజు అమలాపురం పట్టణంలోని ఎస్కేబీఆర్ కాలేజీ నుండి గడియార స్తంభం వరకూ బారీ ర్యాలీ కొనసాగుతాదన్నా రు. అనంతరం రన్ ఫర్ యూనిటీ పోస్టర్ ను విడుదల చేసిన అనంతరం అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఐఖ్యతను చాటించాలని ఎంపీ హరీష్ కోరారు. ఈ కార్యక్రమంలో అడబాల సత్యనారాయణ, నల్లా పవన్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పోరాటం ఆగదు..

- నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు
- చంద్రబాబూ పని గంటల పెంపు నిర్ణయం వెనక్కు తీసుకో - కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు - ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31..** బ్రిటీష్ పాలనలోనే కార్మిక హక్కుల కోసం, చట్టాలు కోసం పోరాడిన ఏఐటీయూసీ అన్ని హక్కులు సాధించందని, కానీ నేడు మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకు వచ్చి కార్మికులకు ద్రోహం చేస్తోందని, అవి రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు నిచ్చారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమండ్రిలో జట్ల లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో నాలుగు చోట్ల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, పేపర్ మిల్, గోల్డ్ స్పాట్ తదితర ప్రాంతాలలో ఎర్ర జెండాలను మధు, కే రాంబాబు ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మధు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబరు 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మిక వర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారత దేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు, పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్తు జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర మొత్తం ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ నిర్వహించిందని. సామ్రాజ్యవాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా "వయోజన ఓటింగ్" హక్కుతో ఒక "రాజ్యాంగ సభ"ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండు చేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్యం అనే నినాదం ఈ డిమాండ్‌ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా వ్యవహరించిందని, అందు వల్లనే, స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తర్వాత రాజ్యాంగంలో కొన్ని కార్మిక హక్కులకు కొద్దిపాటి హామీలు కల్పించారన్నారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి మరి కొన్ని హక్కులను సాధించుకోగలిగిందన్నారు. కానీ వాటి అమలులో మాత్రం ప్రభుత్వాలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. న్యాయ స్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదని, కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారన్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారని, ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ల కొనసాగింపుగా "శ్రమ్ శక్తి ఎన్‌ఐటీఐ 2026" పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని కచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సప్ప రమణ, నల్ల రామారావు, రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరావు, పీ దేముడు బాబు, రెడ్డి వెంకటరావు సత్యనారాయణ, రాజు హరినాథ్ వేణు, డీ దుర్గమ్మ, గిరి, కాకి శారద తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్వామి వారికి స్వర్ణ కిరీటం అందజేత

**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 31:** భక్తితో కొలిచే వారికి భగవంతుడు ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉంటాడని భక్తులకు స్వామివారి దివ్య ఆశీస్సులు మెండుగా ఉండాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. శుక్రవారం కాకినాడ వెంకట్ నగర్‌లో వేంచేసిన శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో భక్తుల సహకారంతో నూతనంగా తయారు చేయించిన స్వర్ణ కిరీటంను ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ జ్యోతుల వెంకటప్రసాద్ స్వామివారికి సమర్పించిన సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడారు. భక్తులే ప్రత్యేకంగా 317 గ్రాములు బంగారంను వితరణ చేసి చేయించడం వారి భక్తి విశ్వాసాలకు ప్రతీక అన్నారు. కలియుగ దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వరస్వామివారి అనుగ్రహం ప్రతీ ఒక్కరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబుకు ఘన సన్మానం



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబర్ 31..** స్థానిక గోకవరం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డీ చెన్నారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ను ఘన సన్మానం నిర్వహించి జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చెన్నారావు మాట్లాడుతూ జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు నాలుగు సంవత్సరాల పాటు సి పి డి సి కమిటీ సభ్యుడిగా సేవలు అందించిన కొండబాబును మా కాలేజీ తరఫున సన్మానం నిర్వహించామని అదేవిధంగా ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అనేక అవేర్నెస్ ప్రోగ్రామ్స్ చేస్తూ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సేవలందిస్తున్న శుభ తరుణంలో ఈ యొక్క సన్మానం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పాలకుర్తి సురేష్, మానేపల్లి రాజేష్, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు వై వీర నాగేశ్వరరావు, కే పార్వతి, జి వీరబాబు, సిహెచ్ బాలరాజు, డాక్టర్ జి సురేష్, వై గోపాలకృష్ణ, వై శివ గణేష్, బోదిరెడ్డి చక్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** స్థానిక జాంపేటలో గల నేషనల్ సీనియర్ బేసిక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సింహాద్రి రావు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం పాటుపడిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఐక్యం చేసిన భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పుష్పమాలతో నివాళులు అర్పించారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలు చదివి స్ఫూర్తి పొందాలన్నారు. మహిళల విముక్తికి మద్దతు ఇచ్చినందుకు, స్వతంత్ర సంస్థానాలను ఒకే దేశంగా ఏకం చేయాలని తీవ్రంగా వాదించినందుకు, భారత్ నేడు అగ్ర దేశంగా ఎదగడంలో కీలక పాత్ర పోషించినందుకు సర్దార్ పటేల్‌ను భారత దేశ ఉక్కు మనిషి అని పిలుస్తారన్నారు. భారత దేశం యొక్క విస్తరణం, అభివృద్ధికి ఆయన చేసిన గొప్ప కృషికి గౌరవసూచకంగా, ఈ బిరుదును కృతజ్ఞతా రూపంగా ఆయనకు ప్రదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, వరాహగిరి కృష్ణ మోహన్, రాధామణి, రమణారెడ్డి, కల్పవల్లి, రాజా మాధవి తదితరులు పాల్గొన్నారు.

# భరత్ రామ్ పై చర్యలు తీసుకోండి

- ఎమ్మెల్యే పై అసత్య ప్రచారం చేస్తున్నాడు..
- నోటికి ఎంతొస్తే అంత.. ఎలా బడితే అలా ఆరోపణలా?
- మండిపడ్డ టీడీపీ శ్రేణులు
- త్రీ టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన టీడీపీ ఎస్సీ సెల్, లీగల్ సెల్ సభ్యులు






**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** రాజ్యాంగ బద్ధంగా... ప్రజలచే అత్యధిక మెజార్టీతో ఎన్నుకోబడిన రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు, లీగల్ సెల్ విభాగం, వివిధ డివిజన్ల కమిటీల సభ్యులు ఫిర్యాదు చేశారు. అనంతరం నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చిన్నరాజు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచపల్లి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీద మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వ్యక్తిగత ప్రతిష్ఠను, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నిరాధారణమైన నిందారోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. భరత్ రామ్ సదరు ఆరోపణలను వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్‌స్టా గ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని వివరించారు. హిందూపురం ఎమ్మెల్యే ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ విగ్గు పెట్టుకుని స్టైల్ గా కళ్ళజోడు పెట్టుకుని మద్యం సేవించి అసెంబ్లీ సమావేశంలో పాల్గొన్నారంటూ ఆయన మీద లేనిపోని అభాండాలు వేసిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమాధానం చెప్తూ జగన్ పెగ్గు పోశారని ఒప్పుకుంటే బాలయ్య బాబు మద్యం సేవించారని తాము ఒప్పుకుంటామని మాత్రమే సమాధానం చెప్పారని, అయితే జగన్ పోశాడా అనే మాటలను కట్ చేసి తాగి వచ్చారు అనే మాటలతో సోషల్ మీడియాలో ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా పలు సార్లు ఈవీఎం ఎమ్మెల్యే అని మాటిమాటికీ అదే పదాన్ని ఉచ్చరిస్తూ ఆయన్ను అప్రదిష్ట పాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా ప్రతినిధులు ఎవరైనా ఎన్నికల సంఘం ద్వారానే శాసన సభ్యులు కానీ, పార్లమెంట్ సభ్యులు గాని ఎన్నుకోబడుతున్నారని, అటువంటి వ్యవస్థను కూడా అపఖ్యాతి పాలు చేస్తూ ఎన్నికల సంఘం వ్యవస్థను కూడా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అప్రదిష్ట పాలు చేసి రాష్ట్ర ప్రజలకు తప్పుడు సంకేతాలని పంపిస్తున్నారని మండిమడ్డారు. అంతే కాకుండా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అధికారిక, వ్యక్తిగత పని మీద ఢిల్లీ వెళితే ప్రత్యేక విమానంలో.. దోచుకున్న సొమ్ముతో వెళ్లి షికారులు చేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఏ విధమైనటువంటి ఆధారం లేకుండా ఇటువంటి నిందారోపణలు చేస్తూ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద కూడా భరత్ రామ్ తప్పుడు ప్రచారం చేస్తూ కేంద్ర, రాష్ట్రాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా రెచ్చగొట్టే ధోరణిలో ఆయన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. వ్యవస్థలు, వ్యక్తులపై ఇటువంటి అసత్య ప్రచారాలు చేస్తున్న మాజీ ఎంపీ భరత్ రామ్ మీద తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నగర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీను, ఉపాధ్యక్షుడు బూరా రమణ, ఉడమల నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు చెన్నా వెంకటరమణ, కారంగి వీర్రాజు, బత్తిన రవి కుమార్, కార్యదర్శులు కొమరం సురేష్, పెద్ద, వివిధ డివిజన్ ఇన్ ఛార్జీలు దుత్తరపు గంగాధర్, కానేటి ప్రభుదాస్, లీగల్ సెల్ నగర అధ్యక్షుడు కొమ్మర్తి బాబ్జి, లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు నూకల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పూడి నవీన్, సభ్యులు సీహెచ్‌జీ కిషోర్, ఈ సత్యం, నాయకులు కవులూరి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరకు ఘన నివాళి

## బాలేపల్లి ఆధ్వర్యంలో జాంపేటలో వర్ధంతి సభ





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** దేశ రక్షణ, సమైక్యతకు గాంధీ, నెహ్రూ కుటుంబాలు ఎల్లప్పుడూ కృషి చేశాయని, ఇందిర, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలను సైతం అర్పించారని రాజమహేంద్రవరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ గుర్తు చేశారు. భారత రత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా స్థానిక జాంపేట వంతెన వద్దనున్న ఆమె విగ్రహానికి బాలేపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించారు. బ్యాంకుల జాతీయాకరణ, రాజాభరణాల రద్దు, 20 సూత్రాల పథకం అమలు వంటివి దేశ చరిత్రలో నిలిచిపోయాయి అన్నారు. అటువంటి గాంధీ, నెహ్రూ కుటుంబాలను నేడు బీజేపీ ప్రభుత్వం దేశ ద్రోహులుగా చిత్రీకరించేందుకు కుట్రలు చేయడం దారుణమన్నారు. ఉక్కు మహిళగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంగ్రెస్ వాది అని, ఆయన ఉప ప్రధాని పదవిని కూడా నిర్వహించారన్నారు. మొంథా తుపాను వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, లక్షల ఎకరాల్లో పంట నాశనం అయ్యిందని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు. కొత్త రుణాలు, ఎరువులు, విత్తనాలు ఉచితంగా ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీ, నెహ్రూ కుటుంబాల కృషి వల్లనే నేడు దేశం ఈ విధంగా ఉందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ముస్లింకి మంత్రి పదవి ఇస్తుంటే బీజేపీ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మతతత్వ పార్టీగా ముద్రవేసుకున్న బీజేపీ తీరును అందరూ గ్రహించాలన్నారు. సీనియర్ నాయకుడు బెజవాడ రంగారావు మాట్లాడుతూ దేశ సేవకు ప్రాణాలర్పించిన ఇందిర గాంధీ త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి సైతం ఇందిరా గాంధీని ప్రశంసించారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, కాంగ్రెస్ నాయకులు చింతాడ వెంకటేశ్వరరావు, చామర్తి లీలావతి, పట్నాల శ్రీనివాస్, నల్లా వీర్రాజు, గట్టి నవతారకేష్, కాటం రవి, బత్తిన చంద్రబాబు, యిజ్జరౌతు సత్యనారాయణ, యాళ్ల మాచరయ్య, తాడి సూరిబాబు, బర్రే సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేయండి పలువురు ప్రాణాలు కాపాడండి

స్వయంగా రక్తదానం చేసిన కాకినాడ జిల్లా ఎస్పీ. జీ. బిందు మాధవ్

**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 31..** అమర వీరుల స్మారకోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ జీ. బిందుమాధవ్ శుక్రవారం స్వయంగా రక్తదానం చేశారు. ఆ తరువాత ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ కూడా స్వచ్ఛంద రక్తదానం చేశారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న పోలీస్ అమరవీరుల స్మారక కార్యక్రమాలలో భాగంగా కాకినాడ పోలీస్ కన్వెన్షన్ హాల్ లో రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ రక్తదానం వల్ల ప్రమాదకరములో ఉన్న పలువురు ప్రాణాలను రక్షించు వచ్చని తద్వారా మనలో నూతన రక్తం వచ్చి ఆరోగ్యవంతంగా ఉంటామని ఆయన అన్నారు. రక్తదానం చేయడంతో ఎటువంటి ఇబ్బందులు ఉండవని చాలామంది అపోహలతో రక్తదానం చేయకుండా తమ రక్తాన్ని తన తనలోనే ఉంచుకుంటే బండి ఇంజన్ ఏ మాదిరిగా చిక్కబడుతుందో ఆ మాదిరిగా చెక్కబడి మనిషి త్వరగా నిరసించిపోతారన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో ఎస్పీ బిందు మాధవ్, ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ స్వయంగా రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ , కాకినాడ ఎస్డీపివో, ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్,ఎఆర్ ఎడిషనల్ ఎస్పి శ్రీనివాస్,ఆర్ఐ,సిఐలు ఎస్సైలు, పోలీసు సిబ్బంది, ఆదిత్య కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 31..** స్థానిక లక్ష్మి నారాయణ నగర్ కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధునిగానే కాకుండా స్వాతంత్రానంతరం సంస్థానాలు విలీనం కావడానికి గట్టి ప్రయత్నం చేసి సఫలుడైన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. అక్టోబర్ 31వ తేదీ ఉక్కుమనిషి 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి డాక్టర్ నాయుడు, ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ మాట్లాడుతూ జాతిని ఏకతాటిపై నిలిపి, ఐక్యతకు చిరునామాగా నిలచిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ లక్ష్య సాధనకు విద్యార్థులు ఉక్కు మనిషిని ఆదర్శంగా తీసుకొని ఉక్కు సంకల్పంతో లక్ష్యాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సంస్థానాల విలీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర అనే అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలకు డాక్టర్ అడ్డాల చేతులమీదుగా ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏలేరు కాలువకు గండి

పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కిర్లంపూడి (మనసులోమాట) అక్టోబరు 31..** కిర్లంపూడి మండలం రాజుపాలెం వద్ద ఏలేరు కాలువకు గండి పడింది. ఏలేరు రిజర్వాయర్ లోకి భారీగా నీరు వచ్చి చేరుతుండటంతో కిందికి 8675 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దాంతో ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇప్పటికే అధికారులు పలు చోట్ల గట్లను పటిష్ట పరిచారు. ఐతే రాజుపాలెం వద్ద బలహీనంగా ఉన్న చోట నుండి నీరు పొంగి గండిపడింది. అలా గండిపడి వరి పంట పొలాలను ముంచుతుంది. గండిపడిన ప్రాంతాలను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టి రైతులను ముంచేస్తూ ఉంటుంది. నీరు ఎక్కువైనా పొలానికి ఇబ్బందే, నీరు తక్కువైన పొలానికి ఇబ్బందే. అయితే ప్రకృతి వల్ల రైతులు ఎప్పుడు నష్టపోతూ ఉన్నారు. రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి సకాలంలోనే వారికి నష్టపరిహారాన్ని అందజేస్తామని తెలియజేశారు.



## రాజుపాలెం వద్ద ఏలేరు కాలువకు గండి

**కిర్లంపూడి (మనసులోమాట) అక్టోబరు 31..** ఎగువన కురుస్తున్న వర్షాలతో ఏలేరు రిజర్వాయర్ నిండుకుండాల మారింది. వరద నీరు సామర్థ్యానికి మించి ప్రాజెక్ట్ లోకి చేరు తుండడంతో 8వేల క్యూసెక్కుల నీటిని ఏలేరు కాలువ ద్వారా దిగువకు వదులుతున్నారు. ఈ వదిలే క్రమంలో ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ ప్రవాహం ఎక్కువ అవడం వల్ల కిర్లంపూడి మండలం రాజుపాలెం వద్ద ఏలేరు కాలువకు గండి పడింది. ఏలేరు కాలువకు గండి పడడంతో సమీప గ్రామాలు జలమయం అయ్యాయి. పంటపొలాలు వరద నీటితో మునిగి పోయాయి. తద్వారా వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అనుకోకుండా వచ్చిన వరదతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

## చింతపల్లిలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు!

### అభాగ్యులకు పేదలకు ఆహార ప్యాకెట్ల పంపిణీ





పెదపూడి, (మనసులో మాట) అక్టోబర్ 31, అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను పెదపూడి మండలం పైన, చింతపల్లి గ్రామాల ఎంపిటీసీ సుందరపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకగా కేక్ కటింగ్ చేసి, 250 మందికి ఆహార పేకెట్లను సుధాకర్ పంపిణీ చేశారు. గండ్రేడు సెంటర్, గొల్లల మామిడాడ, చింతపల్లి, రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో ఆహార్ ప్యాకెట్ల పంపిణీ చేపట్టినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, చింతపల్లి ఎంపిటీసీ సుధాకర్ తెలిపారు. సమాజంలో పేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు సుధాకర్ తెలిపారు

## పెద్దాపురంలో పోలీసు రక్తదాన శిబిరం



**పెద్దాపురం (మనసులో మాట) అక్టోబర్ 31..** పెద్దాపురంలో శుక్రవారం డిఎస్పి శ్రీహరి రాజు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అన్ని దానాల్లో కంటే రక్తదానం మిన్న అని డిఎస్పి శ్రీహరి రాజు వివరించారు. కోవిడ్ తర్వాత సమాజంలో రక్తదానం ఆవశ్యకత అత్యంత ప్రధానంగా మారిందన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు డిఎస్పీ శ్రీహరి రాజు వివరించారు. రక్తదాన విశిష్టతను వివరిస్తూ పెద్దాపురం పట్టణంలో వీధుల వెంట విద్యార్థులతో కలిసి పోలీసులు ప్రజా చైతన్య ర్యాలీ నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్లు కృష్ణ భగవాన్ శంకర్, పెద్దాపురం ఎస్ఐ మౌనిక, ఈ విధంగా కళాశాల విద్యార్థులు, కార్మికులు, పోలీసులు ప్రజలు పెద్ద ఎత్తున రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు



# ఎస్పీ కార్యాలయంలో 150వ పటేల్ జయంతి వేడుకలు






**ఏలూరు, అక్టోబర్ 31 (మనసులో మాట)** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి పురస్కరించుకొని ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పెరేడ్ గ్రౌండ్ నుండి రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నీ జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జండా ఊపి ప్రారంభించి నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనముగా నివాళులు అర్పించినారు. జిల్లా ఎస్పీ మాట్లాడు తూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత, స్వదేశీ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి, భారతదేశ ఐక్యత, సమగ్రతలకు ఆయన చేసిన కృషిని స్మరిం చుకుంటూ. జాతీయ ఐక్యతా దినోత్సవంను ప్రతి సంవత్సరం అక్టోబరు 31వ తేదీన జరుపుకోవాల ని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.

**సర్దార్ పటేల్ ఉక్కు మనిషి స్ఫూర్తి**

ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాలు భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి అతి తక్కువ కాలంలో ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమానముగా ఉండడానికి కారణం స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అలాగే భారతదేశంలో ఐఏఎస్ ఐపీఎస్ పదవులను రూపకల్పన చేసి ప్రజలకు దేశ సమగ్రత దేశంలోని వివిధ వర్గాల, ప్రాంతాల ప్రజల మధ్య జాతీయ సమైక్యత మరియు సమగ్రత యొక్క సందేశాన్ని వ్యాప్తి చేయడం చేసిన మహెూన్నతుడని, భారతదేశం యొక్క 'ఉక్కు మనిషి'గా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దూర దృష్టిని, దేశ భక్తిని, మరియు సేవలను యువతరానికి తెలియజేసి, వారిలో స్ఫూర్తిని నింపడం. ప్రతిజ్ఞ దేశ ఐక్యతకు ముప్పు కలిగించే అంతర్గత మరియు బాహ్య శక్తులను ఎదుర్కోవడానికి దేశ ప్రజలందరూ ఏకతాటిపై నిలబడాలనే సందేశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం. పోలీస్ ఉద్యోగ నిర్వహణ లో ప్రాంతము వర్గము, పోలీస్ సిబ్బంది లేకుండా ఉద్యోగ నిర్వహణ చేస్తు నక్సల్, మావోయిస్టు పోరాటాలు, అంతర్గత పోరాటాలు, కులాల, మతాలు వర్గాలు ఏర్పడి శాంతి భద్రతల పరిరక్షణ చేస్తున్నారు అని, ఇద్దరి మధ్య జరిగిన గొడవలను కులాల మధ్య గొడవలుగా శాంతి భద్రతల విఘాతాలు ఏర్పడు తున్నాయని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ సిబ్బంది వీటి అన్నింటికి మించి పోలీస్ ఉద్యోగ నిర్వహణకు అందరూ సిద్ధముగా పని చేయాలి అని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ తెలియ చేసినారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో 'ఏక్తా పరేడ్' మరియు రన్ ఫర్ యూనిటీ ఇతర కార్యక్రమాలు నిర్వహించబడతాయి అని, ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఏకతా దివాస్ పురస్కరించుకుని సిబ్బంది అందరి చేత ప్రతిజ్ఞ చేయించినారు.



### తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ

# ఉద్యమ పోరాటాల ఫలితమే దేశంలో కార్మిక చట్టాలు

### తణుకులో ఏఐటీయూసీ 106వ. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు...




**తణుకు (మనసులోమాట) అక్టోబరు 31..** దేశంలో తొలి కేంద్ర కార్మిక సంఘంగా 1920 అక్టోబర్ 31 న బొంబాయి నగరంలో ఆవిర్భవించిన ఏఐటీయూసీ నిర్విరామంగా నిర్వహించిన కార్మికోద్యమాలు, పోరాటాల ఫలితంగానే కార్మిక హక్కులు, చట్టాలు సాధించుకోవడం జరిగిందని ఏఐటీయూసీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు అన్నారు. ఏఐటీయూసీ 106 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తణుకులో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలోనే దేశ స్వాతంత్ర సముపార్జన ఎంత ముఖ్యమో కార్మికులను కట్టుబానిసత్వం నుంచి విముక్తి చేయడం కూడా అంతే ముఖ్యంగా భావించి ఆనాటి స్వాతంత్రోద్యమ నాయకులు లాలాలజపతిరాయ్, చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రూ, బాలగంగాధరతిలక్ లాంటి యోధానుయోధులు ఏఐటీయూసీ ఆవిర్భావానికి పూనుకున్నారన్నారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 36 కార్మిక చట్టాలను నేటి నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేసి కార్మికులను తిరిగి కట్టుబానిసలను చేస్తూ కార్పోరేట్, బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ లు తేవడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ 106 సంవత్సరాల ఉద్యమ పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాల పునరుద్ధరణకు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకు సంఘటిత ఉద్యమాలకు కార్మికులు సమాయత్తం కావాలని భీమారావు పిలుపునిచ్చారు.

స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ శ్రీసత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ శ్రీ అక్కమాంబ టెక్స్ టైల్స్, ఏపీ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఏపీ సీడ్స్ మహిళా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కార్మిక నాయకులు అట్రు వెంకట్రావు, దాకే మునలయ్య, దేవ పెద్దిరాజు, చిక్కాల దుర్గాప్రసాద్, ధర్మాని పుష్పలత, సావారపు దేవీ తదితరులు నాయకత్వం వహించారు.

# వరద పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే



**పెద్దాపురం (మనసులో మాట) అక్టోబర్ 31..** పెద్దాపురం డివిజన్ పరిధిలో ఏలేరు వరద పరిస్థితిని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శుక్రవారం పరిశీలించారు. ఒకపక్క వర్షాలు మరోపక్క ఏలేరు వరద కారణంగా భారీ నష్టం వాటిల్లుతుందని పెద్దాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కాండ్రకోట, తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే చినరాజప్ప వరద పరిస్థితిని పరిశీలించారు. ఏలేరు వరద అధిక కావడంతో ఏటిగట్లకు గంటలు పడుతూ పంట పొలాలను ముంచేత్తుతున్నట్లు రైతులు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కు ఫిర్యాదు చేశారు. వరద పరిస్థితిపై ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎలిశెట్టి నాని, తొలి తిరుపతి సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, బడుగు శ్రీకాంత్, ముసిరెడ్డి శ్రీరాములు, అడబాల కుమార్ స్వామి, కంటే జగదీష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

### ఎఫ్‌సీఐ గోడౌన్‌లో

# ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు పరిశీలన

### -డీఆర్వో టీ సీతారామ మూర్తి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ఈవీఎంలు భద్రపరచిన గోడౌన్‌లను తనిఖీ చేసినట్టు జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక ఎఫ్‌సీఐ గోడౌన్ ఆవరణలో భద్రపరచిన ఈవీఎమ్ గోడౌన్‌ను నోడల్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్వో సీతారామ మూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు నియోజకవర్గాల వారీగా ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సందర్శించి తనిఖీలు చేపట్టడం, సంబంధిత రిజిస్టర్లలో సంతకాలు చేయడం జరిగిందన్నారు. నిరంతర సీసీ కెమెరాల ప్రత్యక్ష పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచినట్లు, అక్కడ ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును, భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు పరిశీలించారని తెలిపారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్, అర్బన్ తహసీల్దార్ పీహెచ్ జీఆర్ పాపారావు, జనసేన పార్టీ ఎస్సీ సెల్ ఇన్‌చార్జ్ కాటూరి నారాయణరావు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు బూర రామచంద్రరావు, ఎన్నికల సెక్షన్ సిబ్బంది, భద్రతా సిబ్బంది తదితరులతో కలసి పరిశీలించారు.



### ప్రజలకు అండగా

# కూటమి ప్రభుత్వం

### 'మొంథా' తుఫాన్ బాధితులకు తక్షణ సహాయం

**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 31:** 'మొంథా' తుఫాన్ సృష్టించిన బీభత్సం కారణంగా కకావికలమైన మత్స్యకార కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడింది. తుఫాన్ తీరం దాటిన వెంటనే సహాయక చర్యలను వేగవంతం చేస్తూ, బాధితులకు ఉపశమనం కలిగించేందుకు కూటమి ప్రభుత్వం స్వయంగా రంగంలోకి దిగింది. కరప మండలం ఉప్పలంక గ్రామంలో, తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన 840 మంది మత్స్యకార కుటుంబాలకు అత్యవసర నిత్యావసర సరుకులను పంపిణీ చేసి, తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎంతగా కట్టుబడి ఉందో చాటిచెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రతి బాధిత కుటుంబానికి 50 కేజీల రైస్ బ్యాగ్, కిలో కందిపప్పు, లీటర్ పామ్ ఆయిల్, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు, కిలో పంచదారతో కూడిన భారీ కిట్‌ను ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా అందించిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసి సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే ఉదయం కాకినాడ కుంబాభిషేకం రేవు వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాభత్తుల రాజశేఖరంలు బియ్యం, నిత్యవసరాలు పంపిణీలో కూడా పాల్గొన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఈ సకాల సహాయంపై స్థానిక ప్రజలు, మత్స్యకార కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు. ?ఈ సహాయక కార్యక్రమం ప్రభుత్వ చిత్తశుద్ధికి, ప్రజా ప్రతినిధుల బాధ్యతాయుతమైన వైఖరికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, తహశీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్ కూటమి నాయకులు రంభాల వెంకటేశ్వరరావు, పితాని లీలా, శిరంగు శ్రీనివాస్, ముద్రగడ్డ రమేష్, బండారు మురళి, బోగిరెడ్డి కొండబాబు, సంగాడి శ్రీను పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న డీసీఎమ్ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 31** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, కుటుంబ సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. అనంతరం డిసిఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ ఏడువారాల వెంకన్న, ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని భక్తులకు ఏర్పాట్లు, మెరుగైన సౌకర్యాలు అందజేస్తున్నారని అన్నారు. గతంలో ఏడు వారాలు నోము తీర్చుకున్నట్లు తెలిపారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41వ వర్ధంతి



**ఏలూరు, అక్టోబర్ 31 (మనసులో మాట)..** ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన రావు ఆధ్వర్యం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి వేడుక ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశం లో పేదరిక నిర్మూలన కార్యక్రమం లో భాగంగా రోటీ కపడా మకాన్ అనే నినాదం తో పేదలందరికీ తిండి కి దుస్తులకు ఇంటి కి కొరత లేకుండా వివిధ కార్యక్రమాలు చేసారు, అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు కల్పించారని, బ్యాంకు లను జాతీయం చేసి అందరకి అందుబాటులోకి తెచ్చారని, దాయాది దేశం చేసే కుట్రలను విజయవంతంగా తిప్పి కొట్టి దేశ ప్రతిష్ఠను పెంచిన గొప్ప ధీశాలి అని, ఆవిడ చివరి రక్తంబొట్టు వరకు దేశ క్షేమం కొరకు పాటుపడి ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకురాలని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చక్కా గుప్తా, ప్రతాప సుబ్రహ్మన్య శర్మ, తాళ్లూరి చక్రవర్తి, అల్తాఫ్, కొమ్మన సాంబశివరావు, దండుబోయిన చంద్రశేఖర్, వల్లకవి శ్రీనివాసరావు, మూర్తి, ప్రసాద్, నాగేంద్ర, వెంకన్న, సేవాదళ్ సుబ్బారావు, మూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌలు రైతులను ఆదుకోవాలి

### ఎకరాకు 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలి




**కాకినాడ(మనసులో మాట), అక్టోబర్ 31:** ఇటీవల మొంథా తుఫాను వల్ల నష్టపోయిన పంటలకు, ఆ పంటల కౌలు రైతులను ఆదుకోవాలని నష్టపోయిన పంటలకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వాధికారులు పంటల నష్టాన్ని కేవలం రెండు రోజుల్లో హడావిడిగా సేకరించి నిర్ధారణ చేయడవెనుక కారణం ఏమిటో తెలియజేయాలని తడిసిన ధాన్యం కొద్ది రోజులకు అది ఎందుకు పనిచేయదని చెప్పారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం రాజశేఖర్, జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబులు మాట్లాడారు. గతంలో వారం రోజులు వరకు పంటల నష్టాన్ని అంచనా వేసే వారిని కానీ అధికారులు రెండు రోజుల్లో ఈ హడావుడిగా పూర్తిచేశారని చెప్పారు. ఇప్పుడు తడిసిన ధాన్యం పనిచేయదని అందువల్ల అందరికీ పూర్తి పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈ ఏడాది అన్నదాత సుఖీభవ పథకంలో ఇవ్వాల్సిన నగదును వెంటనే కౌలు రైతులకు అందివ్వాలని, భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డు ఇవ్వాలన్నారు. కేరళ, తెలంగాణ రాష్ట్రాల మాదిరిగా క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారంతో సంబంధం లేకుండా ఆ భూమిలోని పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రాజశేఖర్, రాజబాబు, హరిబాబులు కోరారు. కుళ్ళిన వరి పంట దుబ్బులను తీసుకువెళ్లి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి చూపించి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు సిహెచ్ సతీష్, ఎడ్ల కృష్ణ, వాసంశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక




## మిస్సింగ్ కేసులలో స్పెషల్ టీంలు ఏర్పాటు

### సీఐ వై.అర్.కె




**జగ్గంపేట, (మనసులోమాట) అక్టోబరు 31..** కాకినాడ జిల్లా ఎస్.పి బిందు మాధవ్ ఐపీఎస్ గర్ల్ మిస్సింగ్ మరియు ఉమన్ మిస్సింగ్ కేసుల్లో తక్షణం స్పందించి స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి వెంట వెంటనే ట్రేస్ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో దానిలో భాగంగా కిర్లంపూడి రాజుపాలేం కి చెందిన 17 సంవత్సరాల బాలిక 28.10.2025 వ తేదీన 8గంటల నుండి కనిపించకుండా పోయినది. దీనిపై కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో గర్ల్ మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది.వీరవరంగ్రామానికి చెందిన వివాహిత 17.10.2025 వ తేదీన 10.30 నుండి 4 సంవత్సరాల చిన్న కుమారుడు ని తీసుకుని కనిపించని కారణంగా కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో ఉమెన్ అండ్ బాయ్ మిస్సింగ్ కేసు నమోదుఅయ్యింది.కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు , వారు అందించిన సాంకేతిక పరిజ్ఞానం ఆదారంగా జగ్గంపేట సీఐ వై అర్ కె ఆధ్వర్యంలో కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ కుమార్, ట్రైనీ ఎస్ ఐ రాజు ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి మిస్సింగ్ గర్ల్ ను హైదరాబాద్ గచ్చిబౌలి రెండవ వీథి లో పట్టుకొని మరియు మిస్సింగ్ వుమెన్ ,బాయ్ ను హైదరాబాద్ లోని మెహదీ పట్నంలోను పట్టుకొని కిర్లంపూడి పోలీస్ స్టేషన్ కు పంపించడం జరుగుతుంది.

## తణుకులో ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం



**తణుకు(మనసులోమాట) అక్టోబర్ 31..** తణుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ఇందిరాగాంధీ 41 వ. వర్ధంతి సందర్భంగా తణుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దిర్శిపో రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ బ్యాంకు లు జాతీయకరణచేసి పాకిస్తాన్ ను గడగలాడించి ప్రతి పక్ష నాయకులు కూడా మెచ్చుకున్న ఉక్కు మహిళ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి ఎంతో పాటు పడి చివరి రక్తపు బొట్లు వరకు దేశం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి ఇందిరమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షురాలు చుక్కాకుల వరలక్ష్మీ మహిళా అధ్యక్షురాలు మల్లిపూడి లక్ష్మి మండల అధ్యక్షులు రామకృష్ణంరాజు అన్నెపు శ్రీను నక్క లోవరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న శేషారావు



**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 31..** నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు మండలం తాళ్లపాలెం గ్రామం నందు జరిగిన గంథం సీతం నాయుడు సోదరులు మరియు బడిగ శేషగిరి రావు నిర్మించిన నూతన గృహప్రవేశానికి ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ & మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు హాజరయ్యారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


### ప్రభుత్వ సహకారంతో నిడదవోలు నియోజకవర్గంలో

# దెబ్బతిన్న రోడ్లను తిరిగి బాగు చేస్తాం

### మంత్రి కందుల దుర్గేష్

- తుఫాన్ ధాటికి దెబ్బతిన్న కానూరు-ఉసులుమర్రు రోడ్డును పరిశీలించిన మంత్రి కందుల
- రూ.3 కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపడతామని వెల్లడి
- త్వరలోనే పుంత రోడ్లకు, డ్రైన్ ల నిర్మాణానికి శ్రీకారం చుడతానని స్పష్టం
- రోడ్ల నిర్మాణాలకు అనుమతులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ





**నిడదవోలు(మనసులోమాట) అక్టోబర్ 31..** భారీ వర్షాలు, మొంథా తుఫాన్ నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లను ప్రభుత్వ సహకారంతో తిరిగి బాగు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ మొంథా తుఫాన్ ధాటికి దెబ్బతిన్న కానూరు-ఉసులుమర్రు రోడ్డును మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం పరిశీలించారు. రోడ్డు బాగా దెబ్బతిన్నదని, రూ.3 కోట్లతో కానూరు-ఉసులుమర్రు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి అనుమతి పొందడంతో పాటు నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇక్కడ రోడ్డు వేసిన ప్రతిసారి దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ దఫా సిమెంట్ రోడ్డు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విజ్ఞప్తి చేశామన్నారు. అందుకు ఆయన అంగీకరించారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మరో రెండు రోజుల్లో పనులు మొదలు పెట్టాలని ఈ సందర్భంగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

రూ.3.24 కోట్లతో చివటం, ఉండ్రాజవరం, తాడిపర్రు గ్రామాలను కలుపుతూ వడ్లూరు-తీపర్రు రోడ్డు మంజూరు చేయించిటన్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఇప్పటికే సంబంధిత రోడ్డుకు శంకుస్థాపన చేశామని, పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయని తెలిపారు. కాల్దారి రోడ్డుకు రూ.60 లక్షలు మంజూరు చేయించామన్నారు. ఇప్పటికే ఇరువైపులా సిమెంట్ తో కూడిన అప్రోచ్ రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి అని వివరించారు. రూ.4.20 కోట్లతో దమ్మెన్ను, మోర్త, ఉండ్రాజవరంలను కలుపుతూ కానూరు-లంకలకోడేరుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటికే ఈ రోడ్డుకు సంబంధించిన కాంట్రాక్టర్ల తుది ఎంపిక పూర్తయిందన్నారు. త్వరలోనే పనులు మొదలుపెడతామన్నారు.

ఇటీవల సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి రూ.8.30 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు అనుమతులు తీసుకొచ్చామని మంత్రి దుర్గేష్ అన్నారు. అందులో భాగంగా రూ.4.15 కోట్లతో ఖండవల్లి-ముక్కామల రోడ్డు, రూ.4.15 కోట్లతో దువ్వ-తీతలి, మునిపల్లి రోడ్డును నిర్మించనున్నామన్నారు. ఈ క్రమంలో సూర్యారావుపాలెం, పసలపూడి గ్రామాలకు రోడ్డు వేయనున్నామన్నారు. టెండర్లు పిలిచాక పనులు ప్రారంభిస్తామన్నారు. ఇవి కాకుండా పంచాయతీ రాజ్ శాఖ తరపున ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నియోజకవర్గంలో రూ.11 కోట్లతో గ్రామాల్లో అంతర్గత రోడ్లను బాగు చేయించామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ మధ్య కాలంలో మరిన్ని ప్రతిపాదనలు పంపించి మరో రూ.5 కోట్లను మంజూరు చేయించామన్నారు. ఎంపీ ల్యాడ్స్ నుండి కొన్ని నిధులు తీసుకొని రోడ్లను బాగు చేయడంతో పాటు పురందేశ్వరితో మాట్లాడి కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లను వేయడంతో పాటు డ్రైన్లు నిర్మించాల్సిన అవసరాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు. మరో నెల రోజుల్లో పుంత రోడ్లు, డ్రైన్లు బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు సమీకరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పట్టించుకోని కారణంగా రోడ్లన్నీ పూర్తిగా నాశనమయ్యాయని మంత్రి దుర్గేష్ ఆగ్రహించారు. మరమ్మత్తులకు కూడా కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేని దౌర్భాగ్యస్థితిని గడిచిన ఐదేళ్లలో చూశామన్నారు. ఈ పరిస్థితిని గమనించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం చేపట్టి తాత్కాలికంగా రోడ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. తద్వారా ఆర్ అండ్ బీ, అంతర్గత రోడ్లు బాగుపడ్డాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని రోడ్ల నిర్మాణాలకు అనుమతులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# కూరగాయాలకు రెక్కలు

### ఒకవైపు కార్తీకమాసం - మరోవైపు తుఫాన్ ప్రభావం



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 31..** ఇటీవలి రోజుల్లో మార్కెట్‌లో కూరగాయల ధరలు సాధారణ ప్రజలను అల్లకల్లోలం చేస్తున్నాయి. "కూరగాయలకు రెక్కలు వచ్చేశాయా?" అనే ప్రశ్న ప్రతి గృహిణి నోట వినిపిస్తోంది. ఒక్కొక్క కూరగాయ వంద రూపాయల మార్క్‌ను దాటడంతో మధ్యతరగతి కుటుంబాలకు బడ్జెట్ సర్దుబాటు పెద్ద సవాలుగా మారింది. ప్రత్యేకంగా కార్తీకమాసం వచ్చేటప్పటికీ చాలా మంది మాంసాహారులు సైతం మాంసాహారాన్ని పక్కనపెట్టి శాఖాహారం వైపు మొగ్గ చూపుతారు . ఇదే అదునుగా అప్పటివరకు సాధారణంగా ఉన్న కూరగాయలు ధరలు 20% నుండి 30% వరకు పెరుగుతాయి. అయితే ప్రస్తుతం నాలుగు రోజుల క్రితం నుండి వచ్చిన తుఫాన్ ప్రభావంతో కొన్ని జిల్లాల్లో కాయగూరలు పంటలు నేలనంతడంతో డిమాండ్కు తగ్గట్టుగా సరఫరా సైతం లేకపోవడంతో ధరలు ఆకాశంలో ఉన్నాయి.

**కార్తీకమాసం ప్రభావం**

కార్తీకమాసం ప్రారంభమవడంతో చాలా మంది శాకాహారం వైపు మొగ్గుతున్నారు. పలు కుటుంబాలు ఈ నెలలో మాంసాహారం తినడం మానేస్తాయి. దీని వలన కూరగాయలపై డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. డిమాండ్ పెరిగిన చోట సరఫరా తక్కువగా ఉండటంతో సహజంగానే ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

**తుఫాన్ ప్రభావం**

ఇక మరోవైపు ఇటీవల తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, విశాఖపట్నం ప్రాంతాల్లో తుఫాన్ వర్షాలు విస్తృతంగా కురవడంతో పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా టమోటా, వంకాయ, మిర్చి, బెండకాయ, ఉల్లిపాయ వంటి కూరగాయల తోటలు నష్టపోయాయి. ఈ సరఫరా లోటు కారణంగా హోల్‌సేల్ మార్కెట్లకే సరుకులు తక్కువగా చేరుతున్నాయి.

**ధరల పెరుగుదల చక్రం**

డిమాండ్ ఎక్కువ – సరఫరా తక్కువ అనే ఆర్థిక సూత్రం ప్రకారం ధరలు ఎగసిపడటం సహజం. ఒకప్పుడు కిలో టమోటా 20–30 ఉండగా, ఇప్పుడు 100 దాటింది. బెండకాయ, వంకాయ, గుమ్మడికాయ వంటి కూరగాయలూ ?80–?120 మధ్య కొనసాగుతుండగా కంద మొన్నటి వరకు 50 నుండి 60 రూపాయలు ఉండగా నేడు అదే కిలో కంద ధర 120 రూపాయలుకు చేరుకుంది. ఆకుకూరలు ఉల్లిపాయలు సైతం ఆకాశం వైపు ధరలు చూస్తున్నాయి.

**ప్రజలపై భారం**

రోజువారీ కూరగాయల కొనుగోలు కూడా ఇప్పుడు ఆలోచించాల్సిన పనిగా మారింది. తక్కువ ధరలో దొరకే ఆకుకూరలు, రుతుపవనాల ప్రభావం తక్కువగా ఉండే కూరగాయల వైపు ప్రజలు మొగ్గుతున్నారు. కొందరు సొంతంగా చిన్న టెర్రస్ గార్డెన్స్‌లో కూరగాయలు పెంచే ప్రయత్నాలు చేస్తున్నారు. ద్రాక్షారమ కాజులూరు గొల్లపాలెం రామచంద్రపురం ప్రాంతాలకు సమీపంలో ఉండే లంక గ్రామాల నుండి కూరగాయలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉండేది ప్రస్తుతం తుఫాన్ కు కూరగాయ పంటలు , పందిర్లపై పెంచే బీరకాయ పొట్లకాయ దొండకాయ సైతం పంటలు సైతం నేలకోరగడంతో మరిన్ని రోజులు ఇవే ధరలు కొనసాగే అవకాశం ఉంది. కార్తీకమాసం భక్తి భావానికి, తుఫాన్ ప్రకృతి విధ్వంసానికి ప్రతీకగా మారిన ఈ కాలంలో కూరగాయల మార్కెట్ అసమతుల్యంగా మారింది. రైతులకు నష్టం, వినియోగదారులకు భారం. ప్రభుత్వం తాత్కాలిక సరఫరా కేంద్రాలు ఏర్పాటు చేసి, మార్కెట్ నియంత్రణ చర్యలు చేపడితే కొంత ఉపశమనం లభించే అవకాశం ఉందనీ ప్రజలు కోరుతున్నారు.

# జేఎన్టీయూలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు




**కాకినాడ (మనసులో మాట), అక్టోబర్ 31:** కాకినాడలో జేఎన్టీయూలో భారత ఐక్యానికి ప్రతీకగా నిలిచిన భారత ఐరన్ మాన్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి 150వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ ఎస్) యూనిట్ల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఉదయం 10.00 గంటలకు "పాదయాత్ర – ది యూనిటీ మార్చ్" ను గాంధీ విగ్రహం వద్ద ప్రారంభించారు. అనంతరం ఉదయం 11.00 గంటలకు సెనేట్ హాల్లో సర్దార్ పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అధికారిక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సి. ఎస్. ఆర్.కె ప్రసాద్ గారు, ఓఎస్ ప్రొ. డి. కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ ప్రొ. ఎన్. మోహన్ రావు, స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ. ఎ. కృష్ణమోహన్, మరియు విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. జి. శ్యామ్ కుమార్ వేదికపై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె ప్రసాద్ గారు మాట్లాడుతూ "సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారు భారత ఏకత్వానికి ప్రతీక. ఆయన చూపిన దారిలో నడవడం యువతకు ప్రేరణ. దేశ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పాత్ర పోషించాలి. ఐక్యత, సమగ్రత, సేవా భావం అనే విలువలు ప్రతి విద్యాసంస్థలో పెంపొందించాలి" అని అన్నారు. విద్యార్థులు సాంకేతిక జ్ఞానంతో పాటు సామాజిక చైతన్యాన్ని కలిగి ఉండాలని, సమాజ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని విలువ్నిచ్చారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జీ. శ్యామ్కుమార్, జేఎన్టీయూకే ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్, శ్రీ ఎన్. రమణాజీ, యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్, శ్రీమతి ఎం.వి.ఎస్.వి. కిరణ్మయి, యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ పి. వీరలక్ష్మి, ఎన్ఎస్ ఎస్ యూనిట్-3 ప్రోగ్రామ్ ఆఫీసర్ ల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. విశ్వ విద్యాలయానికి చెందిన అధ్యాపకులు, డైరెక్టర్లు, విద్యార్థులు విస్తృతంగా పాల్గొని సర్దార్ పటేల్ గారి సేవలను స్మరించారు.




### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

## కూటమి ప్రభుత్వం

**తణుకు (మనసులోమాట) అక్టోబర్31..** తణుకు టీడీపీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం నుంచి పలువురు సమస్యలను తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ దృష్టికి తీసుకువచ్చిన వినతులు తీసుకు వచ్చారూ ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి నేరుగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడి వెంటనే వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో ఎవరూ కూడా ఇటువంటి ఇబ్బందులకు లోను కాకూడదని, ప్రజలుకు సమస్యలు లేకుండా ఉండాలని ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కార మార్గం చూపించాలని అధికారులను కోరారు. ప్రజల క్షేమమే కూటమి లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ కూటమి నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు (మనసులో మాట )31..** నిడదవోలు నియోజకవర్గంలోని పెండ్యాల గ్రామంలో మొంథా తుఫాన్ బాధితులకు 25 కిలోల బియ్యం, 1 కిలో పంచదార, 1 కిలో కందిపప్పు, 1 లీటర్ పామాయిల్, 1 కిలో ఉల్లిపాయలు, 1 కిలో బంగాళదుంపలు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పంపిణీ చేశారు. ఈ మేరకు మొత్తం నియోజకవర్గంలోని 23 గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు సురక్షితంగా తరలించడం జరిగిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.ఈ మేరకు 312 కుటుంబాలకు ఆరు రకాల నిత్యావసర సరుకులను ప్రతి గ్రామానికి పంపిణీ చేయించేలా అధికారులను ఆదేశించి, ప్రజలకు ఆపన్నహస్తంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై అన్ని వర్గాల్లో వ్యతిరేకత

### 'కూటమి ప్రభుత్వ అభూత కల్పనలు ప్రజల అర్థం చేసుకున్నారు'

### 'వైయస్సార్సీపి సంస్థాగత బలోపేతం'

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వాడ వాడలా కోటి సంతకాల సేకరణ
- కూటమి ప్రభుత్వంపై అన్ని వర్గాల్లో వ్యతిరేకత
- నిడదవోలు మాజీ శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు, పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్



**నిడదవోలు/పెరవలి (మనసులోమాట) అక్టోబర్31..** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగనన్న నేతృత్వంలో సంస్థాగత పటిష్టవంతంగా ప్రజలలో మమేకం అయిందని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, అభూత కల్పలను ప్రజలు అర్థం చేసుకున్నారని నిడదవోలు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు అన్నారు. వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. నిర్మాణాత్మకంగా మనం ప్రజల ముందుకు వెళ్లి మళ్లీ జగనన్నను సీఎం చేయాలన్నారు. రానున్నది జగనన్న కార్యకర్తల ప్రభుత్వం అని గుర్తించాలన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రజల్లో మమేకమై పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చి జగనన్నను పూర్వ వైభవం తీసుకొచ్చి జగనన్నను మళ్లీ సీఎంను చేసినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. త్వరలో ప్రతి ఒక్కరికి పార్టీ ఐడి కార్డులు సైతం ఇస్తుందని చెప్పారు. పెరవలి, ముక్కామల గ్రామాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కోటి సంతకాల కార్యక్రమానికి సంబంధించి పార్టీ శ్రేణులతో పెరవలి గ్రామంలో నిడదవోలు మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిడదవోలు నియోజకవర్గ ఇన్చార్జ్ జి శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలకు రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జగనన్న ప్రభుత్వంలో నిర్వహించిన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ఇప్పుడు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, కూటమి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కి ప్రజలను దారుణంగా మోసం చేసిందనే విషయాన్ని ప్రజలు గుర్తించారని ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు జి .శ్రీనివాస్ నాయుడు అన్నారు.ముక్కామల గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించడాన్ని వివరించారు. స్థానికులు స్వచ్ఛందంగానే ముందుకు వచ్చి గవర్నర్ కి ఇచ్చే కోటి సంతకాల సేకరణలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కోటి సంతకాల్లో భాగంగా సంతకాలు చేసి సెల్ఫోన్ నెంబర్లు సైతం వేయడం విశేషత సంతరించుకుంది. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ..రచ్చబండ కార్యక్రమాలను వివరిస్తూ కోటి సంతకాల కార్యక్రమం పై ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడులు పెరవలి లో జరిగిన సమావేశంలో పార్టీ శ్రేణులతో మాట్లాడారు. పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా పార్టీ శ్రేణులంతా రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి వైఎస్ఆర్సిపి సంస్థగత పటిష్టతకు పునరంకితం కావాలని ఈ సందర్భంగా జి శ్రీనివాస్ నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ సలహా మాజీ చైర్మన్, స్థానిక నాయకులు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# అన్నదాన పథకానికి విరాళం

**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 31..** వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అన్నదాన పథకాని కి టి-నరసాపురం మండలం, మక్కినవారిగూడెం కు చెందిన పిన్నమనేని పృథ్వి కృష్ణ, విద్యామహిత దంపతులు కుటుంబ సభ్యులు రూ 25,వేల116 శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్యా అన్నప్రసాద ట్రస్ట్ కు విరాళం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు అందజేశారు దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి చిత్రపటం అందజేశారు.


# తుఫాను తాకిడి గ్రామాలలో అధికారుల సేవలను ప్రశంసించిన ఎమ్మెల్యే సత్య ప్రభ



**ప్రత్తిపాడు (మనసులోమాట) అక్టోబరు 31..** ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే సత్య ప్రభ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలో జరిగిన నష్టాలపై వివిధ శాఖల అధికారులు సమగ్ర నివేదికలను ఎమ్మెల్యేకు సమర్పించారు. తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలోని పలుగ్రామాల్లో ఇళ్లు పాక్షికంగాను కొన్నిచోట్ల పూర్తిగా ధ్వంసమయ్యాయి. వందల ఎకరాలలో వరి, ప్రత్తి వంటి ఆహార పంటలు ,అరటి, బొప్పాయి, జీడిమామిడి వంటి ఉద్యాన పంటలు, కూరగాయ లతోటలు వర్షాల కారణంగా దెబ్బతినాయి ఎమ్మెల్యే సత్య ప్రభ ఇప్పటికే వివిధ గ్రామాలలో పడిపోయిన ఇళ్లు, నీటమునిగిన పంటలు, ఏలేరు జలాశయం వద్ద వచ్చిన వరదనీరు, విద్యుత్ సమస్యలు వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేతో పనిచేసితుఫాన్ బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. సమీక్షా సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు మాట్లాడుతూ, మహిళా ఎమ్మెల్యే అయినప్పటికీ సత్య ప్రభ అత్యంత సమర్థవంతంగాఎప్పటికప్పుడు గ్రామాలలో సేకరించిన విషయా లను అధికారుల దృష్టికి తీసుకువచ్చారని ఏ. ఎల్. వి.ఆదేశాలమేరకు తాము ఎప్పటికప్పుడుత్వరగా తుఫాను తాకిడి గ్రామాలకు చేరుకుని చేయవలసిన పనులుచేస్తూ స్పందించి క్రింది సిబ్బందికి సూచనలు ఇచ్చామని సమావేశంలో అధికారులన్నారు. అలాగే కష్టకాలంలోకష్టించి పనిచేసిన నియోజకవర్గ వివిధ శాఖల అధికారులు ఉద్యోగులను ఎమ్మెల్యే అభినందించి, వారిని శాలువాలతో సత్కరించారుఈకార్యక్రమంలో నియోజక వర్గానికిచెందిన పలు శాఖల అధికారులు ఉద్యోగులు హాజరయ్యారు.

# విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## ప్రిన్సిపాల్ డాక్టర్ రామకష్ట



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్31:** ప్రభుత్వం కల్పిస్తున్న నైపుణ్యాలను వినియోగించుకుని విద్యార్థులు మంచి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకష్ట అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యాన్ ఆయోగ్ గుర్తింపు పొందిన కౌన్సిల్ ఫర్ స్కిల్స్ కాంపిటెన్సీస్ ఇండియా మధ్య పరస్పర పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవగాహన ఒప్పందం జరిగిందని ఆయన వెల్లడించారు. కళాశాలలో జరిగిన శుక్రవారం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ ఫర్ స్కిల్స్ కాంపిటెన్సీస్ సలహాదారు వై రామ్మోహనరావు తో ఈ మేరకు అవగాహన పత్రాలను మార్పుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ వై. రామ్మోహనరావు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాల పైన ఇంటర్నెట్ ఆఫ్ థింకింగ్, త్రీడి ప్రింటింగ్, డేటా ఇంజనీరింగ్ రోబోటిక్స్, ఆఫీస్ ఆటోమేషన్ వర్చువల్ రియాల్టీ ,అగ్మెంటెడ్ రియాల్టీ తదితర అంశాలపై అవగాహనలో భాగంగా శిక్షణ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థి ఫౌండేషన్ ద్వారా 21వ శతాబ్దపు ఉపాధి నైపుణ్యాలను, పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ రామకష్ట కళాశాల విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై పద్మజ, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్. శ్రీనివాస్, ఎకనామిక్స్ అధ్యాపకులు బి. రవికుమార్ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఎస్వి రమణ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో మొంధా తుఫాన్ నష్టం పై ఆరా తీసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## అన్ని ఏర్పాట్లు సక్రమంగా నిర్వహిస్తున్నట్లు జవాబు ఇచ్చిన జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి...



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 31..** మొంథా తుఫాను రక్షణ, సహాయ చర్యల్లో భాగంగా కాకినాడ జిల్లాలోని తీర, లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని వసతులు కల్పించామని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.

శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ అమరావతి నుండి కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో మెంథా తుఫాన్ అనంతర చేపట్టిన సహాయ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సహాయం పునరావాస కార్యక్రమా చేపట్టడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మెంథా తుఫాన్ ప్రభావం ఉన్న కుటుంబాలకు బాధితులకు నిత్యవసర వస్తువులు, నగదు పంపిణీ పై జిల్లా అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కాకినాడ జిల్లాలో తుఫానులో చేపట్టిన కార్యక్రమాలు, తుఫాను అనంతరం చేపట్టిన సహాయక కార్యక్రమాలు గురించి ఉపముఖ్యమంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో మొంథా తుఫాను ప్రభావానికి జిల్లాలో 21 మండలాల్లోని 68 గ్రామాలు, 7 పట్టన ఆవాసాలల్లో మొత్తం 434 పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు సిద్ధం చేసి 97 కేంద్రాలను తెరిచామని,
48,025 మంది ప్రజలు ప్రభావితం అయ్యారని , తుఫాను తాకిడికి గురికాగల ప్రాంతాలు, పూరి గుడిసెలు, బలహీన గృహాలలో నివశిస్తున్న తుఫాను ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రదేశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం, త్రాగునీరు, ఇతర కనీస వసతులు కల్పించామని తెలిపారు.

జిల్లాలో 50 మంది సభ్యులతో కూడిన రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, 50 మంది సభ్యులతో ఒక ఎస్డిఆర్ఎఫ్ బృందం రక్షణ, సహాయక సేవలలో పాల్గొన్నారని వివరించారు. జిల్లా లో మంథా తుఫాన్ వల్ల సంభవించిన నష్టం ప్రాథమిక అంచనాలను కలెక్టర్ వివరించారు. జిల్లాలో 42 వేల మందికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం నిన్నటి నుండే ప్రారంభించడం జరిగిందని ఆయన వివరించారు. తుఫాను వల్ల 61 ఇళ్లు డ్యామేజ్ అయ్యాయని, వ్యవసాయ శాఖకు సంబంధించి 33,596 మంది రైతులకు సంబంధించి 21 వేల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని, హార్టికల్చర్ కు సంబంధించి 1201 మంది రైతులకు సంబంధించి 668 హెక్టార్లు పంటకు నష్టం వాటిల్లిందని ఆయన వివరించారు.
జిల్లాలో ఐదు పశువులు మరణించాయని , ఆరు బోట్లు డ్యామేజ్ అయ్యాయని, తుఫాను వల్ల జిల్లాలో 13 కిలోమీటర్ల ఆర్ %ఉ% బి రోడ్లు డ్యామేజ్ అయ్యాయని వీటి అంచనా విలువ సుమారు 6 కోట్లు రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ కు సంబంధించి 14 కిలోమీటర్ల రోడ్డు దెబ్బతిన్నదని దినికి సుమారు 14 లక్షల రూపాయలు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కు సంబంధించి జరిగిన నష్టం సుమారు 13 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఆయన వివరించారు. జిల్లాలో కరెంట్ స్తంభాలు విరిగిపోవడం, పడిపోవడం, పిడర్స్ పై ప్రభావం చూపడం , సబ్ స్టేషన్ ల పై ప్రభావం చూపడం , పోల్స్ డ్యామేజ్ , 11 కెవి కండక్టర్లు డామేజ్ తదితర వాటికి విద్యుత్ శాఖకు సంబంధించి ఒక కోటి 67 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని కాకినాడ కలెక్టర్ కలెక్టర్ షణ్మోహన్ సగిలి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. రెండు రోజుల్లో పూర్తి నష్టం అంచనాలు పూర్తవుతాయని జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు కాలువ గండి పూడ్చివేత పనులను పరిశీలించిన తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి (మనసులోమాట) అక్టోబర్ 31..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో ఏలేరు ప్రాజెక్టు వరద నీటి వల్ల ఏలేరు కాలువ గండిపడటంతో ఈరోజు కూటమి నాయకులు తో కలిసి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అక్కడికి వెళ్లి గండి పూడ్చివేత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావం కారణంగా ఆ నీట మునిగిన పంట పొలాలను రమేష్ పరిశీలించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడారు రాజుపాలెం గ్రామంలో ఏలూరు కాలువ మరొకసారి గండి పడకుండా శాశ్వతంగా గండి కొట్టకుండా ఉండేందుకు స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి తెలియజేసి సిమెంట్ వాల్ ను ఇక్కడ నిర్మించడానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే నీట మునిగిన వంట పొలాలకు కూటమి ప్రభుత్వం నష్టపరిహారం అందజేస్తుందని రైతులను ఆదుకుంటుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లాంటి బలమైన నాయకత్వం ఉండడం వల్ల మంథా తుఫాను వల్ల నష్టం తగ్గించగలిగామని అన్నారు.

## మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలను

# రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్కుమార్ -



**అమలాపురం (మనసులోమాట) అక్టోబరు 31:** మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుం దని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండల పరిధిలోని లూటుకుర్రు గ్రామంలో మొ%ఉ%థా తుఫాన్ బాధిత కుటుంబాల వారికి నిత్యావసరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ , స్థానిక శాసనస భ్యులు గిడ్డి సత్యనారా యణ లు ముఖ్య అతిథు లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతి నిధులు ప్రజలు అధికారులు సమన్వ యంతో పనిచేయడం తోనే తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొని నష్టాలను నివారిం చగలిగామన్నారు. ఇన్ని జాగ్రత్త చర్యలు పాటించి నప్పటికీ దురదృష్టవశాత్తు తాడిచెట్టు పడి గూడపల్లి వీరవేణి చనిపోవడం బాధాకరమన్నారు. మాకనపాలెం లో వీరవేణి ఇంటి వద్ద ఆమె చిత్రపటానికి కలెక్టర్,ఎమ్మెల్యే లు నివాళులర్పించి కుటుంబ సభ్యు లకు ప్రభుత్వం ప్రక టించిన ఆర్థిక సహాయాన్ని స్థానిక శాసన సభ్యులకుఅందజేసారు. సహాయక పునరావాస చర్యలు సమగ్రంగా అమలు చేస్తూ బాధిత కుటుంబా లకు తుఫాన్ సందర్భంగా తాత్కాలిక ఆశ్రయం కల్పించి అన్ని విధాల అండగా నిలవడం జరిగిందన్నారు. రోడ్లపై పడిన విద్యుత్ స్తంభాలు భారీ వృక్షాలను ఎప్పటికప్పుడు తొలగించి రవాణా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ అంశాలపై ప్రభుత్వ యంత్రాంగం ప్రజాప్రతి నిధులు భాగస్వామ్యంతో సమర్థవంతంగా చర్యలు చేపట్టడమైనదన్నారు. సుమారు 150 కుటుం బాలు వారికి తాత్కాలిక ఉపశమనం ఆర్థిక సహా యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిం దన్నారున్నారు. బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కిలో పంచదార కిలో కందిపప్పు కిలో ఉల్లిపాయలు కిలో బంగాళాదుంపలు ఒక లీటర్ పామాయిల్, నూనె, ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఆర్థిక సహాయం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ 3000 , ఒంటరి వ్యక్తులకు రూ 1000 చొప్పున పంపిణీ చేశారు.స్థానిక శాసనస భ్యులుమాట్లాడుతూ, తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అంది చడం ఒక సామాజిక బాధ్యత అన్నారు ప్రతి ఒక్కరూ ఈ కష్టసమయం లో ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించి ఆయా కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. వరి, ఉద్యాన పంటలకు తుఫాన్ మూలంగా వాటిని నష్టాలపై ప్రభుత్వం బృం దాల ద్వారా జరిగిన నష్టాల అంచనాలను రూపకల్పన చేస్తోందని, అదేవిధంగా గృహాలు దెబ్బతిన్న వాటికి నష్టపరిహారాలను లెక్కించి అందించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీఓ, కొత్త మాధవి తాసిల్దార్ సునీల్ కుమార్ స్థానిక అధికారులు ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

- పాలనలో సుస్థిరత అభివృద్ధి సాధనకు ధ్యేయంగా నిలబడ్డ ధైర్యవంతుడు సర్దార్ వల్లభాయ్ పటేల్
- విశ్రాంతి ఉపాధ్యాయుడు నిమ్మకాయల వెంకటేశ్వరరావు



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 31..** పాలనలో సుస్థిరత ,అభివృద్ధి సాధనకు ధైర్యంగా నిర్ణయాలు తీసుకొని ప్రజల మన్ననలు పొంది ఉక్కుమనిషిగా పేరుపొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని విశ్రాంత ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1875 అక్టోబర్ 31న గుజరాత్ లో జన్మించిన పటేల్ స్వాతంత్ర ఉద్యమంలో సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో చురుకుగా పాల్గొని జైలు శిక్ష అనుభవించారని అన్నారు. అనంతరం భారత ప్రథమ ఉప ప్రధానిగా, హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టి 547 సంస్థానాలను భారతదేశం లో విలీనం చేసిన ధైర్యశాలి అని కొనియాడారు. అప్పట్లో మహాత్మా గాంధీ పటేల్ కు సర్దార్ అని బిరుదును ఇచ్చారని అన్నారు. ఆయన నిరాడంబరత, దేశభక్తి, సంకల్పం అందరికీ స్ఫూర్తిదాయమని వెంకటేశ్వరరావు తెలిపారు. నగర శాఖ అధ్యక్షులు రాజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, ఎస్ శ్రీ నగేష్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



అండర్ 14 బాలుర టీమ్

# స్కూల్ గేమ్స్ బాలుర జట్ల ఎంపిక



అండర్ 17 కబడ్డీ టీమ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** రాజమహేంద్రవరం అర్బన్ మండలం బాయ్స్ అండర్ 14/ 17 బాలుర టీమ్ సెలక్షన్స్ గురువారం మధ్యాహ్నం స్థానిక ఎస్ కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. హెచ్ఎం ఎంవిఎం సుబ్రహ్మణ్యం ఈ పోటీలను ప్రారంభించారు. మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలో కబడ్డీ, ఖో- ఖో, వాలీబాల్ బ్యాడ్మింటన్, చెస్, యోగా విభాగాలలో పోటీలను నిర్వహించారు. మండలంలో ఎంపికైన జట్లు డివిజనల్ స్థాయికి పంపిస్తామని తూర్పు గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏవీడీ ప్రసాదరావు తెలిపారు. ఈ పోటీల్లో రాజమండ్రి జోన్ సెక్రెటరీ డీ విజయ విక్టర్, జాయింట్ సెక్రెటరీ వీ వెంకటేశ్వరరావు, పీ సుధాకర్, ఈ బాల సుంకయ్య, శారద, కల్పన, కళావతి, చక్రవర్తి, సుధాకర్, సతీష్, రాజా, వెంకట్, అజ్జిబాబు పాల్గొన్నారు. ఈ పోటీలకు మండలంలో ఉన్న ప్రభుత్వ, మున్సిపల్, ప్రైవేటు, ఎయిడెడ్, వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలన విజిలెన్స్ లక్ష్యం....

- అధికార దుర్వినియోగం మోసం వంటి నిరోధించడం విజిలెన్స్ సంస్థ ఆశయం...
- న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు..



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 31..** అవినీతి నిర్మూలనే విజిలెన్స్ లక్ష్యం ప్రభుత్వం లేదా ప్రైవేట్ సంస్థలలో అవినీతి కార్యకలాపాలు దుర్వినియోగం, మోసం వంటి వాటిని నిరోధించడమే విజిలెన్స్ సంస్థ లక్ష్యమని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విజిలెన్స్ కార్యకలాపాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం అక్టోబర్ 27 నుంచి నవంబర్ రెండు వరకు విజిలెన్స్ వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ శాఖలలో అవినీతి నిరోధించడానికి, దర్యాప్తు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విజిలెన్స్ విభాగాలను ఏర్పాటు చేస్తాయన్నారు. ఇవి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలన్నారు. అవినీతి, దుష్ప్రవర్తన పరిధిని తొలగించడం లేదా తగ్గించడానికి ఈ సంస్థలు కృషి చేస్తాయని అన్నారు. ప్రస్తుత నియమాలు, విధివిధానాలను కూడా అవి పరిశీలిస్తాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతికి గురయ్యే ప్రదేశాలను గుర్తించి అక్కడి సిబ్బందిపై నిఘా పెట్టడంతో పాటు ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తాయని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఓం నమశ్శివాయ, ప్రసాద్ నాయుడు, రాజా, ఎస్. శ్రీనగేష్, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

- సమాజ రక్షణలో పోలీసుల పాత్ర అమూల్యం.
- అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 31 :** సమాజ రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణాలు - ఆస్తుల సంరక్షణలో పోలీసుల సేవలు విశేషమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ అమరవీరుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా, ఎంటేశ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏవీఆర్ పీబీ ప్రసాద్, కొత్తపేట డీఎస్పీ ఎస్. మురళీకృష్ణ, రావులపాలెం సీఐ శేఖర్ బాబు, రూరల్ సీఐ విద్యాసాగర్,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ సేవలను ఆయన స్మరించారు. ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ దేశ సమగ్రత, ప్రజల రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం అమూల్యం. సమాజం భద్రంగా ఉండేందుకు వారి కుటుంబాలను కూడా లెక్కచేయకుండా పనిచేస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండేది పోలీసులే,అని అన్నారు. అలాగే, ఇటీవల తుఫాను ఇబ్బందుల్లోనూ ప్రజలకు అండగా నిలిచిన పోలీసు సిబ్బందిని ప్రశంసించారు. రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎస్పీ రాహుల్ మీనా, ఎమ్మెల్యే బండారు పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లాంఛనంగా ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఎస్పీ స్వయంగా రక్తదానం చేసి సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. ఎస్పీ మాట్లాడుతూ దేశ సేవలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత. పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణకే కాకుండా సామాజిక సేవలో కూడా ముందుంది. ప్రజల మేలు కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుంది," అని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొత్తపేట సబ్ డివిజన్ పోలీస్ అధికారులు. తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నేదునూరు పెదపేటలో పారిశుద్ధ్య పనులు

**అమలాపురం మనసులో మాట అక్టోబరు 31 :** మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు నేదునూరు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అయినవిల్లి మండలం నేదునూరు పెదపేట,చర్చి పేట వద్ద శుక్రవారం పంచాయితీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. తుఫాన్ వలన కురిసిన వర్షాలకు గ్రామాల్లో దోమలు నివారణకు పారిశుద్ధ్య పనులు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, సెక్రటరీ అన్వార్ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిపాడు లో ఇందిరా గాంధీ వర్ధంతి



**ప్రత్తిపాడు (మనసులోమాట) అక్టోబరు 31..** మాజీ ప్రధాని. ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాడు లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దర్నాలకోట శ్రీను ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళ్లులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశం లో పేదరిక నిర్మూలన కార్యక్రమం లో భాగంగా రోటీ కపడా మకాన్ అనే నినాదం తో పేదలందరికీ తిండి కి దుస్తులకు ఇంటి కి కొరత లేకుండా వివిధ కార్యక్రమాలు చేసారు, అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు కల్పించారని, బ్యాంకు లను జాతీయం చేసి అందరకి అందుబాటులోకి తెచ్చారని, దాయాది దేశం చేసే కుట్రలను విజయవంతంగా తిప్పి కొట్టి దేశ ప్రతిష్ఠను పెంచిన గొప్ప ధీశాలి అని, ఆవిడ చివరి రక్తంబొట్టు వరకు దేశ క్షేమం కొరకు పాటుపడి ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అన్నారు దేశంలో మొట్టమొదటిగా భూ సంస్కరణ లు ప్రవేశపెట్టి నిరుపేదలకు భూములు ఉచితంగా పంపిణీ చేశారని కాంగ్రెస్ నాయకుడు శ్రీను అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ఏకతా దివాస్ ర్యాలీ

### -ఆదిత్య ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** స్వాతంత్ర్య భారత తొలి హోమ్ మంత్రి భారతదేశాన్ని ఏక ఖండంగా తీర్చిదిద్దిన స్ఫూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్రీయ ఏకతా దివాస్ ర్యాలీ నిర్వహించారు. "ఐకమత్యమే మన బలం విడిపోతే పడిపోతాం, కలిసినడుద్దాం..సమగ్రతే మన గుర్తింపు" వంటి నినాదాలతో ప్రారంభమైన ఈ ర్యాలీని ఆదిత్య డిగ్రీ కళాశాలల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి, ముఖ్య అతిథి సోషల్ ఎక్టివిస్ట్, రెడ్ క్రాస్ సభ్యులు, పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ సీహెచ్ ఫణికుమార్, రెహమాన్, వైస్ ప్రిన్సిపాల్ కే ఆనందరావు, ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ జీవీ ఎస్ నాగేశ్వరరావు, శిరీష, సునీత లు పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఘనతను గుర్తు చేసుకున్నారు. జాతి మొత్తం సమగ్రతతో ఐకమత్యంగా మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం అధికారులు పోలుకొండ సాయి, ఆకుల శిరీష, డాక్టర్ బీహెచ్వీ రమాదేవి తదితరులు సహకరించారు.

# మొంథా తుపాను ప్రభావితులకు ప్రభుత్వం అండ

### - ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమయానుకూలంగా స్పందించింది
### - ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు - కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు (మనసులో మాట), అక్టోబరు 31:** మొంథా తుపాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగానికి, ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్డీవో రాణి సుస్మితలు అన్నారు. శుక్రవారం కొవ్వూరు మండలంలోని మద్దూరు గ్రామం జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మొంథా తుపాను బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం తుపాను ముందస్తు హెచ్చరికల దశలోనే యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వలన తుపాను ప్రభావం ఉన్నప్పటికీ ఎటువంటి మానవ, పశు నష్టం జరగకుండా సమర్థవంతంగా నివారించగలిగామని తెలిపారు. అధిక వర్షాలు, ఈదురు గాలుల కారణంగా కొంత పంట నష్టం సంభవించి నప్పటికీ, జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిందని తెలిపారు. విద్యుత్తు స్తంభాలు, చెట్లు కూలిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా భారీ నష్టం నివారించడమే కాకుండా, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారని చెప్పారు. మద్దూరు గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు, కొవ్వూరు పట్టణానికి చెందిన 38 కుటుంబాలకు తుపాను అనంతరం 48 గంటల్లోనే సహాయక చర్యలుగా నిత్యావసర సరుకులు, 50 కేజీలు బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ పామాయిల్, ఒక కేజీ పంచదార, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ బంగాళా దుంపలు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. గతంలో ఇంత వేగంగా సహాయక చర్యలు చేపట్టిన ఉదాహరణలు లేవని, నష్టపోయిన రైతాంగానికి పంటనష్టం అంచనాలు వేయించి, అవసరమైన ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ తుపాను ప్రభావం ప్రారంభమైన నిమిషాలకే తహసీల్దార్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, పోలీసులు కలసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారని వివరించారు. వాతావరణ హెచ్చరికలు అందిన వెంటనే పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, ప్రజలకు మౌలిక సదుపాయాలు, ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించామని తెలిపారు. ప్రతి బాధిత కుటుంబానికి అవసరమైన నిత్యావసరాలు అందేలా సమన్వయం చేశామని తెలిపారు. ప్రజలు ఈ తుపాను సమయంలో ప్రభుత్వం, అధికారులు తమ పట్ల చూపిన స్పందనపై సంతోషం వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే అధికారులు గ్రామాలకు చేరుకోవడం, పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం, వసతి కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండటం, అధికారులు దగ్గరుండి పర్యవేక్షించడం పట్ల ప్రజలు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయుడు, తహసీల్దార్ ఎం దుర్గా ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కండక్టర్ రామిశెట్టి పదవీ విరమణ...

### పదవి విరమణ అనంతరం ఆర్ త సి సంస్థకు ఇంకా సేవ చేయాలి - డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యు.బి.ఎం కుమార్




**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 31..** ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం తాను పనిచేసిన సంస్థకు, సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ ఏలేశ్వరం డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్ విజ్ఞప్తి చేసారు. ఏపీ.ఎస్ ఆర్టిసి లో 37 సంవత్సరాలు 37 సంవత్సరాలు కండక్టర్ గా విధులు నిర్వహించిన రామిశెట్టి నాగ భుజంగరావు(బుజ్జి) పదవి విరమణ సన్మాన సభను ఆర్టీసీ డిపో ఆవరణలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సీనియర్ కార్మికుడు బి వి రావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా చేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి యుబిఎం కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్ ఎన్ బి రావు (బుజ్జి)ని ఆదర్శంగా తీసు కోవాలన్నారు. ఆర్ త సి లో బుజ్జి కండక్టర్ గా 37 సంవత్సరాలు విధిలు నిర్వహించడం అంటే సామాన్యమైన విషయం కాదని ఆయన్ని ఈ సందర్భంగా అభినందించారు. బుజ్జి తన సర్వీస్ కాలంలో ఎటువంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేసిన ఏకైక వ్యక్తి ఆర్ ఎన్ బి రావు ( బుజ్జి) అని ప్రతి ఒక్కరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా అభినందించారు . ఆర్.ఎన్. బి.రావు(బుజ్జి) పదవి విరమణ అనంతరం సంస్థకు తన యొక్క అమూల్యమైన సూచనలను సలహాలను అందించి సంస్థ అభివృద్ధికి ఇంకా తోడ్పడాలని పిలుపు నిచ్చారు. తొలిత ఇటీవలే అనారోగ్యంతో అకాల మరణం పొందిన కండక్టర్ లు వి.రామారావు, కుక్కల రాంబాబు ల ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు కార్మికులంతా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ, జీవి రామారావు, విశ్వనాథం, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ మెంబర్ ఎంఆర్ కృష్ణ, డిపో అధ్యక్షుడు నాని బాబు, ఎన్ ఎన్ రావు, ఎల్ వి ఎస్ నారాయణ,కేఎస్ కే రావు,చిన్నారావు,వెంకట్రావ ఎల్ ఎన్ రావు, తోట గంగారావు, వీరవరం శ్రీను, జక్కా శ్రీను, ఎన్ వి రావు, పివిడి దేవి,అమ్ములు తదితరులు ఉన్నారు.

# తుఫాను బాధితులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

### - తుఫాను బాధితులను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది
### - ఆర్డిఓ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 31:** ప్రకృతి విపత్తు సమయాలలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రామచంద్రపురం ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పేర్కొన్నారు. మొంథా తుఫాన్ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు శుక్రవారం బియ్యం, నిత్యాసర వస్తువులు పంపిణీ చేశారు. రామచంద్రపురం మండలం నరసరావుపేట, కె గంగవరం మండలంలోని దంగేరు, కోటిపల్లి గ్రామాల్లోని తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. బాధితులకు 25 కేజీల బియ్యం, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు చొప్పున, కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పంచదార తదితర నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ తుఫాను పునరావాస శిబిరాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం బియ్యం,నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించింది అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తుఫాను వల్ల ఉపాధి కోల్పోయి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారిని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ఆలోచించి పేదలు ఇబ్బందులు పడకుండా బియ్యం, నిత్యవసరాలు పంపిణీకు ఆదేశించారన్నారు. సీఎం చంద్రబాబు అప్రమత్తత, అనుభవంతో తుఫాను వల్ల ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా కాపాడారని ప్రశంసించారు. నియోజవర్గంలో తుఫాను కారణంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని, పంట నష్టం వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రామచంద్రపురం తాసిల్దార్ మృత్యుంజయరావు, కె.గంగవరం తాసిల్దార్ శ్రీరామ్, ఎమ్మెస్ ఓ సోనీ ప్రియదర్శిని, రామచంద్రపురం రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, కవల నానాజీ, కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, ఆయా గ్రామాల సర్పంచులు, రేవు శ్రీను పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపానులో ఇబ్బందులు పడ్డ

### మత్స్యకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 31..** ఏలేశ్వరం లోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో మత్స్య, రెవెన్యూ,పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా వారం రోజుల నుంచి చేపల వేటకు అంతరాయం ఏర్పడడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కూటమి ప్రభుత్వం గుర్తించి ఏలేరు రిజర్వాయర్ లో వేటకు వెళ్తున్న మత్స్యకారులకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది అన్నారు. అంతేకాకుండా వేటకు వెళ్లి చనిపోయిన కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసు, కౌన్సిలర్లు అలమండ చలమయ్య ,బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి,టిడిపి మండల అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, ఎండగుండి నాగబాబు,కోణాల వెంకటరమణ,రాయుడు చిన్న రాయుడు చిన్న,నాయకులు బుగతా శీను,కర్రోతి గాంధీ,నూకతాటీ ఈశ్వరుడు,తాసిల్దార్ కుసరాజు, మత్స్య శాఖ అధికారి రాజేంద్ర,ఎమ్మెస్ ఓ కే.రవి, తదితర నాయకులు, అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.




## మొంథా తుఫాను వేళ బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 31..** తుఫాను కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 30 కుటుంబాలకు సొంత నిధులతో 10 కిలోల చొప్పున బియ్యం, కూరగాయలను తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ పంపిణీ చేశారు.అలాగే తణుకులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి చేరుకోలేకపోయినవారిని గుర్తించి నిత్యావసర సరకులను అందజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, మండలాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రాధాన్యతలు గౌరవం కాపాడడంలో ఇందిరాగాంధీ రాజీ పడేవారు కాదు...

### - స్వయం సమృద్ధి సమకూర్చిన మహోన్నత వ్యక్తి
### - గొప్ప రాజనీతిజ్ఞురాలు ఇందిరా గాంధీ....



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 31..** దేశాన్ని ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా, సాంకేతికంగా, సైనికంగా, స్వయం సమృద్ధిగా ,స్వతంత్రంగా నిలిపి ఉంచేందుకు కృషి చేసిన గొప్ప రాజనీతిజ్ఞురాలు దివంగత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రాధాన్యతలు, దేశ గౌరవం కాపాడటంలో ఆమె రాజీ పడేవారు కాదన్నారు. దేశం బలంగా ఉంటేనే జాతి గౌరవం, స్వాతంత్ర్యాలు భద్రంగా ఉంటాయని ఆమె గట్టిగా నమ్మేవారన్నారు. గరీబీ హటావో నినాదంతో బడుగు, బలహీన వర్గాల కోసం పలు సంక్షేమ పథకాలు అమలుపరిచార న్నారు. రాజభరణాల రద్దు, గ్రామీణ బ్యాంకుల ఏర్పాటు, బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల పథకం, రైతులకు గిట్టుబాటు ధర, రుణమేళాలు వంటి పథకాలు దేశ ప్రగతి కోసం ఎన్నో ప్రణాళికలు ,కార్యచరణ పథకాలను రూపొందించి అమలు చేశారన్నారు. బాడీగార్డులే ఆమెను విచక్షణ రహితంగా కాల్చి చంపడం అమానుషమని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు ,ఎస్. శ్రీ నగేష్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలులో ఇందిరాగాంధీ వర్ధంతి




**నిడదవోలు (మనసులో మాట) అక్టోబర్ 31..** దిగవంత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు నిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి,కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. బస్టాండ్ కోడలు వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమం నిడదవోలు నియోజకవర్గం కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చర్ల సుశీల వృద్ధాశ్రమం నందు వృద్ధులకు స్వీట్లు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అలాగే ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ సేవలను పలువురు మాట్లాడుతూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నం మురళీకృష్ణ,బి. భవిష్యత్తుడు, డి.సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం,మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పంటపొలాలు పరిశీలన



**జగ్గంపేట, (మనసులోమాట) అక్టోబరు 31..** మండల వ్యవసాయ అధికారి జగ్గంపేట మరియు కృషి విజ్ఞాన కేంద్రం రంపచోడవరం శాస్త్రవేత్తలు డాక్టర్ కె. వీరాంజనేయులు డాక్టర్ ఆర్ ప్రవీణ్ బాబు డాక్టర్ వై పుష్పవతి ల బృందం మొంథా తుఫాను వలన నష్టపోయిన పంట పొలాలను పర్యవేక్షించడం జరిగింది.ఈ పర్యవేక్షణ ముగించుకుని శాసనసభ్యులు నెహ్రూకు మండలంలో తుఫాను వలన నష్టపోయిన పంట వివరాలను వ్యవసాయ అధికారి వివరించడం జరిగింది.దీనిలో భాగంగా శాసనసభ్యులు నష్టపోయిన ప్రతి రైతు లబ్ధి పొందే విధంగా జాబితాలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదించాలని అదేవిధంగా గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు తక్షణమే స్పందించి వివరాలు తయారు చేసి అందించవలసిందిగా ఆదేశించడం జరిగింది. ప్రభుత్వం ప్రతి రైతు సోదరులకు అండగా ఉంటుంది కావున గ్రామస్థాయిలో ఎటువంటి తప్పులు జరగకుండా స్పష్టమైన జాబితాను ప్రభుత్వానికి సమర్పించాలని శాసనసభ్యులు ఆదేశించినారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతు సోదరులు పాల్గొన్నారు



## మొంథా తుఫాన్ బాధితులకు
# నగదు పంపిణీ

**మండపేట(మనసులో మాట) అక్టోబర్ 31..** మొంథా తుఫాన్ తో ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన నగదు, నిత్యావసర సరుకులను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శుక్రవారం పంపిణీ చేశారు. నేలటూరు, ఏడిద సీతానగరం గ్రామాలలో పంపిణీ చేశారు. కపిలేశ్వరపురం మండలం నేలటూరు గ్రామానికి సంబంధించి మొత్తం 13 మందిలో 9 మందికి వెయ్యి రూపాయలు చొప్పున, 4 కుటూంబాలకు మూడు వేలు చొప్పున ఇచ్చారు. మండపేట మండలం ఏడిద సీతానగరం గ్రామానికి 18 మంది లో 14 మందికి వెయ్యి రూపాయలు చొప్పున, 4 కుటూంబాలకు మూడు వేలు అందించారు. ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, మత్స్యకార కుటుంబాలకు ప్రత్యేకించి 50 కేజీల బియ్యం అందజేశారు. బియ్యం తో పాటు ఒక లీటరు వంట నూనె, ఒక్కో కేజీ కందిపప్పు, చక్కెర, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ తుఫాన్ సమయంలో ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ప్రాణ, పశు, ఆస్థి నష్టం ఉండొద్దనే కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పెనుమత్స వెంకటవర్మ రాజు, ఎంపిటిసి అడ్డాల శ్రీదేవి రామరాజు,నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా
# సజ్జనగడ రామస్వామి జయంతి ఉత్సవం



**పితాపురం, (మనసులో మాట) అక్టోబరు 31..** పితాపురం పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం వ్యవస్థాపకులు శ్రీశ్రీ శ్రీ సజ్జనగడ రామస్వామి జయంతి ఉత్సవాలు లో భాగంగా నిర్వహించిన సప్త నది జలాభిషేక మహోత్సవాలు మూడవ రోజు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి,

శుక్రవారం కార్యక్రమాలలో భాగంగా ఉదయం 9 గంటలకు శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారి దివ్య పాదుకులకు శ్రీ దత్తమాల మంత్ర సప్త నది జలాభిషేకం మరియు పూజా నీరాజనం, మంత్రపుష్పం మరియు అదే రోజు సజ్జనగడ రామస్వామి వారి జన్మదిన సందర్భంగా 11 గంటలకు శ్రీశ్రీశ్రీ సజ్జనగడ రామస్వామి వారి పాదుకులకు అభిషేకం పూజా,నీరాజనం,మంత్రపుష్పం, ఆశీర్వచనం మధ్యాహ్నం మూడు గంటలకు శ్రీ లక్ష్మీ గణపతి సహిత రుద్రహొామం, శ్రీ దత్త మూల మంత్ర హొామం, పూర్ణాహుతి, చతుర్వేద స్వస్తి మహదాశీర్వచనము వంటి వైదిక కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆలయ వేద పండితులు తెలిపారు, ఆలయ ఈవో ఆర్ సౌజన్య ప్రభాకరన్ మాట్లాడుతూ మూడు రోజులపాటు ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు, పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కు
# ఎమ్మెల్యే నల్లమిల్లి నివాళి



**అనపర్తి (మనసులో మాట) అక్టోబర్31:** సమర యోధులు, భారతదేశపు ఎమ్మెల్యే ఉక్కు మనిషి,భారత మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా, వారి చిత్ర పటానికి నివాళులర్పించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

# సమస్యలు వింటూ... పరిష్కార మార్గం చూపుతూ..

## - తునిలో ఎమ్మెల్యే యనమల దివ్య ప్రజా దర్బార్



**తుని( మనసులో మాట) అక్టోబరు 31..** తుని నియోజకవర్గంలోని ప్రజల సమస్యల వింటూ పరిష్కార మార్గం చూపేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఎమ్మెల్యే యనమల దివ్య ప్రజా దర్బార్ సాగింది.తుని పట్టణంలోని స్థానిక గాంధీ సత్రం ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతమనీడి అబ్బాయి మున్సిపల్ చైర్ పర్సన్ నార్ల భువన సుందరితో కలిసి ఎమ్మెల్యే దివ్య పాల్గొన్నారు. తుని పట్టణంలోని 11 నుండి 15 వార్డులకు చెందిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే యనమల దివ్య దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు పలు సమస్యలపై ఇచ్చిన వినతి పత్రాలను ఎమ్మెల్యే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ తుని పట్టణంలోని నేతలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. డ్రైనేజీ సమస్యలు, పింఛన్లపై ఎక్కువ వినతులు అందాయన్నారు. గతంలో తుని పట్టణంలో ప్రజా దర్బార్ లో అందిన 283 వినతి పత్రాలను పరిశీలించి180 వరకు సమస్యలు పరిష్కారాన్ని ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి నేతలు ఇనుగంటి సత్యనారాయణ, మోతుకూరి వెంకటేష్, కుసుమంచి శోభారాణి, మల్ల గణేష్, మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకట్రావు, తహసిల్దార్ ప్రసాద్, మున్సిపల్ డి ఈ చల్లకొండ నాగసతీష్ ,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కుచ్చర్లపాటి రూపాదేవి వివిధ వార్డుల కౌన్సిల్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొంథా తుపానుకి
# నష్టపోయిన మత్స్యకారులకు సాయం పంపిణీ

## ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు



**ముమ్మిడివరం(మనసులో మాట) అక్టోబరు 31:** ముమ్మిడివరం మండలం అన్నంపల్లి పంచాయతీ పరిధిలో చింతపల్లి లంక గ్రామంలో తుఫాన్ లో నష్టపోయిన మత్స్యకారులకు సాయం పంపిణీ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు చేతుల మీదుగా శుక్రవారం మత్స్యకారులకు 50 కేజీలు బియ్యం 1 కేజీ నూనె 1 కేజీ పప్పు 1 కేజీ ఉల్లిపాయలు 1 కేజీ బంగాళాదుంపలు, 45 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ ఈ తుఫాను నరసాపురం దగ్గర తీరం దాటడంతో మనం అదృష్టవంతులమని ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ విధంగా సహాయం చేస్తారో ప్రజలందరికీ తెలుసు అని గతంలో హరికేన్, హుదూద్, తిత్లి, తుఫాను వచ్చినప్పుడు చంద్రబాబునాయుడు ప్రజలను అన్నివిధాలుగా ఆదుకొని ప్రాణ నష్టం లేకుండా ఏవిధంగా సహాయం చేశారు మనం చూసామని ఇప్పుడు కూడా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుని ఎక్కడా ఎటువంటి నష్టం జరగకుండా కాపాడడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టీ. సుభాష్, ఎంపీడీఓ దీక్షితులు, గుత్తుల సాయి,గొలకోటి దొరబాబు అర్థాని శ్రీనివాసరావు, పొద్దోకు నారాయణరావు, తాడి నరసింహారావు, ఎంపీపీ కోలా గంగభవాని బాబ్జి,గుద్దటి జమ్మి ,చిక్కాల అంజిబాబు, దంగేటి శ్రీనివాస్, దూడల స్వామి నాయుడు, గోదాసి గణేష్, గుద్దటి వీరాస్వామి నాయుడు, చింతలపూడి కొండబాబు,రేకాడి రాంబాబు, చప్పిడి ప్రసాద్, కుంచనపల్లి వెంకన్న బాబు, కుంచనపల్లి నారాయణ,మట్టపర్తి సత్యనారాయణ, పాము చిట్టిబాబు, మట్టపర్తి సత్యనారాయణ,పాము చిట్టిబాబు, సొర్ర సూర్యనారాయణ, మల్లాడి రాంబాబు,గుత్తుల మహేష్, మల్లాడి హరికృష్ణ,పలివెల శ్రీను , కూటమి నాయకులు పాల్గొన్నారు

# వల్లభాయ్ పటేల్ కు ఘన నివాళి



**ముమ్మిడివరం(మనసులో మాట), అక్టోబరు 31:** ముమ్మిడివరం మండలం చెయ్యేరు గున్నేపల్లి లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం పాటుపడిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఐక్యం చేసిన భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పుష్పమాలతో నివాళులు అర్పించారు. విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలు చదివి స్ఫూర్తి పొందాలన్నారు. మహిళల విముక్తికి మద్దతు ఇచ్చినందుకు, స్వతంత్ర సంస్థానాలను ఒకే దేశంగా ఏకం చేయాలని తీవ్రంగా వాదించినందుకు, భారత్ నేడు అగ్ర దేశంగా ఎదగడంలో కీలక పాత్ర పోషించినందుకు సర్దార్ పటేల్‌ను భారత దేశ ఉక్కు మనిషి అని పిలుస్తారన్నారు. భారత దేశం యొక్క విస్తరణం, అభివృద్ధికి ఆయన చేసిన గొప్ప కృషికి గౌరవసూచకంగా, ఈ బిరుదును కృతజ్ఞతా రూపంగా ఆయనకు ప్రదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గోలకోటి వెంకట రెడ్డి, బసవా శ్రీహరి,దంగుడు బియ్యం శ్రీనివాస్, కొనే రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో... ఆ టీచర్ మాకొద్దు బాబోయ్

## ఇంజరం హైస్కూల్లో గ్రామస్థుల ఆందోళన



**తాళ్లరేవు (మనసులో మాట), అక్టోబరు 31:** పాఠశాలకు కొత్త ఉపాధ్యాయుడు వస్తున్నారంటే అందరూ ఘనంగా స్వాగతం పలుకుతారు. అయితే ఇంజరం గ్రామంలో మాత్రం దానికి భిన్నంగా ఒక టీచర్ పాఠశాలకు కొత్తగా వస్తున్నారని తెలిసి గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. ఇంజరం జిల్లా పరిషత్ హైస్కూల్కు బి. పద్మ కళ్యాణి(స్కూల్ అసిస్టెంట్-హిందీ) అనే టీచర్ ఇటీవల నియమితులయ్యారు. అయితే ఆ టీచర్ పలు పాఠశాలల్లో అనేక అభియోగాలు ఎదుర్కొంటున్నారని, ఆమె ఇక్కడకు వస్తే తమ పిల్లలు పాడైపోతారని తెలిసి అక్టోబరు 4వ తేదీన స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ పెట్టా దేవి. ప్రజా ప్రతినిధులు వెళ్లి ఆ టీచర్ను తమ స్కూలు వేయవద్దంటూ జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం అందజేసారు. అయినప్పటికీ ఆ టీచరు ఇంజరం పాఠశాలకు నియమించడంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం స్థానిక హైస్కూల్ వద్ద టీచర్కు వ్యతిరేకంగా ఆందోళన చేసారు. స్కూల్ తనిఖీక్ వచ్చిన కాకినాడ జిల్లా డీవైఈఓ కెవీవీ సత్యన్నారాయణ వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ నెల 9వ తేదీన స్కూల్లో చేరేందుకు వచ్చిన పద్మకళ్యాణి పాఠశాల పరిసరాలను ఫోటోలు తీయడం, వీడియోలు తీసి, ఆడియో రికార్డింగ్లు చేసారని. ఆమె వాడే పదజాలం కూడా సరిగా లేదని తెలిపారు. ఆ ఉపాధ్యాయురాలిని తమ పాఠశాలలో వేస్తే తీవ్ర స్థాయిలో ఉద్యమం. చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దన వెంకట శివరామ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్కుమార్, నాయకులు ఆకెళ్ల నాగేశ్వరరావు. కాట్రు వీరపండు, రేలంగి బాబి, కోరుకొండ వంటి, చేదూరి అరవింద్, ఊడా సత్యశ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## స్మారకోత్సవాలలో భాగంగా
# క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన జిల్లా పోలీసులు



**పల్నాడు, అక్టోబర్ 31,(మనసులో మాట):** అక్టోబరు 21 నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల స్మారకోత్సవాలలో భాగంగా శుక్రవారం క్యాండిల్ ర్యాలీ పల్నాడు జిల్లా పోలీసులు నిర్వహించారు.పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు అదేశాలమేరకు పోలీసు అమరవీరుల స్మారకోత్సవాలలో భాగంగా స్థానిక పోలీసు ప్రధాన కార్యాలయం నుండి ఏరియా హాస్పిటల్ లింగంగుంట్ల వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ క్యాండిల్ ర్యాలీ లో భాగంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాజ శ్రేయస్సుకై అహర్నిశలు పోరాడి అమరులైన పోలీసుల త్యాగ నిరతికి ఇవే మా జోహార్లు అంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.దేశ భద్రత, సమాజ రక్షణ కోసం అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి జి.మహాత్మ గాంధీ రెడ్డి , ఆర్ఐ లు, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పాడైన పంటకు ఎకరాకు
# 30,000 నష్టపరిహారం చెల్లించాలి

## పాటంశెట్టి సూర్యచంద్ర

**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 31..** మొంథా తుఫాన్ వరదల కారణంగా నీట మునిగిన పంటలను జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్ ఎల్ ఏ అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర నియోజకవర్గంలో వివిధ గ్రామాలలోని రైతులతో కలిసి పరిశీలించారు. ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతన్నలను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక ప్రాంతాల్లో వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలు నీట మునిగి రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లింది. ఆర్థికంగా చితికిపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, రైతులపై కేవలం సానుభూతి కాకుండా, తగినంత నష్ట పరిహారం అందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరిగినా, రైతులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రాప్ ఇన్సూరెన్స్ కట్టిన రైతులకు పూర్తి నష్టపరిహారం, ఇన్సూరెన్స్ కట్టని రైతులకు 5000 లేక 10,000 చెల్లించాలానే ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని, ప్రతీ రైతు తరుపున క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వానిపై ఉంది కాబట్టి ఇలాంటి కంటి తుడుపు చర్యలు కాకుండా నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు 30,000 రూపాయలు వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో మామిడాడ విద్యార్థులు ఘనవిజయం




**పెదపూడి, (మనసులో మాట) అక్టోబర్ 31..** రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో విజయ కేతనం ఎగరేస్తూ మరోసారి సత్తా చూపిన ఘనత పెదపూడి మండలం గొల్లలమామిడాడకు చెందిన యువ క్రీడాకారులు ద్వారంపూడి సూర్యశ్రీ వర్ధన్ రెడ్డి, ద్వారంపూడి ప్రద్యున్న కుమార్ రెడ్డి లకే దక్కింది. గొల్లల మామిడి కోదండ రామాలయం వంశపారంపర్య ధర్మకర్త ద్వారంపూడి శ్రీరామ మురళీకృష్ణ శ్రీనివాస్ రెడ్డి కుమారులు ఇద్దరు కూడా రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో మరోసారి సత్తా చూపారు. విశాఖపట్నంలో నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో ఇద్దరు సోదరులు రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుత కాకినాడ కోనసీమ తూర్పుగోదావరి జిల్లాల తరఫున స్కూల్ గేమ్ ఫెడరేషన్ షటిల్ పోటీల్లో పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో ఘన విజయం సాధించడం పట్ల మల్లిడి శ్రీనివాసరెడ్డి, సభ్యుల రామలక్ష్మణులు, ద్వారంపూడి వెంకటరెడ్డి, పప్పు వెంకట్ రెడ్డి చక్రి, ప్రముఖ న్యాయవాది కోణాల వెంకట రామారెడ్డి వర్షం వ్యక్తం చేస్తూ, విజేతలను అభినందించారు.



# ఉపాధి పనులను గుర్తించాలి



కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 31 ఉపాధి కూలీలకు పూర్తిస్థాయిలో పనులు కల్పించేలా గ్రామాలలో ఉపాధి పనులు గుర్తించాలని ఎంపీడీవో జే రాంబాబు కోరారు .శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి క్షేత్రస్థాయి సహాయకులను ఉద్దేశించి ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు వంద రోజులు పనులు కల్పించాలనే లక్ష్యంతో ఉపాధి పనులు ఏర్పాటు చేసి వారి జీవనోపాధికి బాటలు వేసింది అన్నారు అయితే కొన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో పనులు కల్పించలేకపోవడంతో ఉపాధి కూలీలు కేవలం 50 నుండి 60 రోజులు మాత్రమే పనులు చేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో ఉపాధి పనులు గుర్తించడానికి ఒకటి లేదా రెండుసార్లు గుర్తించడం జరిగేదని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనులను వంద రోజులు కల్పించేలా చర్యలు తీసుకుందని దీనిలో భాగంగా ప్రతి ఉపాధి క్షేత్ర సహాయకులు పూర్తిస్థాయిలో పనులు గుర్తించినట్లయితే ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కలిగించడం సాధ్యమవుతుందన్నారు .అలాగే ఉపాధి కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరిగా వేసుకోవాలని ఇది వేయించుకున్న వారికే ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపీవో బీ వి వెంకటలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## మండపేటలో ఇందిరా గాంధీ వర్ధంతి

**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 31..**భారతరత్న, మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ 41వ వర్ధంతి మండపేట లో శుక్రవారం నిర్వహించారు. మండపేట రాజారత్న సెంటర్ లోని ఇందిర విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతు ఈ దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప నాయకురాలు అని కొనియాడారు. ఈ దేశంలో ఘరీబ్ హటావో నినాదం తో పేద ప్రజలకు మేలు చేసిన ఘనత ఇందిర గాంధీదే నని కొనియాడారు. బ్యాంకు ల జాతీయకరణ చేసి పేద ప్రజలను బ్యాంకు లలోనికి అడుగు పెట్టించిన ఘనత ఇందిరాదేనని పేర్కొన్నారు. పేద ప్రజల కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ను అమలు చేసి భూములు లేని పేద ప్రజలకు భూములు ఇచ్చి, ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇచ్చిన ఘనత ఆమె దేనని కొనియాడారు. ప్రపంచం లోనే ఉక్కు మహిళ గా పేరు గాంచిన ఘనత ఇందిరా గాంధీ దేనని కొనియాడారు. కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ దుర్గారావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాడిశెట్టి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మగ్గం జాకబ్ రాజబాబు, పార్టీ నాయకులు కుచ్చు బాబీ,కొండ సత్తబాబు, అప్పన దావీదు, వ. ముసలయ్య, సూరిబాబు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎప్పటికీ అండగా ఉండేది కూటమి ప్రభుత్వం

### పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



**పల్నాడు, అక్టోబర్ 31,(మనసులో మాట):** రాష్ట్రంలోను, జిల్లాలోను అబద్దాల తుఫానులు సృష్టించడానికి వైఎస్ఆర్సిపి మళ్ళీ కుట్రలు చేస్తోంది. తుఫాన్ ప్రభావం వల్ల రైతులు నష్టపోయి అల్లాడుతుంటే, సాయం చేయాల్సింది పోయి అబద్ధపు ప్రచారాలు మొదలెట్టడం జగన్ బ్యాచ్‌లకే సాధ్యం అని శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం గుర్తించి మాట్లాడే అర్హత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లేదనీ, పంటల బీమాపై వైసిపి బ్యాచ్ నిస్సిగ్గుగ్గా అబద్ధాలు చెబుతూ రైతుల్లో తీవ్ర ఆందోళనలు సృష్టించడం అన్యాయమన్నారు.పల్నాడు జిల్లాలో రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు.

**అవాస్తవాలు ప్రచారం చేస్తే ఎలా?**

వైసిపి అధికారంలో ఉన్నప్పుడు వరి రైతులకు కనీన మద్దతు ధర లభించలేదనీ, గత ఐదేళ్ళు దాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ ఒక పర్యవసానంగా మారింది, ముఖ్యంగా కుంభకోణాల మయంలో తయారైందన్న విషయం మీకు గుర్తులేదా అని ప్రశ్నించారు..?జగన్ పాలనలో ధాన్యం కొనుగోలు చేయాలంటే 75 కేజీల ధాన్యం బస్తాకు రూ. 100 నుంచి 200 వరకు అదనంగా వసూలు చేశారు,అది మీకు గుర్తులేదా..?ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ధాన్యం అమ్మిన వెంటనే 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి, భవిష్యత్తులో ఇలా పడతాయి కూడా! మీ హయాంలో 3 నెలలకు పైగా జాప్యం చేసిన సంగతి, మీకు తెలియదా..?జగన్‌రెడ్డి తొలి మూడేళ్ళలో డ్రిప్ సబ్సిడీని పూర్తిగా నిలిపివేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విత్తన పంపిణీని ఖరీఫ్, రబీ సీజన్‌లలో అర్హులైన రైతులందరికీ అందించామని అన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

**పల్నాడు, అక్టోబర్ 31,(మనసులో మాట):** పెదకూరపాడు: లగడపాడు గ్రామం లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకను శుక్ర వారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నండూరి సురేష్ సహా ఉపాధ్యాయులు పాటిబండ్ల శిరీష చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జాతీయ ఐక్యతా దివస్, పటేల్ గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు.



# బిలాల్ మస్క్ షాదీ ఖానాకు 11 మందితో కమిటీ నియామకం

### -వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** వక్ఫ్ బోర్డు ద్వారా నగరంలో బిలాల్ మస్క్ షాదీ ఖానాకు 11 మందితో అధికారికంగా కమిటీని నియమించడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. ఈ మేరకు కమిటీ సభ్యులతో నగర టీడీపీ కార్యాలయానికి అందిన ఉత్తర్వులను సదరు కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... మహ్మద్ అబ్దుల్లా తదితరులతో కలిసి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కమిటీ ప్రెసిడెంట్‌గా మహ్మద్ ఇమానుద్దీన్, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ అజీమ్, కార్యదర్శిగా మహ్మద్ కరీముల్లా ఖాన్, ట్రెజరర్‌గా అల్లాఉద్దీన్ షరీఫ్, సభ్యులుగా యూసఫ్ అమీర్, షేక్ రబ్బానీ, మహ్మద్ ఫిరోజ్ ఉస్సేన్, మహ్మద్ బషీర్ అహ్మద్, షేక్ అబ్దుల్ కరీమ్, సయ్యద్ రఫీ, మహ్మద్ అబ్బాస్ నియమించబడ్డారని తెలిపారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు వక్ఫ్ బోర్డుకు చెందిన ఆస్తులను సంరక్షించేందుకు, అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ వక్ఫ్ బోర్డు స్ఫూర్తికి ఏ విధమైన భంగం కలుగకుండా, ఆస్తులను సంరక్షిస్తూ, దినదినాభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఎవరూ నొచ్చుకోకుండా అన్ని విధాలుగా ఆలోచించి కూటమి ఈ కమిటీలను వేయడం జరుగుతోందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీలలోని పెద్దలను సంప్రదించి సమర్థులను ఎంపిక చేసి కమిటీలు వేయడం జరుగుతోందన్నారు. అధికారంలో ఉన్నాం కదా అని పెత్తనం చెలాయించకుండా అందరినీ కలుపుకుని వెళ్లే విధానంలో తాము పని చేస్తున్నామన్నారు. అల్లా ఆశీసులతో వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షించేందుకు, మసీదుల అభివృద్ధికి కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు చాన్ భాషా, రఫిక్ రాజా, షేక్ బషీర్, అస్లాం, మహబూబ్ జానీ, మహమ్మద్ బాబా ఖాన్ (ఖాన్ భాయ్), అప్సరీ, ఎం. ఖాన్, అహ్మద్ నిషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 31..** భారతదేశానికి ఉక్కు మనిషిగా, సమైక్యతకు చిహ్నంగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలు పిఠాపురంలో ఘనంగా జరిగాయి,150వ జయంతి ఉత్సవాలను పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థులు చే ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వి కేశవరావు మాట్లాడుతూ స్వతంత్ర్య ఉద్యమంలో పటేల్ కృషి అభినందనీయమన్నారు, భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన పటేల్, స్వాతంత్ర్యానంతరం 560కి పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన దార్శనికత మరియు నాయకత్వం దృఢమైన, ఐక్య భారతదేశానికి పునాదులు వేశాయన్నారు,పటేల్ జీవిత చరిత్ర మరియు ఆయన అందించిన స్ఫూర్తిదాయక సూక్తులను ప్రతి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు,పటేల్ గొప్పతనం ప్రధానంగా ఆయన ప్రదర్శించిన అకుంఠిత కార్యదీక్ష, అసామాన్యమైన దేశభక్తి, మరియు సంస్థానాల విలీనంలో చూపిన దౌత్యనీతిలో ఇమిడి ఉన్నారు, పటేల్ కృషికి చిహ్నంగా జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం గా జరుపుకుంటున్నామని భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో ఆయనను సత్కరించిందని తెలియజేశారు, కార్యక్రమంలో జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) ప్రాజెక్ట్ ఆఫీసర్లు డి కాశీ విశ్వనాథం శోభన్ బాబు, లెక్చరర్లు డేనియల్, శారద, లక్ష్మీనారాయణ,నాగేశ్వరరావు రెడ్డి, కళాశాల ఏజీఎంసి షేక్ హుస్సేన్ మోహియుద్దీన్, అధ్యాపకేతర సిబ్బంది పల్లా సురేష్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలు






**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 31:** భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను పురస్కరించుకుని గిరిజన సమాజ చరిత్ర, వారసత్వం, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే ఈ ఉత్సవాలు యువతకు స్ఫూర్తినిచ్చేలా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్టీ సంక్షేమ, సాధికారిత అధికారి కేఎన్ జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో "భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి జాతీయ గౌరవ దినోత్సవం" సందర్భంగా నవంబరు 1 నుండి 15వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ క్రమంలో తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరంలో గిరిజన స్వాభిమాన ఉత్సవాలు - 2025 ఘనంగా నిర్వహించబడనున్నాయి.

**ప్రధాన కార్యక్రమాలు :**

నవంబరు 1..భగవాన్ బిర్సా ముండా, ఇతర స్వాతంత్ర్య సమర యోధుల జ్ఞాపకార్థం మొక్కల పెంపకం కార్యక్రమం , గిరిజన స్వాతంత్య పోరాట యోధుల చిత్ర పటాలకి పూలమాలలు అలంకరణ, కార్నివాల్ ప్రారంభోత్సవం. వేదిక: ఆర్ట్స్ కాలేజ్, గర్ల్స్ హాస్టల్ క్యాంపస్, రాజమహేంద్రవరం. ఉదయం 10 గంటలకు అనంతరం ఆర్ట్స్ కళాశాల నుంచి వై జంక్షన్ వరకు ర్యాలీ. నవంబరు 4-5 తేదీలలో పీవీటీజీ కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలు.. వేదిక: వాడపల్లి (కొవ్వూరు మండలం), ప్రత్యేక ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొననున్నారు.

**6 నుంచి 8వ తేదీ వరకూ**

గిరిజన అక్షరాస్యత ఉత్సవాలు, కథ చెప్పే కార్యక్రమాలు, చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వం, కళా, చేతిపనుల పోటీలు.వేదిక: ఏజీహెచ్ఎస్ బొమ్మూరు, రాజమహేంద్రవరం. అలాగే 6-8 తేదీలలో క్రీడా పోటీలు (ఆర్చరీ, జావెలిన్ త్రో, వాలీబాల్, కబడ్డీ), ఎస్టీ విద్యార్థుల మధ్య జిల్లా స్థాయిలో. నవంబరు 15వ తేదీన భగవాన్ బిర్సా ముండా జయంతి, జంజాతీయ గౌరవ దివస్ ప్రధాన వేడుకలు. వేదిక: ఏపీ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల, అన్ని పీఎంఎస్ విద్యా సంస్థలు, తూర్పు గోదావరి జిల్లా. ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి, శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొననున్నారు.

# రక్తదానం చేస్తే పలువురు ప్రాణాలు కాపాడుతారు

### ప్రాణదాతలు కూడా అవుతారు - వివేకనంద సేవాసమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు





**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 31..** ఏలేశ్వరం మండలం లింగంపర్తి శివారు కొండ తిమ్మాపురం గ్రామానికి చెందిన మన్నేపల్లి లక్ష్మి అనే గర్భిణీస్త్రీ కి డెలివరీ ఆపరేషన్ నిమిత్తం రక్తం అత్యవసరంగా అవసరం అయింది. దీనితో యర్రవరం వివేకానంద సేవా సమితి అధ్యక్షులకు చరవాణి ద్వారా సమాచారం అందించిన వెంటనే స్పందించి రక్తదాతను ఏర్పాటు చేశారు. వివేకానంద సేవా సమితి సభ్యుడు మాదాల భార్గవ్ కుమార్ అనేయువకుడైనా రక్త దాతను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పంపించడం జరిగింది. భార్గవ్ కుమార్ నుంచి రక్తం సేకరించి డెలివరీ సమయానికి మన్నేపల్లి లక్ష్మికి రక్తం అందజేయడం జరిగింది. ఆయన ఇచ్చిన రక్తం తో ఆమె ప్రాణాన్ని రక్షించ గలిగారు. రక్తదానం చేసిన మాదాల భార్గవ్ కుమార్ న్ని పలువురుఈ సందర్భంగా అభినందించారు. అలాగే వివేకానంద సేవ సమితి సభ్యులు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను కూడా కొనియాడారు . ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు సభ్యులు పెండ్యాల రాజు,సారా శ్రీను, ప్రభుత్వ ఆసుపత్రి ఏఎన్ఎం మంగ,లక్ష్మి,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## నేలనంటిన చేలు రైతులకు కన్నీళ్లు

### అనపర్తి లో తుఫాను కారణంగా నేలనంటిన చేలు రైతులకు భారీ నష్టం
### పరిశీలించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి

**అనపర్తి, ( మనసులో మాట) అక్టోబరు 31:** అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం అనపర్తి గ్రామంలో 'మొంథా' తుఫాను ప్రభావంతో వరిచేన్లు నేలమట్టం అయ్యాయి. రైతులు భారీ నష్టాన్ని చవి చూశారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పంటల నష్టం కారణంగా అప్పుల ఊబిలో పడిన రైతులు కూడా ఉన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతుల పంట నష్టానికి తగిన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల కష్టాలను తగ్గించేందుకు, ఆర్థిక నష్టాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రాథమిక చర్యలు చేపట్టాలని, అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్), సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి), నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి (మురళి)(వైయస్ఆర్‌సీపీ అనపర్తి టౌన్ అధ్యక్షులు) తదితర వైయస్ఆర్‌సీపీ శ్రేణులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలి

### - పందిరిపల్లి రాజేష్



**తాళ్ళరేవు (మనసులో మాట) అక్టోబరు 31..** ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ కారణంగా సంభవించిన నష్టాలపై బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని వైఎస్ఆర్సిపి ముమ్మిడివరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పందిరిపల్లి రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన తాళ్లరేవులో విలేకరులతో మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో పంట పొలాలకు భారీ నష్టం సంభవించిందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించాలని కోరారు. అదేవిధంగా తుఫాను కారణంగా కార్మికులు కూలీలు ఇబ్బందులు పడ్డారన్నారు. అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలించి తుఫాను బాధితులను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందించడంతోపాటు వారి పంట రుణాలను మాఫీ చేయాలని రాజేష్ కోరారు.

## పిలుస్తారు.. అవమానిస్తారు

- ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీపై ఎందుకంత కక్ష
- జిల్లా కలెక్టర్ ఉంటే ఒకలా.. లేకపోతే మరొకలా అధికారుల ఉంటున్నారని విమర్శలు
- మొన్న ఎంపీ, నేడు సిటీ ఏమ్మెల్యే కార్యక్రమం లో అవమాన భారంతో వేనుతిరిగిన ఎమ్మెల్సీ
- జిల్లాలో వైసీపీ పార్టీ నుంచి వచ్చిన వారందరికీ పెద్ద పీట



**కాకినాడ (మనసులో మాట ) అక్టోబర్ 31:** కాకినాడ టీడీపీలో వర్గ విభేధాలు తారస్థాయికి చేరయా? కలిసి పనిచెయాల్సిన ప్రజాప్రతినిధులే తమ అధిపత్యాన్ని ప్రదర్శించుకుంటున్నారా.. అంటే అవుననే సమాధానం కాకినాడ నియోజకవర్గం లో స్పష్టంగా వినపడుతుంది. ఇందుకు ఉదాహరణ గా ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ. కొద్ది రోజులుగా ఆమెకు ఇదే తీరు కనబరుస్తున్నారు. గతం లో శ్రీలంక లో బందీ అయిన మత్స్యకారులను విడిపించి కాకినాడ తీసుకుని వచ్చిన కూటమి ప్రభుత్వం , మత్స్యకారులను వారి కుటుంబాలకు అప్పజెప్పే సమయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి నాయకుల అవమానించారని కన్నీరు పెట్టుకుని అక్కడ నుంచి నిష్క్రమించారు. దీని తరువాత కాకినాడ కుంభాభిషేకం బీచ్ వద్ద మత్స్యకారులకు ప్రభుత్వం ప్రకటించిన సహాయ కార్యక్రమం లో ఈ సమస్య తారస్థాయికి చేరింది.ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ పద్మశ్రీని వేదిక పైకి పిలవ లేదు. కార్యక్రమానికి పిలిచి తీవ్రంగా అవమానిచడం తో ప్రోటోకాల్ పాటించాలి అనే ఉద్దేశం అధికారులకు లేదంటూనే ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

కాకినాడ నియోజకవర్గం లో ప్రస్తుత ఏమ్మెల్యే తో పాటుగా, ఏమ్మెల్సీ ఒకే సామాజిక వర్గం నుంచి వచ్చిన వారు. ప్రస్తుత ఎమ్మెల్యే మొదటి నుంచి టీడీపీ లో ఉంటున్నారు. ఏమ్మెల్సీ మాత్రం బీజేపీ లో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభిచగా వైసీపీ లో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికు అత్యంత సన్నిహితులు కావడంతో పాటుగా, కాకినాడ నియోజకవర్గంలో మత్సకార ప్రాంతాల్లో మంచి పట్టున్న నాయకులుగా పేరు సంపాదించుకోవడంతో వైసిపి ప్రభుత్వంలో ఆమెకు గవర్నర్ హెూదాలో కాకినాడ జిల్లా ఎమ్మెల్సీగా ప్రకటించారు. గత ప్రభుత్వంలో వైసిపిలో క్రియాశీలకంగా పనిచేయడంతో పాటుగా మంచి మనిషి గా పేరు సంపాదించారు. అయితే 2024లో వైసిపి పార్టీ ఓడిపోవడంతో, కోటను ప్రభుత్వం చేస్తున్న పనులు నచ్చి, సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన తర్వాత కొద్దిరోజులపాటు అందరినీ కలుపుకుంటూ ముందుకు వెళ్లారు. అటు జనసేన, ఇటు టిడిపి, మరో ప్రక్కన బిజెపి నాయకుల సహకారంతో అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రతి కార్యక్రమంలోనూ పాల్గొంటూ వస్తున్నారు. అయితే కొంత కాలం గా అధికారులు ప్రోటోకాల్ విష్యంలో వింత పోకడలు అవలంభిస్తున్నారని నేరుగా అధికారులపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ ఆవేదన్ను వెళ్లబుచుతున్నారు. జిల్లా కలెక్టర్ ఉన్న సమయం లో అయితే తమకు న్యాయం జరుగుతుందని, అయన లేకపోతే అవమానాలు ఎదురావుతున్నాయని వారి అభిప్రాయాన్ని చెబుతున్నారు. ఇదంతా ఎవరు ఎందుకు చేస్తున్నారో తెలియంది కాదని చెబుతూనే, కార్పొరేషన్ అధికారులు ప్రోటోకాల్ విష్యం లో మాత్రం చాలా చిన్న చూపు చూస్తున్నారని ఎమ్మెల్సీ పద్మశ్రీ ఆరోపిస్తున్నారు. ఇవన్నీ ఎప్పటికప్పుడు అధిష్టానానికి చెప్పడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలామంది నాయకులు అటు జనసేనలోకి, ఇటు టిడిపిలో కూడా చేరి యధావిధిగా తమ కార్యక్రమాలను ముందులాగే నిర్వహించుకుంటున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఉన్న క్రింది స్థాయి నాయకులే ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఉంటూనే తమ కార్యాక్రామాలను యధావిధిగా నిర్వహించుకుంటున్నారు. కానీ ఎమ్మెల్సీ విషయంలో అలా లేదని నియోజకవర్గ ప్రజలు వాదనలు గట్టిగానే వినబడుతున్నాయి. జిల్లా అధికారులు కూడ ఒక్కరి మాట వినకుండా ప్రధాన నాయకుల మాట వింటే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవ్వకుండా ఉంటాయంటున్నారు. కూటమి ప్రభుత్వం లో ప్రస్తుతం ఇటువంటి సంఘటన లు మంచివి కావని నియోజకవర్గం కూటమి నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఎమి దొరికితే వైసీపీ ప్రభుత్వం కూటమి పై విరుచుకు పడదామా అని చూస్తున్న సమయం లో అధిష్టానం దీనిపై ఒక నిర్ణయం తీసుకుని, అధికారులను మందలించడం తో పాటుగా వెనకుండి నడిపిస్తున్న వారికి అక్షింతలు వేయకపోతే రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం పరువు రోడ్డున పడటం కాయమని పలువురు ఆరోపిస్తున్నారు.

# భారతదేశ ఉక్కు మనిషి "సర్దార్ వల్లభాయ్ పటేల్"



**పెనుమూరు, అక్టోబర్ 31 (మనసులో మాట):** స్వాతంత్ర సమర యోధుడు, భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శారద తెలిపారు. భారతరత్న డాక్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పెనుమూరు పురవీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మానవహారం మరియు ప్రతిజ్ఞ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శారద మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తి, విలువలు, ఉద్యమ స్ఫూర్తి తెలుసుకోవాలన్నారు. విద్యార్థి జీవితంలో క్రమశిక్షణతో పాటు విజ్ఞాన మేదస్సు ను పెంపొందించుకోవాలని చెప్పారు. మన దేశానికి స్వతంత్రం ఇచ్చిన మహాత్ములను ఎల్లప్పుడూ గౌరవిస్తూ ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ పిఓ ప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుండి విద్యార్థులు దేశ పౌరులు ఎదగాలంటే స్వతంత్ర ఉద్యమం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. డాక్టర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవ సత్యం గురించి తెలుసుకోవాలన్నారు. ఆయన చిన్నతనంలోనే దేశానికి నాయకుడు కావడంతోపాటు 1991 సంవత్సరంలో భారతరత్న వంటి భారత అత్యున్నత పౌర పురస్కారాన్ని పొందడం జరిగిందన్నారు. గుజరాత్ రాష్ట్రంలోని నర్మదా తీరం వద్ద సర్దార్ సరోవర్ డ్యాం ను 597 అడుగులతో ప్రపంచంలోనే ఎత్తైన వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని మన దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నిర్మించడం జరిగిందన్నారు. ఇది మన భారతదేశ గొప్పతనాన్ని చాటే విధంగా దేశ ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముద్దలపల్లి చెరువు గండిని యుద్ధ ప్రతిపాదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలి



**పలమనేరు అక్టోబర్ 31 ( మనసులో మాట):** పెద్దపంజాణి మండలం బొమ్మరాజు పల్లి గ్రామపంచాయతీలో వలసపల్లి వద్ద ముద్దలపల్లి చెరువుకు పడిన గండిని శుక్రవారం ఉదయం పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి పరిశీలించారు. మొంథా తుఫాను కారణంగా చెరువు కట్టపై ఆర్ అండ్ బి రోడ్డు దెబ్బ తినడంతో రాకపోకలు స్తంభించి ప్రజలకు అసౌకర్యం ఏర్పడింది. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానిక అధికారులు, నాయకులు,రైతులతో కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జల వనరుల శాఖా, రహదారులు భవనాల శాఖ అధికారులు సమన్వయంతో యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టి కట్ట పునరుద్ధరణ, రోడ్డు పునరుద్ధరణ చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. భవిష్యత్ లో ఆయకట్టు రైతులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేయాలన్నారు. ఈ విషయమై అవసరమైతే జిల్లా ఉన్నతాధికారులతోపాటు పై స్థాయి అధికారులతోనూ మాట్లాడి సహకరిస్తానని కాబట్టి రాత్రి పగలు అనే తేడా లేకుండా పనులు జరగాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నీటి మట్టాన్ని తగ్గించేందుకు అధికారులు చేపట్టిన చర్యలు నాయన పరిశీలించి పలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖా ఈఈ నాగార్జున ,డిఈఈ చౌక్లా నాయక్, ఏ ఈ లు లక్ష్మీనారాయణ, దేదీప్య,రహదారులు భవనాల శాఖ ఎస్ ఈ సురేష్ బాబు, ఈఈ శ్రీనివాసులు, డి ఈ ఈ ధనలక్ష్మి, ఏ ఈ ఆది కేశవులు, ఎంపీడీవో బాలాజీ, తాసిల్దార్ హనుమంతు, ఎస్సై మారెప్ప, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ,పిఎసిఎస్ అధ్యక్షులు శ్రీరాములు, నాయకులు మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆనంద,నాగరాజు, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిష్ శేఖర్ కుటుంబీకులను పరామర్శించిన- ఎమ్మెల్యే



**పలమనేరు అక్టోబర్ 31 ( మనసులో మాట):** పలమనేరు పట్టణం ఎస్టి కాలనీలో నివాసముంటున్న తెలుగుదేశం పార్టీ 14వ వార్డు అధ్యక్షులు డిష్ శేఖర్ కుటుంబీకులను ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. శేఖర్ తల్లి శాంతమ్మ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఆయన పట్టణ టీడీపీ నాయకులతో కలసి వెళ్ళి ఆమె భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు కుట్టీ, సుబ్రహ్మణ్యంగౌడ్,ఖాజా, నాగరాజు, క్రిష్ణ మూర్తి, బీ.ఆర్.సి కుమార్,మదన్,చిన్నీ,శ్రీనివాసులు, సుబ్బు,నదీమ్ తదితరులున్నారు.

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు



**ధర్మవరం అక్టోబర్ 31 (మనసులో మాట):** పట్టణంలోని కదిరి గేట్ చేనేత విగ్రహం దగ్గర కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి రమణ అధ్యక్షత వహించడం జరిగింది.సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు,పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. భారత ప్రభుత్వం 1935 చట్టానికి వ్యతిరేకంగా ఏఐటీయూసీ 1937 ఏప్రిల్ 1 వ నిర్వహించిందని. సామ్రాజ్యవాదులు విధించిన నూతన రాజ్యాంగ చట్టానికి బదులుగా "వయోజన ఓటింగ్" హక్కుతో ఒక "రాజ్యాంగ సభ"ను ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసిందన్నారు. ఈ డిమాండ్ను మొదటి సారిగా లేవనెత్తిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు.ఏఐటీయూసీ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భాగంగా వ్యవహరించింది. అందువల్లనే, స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తర్వాత రాజ్యాంగంలో కొన్ని కార్మిక హక్కులకు కొద్దిపాటి హామీలు కల్పించారన్నారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి మరి కొన్ని హక్కులను సాధించుకోగలిగింది అని తెలిపారు. కానీ వాటి అమలులో మాత్రం ప్రభుత్వాలు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నాయని వారు ఆరోపించారు. న్యాయస్థానాలలోనూ కార్మికులకు సరైన న్యాయం దొరకటం లేదు అన్నారు కేంద్రంలో నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారు. కార్మిక వర్గాన్ని బ్రిటీష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నారు అని తెలిపారు. ఇప్పుడేమో నాలుగు కార్మిక కోడ్ల కొనసాగింపుగా "శ్రమ్ శక్తి ఎన్ఐటీఐ 2026" పేరుతో నూతన జాతీయ కార్మిక విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని, దీనిని ఖచ్చితంగా కార్మిక లోకం వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఎర్రంశెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, చేనేత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, మీటర్ రీడర్స్ నాయకులు కిరణ్, దస్తగిరి, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్స్, కార్మిక సంఘం నాయకులు, గోవిందరాజు, సుబ్బు, సురేంద్ర,మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, రాజా,మల్లికార్జున,రంగయ్య,నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

## అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ -మున్సిపల్ కమిషనర్



**పలమనేరు అక్టోబర్ 31 ( మనసులో మాట):** పురపాలక సంఘానికి సంబంధించి అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు (ఎల్. ఆర్.ఎస్)2020 ద్వారా కట్ ఆఫ్ డేట్ 30-06-2025 వాటికి రిజిస్ట్రేషన్ అయిన అనధికార లేఅవుట్లు ప్లాట్లను క్రమబద్ధీకరించుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని గడువు23-01-2026 వరకు కలదని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పథకం ద్వారా ప్రోత్సాహకాలు అయినటువంటి7 శాతం సేఫ్ చార్జీలు 10 శాతం 45 రోజులు లోపు రుసుము చెల్లించని ఎడల చార్జెస్ ఐదు శాతం 46 రోజుల నుండి 50 రోజుల లోపు పూర్తి రుసుము చెల్లించని ఎడల రాయితీ లభించును. ప్లాట్ల లబ్ధిదారులందరూ విధిగా 30 అడుగులు రోడ్డు కలిగి ఉండవలెను. డ్రైన్ను నీటి పైపులైన్లు మౌలిక వసతులు కల్పనకు వీలుగా ఫ్లాట్ లను నిర్ణీత గడువు లోపు క్రమబద్ధీకరించుకొనవలెనని తెలిపారు. పథకం ద్వారా చట్టబద్ధమైన భవన నిర్మాణాలు అనుమతులు విద్యుత్తు నీటి సరఫరా మౌనిక వసతులు కల్పించబడును. బ్యాంకు రుణాలు రెగ్యులర్ చేయబడిన ప్లాట్లపై మాత్రమే ఇవ్వబడును. ఈ పథకమును అందరూ ఉపయోగించు కొనవలసినదిగా తెలిపారు. గడ్డురు పరిసర ప్రాంతాలను సందర్శించి అనధికార లే అవుట్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, టి.పి.ఓ ఇందిరా, టౌన్ సర్వేయర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర మార్కెటింగ్ కల్పించడంతో పాటు సబ్సిడీతో పరికరాల పంపిణి

**కూటమితోనే రైతుల సంక్షేమం, అభివృద్ధి**
**మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ కార్యక్రమంలో ఎమ్మెల్యే అమర్**




**పలమనేరు అక్టోబర్ 31 ( మనసులో మాట):** జిల్లాకే తమమానికమైన పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేసి త్వరలో 33 ఎకరాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేయనున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచే గాక జిల్లా నుంచి పెద్ద ఎత్తున కూటమి శ్రేణులు హాజరయ్యారు. తొలుత మార్కెట్ యార్డ్ ఆవరణలోని ఎన్టీఆర్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ ఆధ్వర్యంలో భారీ కూరగాయల గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలంటే మంచి మార్కెటింగ్ సదుపాయం అవసరమన్నారు. రైతుల పండించిన పంటలు సకాలంలో మార్కెటింగ్ చేసుకోగలిగితే మంచి ధరలను పొందవచ్చని దాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడి మార్కెట్ను మరింతగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి తోడు సరిహద్దు రాష్ట్రాలతో ఇతర దేశాలకు ఇక్కడి ఉత్పత్తులు వెళ్లేలా కుప్పం నియోజకవర్గం వద్ద కార్గో సేవల ద్వారా రవాణా సదుపాయాన్ని సైతం చంద్రబాబు ప్రభుత్వం కల్పించనుందని వివరించారు. వీటితోపాటు రైతులకు సబ్సిడీ ధరలతో పరికరాలు విత్తనాలతో పాటు అన్ని యంత్రాలను అందించి కూటమి ప్రభుత్వం వారి సంక్షేమము అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇక గత ప్రభుత్వంలో రైతులను ఏమాత్రం ఆదుకోలేదని నేటి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిన్నరలోనే హంద్రీనీవాజలాలను కుప్పం దాకా తీసుకువచ్చి చెరువులు నింపిన ఘనత తమ ప్రభుత్వాన్నిదేనన్నారు. కాబట్టి రైతులు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. అంతకుముందు రాష్ట్ర హస్తకళల చైర్మన్, ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, రైతులు మరియు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గంచైర్మన్...కే.రాజన్నవైస్ చైర్మన్.... పి. దిలీప్ కుమార్ డైరెక్టర్ లుఆర్.శ్రావణి,ఆర్ .హేమలత డి.వెంకటరమణ,జి.జయమ్మ ఎం. శాంతమ్మ,డి.ప్రియ డి.చంద్రమోహన్, జి.సోమశేఖర్ పి. మునిరత్నమ్మ,జీ.రఘు కె.వి. రెడ్డప్ప,ఎస్. నదీమ్బి.వెంకట రమణారెడ్డి జే.వెంకట మునిరెడ్డి వీ. రుద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ 41వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన తుంపర్తి పరమేష్



**ధర్మవరం, అక్టోబర్ 31 (మనసులో మాట):** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి 41వ వర్ధంతి సందర్భంగా ధర్మవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ ఈ కార్యక్రమానికి తుంపర్తి పరమేష్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో ఇందిరా గాంధీ గారి సేవలు చెరగని ముద్ర వేశాయని తెలిపారు. ముఖ్యంగా పేదరిక నిర్మూలన, అంటరానితనం నివారణ, పేదలకు ఇల్లు మరియు భూమి పంపిణీ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా ధర్మవరం పట్టణంలో ఇందిరా గాంధీ గారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ గారిని కోరినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేశగాళ్ల వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సురేష్, నరేష్, అలాగే కాంగ్రెస్ నాయకులు ఆనంద్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**ధర్మవరం అక్టోబర్ 31 (మనసులో మాట)** ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వైఎస్సార్సీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు 37వ వార్డు నందు రాష్ట్ర మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చెందమూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీరు, కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, సంతకాల సేకరణ తర్వాత గవర్నర్కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

**ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ పాలకవర్గం**



**పలమనేరు అక్టోబర్ 31 ( మనసులో మాట):** పలమనేరు కాశీ విశ్వేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గం పేర్కొంది. శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో కమలాకర్ అధికారికంగా సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు గుడి వైభవాన్ని మరింత పెంచేలా పని చేస్తామన్నారు.సాంప్రదాయబద్ధంగా నిర్వహించే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి భక్తుల మన్ననలు పొందేలా ముందుకెళ్తామని సూచించారు. అదేవిధంగా ఆ స్వామి వారి కృప పాలకవర్గంతో పాటు ప్రజలందరిపై ఉండాలని వారు కోరుకున్నారు. అనంతరం పాలకవర్గాన్ని స్థానికులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, ఏఎంసి చైర్మన్ రాజన్న,కూటమి నాయకులు ఆర్వీ బాలాజీ, కుట్టీ, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్,కిరణ్, గిరి, మురళి,శీనా,సుబ్బు, కార్యకర్తలు పాల్గొన్నారు.శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్... ఆర్. మురళీ కృష్ణ వైస్ చైర్మన్... జీ. మంజునాథ్డైరెక్టర్ లు....జే.సత్యవతి, బాబు, వీరప్ప,మోహన,మురళీ కృష్ణ, ఎం.టి.ఆర్.ప్రసాద్,రెడ్డెప్ప, కుమారస్వామి, గురుకుల్ బీ ఆర్ సుజాత,మోహన, ప్రియా, భువనేశ్వరి, మాధవ, సరిత, శ్రీ హరి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవి విరమణ శుభాకాంక్షలు



**పలమనేరు అక్టోబర్ 31 ( మనసులో మాట):** రూరల్ మండలంలోనిటి. వడ్డూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కేశవులు శుక్రవారం మధ్యాహ్నం ఘనంగా పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లీలారాణి, బాల సుందరం, కాపునాడు అధ్యక్షులు పూల చైతన్య మోహన్, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి చదువుతోపాటు ఆటలు పాటలు నేర్పించడం జరిగిందన్నారు. కుటుంబాని కన్నా తన ఉద్యోగానికి బాధ్యతగా పని చేశానన్నారు. ఆయన చేసిన సేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. తాను వృత్తిలో ఎవరినైనా ఇబ్బంది పెట్టి ఉంటే నన్ను క్షమించాలని తెలిపారు. అనంతరం పలువురు ఆయనకు పూలమాలలు వేసి శా లువా కప్పి ఘనంగా సన్మానించినారు. అనంతరం భార్యాభర్తలను ఘనంగా సన్మానించినారు. అనంతరం వచ్చిన ఉపాధ్యాయులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ్, సోమశేఖర్ నాయుడు, పలని, సెట్, శ్యామ్, రజాక్, లక్ష్మీనారాయణ, ఆశ్రఫ్, బాలాజీ, కోటి, లక్ష్మీపతి, జై శంకర్, అనిల్, మునుస్వామి, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతా దినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఉత్సాహంగా ఐక్యతా ర్యాలీ




**ధర్మవరం, అక్టోబర్ 31 (మనసులో మాట):** ఉక్కుమనిషి, జాతి సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఐక్యతా ర్యాలీలలో భాగంగా ధర్మవరం పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్ శ్రీ మారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన ర్యాలీ ధర్మవరం కాలేజ్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, వ్యాపారవేత్తలు, పుర ప్రముఖులు, సామాజిక సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు చేతుల్లో జాతీయ పతాకాలతో, సర్దార్ పటేల్ గారి చిత్రపటాలతో ఐక్యతే బలం భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రావాల్సి ఉండగా, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 'మోంథా' తుఫాన్ బీభత్సం సృష్టించిన కారణంగా పలు జిల్లాలలో ఏర్పడిన వైద్య, ఆరోగ్య అత్యవసర పరిస్థితులను పర్యవేక్షించాల్సిన అవసరం దృష్ట్యా, ఆయన విజయవాడలో రాష్ట్రస్థాయి వైద్య నియంత్రణ కేంద్రంలో ఈ పరిస్థితిని మానిటర్ చేయాల్సి వచ్చింది అన్నారుసర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ సమైక్యతకు ప్రతీక. ఆయన నిబద్ధత, దృఢసంకల్పం కారణంగా స్వతంత్ర భారతదేశం ఒకటిగా నిలిచింది అని, దేశ స్వాతంత్ర్యం తర్వాత 562 దేశీయ సంస్థానాలను భారత సమాఖ్యలో విలీనం చేయడం ఆయన అత్యంత చారిత్రాత్మక కృషి. అందుకే ఆయనను దేశ ప్రజలు 'భారతదేశపు ఉక్కుమనిషి'గా గౌరవంగా పిలుస్తారు" అని పేర్కొన్నారు. "సర్దార్ పటేల్ కేవలం రాజకీయ నాయకుడు కాదుబీ ఆయన దేశ ఐక్యత, పరిపాలనా స్థిరత్వం, ప్రజాసేవకు ప్రతీక అన్నారు. ఆయన కల సాకారం కావాలంటే ప్రతి భారతీయుడు సమైక్యతా భావంతో ముందుకు సాగాలి అని, ఆయన చూపిన మార్గం మనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని అన్నారు.సర్దార్ పటేల్ స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించడం ఆయన త్యాగాలకు, సేవలకు దేశం ఇచ్చిన గౌరవం అన్నారు. ప్రపంచంలోనే ఎత్తైన 182 మీటర్ల విగ్రహం ఆయన దేశభక్తి, ఐక్యతా సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోంది అని, సార్వభౌమత్వం, ఏకతా విలువలను గుర్తు చేస్తుంది. దేశ బలం ఐక్యతలోనే ఉందని సర్దార్ పటేల్ చెప్పిన సందేశాన్ని ప్రతి పౌరుడు మనసులో నిలుపుకోవాలి అని పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం పోతుకుంట లో ఉన్న సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ అమర దేవేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, పట్టణ మరియు మండలాల అధ్యక్షులు, లలిత నాట్య కళాక్షేత్రం వారు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ కేహెచ్ డిగ్రీ కళాశాల వాసవి జూనియర్ కళాశాల సాయి కృప జూనియర్ కళాశాల, సత్య కృప డిగ్రీ కళాశాల, పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కళాశాల, శ్రీ సాయి డిగ్రీ కళాశాల, వివేకానంద డిగ్రీ కళాశాల, పిసిఎంఆర్ హైస్కూల్, లయోలా హై స్కూల్, జీవన్ జ్యోతి హై స్కూల్, జీవానంద హై స్కూల్, వైద్య బృందం, మెప్మా బృందం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్ హౌస్ దరఖాస్తులకు నవంబర్ 5వ తేదీ చివరి గడువు



**ధర్మవరం అక్టోబర్ 31 (మనసులో మాట)**:రైతుల కోసం మరో మంచి అవకాశం నవంబర్ 5 వరకు ఫారం పాండ్స్, ప్యాక్ హౌస్ దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు దరఖాస్తు చేయాలి అని ఉద్యానవన శాఖ సబ్సిడీలతో అభివృద్ధి సాధించండి అని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఉద్యానవన శాఖ పథకాల నుండి పూర్తిస్థాయిలో ప్రయోజనం పొందాలని తెలిపారు.రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి రైతు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం వద్ద ఈ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. ఫారం పాండ్స్ రైతు పొలంలో త్రవ్వబడే చిన్న నీటి నిల్వ చెరువులు. ఇవి వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంలో, ఎండాకాలంలో పంటలకు సాగునీటిని అందించడంలో, భూగర్భ జలస్థాయిని పెంచడంలో ఎంతో ఉపయోగపడతాయి అని తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వం రైతులకు 50 నుండి 75 శాతం వరకు సబ్సిడీని అందిస్తోంది అన్నారు. పండు తోటలు, కూరగాయల పంటలు పండించే రైతులకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుంది అన్నారు. అలాగే ప్యాక్ హౌస్ వ్యవసాయ ఉత్పత్తులను శుభ్రపరచడం, గ్రేడింగ్ చేయడం, ప్యాకింగ్ చేయడం, నిల్వ చేయడం వంటి కార్యక్రమాలకు అవసరమైన మౌలిక వసతులు కలిగిన కేంద్రం. దీని ద్వారా పండ్లు, కూరగాయలు నాణ్యతగా మార్కెట్లోకి చేరి మంచి ధర దక్కుతుంది అన్నారు.రైతుల ఆదాయంలో గణనీయమైన పెరుగుదల సాధించవచ్చు నని, ఈపథకం కింద ప్యాక్ హౌస్‌లకు 50 శాతం వరకు సబ్సిడీ లభిస్తుంది అని తెలిపారు. చిన్న మరియు మార్జినల్ రైతులకు ఇది మరింత అనుకూలంగా ఉంటుంది ఆయన వివరించారు.

# తుఫాన్ తగ్గినా వీడని ప్రభావం

**హుకుంపేట అక్టోబర్31 (మనసులో మాట):** ఇటీవల ప్రాంతాన్ని విస్తృతంగా మొంథా తాకిన తుఫాన్ తగ్గినా, దాని ప్రభావం హుకుంపేట మండలాన్ని ఇంకా వీడలేదు. మండల హెడ్‌కోటర్ పరిధిలోని చిడి పుట్టు%-%వంతెనగడ్డ లింక్ రోడ్ వర్షాలతో తీవ్రంగా దెబ్బతింది. రహదారి చెత్త చెదరాలు, మట్టిపెంకులు కొట్టుకుపోవడంతో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ హుకుంపేటకు వెళ్ళే విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు కూడా పాఠశాలలకు వెళ్లేందుకు మట్టిలో జారిపడే పరిస్థితులు నెలకొన్నాయి. వర్షం ఆగి మూడు రోజులు గడిచినా వంతెనపై నీరు ఇంకా తగ్గలేదు."ప్రతిసారి వాన పడితే ఇదే పరిస్థితి. తాత్కాలిక మరమ్మత్తులు చేసి వదిలేస్తారు. శాశ్వత వంతెన నిర్మిస్తేనే ఇబ్బంది తీరుతుంది" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే రహదారి మీదుగా అడ్డుమండ, గడిపించుమండా, బారమసి



పంచాయతీలు ప్రజలు మాత్రమే కాకుండా పాడేరు మండలానికి చెందిన వందలాది మంది ప్రతిరోజూ ప్రయాణం సాగిస్తున్నారు. రాత్రింబగళ్లు వాహనాలు స్తంభించిపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అధికారులు వెంటనే స్పందించి నూతన వంతెన నిర్మాణం చేపట్టలని ప్రజలు కోరుతున్నారు.

## దేవరాపల్లిలో రాజ్యాంగ దినోత్సవ పోటీలు



**దేవరాపల్లి, అక్టోబర్ 31(మనుసులో మాట):** రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరాపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో మండల స్థాయి పోటీలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి కాశీపురం జెడ్‌పిహెచ్ఎస్ కు చెందిన విద్యార్థిని ఎస్.వి.ఎస్. మెఘన, దేవరాపల్లి హై స్కూల్ విద్యార్థిని జి. వనజ, ఎం.అలమండ జెడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని ఎస్. వర్షిణి విజేతలుగా నిలిచి, నవంబర్ 3న మాడుగులలో జరిగే నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 ఉమా, ఎంఈఓ-2 ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొని, సమన్వయంతో పోటీలను విజయవంతంగా నిర్వహించారు.

## మునగపాక లో వాహనదారులు, పాదచారుల రాకపోకలకు ఇబ్బందులు

**మునగపాక, అక్టోబర్ 31, మనసులో మాట:** మండల కేంద్రం మునగపాకలో ఆవకాలకు గండిపడటంతో మెయిన్ రోడ్డు పై భారీ స్థాయిలో నీరు చేరి ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మునగపాక నుండి వాడ్రా పల్లి వేల్లే మార్గం, మునగపాక నుండి మంగళవారపు పేట, పాటి పల్లి, మూలపేట గ్రామాలకు రోజు వందలాది వాహనాలు ప్రయాణికులతో రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరడంతో ప్రయాణికులు వాళ్ళు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గండిపడ్డ ప్రాంతాల్లో తక్షణమే ప్రభుత్వం



గంటలు పూడ్చి మెయిన్ రోడ్డుపై, కాలనీలో నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని పలువురు ప్రజలు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# నాగాపురంలో బ్లీచింగ్ చల్లించిన సర్పంచ్



**గొలుగొండ, (మనసులో మాట )అక్టోబర్ 31:**తుఫాన్ ప్రభావంతో గ్రామంలో మురికినీరు నిల్వ ఉండి, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా నాగాపురం పంచాయతీ సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు స్వయంగా పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలో బ్లీచింగ్ చల్లించారు.ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రతీ వీధి, డ్రైనేజ్‌ల వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో స్వచ్ఛమైన పంచాయతీగా నాగాపురాన్ని నిలబెట్టడమే తన లక్ష్యమని సర్పంచ్ రఘురామ చంద్రరావు చెప్పారు.

## ఘనం గా దుర్గానగర్ శ్రీదుర్గాదేవిఆలయ 16వ వార్షికోత్సవం



**గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 31:** గాజువాక 71వ వార్డు శ్రీదుర్గా గిరిపై కొలువై వున్న శ్రీదుర్గాదేవి అమ్మవారి ఆలయం 16వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల అప్పలసూరి ఆధ్వర్యంలో ఘణంగా పూజలు హెూమాలు నిర్వహించారు. అనంతరం 7000 మందికి బారీ అన్నదానం చేసారు. దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు,71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, గాజువాక లా అండ్ ఆర్డర్ సీఐ పార్థసారథి , జిల్లా నాయకులు గూటూరు శంకరరావు తదితరులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉన్న ఆలయాల్లో కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారుగా ఈ దేవాలయంకి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. అందుకే గత పదహారేళ్లుగా ఆలయం అభివృద్ధి చెందిందని అన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల అప్పలసూరి మాట్లాడుతూ త్వరలో 35 అడుగుల బారీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆరోగ్య వనంగా , కేబుల్ రోప్ వే , లిఫ్ట వంటి సౌకర్యాలతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అతిథులను ఘణంగా సత్కరించారు.

# బత్తలపల్లి గురుకుల విద్యార్థుల ఘన విజయం

### 50 మంది జిల్లా స్థాయికి ఎంపిక



**బత్తలపల్లి అక్టోబర్ 31 (మనసులో మాట)** :ఆర్.డి.టి స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలలో బత్తలపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల (రేగాటిపల్లి ఏ బత్తలపల్లి) విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి కీర్తి సాధించారు.ఎస్.జి.ఎఫ్.ఐ ) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్17 మరియు అండర్14 విభాగాల్లో పాల్గొన్న విద్యార్థుల్లో 50 మంది విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. విజేతల వివరాలు: అండర్17 (3000 మీటర్ల పరిగెత్తు): ప్రథమ స్థానం శివ ప్రకాష్, ద్వితీయ స్థానం హరి కిషోర్ అండం%17 (200 మీటర్ల పరిగెత్తు): ప్రథమ స్థానం జి. హరి కిషోర్ అండర్-17 (లాంగ్ జంప్): ద్వితీయ స్థానం విక్రమ్ కృష్ణ అండర్17 (1500 మీటర్లు): దినేష్ కార్తీక్, పి. నాని అండర్17 (డిస్క్ త్రో): ద్వితీయ స్థానం లాలితేజ అండర్17 (షటిల్ బ్యాడ్మింటన్): ప్రథమ స్థానం బి. భానుచరణ్, ద్వితీయ స్థానం ఆర్. లాలితేజఅండం17 (హై జంప్): ద్వితీయ స్థానం ఎస్. పోతలయ్యఅండర్17 (త్రిపుల్ జంప్): ప్రథమ స్థానం విక్రమ్ కృష్ణ, ద్వితీయ స్థానం జి. హరి కిషోర్ అండర్14 (షాట్ పుట్): ప్రథమ స్థానం యు. జగదీష్ అండర్14 (లాంగ్ జంప్): జగదీష్అండర్14 (ఇతర విభాగాలు): డి. అనిల్, కె. రామ్ చరణ్ఈ విజయాలతో పాఠశాలకు ఘనత తెచ్చిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ మాధవి మరియు సిబ్బంది అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి పోటీలలోనూ ప్రాభవం చాటాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సైన్స్ ఎక్స్పోజర్ టూర్ వైజ్ఞానిక పర్యటనకు జిల్లా నుండి ఇద్దరు విద్యార్థినిలు ఎంపిక



**అనకాపల్లి రూరల్, అక్టోబర్ 31(మనసులో మాట)**:సైన్స్ లో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వ చక్కని అవకాశం కల్పించింది. నవంబర్ 6 నుంచి 8 వరకు ఢిల్లీలో జరుగుతున్న సైన్స్ ఎక్స్పోజర్ టూర్ వైజ్ఞానిక పర్యటనకు జిల్లా నుంచి టీవీ ఇద్దరు విద్యార్థులు ఎంపిక చేసింది. ఏపీ సమగ్ర శిక్ష సైన్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సౌజన్యంతో కార్యక్రమంలో రాష్ట్రం నుంచి 52 ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులు ఎంపిక చేశారు.అందులో మన జిల్లా నుంచి ఇద్దరు పిల్లలు ఉండటం విశేషంఎంపిక విధానంలి ఇటీవల మన జిల్లాలో 17వ తేదీన జరిగిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్కు హాజరైన విద్యార్థుల లో చక్కటి ప్రతిభా వంతులైన విద్యార్థులు ఇద్దరిని ఎంపిక చేసి ఈ సైన్స్ ఎక్సపోజర్ కు పంపించడం జరుగుతుందిఢిల్లీలో జరగనున్న సైన్స్ కార్యక్రమం సదస్సులో విద్యార్థులు భాగస్వాములు కానున్నారు. నాసా ఇంజనీరు గీబి తో ముఖాముఖి లో పాల్గొంటారు. నాసా కు చెందిన పలువురుతో విద్యార్థులు సమావేశం అవుతారు రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్ కల్చర్ నేషనల్ సైన్స్ మ్యూజియం నెహ్రూ ప్లాంటోని సందర్శిస్తున్నారఎస్సీఈఆర్టీకి చెందిన ఏడుగురు బృంద సభ్యులు పర్యవేక్షణలో వీరు నవంబర్ 4న ఢిల్లీ బయల్దేరి వెళ్తారు. ప్రభుత్వం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లల్లోని స్వయంకృత సైన్స్ క్రియేటివిటీ, సృజనాత్మకత ఆలోచన పెంపొడిచడం. బాహ్య ప్రపంచంలో జరిగే అన్ని కార్యక్రమాన్ని చూసి ఆనందించి స్ఫూర్తి పొందుతారని గవర్నమెంట్ యొక్క లక్ష్యము.



## గాన గంధర్వ మధుర గాయకులు ఘంటసాల పాటల పోటీలు



**నర్సీపట్నం ,అక్టోబర్ 31 (మనసులో మాట ):**డిసెంబర్ 4 న గాన గంధర్వ మధుర గాయకులు ఘంటసాల పాటల పోటీలు. గాయకులను ప్రోత్సహిస్తూ ఈ పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. నర్సీపట్నం డిసెంబర్ 4 వ తేదీన గాన గంధర్వ మధుర గాయకులు ఘంటసాల వెంకటేశ్వం ˘రావు మాస్టారు ( ఘంటసాల వారి) జన్మదినోత్సవం సందర్భంగా నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణలో రుత్తల లత్సా పాత్రుడు కళా వేదిక నందు సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఘంటసాల గానం చేసిన మధుర హాస్య, విషాద, ప్రబోధ, భక్తి గీతాలతో ఘంటసాల సెమీ సంగీత విభావరి (ఆర్కెస్ట్రా) నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పరిధిలో గల గాయనీ గాయకులు పాల్గొని, పాటలు పాడాలని ఉత్సాహం ఉన్నవారు నూతన ఔత్సాహిక వ్యక్తులు అందరికీ ఆహ్వానం పలుకుతూ ఘంటసాల పాటల అభిమానులు సాహిత్య విలువలు ఉన్న "తేనె కన్నా తీయనైన" తెలుగు సినిమా పాటల అభిమానులందరికీ ఆహ్వానం అందిస్తున్నామని ,డిసెంబర్ 4 వ తేదీన జరిగే కార్యక్రమాన్ని ముందుగా మూడు దఫాలు గా కొత్తవారికి అందరికీ ప్రముఖ సంగీత కళాకారులచే ప్రత్యేకంగా పాటల రిహార్సల్స్ చేయించి వారు కోరుకున్న ఘంటసాల మధుర గీతాలను పాడించడానికి అవకాశం కల్పించడం జరుగుతుంది. పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు. జి.సాయిప్రసాద్.9640013778.8074171992. శ్రీనివాస్ గెడ్డం.6305581579. ఈ నెంబర్లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సాయి తెలిపారు.

### ఆక్రమణకు గురైన పంచాయతీ

# స్థలములో హెచ్చరిక బోర్డు పాతిన అధికారులు

**పాయకరావుపేట అక్టోబర్ 31 మనసులో మాట.:**పాయకరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో పి.ఆర్ గెస్ట్ హౌస్ ఎదురుగా మెయిన్ రోడ్డును ఆనుకొని సర్వే నెంబర్ 132/2 బి లో వేసిన లేఔట్ లో పంచాయతీకి కేటాయించిన 520 గజాల స్థలం కబ్జాకి గురైనట్లు పట్టణానికి చెందిన దళిత నాయకుడు ఇంజరపు నరసింహమూర్తి (పిజిఆర్ఎస్) గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.దీంతో స్పందించిన పంచాయతీ అధికారులు శుక్రవారం కబ్జాకు గురైన పంచాయతీ స్థలాన్ని పరిశీలించి పంచాయతీ హెచ్చరిక బోర్డ్ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఈఓపిఆర్డి డేవిడ్ మాట్లాడుతూ పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైనట్టు గుర్తించి హెచ్చరిక బోర్డు పాతినట్లు తెలిపారు.1985 లో ఈ లేఔట్ వేశారని అయితే లేఔట్ కాపీలో పంచాయతీకి కేటాయించిన స్థలం క్లియర్ గా చూపించారని,పంచాయతీ తీర్మానం కూడా ఉందని కానీ అప్పట్లో పంచాయతీకి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయలేదని తెలిపారు.లేఔట్ లోని ప్లాట్ నెంబర్లు తికమక




చేసి ఈ స్థలానికి ఆనుకొని ఉన్న పుంత రోడ్డును పంచాయతీ స్థలంగా చూపించి పంచాయతీకి కేటాయించిన అసలు స్థలాన్ని ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ జరిపినట్లు గుర్తించామని తెలిపారు.పంచాయతీకి కేటాయించిన స్థలాలు ఆక్రమించిన,క్రయ విక్రయాలు జరిపిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఈఓపిఆర్డి డేవిడ్ హెచ్చరించారు.

# గల్లంతైన బాలిక మృతదేహం లభ్యం



**పద్మనాభం (మనసులోమాట )అక్టోబర్ 31:** విశాఖ జిల్లా పద్మనాభం మండలం తునిపోలం గ్రామంలో గురువారం గెడ్డలో గల్లంతైన 13 ఏళ్ల ధనుశ్రీ మృతదేహం లభ్యమైంది. తండ్రితో కలిసి బట్టలు ఉతకడానికి వెళ్లినప్పుడు ప్రమాదవశాత్తు గెడ్డలో పడిపోవడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. పోలీసులు చేపట్టిన గాలింపు చర్యల్లో శు క్రవారం ఉదయం బాలిక మృతదేహం లభించింది. కుమార్తె మృతదేహాన్ని చూసిన తల్లి రోదనను చూసిన పలువురు కంటతడి పెట్టారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి

### షిరిడి సాయిబాబా దేవాలయములో అన్నదానం



**ధర్మవరం అక్టోబర్ 31 (మనసులో మాట)**: పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాలయంలో పట్టణ వాస్తవ్యులు బలిజ సంఘం నాయకులు కీర్తిశేషులు మిరియాల హనుమంతు వారి 16వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అనాథ పేదలకు వృద్ధులకు ఇటువంటి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రతి వ్యక్తి ఏదో ఒక రూపంలో పేద ప్రజలకు వివిధ సేవలు చేయాలని తెలిపారు. అనంతరం షిరిడి సాయిబాబా సేవా సమితి వారు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల అంజి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా జరిగిన సహస్ర దీపోత్సవ వేడుకలు



**ధర్మవరం అక్టోబర్ 31 (మనసులో మాట):** పట్టణములోని సాలే వీధిలో వెలసిన పెద్దమ్మ తల్లి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా బుగ్గ వంశస్థులు సహస్ర దీపోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వందల సంఖ్యలో మహిళలు పాల్గొని శివుని ఆకారంలో దీపాలను ప్రదర్శించారు. అమ్మవారి త్రిశూలం కూడా దీపాలతో ప్రదర్శించారు. ఈ ప్రదర్శించడం అయిన భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మహిళలు లలిత సహస్రనామ పారాయణం చేశారు. ఈ వేడుకలు చూడడానికి వందల సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

### సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు అనన్యమైనవి



**ధర్మవరం అక్టోబర్ 31 (మనసులో మాట)** :సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు అనన్యమైనవని, వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారి 15వ జయంతి సందర్భంగా పటేల్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను వివరించారు. వారి అడుగుజాడల్లో నేటి యువతీ యువకులు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుబ నాగార్జున ,గణేష్, మల్లికార్జున, దివాకర్ నాయక్, దాదు ,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### డుంబ్రిగుడలో 2కె రన్ను చేస్తున్న పోలీసులు ప్రజా పరిరక్షణయే పోలీసుల లక్ష్యం



**డుంబ్రిగుడ, అక్టోబర్ 31, (మనసులో మాట):** ప్రజా పరిరక్షణయే పోలీసుల లక్ష్యమని ఎస్సై పాపినాయుడు అన్నారు. పోలీసు అమరవీరుల స్మరించుకుంటూ స్థానిక స్టేషన్ సిబ్బంది 2కె రన్ చేశారు. సమాజ పరిరక్షణ, ప్రజాస్వామ్యం కోసం నిరంతరం పోరాటం చేసిన పోలీసుల త్యాగం మరువలేవమన్నారు. సమాజ పరిరక్షణకు పోలీసుశాఖ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. పోలీసు సిబ్బంది నిర్వహించారు.

# రూ. 30 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

- కబ్జాల చెర నుంచి 4 వేల గజాల పార్కుకు విముక్తి
- లేఔట్ వేసిన వారే కబ్జాలకు పాల్పడిన వైనం

**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఘటకేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ, డాక్టర్స్ కాలనీలో 4000 గజాల పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడింది. దీని విలువ రూ. 30 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. 1985లో 26.9 ఎకరాలపరిదిలో 500 ప్లాట్లతో లేఔట్ వేసిన నాటి భూ యజమానులే ఈ కబ్జాలకు పాల్పడడం ఇక్కడ గమనార్హం. యిదే విషయమై చౌదరిగూడలోని డాక్టర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదును హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లేఔట్ వేసినప్పుడు 4 వేల గజాల స్థలాన్ని పార్కుగా చూపించిన వారి కుటుంబ సభ్యుల్లో ఆముదాల నరసింహ కొడుకు ఆముదాల రమేష్ తప్పుడు డాక్యుమెంట్స్ తో 4 వేల గజాలను 800 గజాల చొప్పున 5 ప్లాట్లుగా కులకర్ణి అనే వ్యక్తికి అమ్మేసినట్టు తేలింది. ఈ విషయమై మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేసారు. హైకోర్టును కూడా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఆశ్రయించారు. యిలా దశాబ్దాలుగా పరిష్కారం కానీ సమస్యతో గత నెల సెప్టెంబరులో



హైడ్రాను ప్రతినిధులు ఆశ్రయించారు. విచారణ పూర్తి చేసి.. పార్కు స్థలంగా నిర్ధారించుకున్న హైడ్రా అధికారులు శుక్రవారం ఆక్రమణలు తొలగించారు. 4 వేల గజాల పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా బోర్డు లు ఏర్పాటు చేసారు. దీంతో పార్కు కబ్జాకు తెరపడింది.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- ముఖ్యమంత్రి రేవంత్ , మంత్రులు హాజరు



**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

## సలహాదారులుగా

# సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు

- ఇద్దరికి కేబినెట్ హోదాతో నియామకాలు
- కేబినెట్ మీటింగ్ కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసలుబాటు



**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కారాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

## మైనార్టీ ఓట్లకోసమే

# అజార్‌కు పదవి

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీ ఓట్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆడుతున్న ఆటని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చెప్పారు అజారుద్దీన్ క్రికెటర్‌గా మ్యాచ్ ఫిక్సింగ్‌కి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని.. ఆయనతో మంత్రిగా ఎలా ప్రమాణ స్వీకారం చేయించారని ప్రశ్నల వర్షం కురిపించారు.



గో సంరక్షకులను తుపాకీతో కాలిస్తే ఇంకా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. సీఎం వెనుక మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఉన్నారని ఆరోపించారు. అసదుద్దీన్ డి ఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రజలని, రైతులని ఆదుకోవాలనే ఆలోచన రేవంత్‌రెడ్డికి లేదన్నారు. తడిసిన ధాన్యంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంత దుర్మార్గమైన పాలన జరుగుతుందో ఇంత కంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. మొసలి కన్నీళ్లు కార్చి.. గాలి మోటార్లలో సీఎం రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారని ఆక్షేపించారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు రాజ్యాంగాన్ని ఇద్దరే చదివినట్లున్నారని విమర్శించారు. ఒక వర్గం మెప్పు కోసం కాంగ్రెస్ చేసే ప్రయత్నం చట్ట వ్యతిరేకమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్‌కి మజ్లిస్ మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు.

# ఎకరా పంట నష్టానికి రూ. 10వేలు

- మృతి చెందిన వారికి రూ.5 లక్షల పరిహారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వరంగల్ వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే
- అనంతరం కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష

**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు



సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకెళుతున్నాం
- 22 నెలల్లో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని విస్తృతంగా ప్రజలకు వివరించండి
- కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని గడచిన 22 నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడతాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అన్నారు. శుక్రవారం తన నివాసంలో రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జులతో మంత్రి గారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ తన పదేళ్ల పాలనలో భవిష్యత్తులో కోలుకోలేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ఊహకు అందని రీతిలో విధ్వంసం సృష్టించిందని, అయినా కూడా ప్రజలపై భారం మోపకుండా రాష్ట్ర ఆర్థిక స్దితిగతులను మెరుగుపరుచుకుంటూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ 22 నెలల్లోనే తెలంగాణలోని ప్రతి పౌరుని హృదయాలలో ఒక స్దానాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం సంపాదించుకుందన్నారు. ఒక్క ఓటు ప్రజల జీవితాలను ఎలా మారుస్తుందని చెప్పడానికి ఈ 22 నెలల పాలననే నిర్శనమన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ వైఫల్యాలు, అవినీతి అక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూనే మరోవైపు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికి తిరిగి చేరవేయాలని సూచించారు. రేషన్ కార్డుల విషయాన్ని ప్రస్తావిస్తూ.. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. పేదల కన్నీళ్లు తుడవడానికి ఎల్లప్పుడూ ముందుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నియోజకవర్గం పరిధిలో 14వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని వెల్లడించారు. అంతేగాక సుమారు 8వేల మంది పేర్లను రేషన్ కార్డుల్లో జతచేశామని వివరించారు. ప్రతి రేషన్ కార్డుపైనా మనిషి ఆరుకేజీల ఉచిత సన్నబియ్యం ఇస్తున్నామని, నెలకు 23 వేల క్వింటాళ్ళ బియ్యం పేదలకు అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేశామని వివరించారు. ఈ సమావేశంలో నకిరేకల్, ఆలేరు ఎమ్మెల్యేలు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయిక్, రోడ్ సేఫ్టీ అథారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్‌షిప్‌కు పారమిత విద్యార్థులు

- ఉమ్మడి జిల్లాల ఎంపిక పోటీలలో అభినవ్ సాయి, రణవీర్ రాజులకు ప్రథమ స్థానాలు
- నవంబర్ 1 నుంచి హన్మకొండలో 69వ ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి పోటీలు



**కరీంనగర్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

నగరంలోని పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఇద్దరు 10వ తరగతి విద్యార్థులు 69వ ఎస్.జి.ఎఫ్. (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపి కృష్ణ తెలిపారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలోని క్రీడా పాఠశాల ఇండోర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా ఎస్.జి.ఎఫ్. ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల 69వ ఎస్.జి.ఎఫ్. అండర్-17 బాలబాలికల ఎంపిక పోటీలలో పారమిత విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. 73 కిలోల విభాగంలో ఎ. అభినవ్ సాయి ప్రథమ స్థానం, 90 కిలోలపై విభాగంలో టి. రణవీర్ రాజు ప్రథమ స్థానం సాధించారు. వీరిద్దరూ మొదటి స్థానాలను సాధించి రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ విద్యార్థులు నవంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు హన్మకొండ పట్టణంలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న 69వ ఎస్.జి.ఎఫ్. రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను పారమిత విద్యా సంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపి కృష్ణ, సమన్వయకర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి సుధాకర్ లు ఘనంగా అభినందించారు.

## సమాచార శాఖ డీడీ ప్రసాద రావు పదవీ విరమణ



**హైదరాబాద్, అక్టోబర్ 31(మనసులో మాట):**

సమాచార పౌర సంబంధాల శాఖలో డిప్యూటీ డైరెక్టర్ గా ఉన్న జి ప్రసాదరావు శుక్రవారం పదవీ విరమణ చేశారు వివిధ హెూదాల్లో దాదాపు 41 సంవత్సరాలు ఆయన పని చేశారు. పదవీ విరమణ కార్యక్రమాన్ని సమాచార భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, హైదరాబాద్ జిల్లాల్లో వివిధ హెూదాల్లో పని చేసిన ప్రసాద రావు సేవలను ఈ పదవీ విరమణ కార్యక్రమానికి హాజరైన సీనియర్ అధికారులు కొనియాడారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు డీ.ఎస్ జగన్, డి శ్రీనివాస్, కే వెంకటరమణ డిప్యూటీ డైరెక్టర్లు హాష్మి,, వై వెంకటేశ్వర్లు సురేష్, ఆర్.ఐ.ఈ జయరాం మూర్తి, తెలంగాణ మాసపత్రిక ఎడిటర్ శాస్త్రి లతోపాటు సమాచార శాఖ అధికారులు, సిబ్బంది, డిడి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

## సుల్తానాబాద్ లో 108 అంబులెన్సుల తనిఖీ



**సుల్తానాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ 108 ఆఫీసులో అంబులెన్సును పెద్దపల్లి జిల్లా ప్రోగ్రామింగ్ మేనేజర్ జనార్దన్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మెడికల్ ఎక్విప్మెంట్ కు సంబంధించిన పరికరాలను, పనితీరులను అవి పని చేసే విధానమును అడిగి తెలుసుకున్నారు. స్టెతస్కోప్, బీపీ ఆపరేటర్. పల్స్ మీటర్, మల్టీ ఛానల్ మానిటర్, ఆక్సిజన్ వర్కింగ్ కండిషన్ గురించి ఆరా తీశారు. అత్యవసర సమయంలో కాల్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. 108 వాహనంలో తరలించే పేషెంట్లను తరలించేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తగు సూచనలు చేశారు. నిరంతరం అందుబాటులో ఉంటూ అందరికి సేవలందించాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. సుల్తానాబాద్ అంబులెన్స్ లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఇరుగురాల రవివర్మ, పైలెట్ కారంగుల సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాలు.. వన్-స్టాప్ సహాయక వ్యవస్థలు

- డీజీపీ బి. శివధర్ రెడ్డి
- శంషాబాద్‌లో నూతన భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డీజీపీ, ఇతర ఐపీఎస్‌లు
- 17 పోలీస్ స్టేషన్ల పరిధిలో సేవలు.. తెలంగాణవ్యాప్తంగా త్వరలో మరిన్ని కేంద్రాలు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 31 (మనసులో మాట):**

మహిళలు, పిల్లలకు సమగ్ర రక్షణ, మద్దతు అందించేందుకు భరోసా కేంద్రాలు 'వన్-స్టాప్ సంక్షోభ సహాయక వ్యవస్థలు'గా పనిచేస్తాయని తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి అన్నారు. ఈ కేంద్రాలు బాధితులకు న్యాయం, రక్షణ, భావోద్వేగ సంరక్షణను ఒకే పైకప్పు కింద అందజేస్తాయని ఆయన నొక్కి చెప్పారు. శుక్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా సెంటర్‌ను ప్రారంభించిన సందర్భంగా డీజీపీ ఈ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భద్రతా విభాగం ఏడీజీపీ చారు సిన్హా, ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్ మరియు ఇతర పోలీసు ఉ న్నతాధికారులు పాల్గొన్నారు.

### బాధితులకు సమగ్ర మద్దతు వ్యవస్థ

భరోసా కేంద్రాలు బాధితులకు ప్రాథమిక ఫిర్యాదు దశ నుండి విచారణ, పరిహారం వరకు మద్దతునిస్తాయని డీజీపీ బి. శివధర్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షోభ సమయాలలో ఏ స్త్రీ లేదా బిడ్డ ఒంటరిగా లేదా నిస్సహాయంగా భావించకుండా చూసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. కేంద్రాన్ని స్థాపించడంలో సమిష్టి కృషిని ప్రశంసించిన ఆయన, మహిళలు, పిల్లలను రక్షించడానికి భరోసా కేంద్రాలను కరుణతో కూడిన ప్రభావవంతమైన చొరవగా అభివర్ణించారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో త్వరలో భరోసా కేంద్రాలను ప్రారంభిస్తామని ప్రకటించారు.

### శంషాబాద్ కేంద్రం సేవలు

శంషాబాద్‌లో ప్రారంభించిన ఈ నూతన భరోసా కేంద్రం రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంషాబాద్, ఆర్‌జీఐఏ, కొత్తూరు, నందిగామ, షాద్‌నగర్, కొందుర్గ్, చౌదరిగూడ, కేశంపేట మరియు తలకొండపల్లి వంటి ప్రాంతాల పరిధిలోని 17 పోలీస్ స్టేషన్ల పరిధిలో సేవలు అందించనుంది. శిక్షణ పొందిన మహిళా సిబ్బందిచే నిర్వహించబడే ఈ కేంద్రం, పోక్సో చట్టం పరిధిలోకి వచ్చిన వారితో సహా బాధితులకు న్యాయ సహాయం, వైద్య సహాయం, మానసిక సలహాలు మరియు ప్రభుత్వ పరిహారంతో సహా సమగ్రమైన సమీకృత మద్దతును అందిస్తుంది. ఈ కేంద్రంలో రిసెప్షనిస్ట్, కోఆర్డినేటర్, లీగల్ కౌన్సెలర్, కౌన్సెలర్లు, ఏఎన్ఎం, అకౌంటెంట్‌లతో కూడిన ఎనిమిది మంది సభ్యుల బృందం పనిచేస్తుంది.

### స్పాన్సర్‌షిప్, సహకారం

శంషాబాద్ భరోసా సెంటర్ భవనాన్ని బంగారుతల్లి ఫౌండేషన్ స్పాన్సర్ చేసింది. పీవీఎన్ ఇన్‌ఫ్రా, బీబీజీ సంస్థలు ఈ ఉదాత్తమైన చొరవపై తెలంగాణ పోలీసులతో సహకరించడం పట్ల గర్వంగా ఉన్నామని, భవిష్యత్ సంక్షేమ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయి.

### తెలంగాణ భరోసా మోడల్

తెలంగాణ పోలీస్ డిపార్ట్ మెంట్ 2016లో ప్రారంభించిన భరోసా చొరవ, హింస లేదా బాధల వల్ల ప్రభావితమైన మహిళలు, పిల్లలకు సమన్వయంతో కూడిన పోలీసు, న్యాయ, వైద్య మరియు మానసిక మద్దతును ఒకే పైకప్పు కింద అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం, 24 జిల్లాలు మరియు ఆరు పోలీసు కమిషనరేట్‌లలో 33 భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మద్దతుతో నిర్వహించబడే ఈ కేంద్రాలను మహిళా భద్రతా విభాగం పర్యవేక్షిస్తుంది. బాధితుల-కేంద్రీకృత పోలీసింగ్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ అభ్యాసంగా గుర్తింపు పొందిన భరోసా మోడల్, కారుణ్య మరియు ఆధునిక పోలీసింగ్‌కు చిహ్నంగా కొనసాగుతోంది.

ప్రారంభోత్సవంలో డీసీపీ యోగేష్ గౌతమ్, ఎస్పీ షేక్ సలీమా, డీసీపీ కె. సృజన సహా పలువురు పోలీసు అధికారులు మరియు బీబీజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్
- పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళిగా నారాయణపేట జిల్లాలో మెగా రక్తదాన శిబిరం
- స్వచ్ఛందంగా 92 యూనిట్ల రక్తం అందించిన పోలీసులు, యువత, విద్యార్థులు



**నారాయణపేట జిల్లా, అక్టోబర్ 31 (మనసులో మాట):**

రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం అని ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, ఐపీఎస్, శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పోలీస్ అమరవీరుల స్మరణోత్సవాల సందర్భంగా పోలీసులు, యువత, ప్రజలు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది సహా మొత్తం 92 యూనిట్ల రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేయడం అభినందనీయమని ఎస్పీ కొనియాడారు. విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరవదని ఎస్పీ పేర్కొన్నారు. వారి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షకులే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని ఆయన స్పష్టం చేశారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు లేదా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్నవారికి ప్రాణ రక్షణ లభిస్తుందని ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, నరేష్, రాము, రాజా శేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు, తులసిన్య బ్లడ్ బ్యాంక్ స్టాఫ్, ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ఐక్యమత్యం కోసమే 'రన్ ఫర్ యూనిటీ'

- కలెక్టర్ సిక్తా పట్నాయక్
- జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం
- పటేల్ సేవలు మరువలేనివి: ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్




**నారాయణపేట జిల్లా, అక్టోబర్ 31 (మనసులో మాట):**

దేశ, పౌరుల ఐక్యమత్యం కోసమే 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఐఏఎస్, ఎస్పీ డాక్టర్ వినీత్, ఐపీఎస్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్యలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అంబేద్కర్ చౌరస్తా నుండి సత్యనారాయణ చౌరస్తా, ఓల్డ్ బస్టాండ్, మెయిన్ చౌక్ మీదుగా ఎస్పీ కార్యాలయం వరకు పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మరియు ఎస్పీ డాక్టర్ వినీత్ జెండా ఊపి ఈ 2కే రన్‌ను ప్రారంభించారు. దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యం, దేశ భద్రత, దేశ సమగ్రత మరియు దృఢమైన యువతను తెలిపే పాటలు, నినాదాలతో ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

### కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రసంగం

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ, భారతదేశ స్వతంత్రానంతరం దేశమంతా ఏకీకృతంగా ఉండాలని భావించి, దేశంలో ఉన్న సుమారు 560కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌దేనని కొనియాడారు. దీనిలో భాగంగానే ఈరోజు 'వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. "దేశ సమగ్రతను, దేశ భద్రతను, దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలి. చెడు అలవాట్లకు, చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలి" అని కోరారు.

### ఎస్పీ డాక్టర్ వినీత్ సందేశం

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ, పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు, పోలీస్ ఫ్లాగ్ డే మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్వతంత్రానంతరం భారతదేశంలో విడివిడిగా ఉన్న సంస్థానాలను ఏకీకృతం చేసి ఒక దృఢమైన దేశంగా నిర్మించడంలో పటేల్ గారి కృషి మరువలేనిదని, అందుకే ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీని జాతీయ సమైక్యత దినోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ, యు-ువత పౌరులు సన్మార్గంలో నడవాలని, సత్ప్రవర్తతో ఉండాలని, దృఢమైన ఐకమత్యం గల భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ కోరారు.

# ఎకరాకు రూ. 30 వేల పరిహారం ఇవ్వాలి

- 'మొంథా'తో అన్నదాతలకు తీరని నష్టం
- క్షేత్రస్థాయిలో పంటల నష్టం అంచనా వేయాలి
- పంట రుణాలు రీ షెడ్యూల్ చేయాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



**వరంగల్ అక్టోబర్ 31 (మనసులో మాట):**

మొంథా తుపానుతో పంటలు కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల సహాయాన్ని ప్రకటించి తక్షణమే అమలు చేసి భరోసా కల్పించాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరగగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో 5 లక్షల మంది అన్నదాతల కుటుంబాల తుకులు ఆగమ్య గోచరంగా మారాయని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి అనేక కష్టాలను దాటుకుని పంటలు పండిస్తే చేతికి వచ్చే దశలో అధిక వర్షాలు, తుఫాన్లు రైతుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుపానుతో రాష్ట్రంలోని వరంగల్ ఖమ్మం నల్లగొండ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలలో సుమారు పది లక్షల ఎకరాల్లో వరి పత్తి మొక్కజొన్న మిర్చి ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం నాలుగు లక్షల 47 వేల ఎకరాలలో దెబ్బతిన్నట్లు అధికారులు లెక్కలు వేశారని ఇది సరైంది కాదని తక్షణమే క్షేత్రస్థాయిలో రైతుల పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన పంటలను నిర్దిష్టంగా అంచనా వేయాలని ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించే విధంగా ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అలాగే వ్యవసాయ పంట రుణాలను రీ షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు బాధిత ప్రజలను రైతులను కాపాడుకునే విధంగా ముందస్తు ప్రణాళికలను నిధులను సిద్ధం చేయాలని కోరారు. తెగిన చెరువులను కుంటలను కాలువలను రోడ్లను తక్షణమే శాశ్వత మరమ్మత్తులు చేయాలని నిరాశ్రయులైన బాధిత పేదలకు పునరావసం కల్పించి కనీస సదుపాయాలు అందించి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు మహమ్మద్ ఇస్మాయిల్ సింగతి మల్లికార్జున్ నాగెల్లి కొమురయ్య వక్కల కిషన్ వద్య తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోవాలి



- సహకార రంగంలో కరీంనగర్ చరిత్ర సృష్టించింది
- బ్యాంక్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం
- ఎనిమిది సంవత్సరాలు పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

సహకార రంగంలో కరీంనగర్ జిల్లాకు ఒక చరిత్ర ఉందని, ఆ దిశగా సహకార అర్బన్ బ్యాంక్‌ను నడిపించడానికి ఒక మంచి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని, దానికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం రూ. 92 కోట్ల పైచిలుకు డిపాజిట్లు, దాదాపు రూ. 50 కోట్ల లోన్లతో నడుస్తున్న అర్బన్ బ్యాంకుకు గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించి, ఎన్నికలు జరపడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగించి ఎన్నికలకు పోవడం జరిగిందని నరేందర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఎక్కువ మంది అనుభవం ఉన్న కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నందున ప్రత్యేకంగా ఎలాంటి ప్యానల్ ప్రకటించలేదని ఆయన అన్నారు. సభ్యులు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో డిపాజిట్లు ఇంకా పెరిగే విధంగా, ఖాతాదారుల్లో విశ్వాసం నింపే విధంగా పనిచేసే పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని, అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నారని పేర్కొన్నారు. గెలిచిన పాలకవర్గానికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. అర్బన్ బ్యాంక్ ఎంతోమంది ఖాతాదారులకు సేవలు అందించడమే కాకుండా, లోన్ల ద్వారా మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పుడున్న 9 వేల మంది సభ్యులు పది కిలోమీటర్ల పరిధిలో గుర్తింపు కార్డు సమర్పించిన వారేనని, వారందరూ ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో చర్ల పద్మ, దండి రవీందర్, బొబ్బిలి విక్టర్, ఎండి చంద్, షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి, హసీనా, అస్థాపురం రమేష్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# అడుగు తడబడకుండా.. చిన్న పాదాలకు పెద్ద అండ!

- పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్ల పంపిణీ



**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల చదువు ప్రయాణానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అండగా నిలుస్తున్నారు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏదులాపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బూట్ల పంపిణీ చేపట్టారు. పల్లె బాలల అడుగు తడబడకుండా.. ముళ్లు, రాళ్లు గుచ్చుకోకుండా.. చదువు దారిలో ముందుకు సాగాలనే సదుద్దేశ్యంతో ఈ సాయం మంత్రి పొంగులేటి తన సొంత పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్, సురేష్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, ఏటుకూరి సుధాకర్, అంబటి సుబ్బారావు, కందుకూరి వెంకట నారాయణ, మెండె వెంకటేష్ యాదవ్, గౌస్, వెంకట రమణ, శ్రీదేవి, దివ్య, బోయిన సంగయ్య, వెంపటి సురేష్, శేఖర్ రెడ్డి, వెంపటి వెంకన్న, శేషు రెడ్డి, సురేష్ రెడ్డి, విజయలక్ష్మి, రాజు, వెంకటేష్, బోయిన సాయి, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 31 (మనసులో మాట):**

జిల్లాలో నవంబర్ 1వ తేదీ నుండి పత్తి కొనుగోలు చేపట్టనున్న పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండలంలోని మహేశ్వరి కాటన్స్, శ్రీరామా జిన్నింగ్- ప్రెస్సింగ్ యూనిట్ లను మండల తహసిల్దార్ జ్యోత్స్న తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ.కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు.

# సీపీఎం నేత 'సామినేని' హత్య

**ఖమ్మం, అక్టోబర్ 31 (మనసులో మాట):**



సీపీఎం సీనియర్ నేత, పాతర్లపాడు మాజీ సర్పంచ్, సీపీఎం అనుబంధ రైతు సంఘం నాయకుడు సామినేని రామారావును శుక్రవారం ఉదయం పాతర్లపాడులోని తన స్వగృహం సమీపంలోనే గుర్తుతెలియని వ్యక్తులు గొంతుకోసి దారుణంగా హత్య చేశారు. ఈ దారుణ సంఘటన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గ పరిధిలోని చితకాని మండలంలో గల పాతర్లపాడులో జరగడం సంచలనం కలిగించింది. ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు సామినేని రామారావును దారుణంగా గొంతుకోసి ఫరారుకావడం గ్రామంలో భయాందోళనను కలిగించింది. స్వయంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ సునిల్ దత్ పాతర్లపాడులు హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లో హంతకులను వదిలిపెట్టేది లేదని, త్వరలోనే వారిని పట్టుకుంటామని అన్నారు. సామినేని హత్య వార్త తెలియగానే సీపీఎం శ్రేణులు పెద్ద ఎత్తున పాతర్లపాడు తరలి వెళ్లారు. రాజకీయ కోణంలోనే ఈ హత్య జరిగి ఉంటుందని పలు ఊహా గానాలు వెలువడుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి ఈ హత్యపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హింసా రాజయాలకు తావులేదని, సామినేని హత్యను తీవ్రంగా ఖండించారు. రామారావు కుటుంబానికి సానుభూతి, సంతాపాన్ని ప్రకటించారు. రామారావు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం డిప్యూటి సీఎం భట్టి నియోజకవర్గంలో జరిగిన రెండవ హత్య ఇది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియోజకవర్గమైన మధిర పరిధిలోని బోనకల్ మండలంలోని ఎల్ గోవిందా పురంలో జరిగిన హత్యలో కూడా చనిపోయిన నాగేశ్వరరావు సీపీఎం కు చెందిన వ్యక్తి కావడం విశేషం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం శాంతి భద్రతలు రోజురోజుకు క్షీణిస్తున్నాయని ఈ సందర్భంగా ప్రజలు ఆరోపిస్తున్నారు.

### కాంగ్రెస్ శ్రేణుల చేతుల్లోనే సామినేని హత్య: పోతినేని

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఎం విజయం సాధిస్తుందనే కారణంతో తమ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు సామినేని రామారావును కాంగ్రెస్ పార్టీ శ్రేణులే హత్య చేశారని సీపీఎం రాష్ట్ర కమిటీ నాయకులు పోతినేని ఆరోపించారు. ఇటీవల దరసరా సందర్భంగా చిన్న వివాధాన్ని దృష్టిలో పెట్టుకుని కుట్రతో ఈ హత్య చేసినట్లు ఆరోపించారు. హత్యారాజకీయాలతో సీపీఎం పురోగమనాన్ని అడ్డుకోలేరని హెచ్చరించారు. దీని వెనుక కొందరు పెద్దలు ఉన్నారని ఆయన ఆరోపించారు. ఇదిలా ఉండగా సంఘటనా స్థలానికి పోలీసుల డాగ్ స్క్వాడ్ చేరుకుని, హత్య జరిగిన ప్రదేశంలో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# పంచాయతీ పరిషత్ నగర అధ్యక్షుడిగా మజహార్ అలీ మీర్జా

**ఖమ్మం, అక్టోబర్ 31 (మనసులోమాట):**



పంచాయతీ పరిషత్ ఖమ్మం నగర అధ్యక్షుడిగా మజహార్ అలీ మీర్జా నియమితులయ్యారు. పంచాయతీ పరిషత్ చైర్మన్ ఎంఏ సమద్ మజహార్ అలీ మీర్జాకు నియామక పత్రాలను అందజేశరు. త్వరలో జరగనున్న కార్పోరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నియమకం చేసినట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు పంచాయతీ పరిషత్ చైర్మన్ ఎంఏ సమద్ కు ఈ సందర్భంగా మజహార్ అలీ మీర్జా కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన విధులను నిబద్ధతతో నిర్వహిస్తానని మున్సిపల్ కార్పోరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు పాటుపడతానని తెలిపారు.

# గొర్రెను కాపాడబోయి వ్యక్తి మృతి



**పెద్దపల్లి, అక్టోబర్ 31 (మనసులో మాట):**

గొర్రెను కాపాడబోయి వ్యక్తి మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. పెద్దపల్లి జిల్లా శివారులోని గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన మల్లేశం అనే గొర్రెల కాపరి తన గొర్రెలను మేపడం కోసం గ్రామ శివారులోని ఇటుక బట్టి ప్రాంతానికి వెళ్ళాడు. ఇటుక బట్టి నిర్వాహకులు అవసరం కోసం విద్యుత్ సరఫరా తీసుకోగా, ఆ తీగలు వేలాడుతున్నాయి. గొర్రె మేస్తూ తీగలకు తగలడంతో గొర్రెను కాపాడే క్రమంలో తీగలకు తగిలి గొర్రె తో పాటు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మల్లేశం మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా అతడికి రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.

# తాగు నీటి సరఫరా పనులను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, అక్టోబర్ 31 (మనసులో మాట):**

పెండింగ్ తాగు నీటి సరఫరా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం తాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్ మిషన్ భగీరథ ఇంట్రా తాగునీటి సరఫరా చిన్న చిన్న పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కాంట్రాక్టర్ లను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ పనులు చేయాలని, క్షేత్ర స్థాయిలో పనులు పూర్తి చేసేందుకు ఎదురవుతున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. జిల్లాలో అవసరమైన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ నిబంధన ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వాటర్ ట్యాంకర్ మరమ్మత్తులు, ల్యాడర్స్ నిర్మాణానికి 92 లక్షల మంజూరు చేయడం జరిగిందని, జిపి నుంచి తీర్మానం తీసుకుని ఆ పనులను నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మన జిల్లాలో రాబోయే 5 సంవత్సరాల పాటు ఎటువంటి ఇన్ ఫ్రా పనులు ఉండకుండా త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో త్రాగునీటి సరఫరా నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. వానాకాలంలో నీటి లీకేజీలకు త్వరగా క్షేత్రస్థాయి సిబ్బంది స్పందించాలని, నీటి నాణ్యతలు ఎటువంటి ఇబ్బందులు రావడానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో ఎక్కడ కలుషిత త్రాగునీరు వస్తుంది, నీటి లీకేజీ జరుగుతుంది అనే మాట వినపడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఈఈ మిషన్ భగీరథ గంగాధర శ్రీనివాస్ ,పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీకి ఘన నివాళులు



**నేరెడ్మేట్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నేరెడ్మేట్ చౌరస్తాలోని ఇందిరా విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం" అని తెలిపారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



**కరీంనగర్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా చౌక్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గరీబీ హటావో నినాదంతో దేశంలో ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలని ఆనాడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ పథకం కొనసాగుతుందని అన్నారు. దేశ సమైక్యత కోసం పాటు పడిన ఇందిరాగాంధీ కొన్ని దుష్ట శక్తులకు బలి కావలసి వచ్చిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులమై పని చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, పులి ఆంజనేయులు గౌడ్, చర్ల పద్మ, ఎండి చాంద్, బొబ్బిలి విక్టర్,దండి రవీందర్, అహ్మద్ అలీ,అష్రాఫ్, వంగల విద్యా సాగర్,చింతల కిషన్, రాజిరెడ్డి, షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి, బషీర్, భారీ, హసీనా,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతు పనుల్లో నాణ్యత పాటించాలి



**సూర్యాపేట, అక్టోబర్ 31 (మనసులో మాట):**

రహదారుల మరమ్మతుల పనుల్లో నాణ్యత పాటించాలని కలెక్టర్ తేజస్ నంద్లాల్ ఆదేశించారు. సూర్యాపేట -దంతాలపల్లి రోడ్డులో కుడకుడ వద్ద గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. పనులను శుక్రవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఎస్ఐఆర్ అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాల్సిందేనని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, ఎన్నికల సంఘం క్రమశిక్షణ చర్యల కింద బాధ్యులపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎస్.ఐ.ఆర్ అమలు తీరుపై కలెక్టర్ శుక్రవారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా ఎస్.ఐ.ఆర్ అమలును పరిశీలిస్తూ, పనితీరులో వెనుకంజలో ఉన్న ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయాలని పదేపదే సూచిస్తున్నప్పటికీ, ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. మీ బాధ్యతారహిత వైఖరి కారణంగా ఎస్.ఐ.ఆర్ సన్నాహక అమలులో అర్బన్ సెగ్మెంట్ వెనుకంజలో ఉందని మండిపడ్డారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియ అమలుపై తాను క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తానని, పురోగతి సాధించని వారిపై వేటు తప్పదని కలెక్టర్ కరాఖండిగా తేల్చి చెప్పారు. తదుపరి సమీక్ష నాటికి స్పష్టమైన ప్రగతి కనిపించాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, సౌత్ తహసీల్దార్ బాలరాజు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

- రూ.1,031 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల
- నిధుల విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం



**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్అండ్బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్లోని ప్రజాభవన్లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను విడుదల చేశారు. రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

## తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు




**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరిగేవి. ఈసారి వీరితో పాటు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకూ ల్యాబ్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

## రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు ఎంఐఎం నాయకులకు కండువా కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయా లన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్కు మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని.. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే.

# యువత నైపుణ్యాభివృద్ధికి బోస్ ఫెలోషిప్

- -జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

యువత సమాజంలో సానుకూల మార్పు సృష్టించాలంటే విద్యతో పాటు నైపుణ్యాలు, సృజనాత్మకత కూడా అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. యువత తమ ప్రతిభను ప్రదర్శించి, సామాజిక అభివృద్ధికి దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాంకేతిక శిక్షణ, అభివృద్ధి సంస్థలో, "బోస్ ఫెలోషిప్" సామాజిక సంస్థ భారత్ దేకో ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంలో ఆయన, సమాజంలో స్థిరమైన మార్పు రావాలంటే విద్యతో పాటు సమర్థవంతమైన నైపుణ్యాలు కూడా అవసరమని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ ఫెలోషిప్ యువతకు సృజనాత్మక ఆలోచనలకు ప్రేరణనిస్తుందని కలెక్టర్ తెలిపారు. వాలంటీర్లు స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు బోధన అందించనున్నారని, ఐదు రోజుల వర్క్షాప్లో పాల్గొన్న 75 మంది వాలంటీర్లను కలెక్టర్ అభినందించారు. ఆదిలాబాద్ జిల్లాలోని భిన్న భాషా, గిరిజన ప్రాంతాల ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని భాషా నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఫెలోషిప్ ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, సమాజ సేవా భావం వంటి అంశాలపై ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వర్క్ షాప్లో పాల్గొన్న వాలంటీర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. అలాగే కలెక్టర్ వాలంటీర్లకు "బోస్ ఫెలోషిప్ కిట్స్"ను అందజేశారు. కార్యక్రమంలో భారత్ దేఖో ప్రతినిధులు అనుశ్రీ, గిరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి: కలెక్టర్ రాజార్షి షా




**ఆదిలాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వందశాతం సాధించేలా సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపల్స్, సంక్షేమ శాఖాధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి కళాశాలలో వందశాతం విద్యార్థుల హాజరు, పరీక్షల్లో ప్రగతి, విద్యా ప్రమాణాల పెంపుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వెనుకబడిన వారికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం, కళాశాల వారీగా పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులతో నేరుగా సంప్రదించి హాజరు శాతం మెరుగుపరచాలని, సంక్షేమ శాఖలు, విద్యాశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. విద్యా నాణ్యతతో పాటు ప్రతి కళాశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ జాదవ్, సంక్షేమ శాఖ అధికారులు సునీత, రాజలింగు, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్

శనివారం
1 నవంబర్ 2025



# భిన్నత్వంలో ఏకత్వం.. మన దేశ గొప్పతనం

- సర్దార్ పటేల్ ఆదర్శాలే నేటి తరానికి మార్గదర్శకం
- 'రన్ ఫర్ యూనిటీ'తో ప్రజల్లో జాతీయ ఐక్యతా స్ఫూర్తి
- కరీంనగర్ సీపీ గౌస్ ఆలం




**కరీంనగర్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

భారతదేశాన్ని సంఘటితం చేయడంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన పాత్ర అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సీపీ గౌస్ ఆలం కొనియాడారు. "యూనిటీ ఇన్ డైవర్సిటీ" (భిన్నత్వంలో ఏకత్వం) మన దేశ గొప్పతనమని, ఇది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన ఉద్ఘాటించారు. స్వతంత్ర భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, 'రాష్ట్రీయ ఏక్తా దివస్' (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం అద్భుతంగా విజయవంతమైంది. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ కీలక అంశాలు వెల్లడించారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయం. ఆయన ఆదర్శాలే నేటి తరానికి మార్గదర్శకం అని సీపీ పేర్కొన్నారు. 'రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత పట్ల చైతన్యం పెరుగుతుందని, ఇది దేశ సమగ్రతకు ఎంతో అవసరమని తెలిపారు. మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించి, యావత్ భారతావని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించినప్పుడే, స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని సీపీ గౌష్ ఆలం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ నగరంలో జాతీయ ఐక్యతా స్ఫూర్తి, దేశభక్తి వెల్లివిరిశాయని సీపీ సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. కేంద్రసాహిత్య అవార్డు, కాళోజి అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్, దాశరథి అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ ముఖ్య అథిదులుగా హాజరై కార్యక్రమ స్ఫూర్తిని ప్రశంసించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావుతో పాటు కమీషనరేటులోని అన్ని విభాగాల పోలీసు అధికారులు, వివిధ కళాశాల విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని అక్టోబర్ 31 (మనసులో మాట):**

దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే ప్రజలందరూ ఐక్యతగా, బందు భావన కలిగి ఉండాలని, ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. రామగుండంపోలీస్ కమిషనరేట్ నుండి రామగుండం మున్సిపల్ టీ జంక్షన్ వరకు తిరిగి రామగుండంపోలీస్ కమిషనరేట్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు. రజాకార్లను విచిన్నం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఏకం చేసిన స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేల కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు రుణపడి ఉండాలని సినీ నటులు సాగర్ అన్నారు. పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని, అందుకు పోలీసుల సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. యువత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలి అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, సినీ నటుడు సాగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పటేల్ ఆలోచనలు అందరికీ ఆదర్శం కావాలి

- జిల్లా కలెక్టర్ రాజార్షి షా
- ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం -పోషణ మాసం వేడుకలు



**ఆదిలాబాద్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

దేశ ఏకీకరణలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన దూరదృష్టి, ధైర్యం మనందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, ఆలోచనలు ప్రతి భారతీయుడు అనుసరించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి, పేర్కొన్నారు. పటేల్ మార్గంలో నడిస్తేనే ఐక్యమైన భారత్ మరింత బలపడుతుందని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవం, పోషణ మాసం వేడుకలు శుక్రవారం ఆదిలాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి జిల్లా పరిషత్ హాల్ వరకు నిర్వహించిన ఐక్యత ర్యాలీని జిల్లా కలెక్టర్ రాజార్షి షా ప్రారంభించారు. విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు "దేశం ఒకటే %-% మనసులు కలవాలి", "పటేల్ మన ప్రేరణ" వంటి నినాదాలతో ఉత్సాహంగా నడిచారు. అనంతరం జిల్లా పరిషత్ హాల్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి, సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి పోషకాహారం ఎంతో అవసరం. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు సంతులిత ఆహారం తీసుకోవాలన్నారు. స్థానికంగా లభించే పప్పులు, ఆకుకూరలు, పండ్లతో వంటకాలు తయారు చేసి తీసుకుంటే ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యవంతమవుతుందని, అందుకే అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ పోషణ మాసం, ఏక్తా దివస్, దశముక్త భారత్ అంశాలపై అధికారులు, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. పోషణ మాసం పోస్టర్లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశేష సేవలందించిన అంగన్‌వాడీ సిబ్బందిని ప్రశంసాపత్రాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను పరిశీలించిన కలెక్టర్, స్థానిక ఆహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. "స్వస్థ భారత్ %-% పోషిత భారత్" అనే నినాదంతో రూపొందించిన ఫ్లెక్సీపై సంతకం చేసి కార్యక్రమానికి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సోమ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కల్పనా, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి రమాదేవి, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రతకు యువత పాటు పడాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**




**భూపాలపల్లి, అక్టోబర్ 31 (మనసులో మాట):**

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఐక్యతకు ప్రతీకగా నిలవడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమానికి ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక అంబేద్కర్ స్టేడియం నుండి జయశంకర్ విగ్రహం మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడటానికి రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం మంచి సందేశాన్ని ప్రజలకు చేరవేస్తుందని పేర్కొన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, భాషలు ఉన్నప్పటికీ పరస్పరం గౌరవం, సహకారంతో అన్ని వర్గాలు ఐక్యంగా జీవిస్తున్నాయని తెలిపారు. భారత యూనియన్‌లో ఉన్న అనేక సంస్థానాలు దేశంలో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన పాత్ర ఎంతో గొప్పదని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల త్యాగాల వల్ల ఏర్పడ్డ ప్రజాస్వామ్య భారత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ ఐక్యత కోసం అఖండ కృషి చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచారని తెలిపారు. నేటి యువత, విద్యార్థులు భారత గౌరవం, సమగ్రత, ఐక్యత గురించి తెలుసుకొని తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజం పట్ల బాధ్యత, సామాజిక స్పృహ పెంపొందించుకోవాలని సూచించారు.

# ఘనంగా సర్దార్ పటేల్ జయంతి



**నేరేడ్మెట్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ పేరుతో 2కే రన్ నిర్వహించారు. రాధికా చౌరస్తా నుండి రాచకొండ సీపీ కార్యాలయం వరకు జరిగిన ఈ రన్ లో కుషాయిగూడ సిబ్బందితో పాటు సుమారు 300 మంది సిటిజెన్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్నేషనల్ అథ్లెట్ నందిని అగసర, ప్రముఖ గాయని సాహితీ తో పాటు నాయకులు కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న రాష్ట్రాలతో విభజించబడ్డ భారతదేశంలో ఒక మహాభారతంగా ఏకతా బంధంతో కట్టిపడేసిన నాయకుడు వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు తెలంగాణ ప్రజలను భారతీయులుగా వలచిన మహానేత వల్లభాయ్ పటేల్ సేవలు యుగ యుగాలపాటు చిరస్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# 'పారమిత'లో ఐక్యతా దినోత్సవం




**కరీంనగర్, అక్టోబర్ 31 (మనసులో మాట):**

నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పారమిత ఉన్నత పాఠశాలలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా విద్యార్థిని విధ్యార్థులు సర్ధార్ వల్లభభాయ్ యొక్క గొప్పతనాన్ని, దేశానికి చేసిన సేవలను నాటక రూపంలో కళ్ళకు కట్టినవిధంగా వివరించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ మాట్లాడుతూ సర్ధార్ వల్లభభాయ్ పటేల్ భారత దేశానికి చేసిన చిరస్మరణీయ మైన సేవలను గుర్తు చేసుకుంటూ మనందరం శాంతి, సమైఖ్యత, సోదర భావంతో ఎలాంటి అసూయ, వివక్ష, అసమానతలకు తావు ఇవ్వకుండా దేశ అభివృద్ధి లో కీలక పాత్ర పోషించాలని విధ్యార్థిని విధ్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పారమిత విద్యాసంస్థల పాఠశాల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు మిత్రులకు, శ్రేయోభిలాషులకు జాతీయ ఐక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.యం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

# పటేల్ ఆదర్శాలు అనుసరణీయం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్**



**మంథని, అక్టోబర్ 31 (మనసులో మాట):**

భారత దేశపు మొట్టమొదటి ఉప ప్రధాని, హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆదేశాలు ఆదర్శనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ అన్నారు. పటేల్ జయంతి వేడుకలను మంథని పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో ఈ దేశం అనేక చిన్న రాజ్యాలుగా ఉండి అస్థిరత్వంతో, అనైక్యతతో ఉండేదని గుర్తుచేశారు. ఇది దేశానికి కీడు చేయగలదని భావించిన పటేల్, పరాయి దేశస్తుల వల్ల మళ్లీ ఈ దేశ ప్రజలకు బానిసత్వం కలగకూడదనే లక్ష్యంతో కృషి చేశారని అన్నారు. పటేల్ అకుంఠిత దీక్షతో 560కి పైచిలుకు స్వతంత్ర రాజ్యాలను ఒప్పించి, వాటిని భారత యూనియన్‌లో విలీనం చేసి, ఒక స్థిరమైన దేశాన్ని ఏర్పాటు చేశారని కొండపాక సత్య ప్రకాష్ కొనియాడారు. దేశ ప్రజలలో ఐకమత్యత భావాన్ని పెంపొందించడానికి ఆయన దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తూ ప్రజలను చిత్రహింసలకు గురిచేస్తూ నియంత పరిపాలనను చేస్తున్న నవాబు మెడలు వంచి, ఆపరేషన్ పోలో ను నిర్వహించి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, సీనియర్ నాయకులు నారమల్ల కృష్ణ, ఉపాధ్యక్షుడు ఆ ఇంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్లసాగర్, మండల బిసి మోర్చా అధ్యక్షులు రేపాక శంకర్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కారంగుల రాజశేఖర్, పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షులు షరీఫ్ ఉద్దీన్, పట్టణ కార్యదర్శులు పార్వతి విష్ణు, వేల్పుల సత్యం, పట్టణ కోశాధికారి వొడ్నాల శ్రీనివాస్ మరియు బిజెపి నాయకులు ఈసంపల్లి కొమురయ్య, జెట్టి శంకర్, బోసిల్లి శంకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం కోసం ఎయిర్ ఇండియా అభ్యర్థన

- రూ. 10 వేల కోట్లు ఇవ్వాలని టాటా సన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ కు వినతి
- అహ్మదాబాద్ ప్రమాదంలో విధానపరమైన లోపాలు లేవు : సీఈఓ కాంప్‌బెల్ విల్సన్




**బిజినెస్ బ్యూరో, అక్టోబర్ 31 (మనసులో మాట):**

అహ్మదాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదం కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఎయిరిండియా సంస్థ, తమ కార్యకలాపాలను మెరుగుపరుచుకునేందుకు, వ్యవస్థలను పటిష్ఠం చేసుకునేందుకు ఆర్థిక సహాయం కోరినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ మేరకు తమ వాటాదారులు అయిన టాటా సన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ లను రూ. 10 వేల కోట్లు ఆర్థిక సాయం చేయాలని ఎయిరిండియా అభ్యర్థించినట్లుగా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఎయిరిండియాలో టాటా గ్రూప్ 74.9 శాతం వాటా ఉండగా, మిగిలిన వాటా సింగపూర్ ఎయిర్‌లైన్స్ కలిగి ఉంది. విమాన భద్రత, ఇంజినీరింగ్, నిర్వహణ వ్యవస్థలను సరిచేయడంతో పాటు సేవలను మెరుగుపరుచుకునేందుకు ఈ భారీ నిధులు కావాలని ఎయిరిండియా కోరినట్లు సమాచారం. ఈ నిధులు వడ్డీ లేని రుణాలుగా లేదా సంస్థలో పెట్టుబడుల రూపంలో ఉండే అవకాశం ఉంది. దీనిపై చర్చలు ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ కథనంపై ఎయిరిండియా గాని, టాటా సన్స్ గాని అధికారిక ప్రకటన చేయనప్పటికీ, సింగపూర్ ఎయిర్‌లైన్స్ మాత్రం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఎయిరిండియా పునర్వ్యవస్థీకరణకు టాటా గ్రూప్‌తో కలిసి పనిచేస్తామని సింగపూర్ ఎయిర్‌లైన్స్ పేర్కొన్నట్లు సమాచారం.

### అదనపు నష్టాలకు కారణమైన అంతర్జాతీయ ఆంక్షలు

ఎయిరిండియా ఆర్థిక ఇబ్బందులకు కేవలం ప్రమాదమే కాకుండా, భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం పాకిస్తాన్ తన గగనతలంపై విధించిన ఆంక్షలు కూడా కారణమయ్యాయి. ఈ ఆంక్షల కారణంగా ఎయిరిండియాకు అదనంగా సుమారు రూ. 4 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.

### ప్రమాదంపై ఏఏఐబీ నివేదిక, సీఈఓ వివరణ

జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదానికి ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడం ప్రధాన కారణమని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఈ ఘటనపై ఎయిరిండియా సీఈఓ కాంప్‌బెల్ విల్సన్ స్పందిస్తూ, విమాన ప్రమాదంలో ఎయిర్‌లైన్ విధానాల్లో, విమాన నిర్వహణలో ఎలాంటి లోపాలు లేవని ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసిందని తెలిపారు. సంస్థాగతంగా మెరుగుపడటం, సిబ్బంది శిక్షణను కఠినతరం చేయడం వంటి చర్యలను తాము కొనసాగిస్తామని సీఈఓ విల్సన్ ఈ సందర్భంగా తెలిపారు. మొత్తంగా, ప్రమాదం తర్వాత ఎయిరిండియా తన సేవలు, భద్రతా ప్రమాణాలను పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలకు అద్దం పడుతోంది.

# టెస్లా, స్టార్‌లింక్‌లో నియామకాలు

- 34 ఉద్యోగాల భర్తీకి ప్రకటన
- స్టార్‌లింక్‌లో ఫైనాన్స్ విభాగంలో నియామక ప్రక్రియ ప్రారంభం




**న్యూఢిల్లీ/బెంగళూరు, అక్టోబర్ 31 (మనసులో మాట):**

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన రెండు దిగ్గజ సంస్థలు విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా, శాటిలైట్ ఇంటర్నెట్ సేవలందించే స్టార్‌లింక్ దేశీయంగా తమ వ్యాపార కార్యకలాపాల విస్తరణకు సిద్ధమవుతూ ఉద్యోగ నియామక ప్రక్రియను ప్రారంభించాయి. ఈ చర్య భారత్‌లో మస్క్ కంపెనీల దీర్ఘకాలిక ప్రణాళికలకు నిదర్శనంగా నిలుస్తోంది. భారత మార్కెట్లో తమ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు టెస్లా రంగంలోకి దిగింది. ఈ ఏడాది మోడల్ 'వై'తో విక్రయాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్న టెస్లా, తాజాగా తొలి దశలో 34 మంది ఉద్యోగులను నియమించుకునేందుకు ప్రకటన విడుదల చేసింది. ముంబయి, ఢిల్లీ, పుణె వంటి కీలక నగరాల కేంద్రంగా ఈ నియామకాలు జరగనున్నాయి. ముఖ్యంగా, ఇందులో దేశీయంగా ఆటోపైలట్ మోడ్‌ను అభివృద్ధి చేసేందుకు ఉద్దేశించిన 'వెహికల్ ఆపరేటర్' పోస్ట్ ఉండటం విశేషం. భారత్ రహదారుల పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను మెరుగుపరచడంపై టెస్లా దృష్టి సారించినట్లు ఇది స్పష్టం చేస్తోంది. టెస్లా కెరీర్ పేజీలో ఈ ఉద్యోగాలు లిస్ట్ అయ్యాయి. ఈ నియామకాలు సప్లై చైన్, ఇంజినీరింగ్ అండ్ ఐటీ, సేల్స్, కస్టమర్ సపోర్ట్, ఏఐ, రోబోటిక్స్, వెహికల్ సర్వీసెస్, ఆపరేషన్స్ అండ్ బిజినెస్ సపోర్ట్, ఛార్జింగ్, హెచ్‌ఆర్ వంటి కీలక విభాగాల్లో జరగనున్నాయి. అర్హులైన అభ్యర్థులు టెస్లా కెరీర్స్ వెబ్‌సైట్ లేదా ఇతర జాబ్ పోర్టల్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. వివిధ దశల్లో వడపోత, ఇంటర్వ్యూలు నిర్వహించి ఈ నియామకాలు చేపట్టనున్నారు.

### స్టార్‌లింక్ వాణిజ్య సేవలకు బెంగళూరు కేంద్రంగా..

మస్క్ కు చెందిన అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ అనుబంధ విభాగమైన స్టార్‌లింక్ సైతం దేశంలో అతి తక్కువ లేటెన్సీ కలిగిన బ్రాడ్‌బ్యాండ్ సేవలను తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. వాణిజ్య సేవలకు ముందుగా, తొలిదశ నియామక ప్రక్రియను చేపట్టింది. బెంగళూరు కేంద్రంగా పని చేసేందుకు స్టార్‌లింక్ ప్రధానంగా ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అకౌంటింగ్ మేనేజర్, పేమెంట్ మేనేజర్, సీనియర్ ట్రెజరీ అసిస్టెంట్, ట్యాక్స్ మేనేజర్ వంటి కీలక ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు స్పేస్‌ఎక్స్ తన కెరీర్ పేజీలో స్పష్టం చేసింది. మరోవైపు, దేశంలో తమ ఉపగ్రహ ఇంటర్నెట్ నెట్‌వర్క్ ను బలోపేతం చేసేందుకు స్టార్‌లింక్ ఎర్త్ స్టేషన్ల ఏర్పాటుకు కూడా యోచిస్తోంది. ప్రభుత్వం నుంచి కీలక అనుమతులు లభిస్తే, ఈ ఏడాది చివరిలో లేదంటే 2026 ప్రారంభంలో దేశీయంగా ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించే లక్ష్యంతో ఈ సంస్థ ముందుకు సాగుతోంది. మొత్తంగా, టెస్లా, స్టార్‌లింక్‌ల సంయుక్త నియామక ప్రక్రియలు భారతదేశంలో మస్క్ కంపెనీల దూకుడును, భారతీయ ప్రతిభపై వారికున్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

# ఏడేళ్లయినా కారు డెలివరీ కాలేదు

- టెస్లా బుకింగ్ రద్దు చేసుకున్న ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్టమన్
- 50వేల డాలర్లు వెనక్కి ఇచ్చేయాలని సోషల్ మీడియాలో పోస్టు



**బిజినెస్ బ్యూరో, అక్టోబర్ 31 (మనసులో మాట):**

కృత్రిమ మేధ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఓపెన్‌ఏఐ సంస్థ సీఈఓ శామ్ ఆల్టమన్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన టెస్లా కంపెనీ డెలివరీ విధానంపై అసహనం వ్యక్తం చేశారు. దాదాపు ఏడేళ్ల క్రితం తాను బుక్ చేసుకున్న టెస్లా కారు డెలివరీ ఇప్పటికీ జరగలేదని ఆల్టమన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. బుకింగ్ సమయంలో తాను చెల్లించిన 50 వేల డాలర్లను (సుమారు రూ. 40 లక్షలకు పైగా) రీఫండ్ చేయాలని కోరుతూ టెస్లాకు పంపిన ఈమెయిల్ స్క్రీన్‌షాట్లను ఆయన షేర్ చేశారు. ఆల్టమన్ షేర్ చేసిన స్క్రీన్‌షాట్లలో, మొదటిది 2018లో టెస్లా కారు బుకింగ్‌ను నిర్ధారిస్తున్నట్లు చూపిస్తుంది. రెండో స్క్రీన్‌షాట్‌లో, 2025లో పంపిన మెయిల్ సారాంశం ఉంది. అందులో "నా బుకింగ్‌ను రద్దు చేసుకోవాలని అనుకుంటున్నాను. 50వేల డాలర్లను రీఫండ్ చేయండి" అని ఆల్టమన్ స్పష్టంగా రాశారు. ఈ అనుభవంపై స్పందిస్తూ, ఆల్టమన్ తన పోస్ట్ లో, "కారు కోసం నేను ఎంతో ఉత్సాహంగా ఎదురుచూశాను. ఆలస్యాలను అర్థం చేసుకోగలను. కానీ 7.5 సంవత్సరాలు అంటే చాలా ఎక్కువ" అని అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాకుండా, మొదటి కారు బుకింగ్‌ను నిర్ధారించిన పాత ఈమెయిల్ ప్రస్తుతం 'అందుబాటులో లేదు' అని చూపిస్తుందంటూ మూడో స్క్రీన్‌షాట్‌ను కూడా ఆయన జతచేశారు.

### నెటిజన్ల ప్రశ్నలు

శామ్ ఆల్టమన్ పోస్ట్ వెంటనే ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. టెస్లా డెలివరీ ఆలస్యంపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే, ఈ ఏడాది చివర్లో తాను అడిగిన కొత్త మోడల్‌ను టెస్లా విడుదల చేస్తుండగా, ఇన్నాళ్లు వేచి చూసి ఇప్పుడు ఆల్టమన్ ఎందుకు బుకింగ్ రద్దు చేసుకోవాలని అనుకుంటున్నారని కొందరు నెటిజన్లు ప్రశ్నించారు. ఈ రద్దుపై టెస్లా లేదా ఎలాన్ మస్క్ వైపు నుంచి తక్షణ స్పందన ఏదీ రాలేదు. ఏఐ రంగంలో అగ్రస్థానంలో ఉన్న ఒక ప్రముఖుడు, ప్రపంచంలోని అత్యంత విలువైన కార్ల కంపెనీలలో ఒకదాని నుంచి ఇటువంటి అనుభవాన్ని ఎదుర్కోవటం టెక్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# స్టాక్ మార్కెట్ డౌన్

- అమెరికా ఫెడ్ అప్రమత్తత, విదేశీ నిధుల ఉపసంహరణ ప్రభావం
- 460 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 150 పాయింట్లకు పైగా నిఫ్టీ క్షీణత
- హెల్త్ కేర్, మెటల్ రంగాల్లో భారీ నష్టాలు




**న్యూఢిల్లీ/ముంబై, అక్టోబర్ 31 (మనసులో మాట):**


దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, పెట్టుబడిదారులు అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లపై అప్రమత్తత పాటించడం, మరియు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ వంటి అంశాలు ప్రధానంగా సూచీలపై ఒత్తిడి పెంచాయి. ఉదయం స్వల్ప లాభాలతో సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, తర్వాతి గంటల్లో మార్కెట్ ఒక్కసారిగా ఒత్తిడికి లోనై పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 84,379.79 పాయింట్ల (క్రితం ముగింపు 84,404.46) వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 84,712.79 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సూచీ, చివరకు 465.75 పాయింట్ల భారీ నష్టంతో 83,938.71 వద్ద స్థిర పడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 155.75 పాయింట్లు నష్టపోయి 25,722.10 వద్ద ముగిసింది. మార్కెట్ పతనానికి ప్రధానంగా హెల్త్ కేర్, మెటల్, పవర్ రంగాలు కారణమయ్యాయి. ఈ రంగాలకు చెందిన షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 30లో నష్టాలు చవిచూసిన ప్రధాన షేర్లలో ఎటెర్నల్, ఎన్‌టీపీసీ, కొటక్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ ఉన్నాయి. అయితే, మార్కెట్ మొత్తం నెగెటివ్‌గా ఉన్నప్పటికీ, కొన్ని షేర్లు లాభపడ్డాయి. బీఈఎల్, ఎల్ అండ్ టీ, టీసీఎస్, ఐటీసీ, ఎస్‌బీఐఎన్ షేర్లు స్వల్పంగా పుంజుకోవడం గమనార్హం.

### రూపాయి మారకం విలువ..

ఈ ఆర్థిక ఒత్తిడి మధ్య డాలరుతో రూపాయి మారకం విలువ 88.77గా నమోదైంది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటం కూడా రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. మొత్తంగా, అమెరికా ఫెడ్ రిజర్వ్ యొక్క రాబోయే నిర్ణయాలు మరియు అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహంలో అనిశ్చితి నెలకొనడంతో, దేశీయ స్టాక్ మార్కెట్ ఇవాళ భారీ నష్టాలను చవిచూసింది. తదుపరి ట్రేడింగ్‌లో మార్కెట్ స్థిరత్వం కోసం పెట్టుబడిదారులు అంతర్జాతీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు.

# డిజిటల్ భద్రతకు 'ఆర్బీఐ' భరోసా

- బ్యాంకుల వెబ్ సైట్ల డొమైన్ మార్పు
- సైబర్ మోసాలు తగ్గించి, ప్రజల్లో విశ్వాసం పెంచడమే లక్ష్యం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (మనసులో మాట):**


దేశంలో డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ మోసాలను సమర్థవంతంగా అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్బీఐ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా పలు బ్యాంకులు తమ నెట్ బ్యాంకింగ్ వెబ్‌సైట్లను .bank.in అనే ప్రత్యేక డొమైన్‌కి మార్చాయి. డిజిటల్ లావాదేవీల భద్రతను పెంపొందించేందుకు మరియు ఫిషింగ్ దాడుల నుంచి వినియోగదారులను రక్షించేందుకు ఈ మార్పును చేపట్టాలని ఆర్బీఐ ఏప్రిల్ 21న బ్యాంకులను ఆదేశించింది. దీనికి సంబంధించిన గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో, ఎస్‌బీఐ, పీఎన్‌బీ, కెనరా బ్యాంక్ వంటి ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకులతో పాటు, ప్రైవేట్ దిగ్గజాలైన ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, కోటక్ మహీంద్రా వంటి బ్యాంకులు కూడా ఇప్పటికే తమ కీలక సేవలను కొత్త .bank.in డొమైన్‌కు మార్చాయి.

### పటిష్టమైన భద్రత.. ఆర్బీఐ లక్ష్యం

ఈ డొమైన్ మార్పుల ద్వారా ఫిషింగ్, హ్యాకింగ్ వంటి సైబర్ నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆర్బీఐ గతంలో పేర్కొంది. బ్యాంకింగ్ సేవలకు ప్రత్యేకంగా కేటాయించిన ఈ డొమైన్, అనధికారిక లేదా నకిలీ వెబ్‌సైట్ల ద్వారా జరిగే మోసాలను అడ్డుకుంటుంది. సురక్షిత ఆర్థిక సేవలను అందించడం ద్వారా డిజిటల్ లావాదేవీలపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలన్నదే తమ లక్ష్యమని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది.

### వినియోగదారులకు సూచనలు


తాజా మార్పు వల్ల బ్యాంకుల ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించే కస్టమర్‌లు, వారు ప్రయత్నించే యూఆర్ఎల్‌లో .%bank.in కనిపిస్తుందో లేదో సరిచూసుకోవడం అవసరం. కొన్ని బ్యాంకుల వెబ్‌సైట్‌లు ఇప్పటికీ పాత డొమైన్లతో కొనసాగుతున్నప్పటికీ, ఇంటర్నెట్ బ్యాంకింగ్ లేదా నిర్దిష్ట లావాదేవీల కేటగిరీని ఎంపిక చేసినప్పుడు అది ఆటోమేటిక్‌గా .bank.in తో కూడిన కొత్త సురక్షిత డొమైన్‌కు రీడైరెక్ట్ అవుతోంది. వినియోగదారులు అడ్రెస్ బార్‌ను నిశితంగా పరిశీలించడం ద్వారా సురక్షితమైన సైట్‌లలో ఉన్నామని నిర్ధారించుకోవచ్చు. భవిష్యత్తులో బ్యాంకేతర ఆర్థిక సంస్థలు కోసం ప్రత్యేకంగా .fin.in డొమైన్‌ను కూడా ప్రవేశపెట్టే యోచనలో ఆర్బీఐ ఉన్నట్లు సమాచారం. ఈ చర్య భారతదేశ ఆర్థిక రంగంలో డిజిటల్ భద్రతా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లనుంది.



## కన్నీరు పెట్టుకున్న జేమిమా..

ఆస్ట్రేలియాపై మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్‌లో భారత్‌కు రికార్డు విజయాన్ని అందించిన తర్వాత జేమిమా రోడ్రిగ్జ్ తన పేరును క్రికెట్ అభిమానుల హృదయాల్లో, మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జేమిమా చేసిన పని భారత క్రికెట్ అభిమానులకే కాకుండా, ఆమె తండ్రికి కూడా గర్వించదగిన క్షణం. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై భారత్ విజయం సాధించిన తర్వాత తండ్రీకూతుళ్లు కలిసిన ఆ క్షణం భావోద్వేగంగా మారింది. భారత్‌కు విజయం అందించిన తర్వాత జేమిమా రోడ్రిగ్జ్ ఒక వీడియో బయటపడిరది. అందులో ఆమె తన తండ్రిని కౌగిలించుకుని ఏడుస్తూ కనిపించింది. వీడియోలో కనిపించిన కన్నీళ్లు ఒక తండ్రి, అతని కుమార్తె ఆనందానికి సంబంధించినవి. అవి గర్వంతో కూడిన కన్నీళ్లు. ఇలాంటి రోజు కోసమే, ఇలాంటి అనుభూతి కోసమే జేమిమా తండ్రి తన కూతురును క్రీడాకారిణిగా మార్చారు. ఇలాంటి రోజు కోసమే జేమిమా బ్యాట్‌ను తన చేతుల్లోకి తీసుకుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో అన్ని కలలు, ఉద్దేశాలు ఒక్కసారిగా నెరవేరడంతో తండ్రి, కూతురు ఇద్దరూ తమ భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోయారు. తన తండ్రిని కౌగిలించుకుని జేమిమా రోడ్రిగ్జ్ అలా ఏడ్వడం మొత్తం కథను చెప్పింది. అయితే, జేమిమా ఈ భావోద్వేగ క్షణాలు తండ్రితోనే ఆగలేదు, కుటుంబంలోని ప్రతి సభ్యుడు ఆ భావోద్వేగంలో ఆమెను కౌగిలించుకున్నాడు. తండ్రి తర్వాత జేమిమా తన తల్లిని కౌగిలించుకుని కూడా వీడియోలో భావోద్వేగానికి లోన్కైంది. అదే విధంగా ఆమె కుటుంబంలోని మిగిలిన వారిని కూడా కౌగిలించుకుంది. మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్ గెలవడం అంత సులభం కాదు. భారత జట్టు ఈ మ్యాచ్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదిస్తోంది. ఛేజింగ్ మొదట్లోనే 13 పరుగులకే షఫాలీ, 59 పరుగులకే స్మృతి మంధాన వికెట్లను కోల్పోయింది. ఇద్దరు కీలక ఆటగాళ్ల వికెట్లతో భారత జట్టుపై సంకట పరిస్థితులు నెలకొన్నాయి. కానీ అప్పుడే జేమిమా తన కెరీర్‌లోనే కాదు, ప్రపంచకప్‌లో కూడా మహిళా వన్డే క్రికెట్ చరిత్రలోనే అద్భుతమైన ప్రదర్శన చేసింది. నంబర్ 3లో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన జేమిమా రోడ్రిగ్జ్ చివరి వరకు అజేయంగా నిలిచి, జట్టుకు ఫైనల్ టికెట్ సాధించిపెట్టింది. భారత్ గెలవడానికి 339 పరుగులు చేయాల్సి ఉండగా, 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసింది. ఇందులో జేమిమా రోడ్రిగ్జ్ 134 బంతుల్లో 14 ఫోర్లతో 127 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడిరది. ఈ ఎప్పటికీ మర్చిపోలేని ఇన్నింగ్స్‌కు జేమిమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా లభించింది.

# 2వ టీ20లో భారత్ పరాజయం



- కుప్పకూలిన టీమిండియా టాపార్డర్
- హాఫ్ సెంచరీతో ఆదుకున్న అభిషేక్ శర్మ
- మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం
- ఖాతా కూడా తెరవని ముగ్గురు బ్యాటర్లు

ఆస్ట్రేలియా రెండో-20 మ్యాచ్‌లో భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడిరచింది. జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను ఆపడానికి చాలా ప్రయత్నించారు, కానీ ఆస్ట్రేలియాను 4 వికెట్ల విజయానికి అడ్డుకోలేకపోయారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ కేవలం 125 పరుగులు మాత్రమే చేసింది, చిన్న లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 40 బంతులు మిగిలి ఉండగానే సాధించింది.ఆస్ట్రేలియా ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంది. ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌ల ఓపెనింగ్ జోడీ కేవలం 4 ఓవర్లలోనే ఆస్ట్రేలియా స్కోరును 50 దాటించారు. హెడ్ 15 బంతుల్లో 28 పరుగులు చేసి అవుట్ కాగా, కెప్టెన్ మిచెల్ మార్ష్ 26 బంతుల్లో 46 పరుగులు చేసి దూకుడుగా ఆడారు. ఈ సమయంలో మార్ష్ 2 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు.జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే పరిమితం చేయడానికి చాలా ప్రయత్నించారు. బుమ్రా 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీయగా, మరో ఎండ్‌లో చక్రవర్తి 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. ఇతర బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీసినప్పటికీ, చాలా పరుగులు సమర్పించుకున్నాడు.భారత జట్టు మొదట బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా మాత్రమే పెద్ద స్కోరు చేయగలిగారు. అభిషేక్ దూకుడుగా ఆడుతూ 68 పరుగులు చేయగా, హర్షిత్ రాణా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 35 పరుగులు చేశాడు, కానీ బౌలింగ్‌లో చాలా పరుగులు ఇచ్చాడు. హర్షిత్ 2 ఓవర్లలోనే 27 పరుగులు సమర్పించాడు. ఆస్ట్రేలియా తమ సొంత మైదానంలో భారత జట్టును టీ20 మ్యాచ్‌లో ఓడిరచడం ఐదు సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారి. ఆస్ట్రేలియా చివరిసారిగా డిసెంబర్ 2020లో సిడ్నీలో తమ సొంత మైదానంలో భారత్‌ను ఓడిరచింది. ఇది టీ20 ఇంటర్నేషనల్‌లో ఆస్ట్రేలియాకు టీమ్ ఇండియాపై 12వ విజయం. ఆస్ట్రేలియాతో రెండో టీ20లో టీమిండియా కుప్పకూలింది. పరిస్థితులను గౌరవించకుండా దూకుడుగా ఆడిన భారత బ్యాటర్లు మూల్యం చెల్లించుకున్నారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(37 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. హర్షిత్ రాణా(33 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 35) అతనికి అండగా నిలిచాడు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇందులో ముగ్గురు బ్యాటర్లు ఖాతా కూడా తెరవలేదు.ఆసీస్ బౌలర్లలో జోష్ హజెల్ వుడ్(3/13) మూడు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ రెండేసి వికెట్లు తీసారు. మార్కస్ స్టోయినీస్ ఒక వికెట్ తీసాడు. అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా రాణించడంతో టీమిండియా గౌరవ ప్రథమైన స్కోర్ అందగలిగింది. లేదంటే 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఇన్నింగ్స్ తొలి బంతికే శుభ్‌మన్ గిల్‌ను అంపైర్ ఔటివ్వగా రివ్యూతో బయటపడ్డాడు. కానీ మూడో ఓవర్‌లోనే శుభ్‌మన్ గిల్(5)ను హజెల్ వుడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే సంజూ శాంసన్(2)ను నాథన్ ఎల్లీస్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ వెంటనే సూర్యకుమార్ యాదవ్(1), తిలక్ వర్మ(0)లను ఒకే ఓవర్‌లో హజెల్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. సూర్యకు ఒక లైఫ్ లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను ఇచ్చిన సునాయస క్యాచ్‌ను వికెట్ కీపర్ జోష్ ఇంగ్లీస్ వదిలేసాడు. కానీ మరుసటి బంతికే సూర్య ఈజీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో తిలక్ వర్మ వికెట్ పారేసుకున్నాడు. అక్షర్ పటేల్ క్రీజులోకి రాగా.. టీమిండియా పవర్ ప్లేలో 4 వికెట్లకు 40 పరుగులే చేసింది.ఆచితూచి ఆడిన అక్షర్ పటేల్(7) అనవసర పరుగుకు ప్రయత్నించి రనౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో భారత్ 49 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిరది. ఈ పరిస్థితిల్లో హర్షిత్ రాణాతో కలిసి అభిషేక్ శర్మ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. తనద్కెన శైలిలో బౌండరీలు బాదిన అభిషేక్..23 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో హర్షిత్ రాణా కూడా పరుగులు రాబట్టాడు. ఈ ఇద్దరూ 6వ వికెట్‌కు 56 పరుగులు జోడిరచిన తర్వాత హర్షిత్ రాణాను గ్జేవియర్ బార్ట్‌లెట్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వచ్చిన శివమ్ దూబే(4), కుల్దీప్ యాదవ్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. వరుణ్ చక్రవర్తి(0) సాయంతో అభిషేక్ శర్మ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని నాథన్ ఎల్లిస్ అద్భుతమైన యార్కర్‌తో పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన జస్‌ప్రీత్ బుమ్రా రనౌటవ్వడంతో భారత్ 125 పరుగులకు కుప్పకూలింది.



## 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమి!

టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే రేర్ రికార్డ్‌కు బ్రేక్ పడిరది. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడి శివమ్ దూబే అరుద్కెన ఘనతను అందుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రేర్ రికార్డ్‌కు తాజాగా బ్రేక్ పడిరది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో చెత్త బ్యాటింగ్‌తో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఓడిన విషయం తెలిసిందే. అయితే ఈ పరాజయంతో శివమ్ దూబే 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. శివమ్ దూబే ఆడిన గత 37 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. ఈ రికార్డ్‌తోనే అతన్ని అందరి టీమిండియా లక్కీ ఛార్మ్‌గా పరిగణిస్తారు. కానీ ఆసీస్ పేస్ జోష్ హజెల్ వుడ్ దెబ్బకు లక్కీ ఛార్మ్‌కు కూడా ఓటమి తప్పలేదు. ఈ జైత్రయాత్రకు బ్రేక్ పడినా.. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడిగా శివమ్ దూబే నిలిచాడు. శివమ్ దూబే తర్వాత పాస్కల్ మురుంగి 27 మ్యాచ్‌లు గెలవగా.. జస్‌ప్రీత్ బుమ్రా 24 మ్యాచ్‌లు విజయం సాధించాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే తాజా పరాజయంతోనే బుమ్రా జైత్రయాత్రకు కూడా బ్రేక్ పడిరది.019లో బంగ్లాదేశ్‌తో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శివమ్ దూబే..ఇప్పటి వరకు 43 టీ20లు ఆడాడు. ఇందులో వరుసగా 37 మ్యాచ్‌లు గెలిచాడు. 2019 డిసెంబర్‌లో త్రివేండ్రం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో శివమ్ దూబే చివరిసారిగా ఓటమిని ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత తాజా మ్యాచ్ వరకు తాను ఆడిన ప్రతీ మ్యాచ్ టీమిండియా గెలిచింది. గత రెండేళ్లుగా జట్టులో నిలకడగా అవకాశాలు అందుకుంటున్న శివమ్ దూబే.. భారత్ గెలిచిన టీ20 ప్రపంచకప్ 2024, ఆసియా కప్ 2025 జట్లలోనూ సభ్యుడిగా ఉన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా 2021 టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ చేతిలో చివరిసారిగా ఓడాడు. ఆ తర్వాత తాను ఆడిన ప్రతీ మ్యాచ్‌లోనూ భారత్ విజయం సాధించింది.

**అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాళ్లు**

| | | |
|---|---|---|
| శివమ్ దూబే | 37మ్యాచ్‌లు | (2019-2025) |
| పాస్కల్ మురుంగి | 27 మ్యాచ్‌లు | (2022-2024) |
| జస్ప్రీత్ బుమ్రా | 24 మ్యాచ్‌లు | (2021-2025) |
| మనీష్ పాండే | 20మ్యాచ్‌లు | (2018-2020) |
| మహ్మద్ షెహ్జాద్ | 19మ్యాచ్‌లు | (2016-2021) |



## అభిషేక్ అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ

మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో అభిషేక్ శర్మ అద్భుతమైన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ అర్ధశతకంతో అతను ప్రత్యేక రికార్డును నెలకొల్పాడు. మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన రెండో టీ20 ఇంటర్నేషనల్‌లో అభిషేక్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. భారత బ్యాటింగ్ తడబడుతుండగా, అభిషేక్ కంగారూ బౌలర్లను తీవ్రంగా దెబ్బతీశాడు. అభిషేక్ మాత్రం పూర్తిగా వేరే పిచ్‌పై ఆడుతున్నట్లు అనిపించింది. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో అతను చేరాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీ చేసిన రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. 2024లో గ్రాస్ ఐలెట్‌లో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 19 బంతుల్లో అర్ధ సెంచరీ చేశాడు. 2007లో దర్బన్‌లో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ 20 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అభిషేక్ 23 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది ఆస్ట్రేలియాలో ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన అర్ధ సెంచరీ. గతంలో, సూర్యకుమార్ యాదవ్ ప్రపంచ కప్‌లో జింబాబ్వేపై ఇదే ఘనతను సాధించాడు.మ్యాచ్ విషయానికొస్తే, మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియా భారతదేశంపై గట్టి పోటీనిచ్చింది. ముఖ్యంగా జోష్ హేజిల్‌వుడ్ నాలుగు ఓవర్లలో 13 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు. హేజిల్‌వుడ్ శుభ్‌మాన్ గిల్‌ను ఐదు పరుగులకు అవుట్ చేశాడు. ఆ తర్వాత అతను ఒక పరుగు మాత్రమే చేసిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను అవుట్ చేశాడు. తిలక్ వర్మను హేజిల్‌వుడ్ అవుట్ చేశాడు. అతను ఖాతా కూడా తెరవలేకపోయాడు. భారత జట్టు 7.3 ఓవర్లలో ఐదు వికెట్లకు 49 పరుగుల వద్ద ఇబ్బందుల్లో పడిరది. ఆ తర్వాత అభిషేక్ శర్మ 33 బంతుల్లో 35 పరుగులు చేసిన హర్షిత్ రాణాతో కలిసి 56 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు.

# టీమ్‌ఇండియా మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలు



ఏడుసార్లు ఛాంపియన్స్ ఆస్ట్రేలియాను సెమీఫైనల్‌లో ఓడించిన భారత మహిళా క్రికెట్ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 339 పరుగుల భారీ లక్ష్యాన్ని అసాధారణ పోరాటంతో ఛేదించిన భారత్, మహిళల క్రికెట్‌లోనే చిరస్మరణీయ విజయం నమోదు చేసింది. ఈ అద్భుత విజయం తర్వాత టీమ్‌ఇండియా భావోద్వేగంతో నిండిపోయింది. దాదాపు అందరు ప్లేయర్లు ఎమోషనల్కై ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. తొలుత ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులు చేసింది. అనంతరం భారత్ 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. ఇది మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయవంతమైన ఛేదన. చరిత్రాత్మక విజయం సాధించిన మహిళల జట్టుపై ప్రశంసలు కురుస్తున్నాయి. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ, మాజీ క్రికెటర్లు సచిన్ తెందుల్కర్, యువరాజ్ సింగ్ తదితరులు భారత్‌ను అభినందించారు. 'గొప్ప విజయం ఇది. ముందుండి నడిపించిన జెమిమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అభినందనలు. శ్రీ చరణి, దీప్తి శర్మ మీరు బంతితో అద్భుతం చేసి జట్టును ఆటలో నిలిపారు. త్రివర్ణ పతాకం గర్వంగా ఎగిరేలా చేయండి' అని సచిన్ ఎక్స్‌లో పోస్టు చేశాడు. 'వెల్‌డన్ టీమ్‌ఇండియా' అని మ్యాచ్ ముగిసిన వెంటనే రోహిత్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు షేర్ చేశాడు. 'టీమ్‌ఇండియా అద్భుతమైన జట్టు. ఫైనల్ మ్యాచ్‌కు ఆల్ ది బెస్ట్' అని సూర్య ఇన్‌స్టాలో స్టోరీ పెట్టాడు.'ఎప్పటిలాగే ఇది మరో సెమీఫైనల్. ఇందులో గెలిచి ఈజీగా ఫైనల్‌కు చేరుకుంటామని ఆస్ట్రేలియా భావించి ఉంటుంది. కానీ సంచలనం సృష్టించేందుకు ఇదే అసల్కైన అవకాశం అని మన అమ్మాయిలు అనుకున్నారు. విమర్శలన్నింటికీ చెక్ పెడుతూ, అసల్కైన ఆట చూపించారు. అమ్మాయిల జట్టు పట్ల గర్వంగా ఉంది' అని సెహ్వాగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. 'మన అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదు. మహిళల జట్టు పట్ల గర్వంగా ఉంది. ఫైనల్‌లోనూ ఇలాగే అదరగొట్టేయండి' అని హర్భజన్ రాసుకొచ్చాడు.'స్కోర్ బోర్డులోని నెంబర్ల కంటే కొన్ని విజయాలు ప్రత్యేకంగా ఉంటాయి. అలాంటి వాటిలో ఇది ఒకటి. అంతటి ఒత్తిడిలో ప్రపంచం మొత్తం చూస్తుండగా హర్మన్‌ప్రీత్ కౌర్ నిజమైన నాయకురాలిలా ప్రశాంతత, ఆత్మవిశ్వాసంతో ఆడిరది. జెమిమా రోడ్రిగ్స్‌కు తన జీవితంలోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఇది. ఇలాంటి విజయాలు ఇంకా నమోదు చేయాలి' అని యువీ పోస్ట్ షేర్ చేశాడు. 'ఆస్ట్రేలియా వంటి బలమైన ప్రత్యర్థిపై మన జట్టు అద్భుత విజయం సాధించింది. భారీ టార్గెట్‌ను ఛేదించడం తేలికైన విషయం కాదు. ఇలాంటి తీవ్ర ఒత్తిడి ఉన్న మ్యాచ్‌లో జెమీమా రోడ్రిగ్స్ అద్భుతంగా ఆడిరది. ఆటపై అభిరుచి, గెలవాలనే తపన, గెలుస్తామనే నమ్మకం ఇందుకు కారణం.

# నవంబర్ 14 నుంచి ఆసియాకప్ ప్రారంభం

ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్ నవంబర్ 14న ప్రారంభమవుతుంది. టోర్నమెంట్ గ్రాండ్ ఫినాలే, ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్ నవంబర్ 16న జరుగుతుంది. ఏసీసీ శుక్రవారం టోర్నమెంట్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్, శ్రీలంక, గ్రూప్ బీలో భారతదేశం, ఒమన్, పాకిస్తాన్, యూఏఈ ఉన్నాయి. గతంలో ఏసీసీ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌గా పిలిచే ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భారత్, పాకిస్తాన్, శ్రీలంక 'ఏ' జట్లు పాల్గొంటాయి. హాంకాంగ్, ఒమన్, యూఏఈ అనే మూడు అసోసియేట్ జట్లు తమ ప్రధాన జట్లను బరిలోకి దింపుతాయి. నవంబర్ 14 నుంచి నవంబర్ 19 వరకు ప్రతిరోజూ రెండు మ్యాచ్‌లు జరుగుతాయి. ఆ తర్వాత నవంబర్ 21న సెమీ-ఫైనల్స్, నవంబర్ 23న ఫైనల్ జరుగుతాయి. అన్ని మ్యాచ్‌లు ఖతార్‌లోని దోహాలో జరుగుతాయి. ఆసియా కప్ తర్వాత భారత్ - పాకిస్తాన్ తొలిసారి తలపడనున్నాయి. 2025 ఆసియా కప్ తర్వాత భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడనున్నాయి. ఆసియా కప్ రెండు జట్ల మధ్య చాలా వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ నుండి ట్రోఫీని స్వీకరించకూడదని టీం ఇండియా నిర్ణయించింది. నఖ్వీ పాకిస్తాన్ హోంమంత్రి, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ కూడా. అంతకుముందు, టోర్నమెంట్ అంతటా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసనగా భారత జట్టు ఈ వైఖరిని తీసుకుంది. పాకిస్తాన్, శ్రీలంక రెండు టైటిళ్లను గెలుచుకున్నాయి. ఎమర్జింగ్ టీమ్స్ టోర్నమెంట్ 2013 లో ప్రారంభించారు. ఇప్పటివరకు ఆరు ఎడిషన్లను చూసింది. ఇది టోర్నమెంట్ ఏడవ సీజన్ అవుతుంది. మొదట అండర్-23 టోర్నమెంట్‌గా ప్రారంభించిన తరువాత 'జట్ల మధ్య పోటీగా విస్తరించారు. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్, శ్రీలంక అత్యంత విజయవంతమైన జట్లు, చెరో రెండు టైటిళ్లు గెలుచుకోగా, భారత్, ఆఫ్ఘనిస్తాన్ ఒక్కొక్కసారి గెలిచాయి. గత ఛాంపియన్లుగా ఆఫ్ఘనిస్తాన్ బరిలోకి దిగనుంది. 2024లో ఒమన్‌లో జరిగిన చివరి ఎడిషన్‌ను ఆఫ్ఘనిస్తాన్ గెలుచుకుంది. ఫైనల్‌లో శ్రీలంకను ఏడు వికెట్ల తేడాతో ఓడించింది.

## భారత్-సౌతాఫ్రికా మధ్య టైటిల్ పోరు

మొత్తం 30 రోజుల పాటు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు, కొన్ని షాకింగ్ ఫలితాల తర్వాత ఐసీసీ ఉమెన్స్ వరల్డ్ కప్ 2025 ఫైనలిస్టులు ఎవరనేది తేలిపోయింది. నవంబర్ 2, ఆదివారం నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరగనున్న ఫైనల్‌లో భారత్, సౌతాఫ్రికా మధ్య టైటిల్ కోసం పోరు జరగనుంది. డిఫెండిరగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై టీమిండియా చారిత్రక, ప్రపంచ రికార్డు విజయం సాధించడంతో ఈ ఫైనల్ ఖరారైంది. దీంతో 25 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మహిళా క్రికెట్‌కు ఒక కొత్త ఛాంపియన్ లభించడం ఖాయమైంది. వరల్డ్ కప్ సెప్టెంబర్ 30న గౌహతిలో భారత్, శ్రీలంక మ్యాచ్‌తో ప్రారంభమైంది. అక్టోబర్ 30న డీవై పాటిల్ స్టేడియంలో టోర్నమెంట్ రెండో సెమీ-ఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేసి 338 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే జెమిమా రోడ్రిగ్జ్ రికార్డు సెంచరీ, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుత ఇన్నింగ్స్ సహాయంతో టీమిండియా 5 వికెట్ల తేడాతో ఈ మ్యాచ్ గెలిచి ఫైనల్‌లో స్థానం సంపాదించింది. ఫైనల్‌లో టీమిండియా ఆదివారం సౌతాఫ్రికాతో తలపడుతుంది. సౌతాఫ్రికా మొదటి సెమీ-ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను ఓడిరచింది. టీమిండియా వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ఇది మూడోసారి. ఇంతకు ముందు 2017లో చివరిసారి ఫైనల్ ఆడిరది. అయితే మొట్టమొదట 2005లో భారత జట్టు వరల్డ్ కప్ గెలుచుకునే అవకాశం దగ్గర వరకు వచ్చింది. గత రెండు ఫైనల్స్‌లోనూ భారత జట్టు ఓటమిని ఎదుర్కొంది. 2005లో ఆస్ట్రేలియా చేతిలో, 2017లో విజయం అంచున ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయింది. కాగా, సౌతాఫ్రికా తొలిసారిగా వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు, 2017, 2022లో రెండుసార్లు ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయింది. కానీ ఈసారి లారా వోల్వార్ట్ కెప్టెన్సీలో ఆఫ్రికా జట్టు తమ పాత లెక్కలను సరిచేసింది. ఈసారి ఫైనల్ చాలా ప్రత్యేకమైనది, ఎందుకంటే మహిళా క్రికెట్‌కు కొత్త ఛాంపియన్ లభించబోతోంది. సరిగ్గా 25 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మహిళా వరల్డ్ కప్ ఫైనల్‌లో కొత్త ఛాంపియన్‌ను నిర్ణయించనున్నారు. ఇంతకుముందు 2000లో ఇలా జరిగింది. అప్పుడు న్యూజిలాండ్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడిరచి తొలిసారిగా, ఏకైకసారి టైటిల్‌ను గెలుచుకుంది. అంతకు ముందు, ఆ తర్వాత కూడా కేవలం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మాత్రమే అన్ని టైటిళ్లను గెలుచుకున్నాయి. ఈ విధంగా ప్రపంచ క్రికెట్‌కు నాల్గవ ఛాంపియన్ జట్టు లభించనుంది. సీనియర్ క్రికెట్‌లో భారత్, సౌతాఫ్రికా మధ్య ఇది రెండవ ఫైనల్ మాత్రమే. చివరి ఫైనల్ 2024లో మెన్స్ టీ 20 వరల్డ్ కప్‌లో భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగింది, అక్కడ భారత్ టైటిల్ గెలుచుకుంది. మహిళా క్రికెట్ విషయానికొస్తే అండర్-19 టీ 20 వరల్డ్ కప్‌లో ఈ ఏడాది భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగిన పోరులో భారత్ టైటిల్ విజయం సాధించింది. ఈ విధంగా దాదాపు ఏడాదిన్నర కాలంలో భారత్-సౌతాఫ్రికా మధ్య ఇది మూడవ వరల్డ్ కప్ ఫైనల్ కానుంది. ఈ వరల్డ్ కప్‌లో లీగ్ దశలో రెండు జట్ల మధ్య జరిగిన పోరులో సౌతాఫ్రికా ఉత్కంఠభరిత విజయాన్ని నమోదు చేసింది

# వేడుకగా నారా రోహిత్ వివాహం

## హాజరైన నారా చంద్రబాబు దంపతులు

టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ ఓ ఇంటి వాడయ్యాడు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అతిరథ మహారాధుల సమక్షంలో ప్రేయసి శిరీష మేడలో మూడు ముళ్ళు వేసాడు నారా రోహిత్. గతేడాది అక్టోబర్ లో నారా రోహిత్%–% శిరీష్ ల నిశ్చితార్థం జరిగింది. సరిగ్గా ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటి అయ్యారు. శిరీషా స్వస్థలం పల్నాడు జిల్లా రెంటచింతల. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యని అభ్యసించిన శిరీష నటన పై మక్కువతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది. నారా రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన ప్రతినిధి%–%2 సినిమాలో రోహిత్ ప్రియురాలిగా నటించింది. అదే సమయంలో వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అదే విషయాన్ని ఇంటి సభ్యులకు చెప్పారు. వారి అంగీకారంతో ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. కాగా ఈ వేడుకకు అటు రాజకీయ, సినీ ప్రముఖులు హాజర్యయారు. రోహిత్ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి దగ్గరుండి అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నారాలోకేష్ దంపతులు, నందమూరి బాలకృష్ణ దంపతులు నూతన జంటను ఆశీర్వదించారు. యంగ్ హీరోలు మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస, శ్రీ విష్ణు ఈ వేడుకకు హాజరయి రోహిత్ దంపతులకు విషెష్ తెలిపారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ వేడకలో పాల్గోని వధూవరులను దీవించారు.







# అఖండ-2 కోసం థమన్ మాస్ థీమ్

నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు అంతకంతకు పెరుగుతూ ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ చిత్రంపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే థమన్ 'అఖండ' సినిమా మ్యూజిక్‌తో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసి ఇప్పుడు 'అఖండ 2' కోసం మరింత పవర్‌ఫుల్, డివైన్ టోన్ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాటలు, సంగీతంపై దృష్టి పెట్టిన తమన్ శ్లోకాలు వల్లించడంలో ఉద్దండుల్కెన వారిని రంగంలోకి దింపుతున్నాడు. ఇప్పటికే ఉత్తరాది నుంచి మిశ్రా బ్రదర్స్ ను తీసుకు రాగా తాజాగా సర్వేపల్లి సిస్టర్స్ ను తెర విరీదకు తీసుకు వచ్చాడు. 'అఖండ 2: తాండవం' కోసం థమన్ అందిస్తున్న శక్తిమంతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను మరింత అద్భుతంగా మార్చేందుకు సర్వేపల్లి సిస్టర్స్ గాత్రాన్ని పాటల కోసం వాడుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ విరీడియాలో వైరల్ అవుతుంది. బాలయ్య ఎంట్రీ సీన్స్ కోసం ప్రత్యేకమైన శివతాండవ రాగాల కలయికతో థమన్ ఒక ఆధ్యాత్మిక మాస్ థీమ్ రూపొందిస్తున్నారు. ఫ్యాన్స్ ఇప్పటికే థమన్ సోషల్ విరీడియాలో షేర్ చేసిన చిన్న సౌండ్ స్నిప్ వల్ల ఎగ్జైట్ అవుతున్నారు. బోయపాటి, బాలయ్య కాంబినేషన్ మరోసారి రికార్డులు తిరగరాయ బోతుందన్న నమ్మకం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చెన్నై పరిసరాల్లో జరుగుతుండగా, మ్యూజిక్ మరియు బ్యాక్‌గ్రౌండ్ వర్క్ సమాంతరంగా సాగుతోంది.






# కొత్త అనుభూతిని పంచిన బాహుబలి..ది ఎపిక్

'బాహుబలి' సినిమాల్లో కథ అందరికీ తెలిసిందే. ఈసారి కథ కంటే కూడా మహిష్మతి ప్రపంచాన్ని మరోసారి పెద్ద తెరపై చూడటానికీ, రెండు భాగాలు కలిపి చూసినప్పుడు పాత్రలు పంచే ఆ అనుభూతి ఎలా ఉంటుందో అస్వాదించడానికీ వెళతారు ప్రేక్షకులు. అయితే కథ తెలిసినవాళ్లకయినా.. తెలియని వాళ్లకైనా సరే 'బాహుబలి : ది ఎపిక్' ఓ కొత్త సినిమా చూసిన అనుభూతిని పంచుతుంది. అందరినీ మరోసారి మాహిష్మతి ప్రపంచంలో లీనం చేసి, పాత్రలతో కలిసి ప్రయాణం చేయించారు దర్శకుడు రాజమౌళి. అలాగని ఇందులో కొత్త సన్నివేశాలేవిరీ జోడిరచలేదు. ఒకట్రెండు డైలాగులు తప్ప అదనంగా ఏవిరీ ఉండవు. రాజమౌళి తెరపై చూపించిన మాహిష్మతి రాజ్యాన్ని దాని పాలనకు సంబంధించిన రెండు పార్ట్‌లను కలిపి ఒక్కటిగా చూపారు. ఇప్పుడు ఆ రెండు భాగాల్ని కలిపి చూస్తునప్పుడు.. ఒకవైపు థ్రిల్ చేసే హీరోయిక్ హై మూమెంట్స్, మరోవైపు కథలోని భావోద్వేగాలు మనసుల్ని కట్టిపడేస్తూ ఎపిక్ అనుభవాన్ని పంచుతుంది. సినిమాని కొత్తగా ఎడిట్ చేసినా.. స్క్రీన్‌ప్లేలో మార్పులేవిరీ లేవు. తొలి భాగం సినిమాని ప్రథమార్ధంలోనూ, రెండో సినిమాని ద్వితీయార్ధంలోనూ చూపించారు. ప్రథమార్ధంలో పచ్చబొట్టేసినా పాటతోపాటు, శివుడు, అవంతిక పాత్రల మధ్య లవ్ ట్రాక్‌కి కోత పెట్టారు. ఆ ఎపిసోడ్ కథనంతా రాజమౌళి తన వాయిస్ ఓవర్‌తో చెప్పేశారు. ఆ తర్వాత కీలక సన్నివేశాల్ని చూపిస్తూ కథని వేగంగా చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది. ప్రథమార్ధంలో యుద్ధం ఎపిసోడ్స్‌నీ కొంచెం కుదించి చూపించారు. దాంతో అవి మరింత పదునుగా అనిపిస్తాయి. కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడో తెలుసుకునేందుకు ఇప్పుడు రెండేళ్లు ఎదురు చూడాల్సిన అవసరం లేదని సూచిస్తూ తొలి భాగాన్ని ముగించారు.

'బాహుబలి: ది కన్‌క్లూజన్' కథతో ద్వితీయార్ధాన్ని భావోద్వేగ భరితంగా చూపించి ప్రేక్షకులను మరోసారి కట్టిపడేశారు. ప్రతి ఎపిసోడ్ హైలెట్‌గా నిలుస్తుంది. రెండు భాగాల్లో తొంభై నిమిషాలకుపైగా సన్నివేశాలను తొలగించినా ఆ ప్రభావం సినిమాపై పెద్దగా కనిపించనివ్వకపోవడం విశేషం. ఒక సినిమాలో అమాంతం సన్నివేశాలు మారినప్పుడు సంగీతం పరంగానూ, విజువల్ కోణంలోనూ సమస్యలొస్తుంటాయి. ఆ విషయాలపై ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని రీవర్క్ చేసినట్టు అనిపిస్తుంది. చాలా రోజుల తర్వాత పెద్ద తెరపైన ప్రభాస్ రాయల్ లుక్‌ని చూడటం అభిమానులకైతే ఓ పండగ అనుభవమే. ప్రభాస్ ని మళ్లీ అలాంటి డైనమిక్ లుక్‌లో, అంత హుషారుగా ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఆశని, ఉత్సుకతని రేకెత్తిస్తుందీ చిత్రం. భల్లాలగా రానా దగ్గుబాటిని తప్ప మరొకరిని ఊహించుకోలేం అన్నట్టుగా ఆయన అభినయం మరోసారి మైమరిపిస్తుంది. కీరవాణి సమకూర్చిన సంగీతం కొత్త హంగుల్ని అద్దుకుని మరింత కొత్తగా వినిపించింది. నేపథ్య సంగీతం మరో స్థాయిలో ఉంది. మారిన సాంకేతికతకి అనుగుణంగా సంగీతం, విజువల్స్‌కు కొత్త హంగుల్ని సంతరించుకోవడం 'ది ఎపిక్'కి మరింతగా కలిసొచ్చింది. ఎడిటింగ్ బాగా కుదిరింది.

రెండు భాగాలను కలిపి ఒక సినిమాగా తీసుకొచ్చే ఓ కొత్త దారిని 'బాహుబలి: ది ఎపిక్' చూపించింది.



## దర్శకుడు ప్రశాంత్ వర్మతో

# డీల్ చేసుకోలే

## డివివి ఎంటర్‌టైన్‌మెంట్

దర్శకుడు ప్రశాంత్ వర్మ కు తాము అడ్వాన్స్ ఇవ్వలేదని తెలుపుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పోస్ట్ పెట్టింది. ఇటీవల వరుస సినిమాలు ప్రకటించిన ప్రశాంత్ వర్మ.. వీటి కోసం కొన్ని నిర్మాణ సంస్థల నుంచి అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు సోషల్ విరీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆ నిర్మాణ సంస్థల జాబితాలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉండడంతో తాజాగా దీనిపై స్పందిస్తూ పోస్ట్ పెట్టింది.

డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఏ ప్రాజెక్ట్ కోసమూ అడ్వాన్స్ ఇవ్వలేదు. మాకు, దర్శకుడికి మధ్య వ్యాపారపరమైన ఒప్పందాలు జరగలేదు. ఏదైనా వార్తను ప్రచారం చేసే ముందు అందులో నిజానిజాలు తెలుసు కోవాలని కోరుతున్నాం. ఇలాంటి వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అని నోట్ విడుదల చేసింది. తన సినిమాటిక్ యూని వర్స్‌కు సంబంధించి ప్రస్తుతం చాలా స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 'మహాకాళీ' , 'అధీర'లను ప్రకటించారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఒక సినిమా విడుదలవుతుందని ఆయన తెలిపారు.

## పెద్ది కొరియోగ్రాఫర్‌గా

# జానీ మాస్టర్

### - రేప్ కేసు నిందితుడిని తీసుకోవడంపై రచ్చ

మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొని గతంలో జైలు జీవితం గడిపిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ రీఎంట్రీపై టాలీవుడ్‌లో పెద్ద దుమారం రేగుతోంది. ఆయన ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'కి కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా అతడిని చిత్రబృందం నియమించడంపై నెట్టింట తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొని, పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన వ్యక్తికి మళ్లీ సినీ పరిశ్రమలో పెద్ద హీరో సినిమాలో పనిచేసే అవకాశం ఎలా ఇస్తారంటూ నెటిజన్లు, సినీ వర్గాలు తీవ్ర స్థాయిలో ప్రశ్నిస్తున్నాయి. సినిమా అనేది సమాజంపై బలంగా ప్రభావం చూపే మాధ్యమం. అటువంటి మాధ్యమంలో మహిళలపై నేరాలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులను తిరిగి తీసుకోవడం ద్వారా టాలీవుడ్ ఎలాంటి సందేశం ఇవ్వదలుచుకుందని పెద్ది చిత్ర బృందంని పలువురు నిలదీస్తున్నారు. రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో పాటు మైత్రీ మూవీ మేకర్స్ వంటి అగ్ర నిర్మాణ సంస్థలు నైతిక విలువలను మర్చిపోయి.. వివాదాస్పద వ్యక్తులకు పని కల్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. కేవలం ప్రతిభ ఉందనే కారణంతో తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొన్నవారిని ప్రోత్సహించడం సినీ పరిశ్రమ నైతికతను ప్రశ్నిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'పెద్ది' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులో జానీ మాస్టర్‌కు అవకాశం ఇవ్వడం, టాలీవుడ్ పరిశ్రమలో 'విరీ టూ' ఉద్యమం స్ఫూర్తిని, మహిళా భద్రత పట్ల ఉన్న నిబద్ధతను నీరుగార్చిందని నెటిజన్లు సోషల్ విరీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

